# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

**శుక్రవారం, ఫిబ్రవరి 24, 2012**

**13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- II నంబరు -- 2**

**శక సంవత్సరం – 1933, ఫాల్గుణం – 5**

## FRIDAY, THE 24th FEBRUARY, 2012

**13 L.A. IX SESSION, VOL— II No. - 2**

**5 - Phalgun, 1933 - S.E.**

#

**శాసన సభ సచివాలయం**

**పబ్లిక్ గార్డెన్స్**

**హైదరాబాదు – 500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీ ఎస్. రామ నరసింహం |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ బి.ప్రభాకర్ రావు |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

( 13వ శాసన సభ )

(9వ సమావేశం : ఎనిమిదవ రోజు)

శుక్రవారం, ఫిబ్రవరి 24, 2012

సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమం

   వాయిదా తీర్మానాల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

3. జీరో అవర్

4. ప్రభుత్వ బిల్లు

   2012, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు

   (ప్రవేశపెట్టబడినది)

5. ప్రత్యేక ప్రస్తావన

6. వివరణ

   మద్యం సిండికేట్ కేసులపై ఏ.సి.బి. నిర్వహించిన ఆకస్మిక తనిఖీలపై గౌరవ ముఖ్యమంత్రిగారి తరపున రాష్ట్ర శాసన సభలో గౌరవనీయులైన వ్యవసాయ, వ్యవసాయ సాంకేతిక మిషన్ శాఖ మంత్రి, శ్రీ కన్నా లక్ష్మీనారాయణ చేసిన వివరణ.


------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## శుక్రవారం, ఫిబ్రవరి 24వ తేదీ , 2012

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR.SPEAKER: I am in receipt of Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Sri G.Mallesh Garu and others regarding the need to discuss the ACB Report on liquor syndicate is disallowed.
2. Adjournment Motion given notice of by Sri Laxminarayana Garu regarding the need to adopt a Resolution for the formation of a separate Telangana State is disallowed.

I once again advise the Members that Adjournment Motions which have already been listed in one Session cannot be submitted one more time during the same Session.

SRI P.ASHOK GAJAPATHI RAJU (Vizianagaram): You have announced in the House that after the Governor’s Address, the Excise issue will be taken up.

MR.SPEAKER: Let me complete the Adjournment Motions.

3. Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu regarding the scarcity of drinking water and need to take immediate relief measures is also disallowed.

SRI P.ASHOK GAJAPATHI RAJU: You have announced in the House that after the Governor’s Address is over, the Excise issue would be taken up for discussion. Sir, if you can allot time, we can go accordingly.

MR.SPEAKER: I will ask the Government to place a Statement immediately after the Question Hour.

(INTERRUPTIONS FROM SRI E.LAXMINARAYANA, BJP)

You were not in the House when I was reading the Adjournment Motions. The Adjournment Motions are disallowed and please do not repeat the same Adjournment Motion. You have already utilized that opportunity. You cannot

repeat during the same Session. It is already disallowed. Now, let us move on to the question hour. Question No.11(4657), Minister for Civil Supplies.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### ఆధార్ కార్డుల జారీ

ప్రశ్న నెం .11 (4657)

సర్వశ్రీ పయ్యావుల కేశవ్ (ఉరవకొండ), ఎర్రబెల్లి దయాకర్ రావు (పాలకుర్తి), ఎం . నరసింహులు (తుంగతుర్తి), గాలి ముద్దు కృష్ణమ నాయుడు (నగరి), దేవినేని ఉమా మహేశ్వర రావు (మైలవరం), ఎ. సురేష్ (ఎర్రగొండపాలెం), ఇ.లక్ష్మీ నారాయణ (నిజామాబాద్), జి. కిషన్ రెడ్డి (అంబర్ పేట), కె. కన్నబాబు (కాకినాడ -గ్రామీణ), ఎం . ఉగ్ర నరసింహారెడ్డి (కనిగిరి), షేక్ మస్తాన్ వలి (గుంటూరు-తూర్పు) – గౌరవనీయులైన పౌరసరఫరాలు ఆహార, వినియోగదారు వ్యవహారాలు, లీగల్ మెట్రాలజీ, శాసన వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా:

అ. ఆధార్ కార్డుల జారీలో అనేక అవకతవకలు జరిగాయన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?
ఆ. అట్టి అవకతవకలను అరికట్టడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?
ఇ. ఒకటవ, రెండవ దశలలో ఆధార్ కార్డులను జారీ చేసినట్టి ఏజన్సీల జిల్లా వారీ వివరాలు ఏమిటి?

పౌరసరఫరాలు, ఆహార, వినియోగదారుల, వ్యవహారాల
లీగల్ మెట్రాలజీ, ~~సమాధానం~~ శాసన సభ వ్యవహారాల శాఖా
మంత్రి (శ్రీ డి. శ్రీధర్ బాబు)

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) వివరణను సభా సమక్షంలో వుంచడమయింది.

( పై సమాధానం గౌరవనీయులైన పౌరసరఫరాలు, ఆహార, వినియోగదారు వ్యవహారాలు, లీగల్ మెట్రాలజీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి గారి ఆమోదం పొందింది. )

సి.ఎ.ఎఫ్ & సి.ఎస్. (సిఎస్.I) శాఖ,
యు.ఓ.నోటునెం. 245/సిఎస్.I/2012, తేదీ : 14-02-2012.

**ప్రశ్న నెం. 4657**

ఆధార్ నమోదు కోసం జిల్లా వారీ రిజిస్ట్రార్‌లను తెలిపే వివరణ.

| వరుస సంఖ్య | జిల్లా | రిజిస్ట్రార్ | |
|---|---|---|---|
| 1. | ఆదిలాబాదు | | |
| 2. | అనంతపురం | | |
| 3. | చిత్తూరు | ఆహార పౌర సరఫరాల శాఖ | |
| 4. | తూర్పుగోదావరి | | |
| 5. | హైదరాబాదు | | |
| 6. | రంగారెడ్డి | | |
| 7. | శ్రీకాకుళం | | |
| 8. | విజయనగరం | జనాభా లెక్కల నిర్వహణల డైరెక్టరు | |
| | | మునిసిపలు ప్రాంతం | మునిసిపలుయేతర ప్రాంతం |
| 9. | కర్నూలు | | జనాభా లెక్కల నిర్వహణల డైరెక్టరు |
| 10. | గుంటూరు | | |
| 11. | కృష్ణా | | |
| 12. | వైఎస్ఆర్ కడప | | |
| 13. | ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు | | |
| 14. | ప్రకాశం | ఆహార, | ఈ జిల్లాలలోని మునిసిపలుయేతర |
| 15. | ఖమ్మం | పౌర సరఫరాల శాఖ | ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వ |
| 16. | మహబూబ్‌నగర్ | | యుఐడిఏఐతో నేరుగా జాబితా |
| 17. | నల్గొండ | | రూపొందించిన రాష్ట్రయేతర రిజిస్ట్రార్లకు |
| 18. | కరీంనగర్ | | కేటాయించడమయింది. |
| 19. | నిజామాబాదు | | |
| 20. | మెదక్ | | |
| 21. | వరంగల్ | | |
| 22. | విశాఖపట్నం | | |
| 23. | పశ్చిమగోదావరి | | |

**డి. శ్రీధర్ బాబు,**
**పౌరసరఫరాలు, ఆహార, వినియోగదారు**
**వ్యవహారాలు, లీగల్ మెట్రాలజీ, శాసన వ్యవహారాల శాఖ మంత్రి**

శ్రీ పి. కేశవ్‌: అధ్యక్షా, ఆధార్ కార్డుల జారీ చాలా మంచి ఉద్దేశ్యముతో చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టినా రాష్ట్రంలో కూడా ఉపయోగ పడుతుందని ఆశించాము. ఈ పథకం యొక్క లక్ష్యాలు ఎక్కడైనా పూర్తి అయ్యాయా? ఆధార్ కార్డులు జారీ చేయడానికి సివిల్ సప్లైస్‌తోపాటు ఇతరత్రా బ్యాంకులకు కూడా అవకాశం ఇచ్చారు. ఆ బిజినెస్‌లో ఎవరు ఎంత పర్సంటేజ్ తీసుకున్నారు? సివిల్ సప్లైస్ శాఖ ఏ రేటుకు కార్డులు జారీ చేస్తుంది? బ్యాంకులు ఏ రేటుకు కార్డ్సు జారీ చేస్తున్నాయి? మనకు మిగిలే మొత్తం ఎంత? ఈ కార్డు జారీ చేసిన లక్ష్యాలు ఏమిటి? ఆ డెడ్‌లైన్ ఏమిటి? దీని అమలును ఎప్పటిలోగా తీసుకు వస్తారు?

శ్రీ ఎమ్. శ్రీధర్ కృష్ణారెడ్డి(నెల్లూరు సిటీ): ఆధార్ కార్డ్సును కేంద్ర ప్రభుత్వం రు.1000 కోట్ల ఖర్చుతో భారత దేశం అంతా ఇవ్వాలని అనుకున్నది. మన రాష్ట్రంలో మార్చి లోపల ఆధార్ కార్డ్స్ తీసుకునే ప్రక్రియను పూర్తి చేయాలని మన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మొన్న జరిగిన రచ్చబండ కార్యక్రమంలో రేషన్ కార్డ్సు ఇవ్వకుండా ఆరు నెలల వరకు కూపన్లు ఇచ్చాము. కార్డ్సు మార్చి లోపల పూర్తి చేసే విధంగా లేరు. ఒక్కో సెంటర్‌లో నాలుగు కంప్యూటర్సు ఉంటున్నాయి. కాని ఒక్కరో లేక ఇద్దరో మాత్రమే ఆపరేటర్సు ఉంటున్నారు. ప్రతి సెంటర్‌లో నలుగురు ఆపరేటర్సును పెట్టాలి. కంప్యూటర్లు కూడా సరిగా పని చేయడం లేదు, ఒక కంప్యూటర్ మాత్రమే పని చేస్తుంది. ఒక్కో సెంటర్‌లో రోజుకు కనీసం 250 మందికి కూడా కార్డ్సు ఇవ్వడం లేదు. కార్డ్సులో ప్యాన్ కార్డ్ నెంబర్ కాని బ్యాంక్ అకౌంట్ నెంబర్ కాని లేని వారి స్టేటస్ వాళ్లు అందులో పొందుపరచడం లేదు. వాళ్ల పేరు, అడ్రసు ఇస్తే వాటిని మాత్రమే అందులో ఫీడ్ చేస్తున్నారు. పై వాటిని పొందు పరచినట్లయితే బోగస్ కార్డ్సును తీసి వేయడానికి అవకాశం ఉంటుంది. అనర్హులు కాకుండా ఎవరైతే అర్హులున్నారో వారికే ఆధార్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్దేశ్యము. బోగస్ కార్డ్సును తీసి వేయాలంటే బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పనిసరిగా కావాలి. అంతేకాక ఎలక్ట్రిసిటి నెంబర్ పొందు పరిస్తే కూడా వాళ్ల స్టేటస్ బయట పడుతుంది. అప్పుడు కూడా అనర్హులైన కార్డ్సును తీసివేసే అవకాశం ఉంటుంది. ఈ కార్డ్సు ప్రక్రియను వేగవంతం చేయాలి. ప్రతి జిల్లాలో కార్డ్సుకోసం ఎక్కడికి వెళ్లినా క్యూలో నిలబడవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. అధికారులు ఏజన్సీ వాళ్లతో్ల రెవ్యూ మీటింగ్‌లు పెట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ షేక్ మస్తాన్ వలీ: అధ్యక్షా, ఆధార్ కార్డ్స్ యూనిక్ ఐడెంటిటీ కోసం ఏర్పాటు చేసిన మహత్తరమైన కార్యక్రమం . ఎక్కువ జనాభా గల పెద్ద ప్రజాస్వామిక దేశం మనది. పేదవాడికి ధైర్యాన్ని, స్థైర్యాన్ని కల్పించాలని అనేక రకాలైన పథకాలను దీన్ని ప్రామాణికం చేసుకొని వర్తింప చేయాలి. ఆధార్ కార్డ్స్ ఇచ్చే కేంద్రాలు ఎన్ని ఉండాలనేది లేకుండా ఎక్కడ పడితే అక్కడ ఆ కేంద్రాలు ఏర్పాటు చేశారు. దీని గురించి ప్రభుత్వాధికారులతో కూడా మాట్లాడడం జరిగింది. మా గుంటూరు నగరంలో 7 లక్షల మంది

జనాభా కలిగిన ప్రాంతంలో తూర్పు నియోజక వర్గంలో 2,52,200 మంది జనాభా ఉంటే ఇప్పటి వరకు 1,22,000 మందికి మాత్రమే కార్డ్సు ఇచ్చామని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. సంవత్సర కాలం అయినా ఈ కార్డ్సు ప్రక్రియ పూర్తి కాని పరిస్థితి ఉంది. ప్రజలకు దీని మీద పూర్తి అవగాహన లేదు. ఈ కార్డ్సు వల్ల మనకు సంక్షేమ పథకాలు అమలవుతాయని తెలిస్తే కార్డు కావాలని జనాలు కిలోమీటర్ల దూరం నిలబడే పరిస్థితి ఏర్పడుతుంది. అంతేకాక సబ్ ఏజన్సీ కాంట్రాక్టు ఇవ్వడం వల్ల వాళ్లు ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. అందువల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనిని ప్రభుత్వం గుర్తించాలి. ఆర్థికంగా కేంద్ర ప్రభుత్వం ఎంత వెచ్చించడం జరిగిందో తెలియ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టింది? రాష్ట్ర వ్యాప్తంగా తీసుకున్న ఏజన్సీలు ఏ విధంగా పని చేస్తున్నాయో తెలియ చేయాలని కోరుకుంటున్నాను.

ఉ.9.10

ఇప్పటి వరకూ దాదాపు నలభై అయిదు శాతం పూర్తి అయ్యిందని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. మిగతా యాభై రెండు శాతం ప్రక్రియను ఎప్పటి లోగా పూర్తి చేస్తారని గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు : అధ్యక్షా, ఆధార్ కార్డుల ప్రక్రియలో ఎన్ని కంపెనీలు టెండర్‌లో పాల్గొన్నాయి? మంత్రి గారికి కూడా తెలియకుండా అధికార యంత్రాంగం టెండర్ ప్రక్రియను పూర్తి చేసి, వివరాలను తరువాత తెలియజేశారని మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఎంత మంది నమోదయ్యారు? ఎన్ని కార్డులు ఇప్పటి దాకా రిలీజ్ చేయడం జరిగింది? రాష్ట్ర ప్రభుత్వం దీనికి సంబంధించి డబ్బు ఏమైనా ఖర్చు పెట్టారా? మొదటి దశ, రెండవ దశ అని చెప్పి గ్రామాలలో ఆధార్ ప్రక్రియను ఆపి వేశారు. మళ్లీ ఎప్పుడు మొదలు పెడతారు? ఏ జిల్లాలో ఎన్ని కేంద్రాలను పెట్టారు? ఇప్పటి దాకా ఎన్ని గుర్తించారు? ఇప్పటి దాకా ఎన్ని రిలీజ్ చేశారు? ఈ ప్రక్రియ ఎప్పుడు పూర్తి అవుతుంది? కొంత మందికి కూపన్స్ ఇచ్చి, మీకు వైట్ రేషన్ కార్డ్ ఇవ్వాలి అయితే ఆధార్ కార్డ్ వస్తుంది కాదా అని చెబుతున్నారు. దానికి, దీనికి లింక్ ఉందా? మంత్రి గారు వాస్తవాలు చెప్పాలి. టెండర్ ప్రక్రియలో మూడు కంపెనీలు పాల్గొంటే ఒక కంపెనీకే ఇచ్చారని, దీంట్లో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వస్తున్నాయి. దీని మీద మంత్రి గారు వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

جناب احمد بن عبداللہ بلعلہ (Sri Ahmed Bin Abdullah Balala): شکریہ صاحب! پچھلے سال 6-8 مہینے پہلے جو لوگ applications دے کر photos نکالے تھے، آج تک انکو آدھار کارڈس جاری نہیں کئے گئے۔ ان کا distribution صحیح طریقہ سے شروع نہیں ہوا، اس لئے کہ لوگ آج تک ان کے آنے کے انتظار میں ہیں۔ پچھلے رچہ بنڈا پروگرام میں جن لوگوں نے راشن کارڈس کے لئے درخواستیں دی تھیں، ان کو راشن کارڈس کے بجائے کوپنس جاری کئے گئے۔ جن لوگوں کے پاس راشن کے کوپنس تو ہوں، لیکن آدھار کارڈ کی slip نہ ہو، ان کو راشن نہیں دیا جارہا ہے۔ ساتھ ہی ساتھ میں یہ بھی کہنا چاہوں گا کہ پچھلی بار جب منسٹر صاحب سے سوال کیا گیا تھا کہ لوگوں کو راشن کارڈس کے بجائے راشن کے کوپنس کیوں جاری کئے جارہے ہیں، تو منسٹر صاحب نے کہا تھا کہ چونکہ آدھار کارڈس جاری ہورہے ہیں، اس لئے راشن کارڈس کی اجرائی رکی ہوئی ہے۔ میں یہ بھی پوچھنا چاہتا ہوں کہ کیا یہ بات صحیح ہے کہ آدھار کارڈس کا enrolment بند کردیا گیا ہے، اگر ایسا ہے، تو اس کی وجہ کیا ہے؟ جب ہم نے معلوم کیا تو ہمیں پتہ چلا کہ اس میں duplicating اور double entries ہورہی ہیں۔ تو اس سلسلہ میں میں جاننا چاہوں گا کہ آپ کیا precautions لے کر آگے بڑھ رہے ہیں؟ آج کسی بھی سینٹر میں آدھار کارڈس کے لئے enrolment نہیں کیا جارہا ہے۔ آج آدھار کارڈ کا بہانہ بنا کر غریبوں کو راشن سے محروم کردیا جارہا ہے۔ لوگ enrolment کرکے 8-8 مہینے ہوچکے ہیں، لیکن آج تک ان کو آدھار کارڈس جاری نہیں کئے گئے۔ یک آدمی کب تک وہ slip سمبھال کر رکھے گا؟ اسپیکر صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہی کہنا چاہوں گا کہ آدھار کارڈس کا جو بھی system ہے، اس کو صحیح کیا جائے۔ اگر اس کے distribution کا کام صحیح طریقہ سے نہ ہوگا، تو یہاں پر بھی معاملہ ویسے ہی ہوگا جیسا کہ اس سے پہلے کچھ ووٹر آئی ڈی کارڈس ایک کچرے کی کنڈی پر ملے تھے۔ تو میں یہی چاہوں گا کہ لوگوں کو جلد سے جلد آدھار کارڈس جاری کئے جائیں۔ اور فی الحال جو enrolment کا کام رکا ہوا ہے، اس کی وجہ بتائیں، اور یہ بھی بتائیں کہ جو لوگ enrolment کر چکے ہیں، ان کو کب تک آدھار کارڈس جاری کئے جائیں گے؟ اس لئے کہ ابھی 90% سے زیادہ آدھار کارڈس جاری کئے جانے ہیں۔

శ్రీ యం. విజయ్ ప్రసాద్ (విశాఖపట్నం - పడమర): అధ్యక్షా, ఈ ఆధార్ కార్డ్సు అనేవి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సిటిజన్‌షిప్ నిమిత్తం ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. ప్రతి పౌరుడు పొందాలనే ఉద్దేశ్యంతో ఒక మంచి కార్యక్రమంగా దీనిని తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఆధార్ కార్డ్సును ప్రజలందరికి చేర్చే ప్రక్రియలో విశాఖపట్నం సిటీలో ఆధార్ కార్డ్సును, తెల్ల రేషన్ కార్డ్సు పొందిన వారికి ముందు ఇచ్చి తరువాత జనరల్ పీపుల్‌కి ఇస్తామని ఒక దగ్గర చెబుతున్నారు. మరొక దగ్గరేమో జనరల్‌పీపుల్ కి ఇచ్చి వైట్ రేషన్ కార్డ్సు ఉన్న వారికి తరువాత ఇస్తామని అంటున్నారు. ఇలా కన్‌ఫ్యూజన్ కొన్ని సెంటర్లలో ఉంది. ఏ టైంలో తీసుకోవాలనేది చెప్ప డంలేదు, ఒకొక్కసారి కంప్యూటర్స్ పనిచేయడం లేదని చెప్పడం జరుగుతోంది. అలాగే ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు ఆ టైమింగ్స్ తెలియక ఇబ్బంది పడుతున్న సందర్భాలున్నాయి. ఆధార్ కార్డులు ప్రతి పౌరుడు పొందే విధంగా ఉండాలి. మల్టీపర్పస్ కార్డ్సుగా ఇవి ఉపయోగపడాలి. ఇందాక సోదరుడు కృ ష్ణారెడ్డి గారు చెప్పినట్లు ఆ కార్డులో అన్నీ డీటెయిల్స్‌ను పొందుపరచవలసిన అవసరం ఉంది. ప్రతి పౌరుడికి ఆధార్ కార్డ్ ఉండవలసిన అవసరం ఉంది. ప్రజలలో అవేర్‌నెస్ తీసుకురావలసిన అవసరం

ఉంది. ఈ విషయంలో ప్రతి జిల్లాలో అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ని పెట్టి ప్రతి పౌరుడు ఈ కార్డులు పొందే విధంగా చర్యల తీసుకునే విధంగా జిల్లా కలెక్టర్‌కి, జాయింట్ కలెక్టర్‌కి చెప్పవలసిన అవసరం ఉంది. ఈ ప్రక్రియ ఎప్పటిలోగా పూర్తి అవుతుందని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఇ. లక్ష్మినారాయణ : అధ్యక్షా, సమగ్రమైనటువంటి ఆధార్ కార్డుల విషయంలో, వీటిని ఏజెన్సీలకు అప్పగించే విషయంలో పారదర్శకత ఎంత ఉందని అడుగుతున్నాను. సంవత్సరం లోపు పూర్తి చేస్తామని ఈ కార్యక్రమం ఇప్పటివరకూ పూర్తి చేయలేదు. లక్ష్యానికి సుదీర్ఘంగా ఉన్న పరిస్థితులలో ఆధార్ నమోదు కేంద్రాలను పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని అడుగుతున్నాను. ఆధార్ నమోదు కేంద్రాల వల్ల దళారీల బెడద ఎక్కువై డబ్బు వసూలు చేస్తున్నటువంటి దానిని నిరోధించడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు? రచ్చబండ కార్యక్రమానికి సంబంధించి రేషన్ కార్డ్స్ అలాట్‌మెంట్ విషయంలో ఉద్దేశ్యపూర్వకంగా ఆ యొక్క అలాట్‌మెంట్ ప్రోగ్రామ్‌ని భ్రష్టు పట్టించి, దీంట్లో అసలైన అర్హులను పక్కన పెట్టారు. బోగస్ రేషన్ కార్డుల విషయంలో నిజామాబాద్ నగరంలో గందరగోళం జరిగింది. ఆ విషయంలో చర్యలు తీసుకోవాలి.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, గౌరవ సభ్యులు కేశవ్ గారు, మస్తాన్ వలీ గారు, శ్రీధర కృష్ణా రెడ్డి గారు, దేవినేని ఉమామహేశ్వర రావు గారు, విజయ ప్రసాద్ గారు, బలాల గారు, లక్ష్మి నారాయణ గారు మాట్లాడారు. ప్రధానంగా యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఫిబ్రవరి 2009 వ సంవత్సరంలో ప్లానింగ్ కమీషన్ ఆధ్వర్యంలో ఒక మ్యాన్‌డేట్‌ని ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం, దేశంలో ప్రతి ఒక్క పౌరుడికి ఒక యూనిక్ ఐడెంటిటి నంబరు ఉండాలనే ఉదేశ్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డైరెక్టర్ ఆఫ్ ప్లానింగ్ నోడల్ ఆఫీసర్‌గా, ఈ ఆధార్ ప్రాజెక్టుని పెట్టడం జరిగింది. ఇందులో మల్టిపుల్ రిజిస్ట్రార్స్ ఉంటారు. ఇందులో మన ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ కూడా ఒక రిజిస్ట్రార్. పైలెట్ ప్రాజెక్ట్స్‌గా మనం అదిలాబాద్ నిజామాబాద్, చిత్తూరు, తూర్పుగోదావరి, హైదరాబాద్, రంగారెడ్డి, శ్రీకాకుళం జిల్లాలను తీసుకొని, దానికి సంబంధించి దాదాపు మూడు కోట్ల మంది జనాభాకి యూనిక్ ఐడెంటిటి నంబర్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. మొదట ఈ ఏడు జిల్లాలకు సంబంధించి, పైలెట్ ప్రాజెక్ట్‌ను పూర్తి స్థాయిలో రిజిస్ట్రార్‌గా ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ వారితో చేపట్టడం జరిగింది. ఒక ఎన్‌రోల్‌మెంట్‌కి యాభై రూపాయలు చొప్పున రిజిస్ట్రార్‌కి ఇవ్వడం జరుగుతోంది.

ఉ.9.20

మేం దానిని దృషిలో పెట్టుకుని 2010లో ఏడు జిల్లాలకు సంబంధించి టెండర్లు పిలవడం జరిగింది. ప్లానింగ్ డిపార్టుమెంట్ ద్వారా పౌరసరఫరాల శాఖకు ప్రతి ఎన్‌రోల్‌మెంట్‌కు 50 రూపాయలు వస్తే దానిని మేం పూర్తిగా పారదర్శకంగా జరగాలని ఏడు జిల్లాలకు టెండర్లు పిలిస్తే 29 రూపాయలకే ఎన్‌రోల్‌మెంట్ చేస్తామని కొన్ని ఏజెన్సీలు రావడంతో ఆ ఏజెన్సీల ద్వారా ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియ ప్రారంభించడం జరిగింది. ఆ విధంగా 21 రూపాయలు పౌరసరఫరాల శాఖకు సేవింగ్స్ చేయడం తద్వారా ఆ మొత్తాన్ని ఇతరత్రా కార్యక్రమాలు చేయడానికి వీలవుతుంది. దానిలో భాగంగా గతంలో టెండర్ కమిటీ వివరాలను ఇంతకు ముందు ప్రశ్నలో భాగంగా చెప్పడం జరిగింది.

రాష్ట్రం మొత్తం మీద 2011 జనాభా లెక్కల ప్రకారం 8.46 కోట్ల మంది జనాభాలో ఇప్పటివరకు పౌరసరఫరాల శాఖ ద్వారా మూడు కోట్ల మంది ఎన్‌రోల్‌మెంట్ కావడం జరిగింది. ఇతర రిజిస్ట్రార్స్ ద్వారా 2.23 కోట్ల మందిని ఎన్‌రోల్ చేయడం జరిగింది. మొత్తం 5.23 కోట్ల మందిలో ఆధార్ నంబర్ జనరేట్ అయింది 3.26 కోట్ల మందికి మాత్రమే. ఆ లెటర్స్ ఇండియా పోస్ట్ ద్వారా సంబంధిత వ్యక్తులకు చేరినది 76.36 లక్షల మందికి మాత్రమే. దీనిలో చాలా మంది కన్‌ఫ్యూజ్ అవుతున్నారు. ప్రతి రోజూ ఎన్‌రోల్‌మెంట్ జరుగుతున్న సమయంలో ఎన్‌రోల్‌మెంట్ అయిన వెంటనే ఆధార్ నంబర్ జనరేట్ అవుతుందని అనుకొంటున్నారు. ఆధార్ నంబర్ జనరేట్ అయిన వెంటనే మాకు నంబర్ వస్తుందని అనుకొంటున్నారు. ఎన్‌రోల్‌మెంట్ అయిన తరవాత పూర్తి స్థాయిలో బయోమెట్రిక్స్ కలెక్ట్ చేసిన తరవాత బెంగళూరులో ఉన్న ఏజెన్సీకి పంంపడం జరుగుతుంది అప్పుడు మాత్రమే ఆధార్ నంబర్ జనరేట్ అవుతుంది. ఆధార్ నంబర్ జనరేట్ అయిన తరవాత ఆ లెటర్స్ అన్నింటినీ ఇండియా పోస్ట్ ద్వారా డెలివరీ చేయడం జరుగుతుంది. అందువల్ల కొద్దిగా ఆలస్యమవుతున్నది. కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ ఎన్‌రోల్‌మెంట్ అయిన తరవాత ఆరు నెలల లోపు వారికి లెటర్స్ ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఎన్‌రోల్‌మెంట్ సెంటర్‌లో డిస్‌ప్లే బోర్డులు పెట్టడం జరిగింది.

ప్రతి పౌరునికి గుర్తింపు సంఖ్య ఉండాలని భారత ప్రభుత్వం చేసిన ఏర్పాటు ప్రతి ఒక్కరికి ఉపయోగపడాలనే కార్యక్రమంలో భాగంగా ముందుకు పోతున్నాం. మిగతా రిజిస్ట్రార్స్ ఎవరైతే ఉన్నారో అనగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియా పోస్ట్, సెంట్రల్ బ్యాంక్, ఎన్ఎస్‌డిఎల్, రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, ఇండియన్ ఒవర్సీస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా వీటన్నింటినీ కేంద్ర ప్రభుత్వం ఎమ్‌ప్యానల్ చేసింది. కేంద్ర ప్రభుత్వం ఎన్‌రోల్‌మెంట్ చేసే కార్యక్రమంలో భాగంగా మేం ఇంతకు ముందు చెప్పినట్లుగా 2.23 కోట్ల మందికి ఇతర రిజిస్ట్రార్స్ ద్వారా ఎన్‌రోల్‌మెంట్ చేయడం జరిగింది.

సోదరులు కేశవ్ గారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. ప్రతి ఒక్క పౌరుడికి గుర్తింపు కార్డు ఇవ్వాలని, డూప్లికసీ ఉండవద్దనే ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తున్నది. ఆలస్యమవడానికి అది కూడా కొంత కారణం అయింది. ఆధార్ కార్డుల జారీ మార్చి నెలాఖరు లోపు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఆదేశించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం, కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొన్ని రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని ఆపివేయడం జరిగింది. ప్రస్తుతానికి కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ రాకపోవడం, తర్వాత వచ్చిన ఆదేశానుసారం ఏప్రిల్ 1 నుంచి తిరిగి ఆధార్ నమోదు కార్యక్రమం జరగాలని ఆదేశించారు. ఫిబ్రవరి 15 నాటికి పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమం నడిపించాం. ఏప్రిల్ 1 నుంచి ఎన్‌రోల్‌మెంట్ జరుగనున్న తరుణంలో ఏజెన్సీలు ఎక్కడైతే ప్రక్రియ మొదలుపెట్టారో వాటిని ఆపకుండా పూర్తి ఆధారాలు తీసుకొని ప్యాకెట్స్‌గా పెట్టుకొని బెంగళూరు ఆఫీసుకు పంపించడం జరుగుతుంది.

అదే విధంగా ఇతర రిజిస్ట్రార్స్ ఎవరైతే ఉన్నారో వారికి ఒక్కొక్క నమోదుకు 50 రూపాయలు చొప్పున కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది. బ్యాంకులు ఆయా ఏజెన్సీలకు రేటు ఏ విధంగా ఇస్తున్నారో మాకు తెలియదు. బ్యాంకులకు కూడా మాలాగే కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్క నమోదుకు 50 రూపాయలు ఇస్తుంది. నమోదుకు టెండరు ప్రక్రియ పెడుతున్నారో, ఏ ప్రక్రియ ద్వారా ఇతర ఏజెన్సీలకు కూడా ఇస్తున్నారనే విధానంలో మేం తలదూర్చలేదు. మాకు సంబంధం లేని విషయమది. మా రిజిస్ట్రార్ వరకు మాకు సంబంధం. టెండర్లను పెట్టి పూర్తి స్థాయిలో పారదర్శక విధానంలో తీసుకుంటున్నాం. అమలులో కొన్ని ఇబ్బందులను గుర్తించాం. వాటిని అధిగమించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. మొట్టమొదటగా ప్రారంభించిన ప్రక్రియ కావడంతో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. ప్రతి ఏజెన్సీలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, మీడియా ద్వారా వచ్చే ఇష్యూలను కూడా దృష్టిలో పెట్టుకొని, మా అధికార్లను పంపించి పరిశీలనలో వచ్చిన విషయాలను కూడా పరిశీలించి అవకతవకలను నివారించడానికి విజిలెన్స్ టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇవన్నీ చేసుకుంటూ రాబోయే ఆరు నెలల్లో పూర్తి స్థాయిలో 8.46 కోట్ల మందికి యూనిక్ ఐడెంటిటీ కార్డు ఇవ్వాలని మా ఉద్దేశం. కొన్ని సాంకేతిక ఇబ్బందుల వల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల వల్ల మార్చి నుంచి 5,6 నెలల్లో పూర్తి చేయాలని మాకు మేం లక్ష్యంగా పెట్టుకున్నాం.

కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ రచ్చబండ కార్యక్రమంలో రేషన్ కార్డులకు బదులుగా రేషన్ కూపన్లు ఇచ్చామని అన్నారు. రేషన్ కూపన్లు ఇవ్వడానికి ప్రధాన కారణం రాబోయే ఆరు నెలల్లో ఆధార్ కార్డును రేషన్ కార్డుగానే కాకుండా మల్టిపుల్ కార్డుగా చేయాలని ఇంతకు ముందు చెప్పాను. కృష్ణారెడ్డిగారు చెప్పినట్లు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక స్పెషల్ కమిటీని వేయడం జరిగింది. ఈ కార్డు పూర్తి స్థాయిలో అటు పెన్షన్స్‌కు గానీ, ఉపాధి హామీ పథకంలో బిల్లుల చెల్లింపులో గానీ, పేద విద్యార్థులకు

ఉపకార వేతనాలు చెల్లించడానికి గానీ మల్టిపుల్ కార్డుగా చేయాలని ప్రయత్నం చేస్తున్నాం. స్మార్ట్ కార్డు విధానం వచ్చేవరకు పూర్తి స్థాయిలో ఎన్‌రోల్‌మెంట్ జరిగి విషయ సేకరణ చేసిన తరవాత స్మార్ట్ కార్డు వచ్చేవరకు మల్టిపుల్ కార్డు ఏ విధంగా చేయాలా అని ఆలోచన చేస్తున్నాం. ముఖ్యమంత్రి ఆదేశానుసారం సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఆధ్వర్యంలో కమిటీని నియమించడం జరిగింది.

మల్టిపుల్ ఎన్‌రోల్‌మెంట్స్ జరుగుతున్నాయని కొంత కన్ఫ్యూజన్ జరుగుతున్నది. అందుకోసం మేం ప్లానింగ్ డిపార్టుమెంటను కోరడం జరిగింది. పౌరసరఫరాల శాఖతోబాటు మల్టిపుల్ రిజిస్ట్రార్స్ కూడా నమోదు చేస్తున్నారు కాబట్టి దీనికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకోవాలంటే ప్లానింగ్ డిపార్టుమెంట్ కొన్ని ఏరియాలు కేటాయించడం జరిగింది. ఏడు జిల్లాలలో ప్రధానంగా మునిసిపల్ ప్రాంతాలు అనగా విజయనగరం, కర్నూలు, గుంటూరు, కృష్ణా, కడప, నెల్లూరు, ప్రకాశం, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, కరీంనగర్, విజామాబాద్, మెదక్, వరంగల్, ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించిన పట్టణ ప్రాంతాలలో పూర్తి స్థాయిలో పౌరసరఫరాల శాఖకు ఇవ్వడం జరిగింది. నాన్ మునిసిపల్ ఏరియాలలో ఏవైతే ఉన్నాయో, గుంటూరు, కృష్ణా, కడప, నెల్లూరు ప్రకాశం జిల్లాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను రిజిస్ట్రార్‌గా ఆ ప్రాంతాలకు ఇవ్వడం జరిగింది.

ఉ.9.30

ఖమ్మం జిల్లాలో SBH కి కొన్ని మండలాలు, SBI కి కొన్ని మండలాలు, మహబూబ్ నగర్ జిల్లాలో SBH కి కొన్ని మండలాలు, SBI కి కొన్ని మండలాలు, కరీంనగర్ రూరల్ ఏరియాలో ఆంధ్రాబ్యాంకు, SBI కి, నిజామాబాద్ జిల్లాలో ఆంధ్రా బ్యాంకు, SBI, మెదక్ జిల్లాలో కార్పోరేషన్ బ్యాంకు, SBI, వరంగల్ జిల్లాలో కెనరా బ్యాంకు, SBI, విశాఖపట్నం లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SBI, వెస్ట్ గోదావరిలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SBI ఈ విధంగా ఏరియావైజ్ ఎలకేషన్ చేయడం జరిగింది. ఎందుకంటే overlapping కాకూడదని అన్ని ప్రాంతాలకు సంబంధించిన ప్రజానీకానికి ఇబ్బంది రాకూడదని ప్లానింగ్ డిపార్ట్‌మెంటు వాళ్లు ఈ విధంగా ఏరియా వైజ్ చేపట్టడం జరిగింది. మునిసిపల్ ఏరియాల్లో మరొక్కసారి టెండర్లు పిలవడం జరిగింది. టెండర్లలో తక్కువ రేటుకు ఎవరైతే కోట్ చేశారో వాళ్లకు ఇవ్వాలని నిర్ణయం చేయడం జరిగింది. ఒక్కరే చాలా తక్కువ రేట్లు కోట్ చేయడం జరిగింది కాబట్టి ఆ ప్రక్రియలో భాగంగానే చేస్తున్నాం. మునిసిపల్ ఏరియా, అర్బన్ ఏరియాకు సంబంధించి రూరల్ ఏరియాలకు సంబంధించి ఎలాట్ చేసిన విభాగంలో మల్టిపుల్ రిజిస్ట్రార్లను తీసుకోవడం జరిగింది. మస్తాన్‌వలీ గారు గుంటూరు పాపులేషన్‌లో వారి నియోజక వర్గంలో దాదాపు రెండు లక్షల పై చిలుకు జనాభా ఉన్నారని, క్యూలో ఎక్కువ సేపు నిలబడటం ద్వారా చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈరోజు ప్రతి పౌరుడికి యూనిక్ ఐడెంటిటీ కార్డు గురించి అవగాహన

పెరగడం వల్ల ప్రతీ రోజూ ఆ ఏజెన్సీలకు సంబంధించిన ఎన్‌రోల్‌మెంటు కేంద్రాల్లో భారీగా ఎన్‌రోల్‌మెంటు చేయాలనే ఆతృతతో క్యూలో నిలబడుతున్నారు. అలాంటి సమయంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎక్కువ స్థాయిలో ఎన్‌రోల్‌మెంటు సెంటర్లను ఏర్పాటు చేయాలని ఏజెన్సీలకు చెబుతున్నాం, రిజిస్ట్రార్లకు కూడా చెబుతున్నాం.

స్టేట్ గవర్నమెంటు షేర్ గురించి సభ్యులు అడిగారు. ఇది పూర్తి స్థాయిలో సెంట్రల్ గవర్నమెంటు చేసే కార్యక్రమం. స్టేట్ గవర్నమెంటు పరంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడం లేదు. టైమ్ ఫ్రేమ్ గురించి ఇంతకు ముందే చెప్పడం జరిగింది. రాబోయే ఆరు నెలల కాలంలో పూర్తి స్థాయిలో ప్రతి ఒక్కరికీ UIDAI నంబరు ఇవ్వడం జరుగుతుంది. ఎన్ని కంపెనీలు టెండర్లలో పాల్గొన్నాయని సభ్యులు ఉమామహేశ్వర రావు గారు అడిగారు, ఇంతకు ముందే వారికి జవాబు చెప్పడం జరిగింది. సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంటుకు సంబంధించి 7 పైలట్ డిస్ట్రిక్ట్స్‌కు సంబంధించిన అంశం చెప్పడం జరిగింది. ప్రక్రియ పూర్తి స్థాయిలో పూర్తయ్యే దిశలో ఉంది. రెండు సంవత్సరాల క్రితం ఈ ప్రక్రియను ట్రాన్స్‌పరెంట్‌గా టెండర్లను పిలిచి ఒక్కో ఎన్‌రోల్‌మెంటును రూ.29/-లకే చేయడం జరిగింది. ఇప్పుడు అర్బన్ ఏరియాల్లో అదే విధమైన ప్రక్రియను చేపట్టాలని మేము కూడా మరొక్కసారి అర్బన్ ఏరియాలకు, మునిసిపల్ ఏరియాలకు సంబంధించి టెండర్లు పిలవడం జరిగింది. ఎంత మంది నమోదు చేయించుకున్నారో కేంద్రాల వారీగా కూడా పూర్తి స్థాయి వివరాలు చెప్పడం జరిగింది.

ఫిబ్రవరి, 15వ తేదీ నుంచి సెంట్రల్ గవర్నమెంటు ఆదేశానుసారం కొద్ది రోజులు ఎన్‌రోల్‌మెంటు బంద్ చేయడం జరిగిందని తిరిగి ఏప్రిల్ 1 వ తేదీ నుంచి మొదలు పెట్టడం జరిగిందని భలాల్ గారు చెప్పారు.

جناب ڈی سریدھر بابو (Sri D.Sridhar Babu): اسپیکر صاحب! لوگوں کو راشن کارڈس کے بجائے راشن کوپنس جاری کئے گئے ہیں، لیکن کسی کے لئے راشن بند نہیں کیا گیا۔ اگر ایسا ہو تو ہم راشن شاپ ڈیلر کے خلاف ہر قسم کا ایکشن لیں گے۔ بلعلہ صاحب! اگر آپ کے پاس کوئی specific instance ہو، تو آپ complaint دیجئے، ہم اس ڈیلر کے خلاف کاروائی شروع کریں گے۔ کسی کو راشن سے محروم نہیں کیا گیا ہے، سب کو راشن کوپنس جاری کئے گئے ہیں۔

బయోమెట్రిక్ విధానం రావడం వలన వివరాలు సేకరించడానికి సమయం అయిపోతుందని వెంటనే ఇవ్వాలని రేషన్ కూపన్లు ఇచ్చాం. రేషన్ కూపన్లు రేషన్ కార్డుల పరంగానే తీసుకున్న నిర్ణయం. Ration coupon is equivalent to ration card.

(శ్రీ పి.కేశవ్‌చే అంతరాయం)

సార్, మాట్లాడేటప్పుడు ఇదేమిటి? ఇది ముఖ్యమైన ప్రాజెక్టు. ప్రతీ పౌరుడికీ తన జీవితాంతం ఉపయోగపడే కార్యక్రమం ఇది. నేను అన్ని చెప్పాను. This is a unique project. Every citizen has to carry this card. Through their questions, I just thought of bringing more awareness in the public. If they do not want to bring awareness among the public and if they want to politicize it, we are ready to answer this is a unique project. Every citizen has to carry this. If they don't want to bring awareness among the Public if they want to politicize this, I am ready to answer that also. ఆధార్ కార్డు ఒక మంచి ప్రక్రియ. ప్రజల్లో అవగాహన కల్పించడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నాం. సభ్యులు విజయ ప్రసాద్ గారు టైమింగ్స్ సరిగా లేవని చెప్పారు. ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండే కార్యక్రమం చేస్తున్నాం. మల్టీపర్పస్ కార్డు ఇవ్వడానికి ఎలక్ట్రిసిటీ బిల్స్, పాన్ కార్డు ఇవన్నీ తీసుకుని ముందుకు పోవాలని ప్రయత్నం చేస్తున్నాం. కూపన్ల పరంగా ఏదన్నా స్పెసిఫిక్ కంప్లైంట్ ఉంటే సభ్యులు లక్ష్మీ నారాయణ గారు నా దృష్టికి తీసుకు వస్తే తప్పకుండా నిర్ణయం తీసుకొని బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(శ్రీ పి.కేశవ్‌చే తిరిగి అంతరాయం)

అధ్యక్షా, సభ్యులకు అసలు ఓపిక లేదు. ఇంత మంచి కార్యక్రమం గురించి దీర్ఘంగా చెబుతున్నా వినే ఓపిక లేదు.

శ్రీ పి.కేశవ్ః సార్, మంత్రి గారు ఎంత చెప్పినా వినడానికి నాకు అభ్యంతరం లేదు. తరువాత ప్రశ్నలు సింగిల్ సప్లమెంటరీకి పోతాయి. సార్, మంత్రి గారు చాలా తెలివైన వాళ్లు. దాంట్లో మాకేమీ అనుమానం లేదు. అయితే దురదృష్ట వశాత్తూ ఇవతల కూడా తెలివైన వాళ్లున్నారు.

మిస్టర్ స్పీకర్ ః అది దురదృష్టం ఎందుకవుతుంది?

శ్రీ పి.కేశవ్ ః వారు చాలా సేపు స్మార్ట్ కార్డు అంటున్నారు. No doubt. మంత్రి గారి స్మార్ట్ కార్డు ఏమో గానీ, పనితీరు అంత స్మార్టు కాదు. అదెలా ఉందంటే మంత్రి గారు మార్చికి ఇవ్వాల్సింది ఇవ్వలేక పోయాం సెప్టెంబర్ అన్నారు. ఫెయిల్ అయ్యే విద్యార్థి మార్చి, సెప్టెంబరు లాగే ఈ ఫెయిల్ అయ్యే ప్రభుత్వం కూడా అన్ని డెడ్‌లైన్లు మార్చి, సెప్టెంబరు, మార్చికే పెట్టింది. సార్, నేను చాలా స్పెసిఫిక్‌గా అడిగాను. కానీ మంత్రి గారు డిమాండ్స్‌కి చెప్పినట్లు చెప్పారు కానీ అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. రిజిస్ట్రార్లలో స్టేట్ సివిల్ సప్లైస్ షేర్ ఎంత, ఇతరుల షేర్ ఎంత అని అడిగితే ఇతరులకు ఎంతిచ్చారో మేము దాంట్లో తలదూర్చట్లేదు, టెండర్లు పెట్టడం లేదు అంటున్నారు. సార్ అక్కడే ఉంది crux. ఇవేళ స్టేట్ ప్లానింగ్ బోర్డు ఎలాట్ చేస్తున్నది. దాంట్లో మీరెందుకు తల దూర్చరు? అది మీ వ్యవహారం. ఈ సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు రూ.23/- ల నుంచి రూ.29/-లు ఒక్కో కార్డుకిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం

ఇచ్చే దాంట్లో మనకు రూ.25/-లు మిగులుతున్నది. అదే బ్యాంకులు రూ.44/-ల నుంచి రూ.49/-లకి ఇస్తున్నారు. ఇక్కడ జిల్లాల్లో ఏ వ్యవస్థ బ్యాంకులు చేయాలి, ఏ వ్యవస్థ సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంటు చేయాలో స్టేట్ ప్లానింగ్ బోర్డు నిర్ణయించాలి. ప్రభుత్వం నిర్ణయించాలి కానీ ప్రైవేట్ సాఫ్ట్‌వేర్ కంపెనీలు నిర్ణయిస్తున్నాయి. ఎందుకంటే బ్యాంకుల కంటే వాళ్లకు లాభాలు పెరుగుతాయి కాబట్టి. అంటే నిర్ణయించాల్సిన ప్రభుత్వం మేము తల దూర్చమని నిస్సిగ్గుగా, నిర్లజ్జగా ఈ శాసన సభలో చెప్పకుంటున్నది. రాష్ట్రానికి రావలసిన మిగులును, ఆదాయాన్ని కూడా కాపాడ లేకుండా మంత్రి గారు సుదీర్ఘమైన ఉపన్యాసం చెబితే మాకు వినడానికి అభ్యంతరం లేదు. మీరు ఈ సింగిల్ సప్లిమెంటరీ మీద రాత్రి దాకా సభను నడపండి. మీరు ఎందుకు సకాలంలో మీ సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు టెండర్ రేటుకే ఇతర రిజిస్ట్రార్ల చేత ఇన్‌సిస్ట్ చేయలేకపోయారు? ఏ జిల్లాల్లో ఏ బ్యాంకులు చేయాలనేది ప్రైవేట్ కంపెనీలు డిసైడ్ చేసాయి. దాన్ని నియంత్రించ లేకపోవడం మీ తప్పు. దానికి ముందు సమాధానం చెప్పమంటున్నాం.

రెండవ విషయం టార్గెట్ డేటు. ఫెయిల్ అయిన వాళ్లకు మీరేమి పనిష్మెంటు ఇస్తున్నారు? First of its kind అంటున్నారు. లేదు సార్. ఈ రాష్ట్రంలో ఇంతకు ముందే కార్డుల మీద పెద్ద ప్రహసనం జరిగింది. కోట్ల రుపాయలు ఖర్చు పెట్టాం. నిరుపయోగంగా ఉన్నాయి. దాన్నుంచి మనం గుణపాఠాలు నేర్చుకోలేదు. మళ్లీ అయిన వారికి కట్టబెట్టే విషయంలో మొదటి సారి ఈ ప్రక్రియను ముందుకు తీసుకున్నాం. పూర్తి వివరాలు లేకుండా ప్రైవేటు కంపెనీలు డమ్మీ ఎంట్రీలు వేసి బిల్లు చేసుకుంటున్నాయి. దాని మీద ప్రభుత్వానికి నియంత్రణ లేదు. బిల్లింగ్ జరిగిపోతున్నది. డీడూప్లికేషన్‌లో వస్తే ఖర్చు మాత్రం ప్రభుత్వమే భరించే పరిస్థితిలోకి వచ్చింది. ఇంత వరకూ ఎన్ని కంపెనీలకు పెనాల్టీలు వేశారు? టార్గెట్ డేటు దాటిన వారిని ఏమి చేశారు? వీటన్నింటికీ మించి ఇవాళ పెద్ద అయోమయ పరిస్థితి ఏమిటంటే కేంద్రం మేము ఈ ప్రక్రియను నిలిపివేస్తామని ఒక స్పష్టమైన ప్రకటన చేసింది. కేంద్రం నిలిపి వేసినప్పుడు మీరు ఈ ప్రక్రియను కొనసాగిస్తారా? ఒకవేళ కొనసాగిస్తే మీరు చేసేది ఏ రకంగా ఉపయోగంలోకి తీసుకు వస్తారు? మేము యూనిక్ నెంబరును ఇవ్వడం ఆపేస్తున్నామని ఒకవేళ చిదంబరం గారు ప్రకటన చేస్తే దాన్ని మీరు ఏ రకంగా ముందుకు తీసుకుపోతారు? వీటి మీద స్పష్టమైన సమాధానం మంత్రి గారు చెప్పాలి.

جناب احمد بن عبداللہ بلعلہ (Sri Ahmed Bin Abdullah Balala): صاحب! منسٹر صاحب نے کہا کہ آدھار کارڈ کو ایک multi-purpose کارڈ بنایا جا رہا ہے، اس لئے راشن کارڈس جاری نہیں کئے جا رہے ہیں، جبکہ آدھار کارڈ میں income کا کوئی clause ہی نہیں ہے۔ اس میں کوئی identity ہی نہیں ہے کہ یہ آدھار کارڈ BPL کے لوگوں کے لئے ہے۔ آپ نے اس کے لئے راشن کارڈس جاری کرنا چھوڑ دیا۔ میں جاننا چاہتا ہوں کہ آپ نے agencies کو کس حساب سے allotment کیا ہے، آیا district level پر allot کیا ہے، یا پھر mandal level پر allot کیا ہے، یا پھر کارڈس کی تعداد کی بنیاد پر allot کیا ہے۔ یہ کام systematic نہ ہونے کی وجہ سے لوگوں کو بہت تکلیف ہو رہی ہے۔ لوگوں کو آڈھار کارڈس کے لئے enrolment کر کے 8-8 مہینے ہو چکے ہیں، لیکن آج تک ان کو آدھار کارڈس جاری نہیں کئے گئے۔ آپ آدھار کارڈس کا بہانہ بنا کر لوگوں کو راشن కارڈس جاری نہیں کر رہے ہیں۔

ఉ.9.40

శ్రీ డి. శ్రీధర్‌బాబుః అధ్యక్షా, ఈ రోజు మల్టిపుల్ రిజిస్ట్రార్లను పెట్టాలన్నది సెంట్రల్ గవర్నమెంట్ తీసుకున్న నిర్ణయం. త్వరగా చేయాలి, మార్చిలోపు పూర్తి స్థాయిలో కంప్లీట్ చేయాలని ప్లానింగ్ డిపార్టుమెంట్ వారు మల్టిపుల్ రిజిస్ట్రార్స్‌ని పిలవడం జరిగింది. ఆ మల్టిపుల్ రిజిస్ట్రార్స్‌కు డివిజన్స్ కేటాయించడం జరిగింది. రూ. 25 నుండి రూ.29 వరకు చేస్తున్నప్పుడు మాకు బాధ్యత లేదా, వారెందుకు చేయరని అడిగారు. ఈ రోజు రూ.25 కు టెండర్లు పిలిస్తే, ఒక్క సాఫ్ట్‌వేర్ కంపెనీ తప్ప, మిగతావన్నీ కూడా ఎవ్వరూ కూడా రూ.35 కంటే తక్కువగా అర్బన్ ఏరియాలో కోట్ చేయలేదు. ఏవిధమైన నిర్ణయాలు తీసుకోవాలనే విషయమై కమిటీని కూడా వేయడం జరిగింది. లా డిపార్టుమెంట్‌కు పంపించాం. ఈ రోజు మా మున్సిపల్ ఏరియాకు సంబంధించి చెల్లించిన దాంట్లో రూ.29 కంటే తక్కువగా ఎవ్వరూ రాలేదు. కాబట్టి, ఈ ఇబ్బందులున్నప్పుడు మల్టిపుల్ రిజిస్ట్రార్స్ ద్వారా పూర్తి స్థాయిలో నమోదు కార్యక్రమం చేయాలన్న ఉద్దేశంతోనే మేం చేస్తున్నాం. మిగతా రిజిస్ట్రార్స్ విషయంలో ఎక్కడెక్కడైతే లోటుపాట్లున్నాయో, విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేశాం, దాని ద్వారా లోటుపాట్లను సవరించుకోవాలనే ఆదేశాలు ఇస్తున్నాం. అయితే, ఈ విషయంలో మేము సెంట్రల్ గవర్నమెంట్ వారిని క్లారిఫికేషన్ అడిగాము. ఎంతవరకు మా రోల్‌ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అడిగాము. వారు క్లారిటీ ఇవ్వడం జరిగింది. మల్టిపుల్ రిజిస్ట్రార్స్ కూడా ఈక్వలెంట్‌గా ఎన్‌రోల్ చేసే అవకాశమివ్వాలన్నారు. ఆ ఆదేశానుసారం చేయడం జరుగుతోంది. ఈ రోజు ఆ మల్టిపుల్ రిజిస్ట్రార్స్ ఎవ్వరికిస్తున్నారో, ఎవ్వరికేం చేస్తున్నారో బాధ్యత లేకుండా మేం మాట్లాడటం లేదు.

రేటు విషయానికొస్తే, దాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రమేయం లేదని చెప్పడం జరిగింది. ఆ విషయంలో కూడా స్పష్టంగా మేం ముందుకు వెళుతున్నాం. ఎక్కడైనా మాకు సంబంధించి మేం ఎన్‌రోల్‌మెంట్ చేసిన దాంట్లో టెండర్ల ప్రక్రియ ద్వారా కాకుండా ఎవరికైనా ఇవ్వడం జరిగిందా అని అడుగుతున్నాను. అదే మల్టిపుల్ రిజిస్ట్రార్స్ విషయంలో ఎవరికైనా అనుమానం వుంటే, రేటు ప్రక్రియ భాగంలో ఏ విధంగా చేస్తున్నారనే అనుమానం వుంటే అది సెంట్రల్ గవర్నమెంట్ తీసుకోవాల్సిన నిర్ణయం. మా వరకు మేం సెంట్రల్ గవర్నమెంట్ దృష్టికి కూడా తీసుకువెళ్లాం. ఈ రోజు మేము రూ.29కి, రూ.25కి చేస్తున్నప్పుడు పూర్తి స్థాయిలో ఈ రేటుని వారు నిర్ధారించాలని చెప్పడం జరిగింది. వేరే ఇతర రాష్ట్రాలకి సంబంధించిన మల్టిపుల్ రిజిస్ట్రార్స్ ఈ విధంగా చేస్తున్నారు కాబట్టి, సహకరించి కేంద్రంలో తీసుకున్న నిర్ణయం మేరకు వచ్చే సంవత్సరంలో పూర్తి స్థాయిలో ఈ యూఐడిఏ నెంబర్లు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ మల్టిపుల్ రిజిస్ట్రార్లని పెట్టాం. అందరికీ కూడా సహకరించమని వారు చెప్పడం జరిగింది. మాకు బాధ్యత లేకుండా కాదు. మా బాధ్యతతో ప్రతి రూపాయి కూడా సెంట్రల్ గవర్నమెంట్ అయినా, స్టేట్ గవర్నమెంట్ అయినా ట్యాక్స్ బేస్డ్ మనీ విషయంలో చర్యలు కూడా తీసుకుంటున్నాం. మేం ఒక మాట మనవి చేస్తున్నాను. ఏదేమైనా ఆ ప్రధానమైన ప్రశ్నకు సంబంధించి రేట్ల విషయంలో తప్పకుండా ఎక్కడ, ఏవిధమైన చర్యలు తీసుకోవాల్నో, ఏ విధంగా మల్టిపుల్ రిజిస్ట్రార్లు వారి దృష్టికి తీసుకురావాల్నో, ఏవిధమైన ఆలోచన చేయాల్నో మా ప్లానింగ్ డిపార్టుమెంట్ ఆల్‌రెడీ ఆ ప్రక్రియలో వుంది. స్టేట్ సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు రూ.25 నుండి రూ.29 కి చేస్తున్నప్పుడు, ఇతర రిజిస్ట్రార్లు కూడా ఆ విధమైన కార్యక్రమం చేస్తే బాగుంటుందనే ఆలోచన నివ్వడం జరిగింది. ఆ ప్రక్రియ కూడా ఇంకా ఎక్కడా పూర్తిస్థాయిలో కాలేదు. వారు పత్రికల్లో వచ్చింది చెబుతున్నారు. నేను ఈ రోజు ఉన్న వాస్తవాన్ని చెబుతున్నాను. ఎన్రోల్‌మెంట్ డిసెంబరులోనే వారు ఆపేశారు. కేంద్ర మంత్రివర్యులు చిదంబరం గారి స్టేట్‌మెంట్ తరువాత మల్టిపుల్ రిజిస్ట్రార్లు ఎన్రోల్‌మెంట్ ఆపివేయడం జరిగింది. ఆ గందరగోళం నుండి బయటకు రావాలనే ఉద్దేశంతోనే..

(ఈ సందర్భంలో కొందరు తెలుగుదేశం పార్టీ సభ్యులు 'ఈ విషయంలో మీరు ఫెయిలయ్యారు ' అని అనసాగారు)

పాస్ అని ఫెయిల్ అని కాదు. గుర్తుపెట్టుకోవాలి. తెలుగుదేశం ఫెయిలైపోయింది. అందుకే అక్కడే కూర్చుంది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఫెయిల్ కాలేదు. ఏవైనా తప్పులుంటే సవరణ చేసుకుని ఇక్కడే కూర్చుంటాం. దయచేసి మీరు ఆలోచన చేయండి. అధ్యక్షా, ఈ రోజు మేం చెబుతున్నాం. బలాల గారు చెప్పారు. ఏవిధంగా ఐడెంటిటి తీసుకోవాలని అడిగారు. ఈ ఆధార్ కార్డు అనేది ఐడెంటిటి కోసమే అధ్యక్షా. ఒక చిన్న కన్ఫ్యూజన్ డిపార్టుమెంటు ద్వారా ఏర్పడింది. ఆధార్‌కార్డు గాని, నెంబర్ గాని తీసుకువచ్చినప్పుడు మాత్రమే హైదరాబాదు, సికింద్రాబాదుకు సంబంధించిన నగర పౌరులకి

రేషనిస్తామని చెప్పడం జరిగింది. దానికి కూడా రెండోరోజు క్లారిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఎవ్వరికీ ఈ ఆధార్ కార్డులు పూర్తి స్థాయిలో రాలేదు కాబట్టి, ప్రస్తుతమున్న రేషన్ కార్డు ద్వారానే రేషన్ ఇవ్వాలి, రేషన్ కూపన్ ద్వారానే రేషనివ్వాలని ఆదేశాలివ్వడం జరిగింది. If there is any confusion, we will try to set it right. డిపిల్ సెంటరే ఆధార్ కార్డు సెంటరు సార్...

MR. SPEAKER: Leave it at that.... Next Question

## ఆరోగ్యశ్రీ క్రింద డయాలసిస్

ప్రశ్న నెం.12(4631)

సర్వశ్రీ పి.రవి (పూతలపట్టు), సి. లింగయ్య (నక్రేకల్), టి. నందీశ్వర్ గౌడ్ (పఠాన్‌చెరు), ఎం.షాజహాన్ బాషా (మదనపల్లె), ద్రోణంరాజు శ్రీనివాసరావు (విశాఖపట్నం దక్షిణం)– గౌరవనీయులైన వైద్య, విద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ఆరోగ్యశ్రీ పథకం క్రింద కార్పోరేటు ఆసుపత్రులు చేపట్టిన డయాలసిస్ నిమిత్తం ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్న విషయం వాస్తవమేనా ;

ఆ) అట్టి డయాలసిస్ చేయటానికి ఏవైనా పరిమితులు ఉన్నాయా ;

ఇ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**వైద్య విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రివర్యులు (శ్రీ కొండ్రు మురళీ మోహన్):**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

MR. SPEAKER: The next question is very important. All the Members want to speak on that. Let me complete this first.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావుః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఈ డయాలసిస్ పేషెంట్స్ విషయంలో వివరణనివ్వడం జరిగింది. ముఖ్యంగా వైద్యం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, ప్రస్తుత ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమాన్ని ఇంకా చక్కగా నడపాలనే ఉద్దేశంతోనే కొండ్రు మురళీ మోహన్ గారు రాష్ట్ర మంత్రిగా ప్రత్యేకంగా దీని మీద దృష్టి సారిస్తున్నందుకు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ ఆరోగ్యశ్రీ వైట్ రేషన్ కార్డు హోల్డర్స్‌కు, డయాలసిస్ రోగులకు కార్పోరేట్

ఆసుపత్రులకు వెళుతుంటే కొన్ని ఆంక్షలు విధిస్తున్నారు. ఈ ఆంక్షలు విధించినందు వల్ల వాళ్లు కొన్ని ఇబ్బందులు పడుతున్నారు. అట్లాంటివేవైనా మీ దృష్టికి వచ్చాయా? వస్తే, మీరేమైనా చర్యలు తీసుకున్నారా అన్నది మొదటి ప్రశ్న. రెండవది, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డయాలసిస్ పెట్టడం వల్ల అది పేదవాళ్లకు చాలా చేరువైంది. ఉదాహరణకు కేజీహెచ్‌లో ఈ సౌకర్యం పెట్టడం వల్ల పేదలకు చాలా ఉపయోగంగా వుంది. అలాగే ఇది ఇతర ప్రాంతాలకు వర్తింపచేసేలా... మొన్ననే మీరు అరకు, పాడేరు వంటి గిరిజన ప్రాంతాలకు వెళ్లారు. అక్కడ కూడా ఒక డయాలసిస్ సెంటరు, అలాగే మైదాన ప్రాంతాలలో కూడా ఒకట్రెండు చోట్ల ఇలాంటి డయాలసిస్ సౌకర్యాన్ని పెడితే వికేంద్రీకరణ జరుగుతుంది. ఇట్లాంటి ప్రతిపాదనలేమైనా వున్నాయా అని గౌరవ మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి) ః అధ్యక్షా, ధన్యవాదాలు. మంత్రి గారి సమాధానమేమంటే కార్పోరేట్ ఆసుపత్రులకు డయాలసిస్ కోసం కోట్ల రూపాయలు ఇచ్చారా అంటే లేదన్నారు. దీనికేమన్నా పరిమితులున్నాయా అంటే లేదు అని అన్నారు. అసలు నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఈ కార్పోరేట్ ఆసుపత్రుల్లో డయాలసిస్ పర్మిట్ చేశారా? పర్మిట్ చేస్తే, ఇప్పటిదాకా ఎంతమందికి డయాలసిస్ చేయించుకునేందుకు సహకారం దొరికింది. ఎంత డబ్బు ఖర్చుపెట్టారు? It leads to second step for kidney transplantation. ఈ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను ఈ రాష్ట్రంలో ఎంతమందికి ఆరోగ్యశ్రీ పథకం క్రింద చేశారు? దాని ఫాలో అప్‌గా పోస్ట్ ఆపరేషన్ విషయమై ఆ ఆసుపత్రుల మీద నియంత్రణ ఏమైనా వుందా? మూడవది, ఈ ఆరోగ్యశ్రీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో తీసుకుంటే ఉదాహరణకు మా దగ్గర 100 పడకల ఆసుపత్రి వుంది. ఈ 100 పడకల ఆసుపత్రుల్లో కూడా ప్రభుత్వ పరంగా డయాలసిస్ చేయలేకపోతే, పేదవాళ్లకు జబ్బులొస్తే, వాళ్లు కార్పోరేట్ ఆసుపత్రులకు పోతే, వాళ్లు అక్కడ పెట్టే నిబంధనలు గాని, వాళ్లు చూపే నిర్లక్ష్య భావం గాని చాలా మంది పేషెంట్లు ఇంక దేవుడు మమ్మల్ని తీసుకుపోతున్నాడని వెళ్లిపోతున్నారే తప్ప ఆరోగ్యశ్రీ క్రింద వాళ్లకు ప్రయోజనం జరగడం లేదు. గవర్నర్ గారి అడ్రస్‌లో కూడా ఈసారి చెప్పారు. ఆరోగ్యశ్రీని ఇంకా ఇంప్రూవ్ చేస్తాం, హైదరాబాదు వచ్చి హెల్త్ టూరిస్ట్ హబ్‌గా మారిందని చెప్పారు. నేను అడుగుతున్నాను. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం ఈ వంద పడకల ఆసుపత్రుల్లోనైనా ఈ డయాలసిస్‌కు గాని, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు గాని చర్యలు తీసుకుంటారా, డబ్బులు కేటాయిస్తారా, ఆసుపత్రులు అనారోగ్యంతో వున్నాయి, వాటికి కొంచెం చికిత్సలు చేయండి సార్.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ..

ఉ.9-50

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): I would not ask any question but I just want to give one advise to the Hon'ble Minister in this regard.

In this Arogysri Dialysis, they do dialysis two or three types. But actually, the patient requires 8 times in a month. For that, I would like to request the Hon'ble Minister to give necessary instructions to the Arogysree people to increase the dialysis.

One more thing is in acute renal failure, the amount which is sanctioned for this is Rs. 20,000/-. It is very less. This Rs.20,000/- goes for buying the medicines only. If that amount is increased from Rs.20,000/- to Rs.50,000/-, it will be a benefit to the poor people.

This is the only suggestion which I would like to make.

MR. SPEAKER : On the next question, lot of Members want to speak.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ : అధ్యక్షా, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి గారు ఈ ఆరోగ్య శ్రీ మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టడం జరిగింది. దాంట్లో భాగంగానే, డయాలసీస్ కోసం ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యంతో బి-బోర్న్ అనే కంపెనీని తీసుకోవడం జరిగింది. ఇప్పటికే ఫేజ్-I లో 111 డైయాలసిస్ యూనిట్లను ప్రారంభించడం జరిగింది. గాంధీ అసుపత్రిలో -18, ఉస్మానియా అసుపత్రిలో -15, కేజీహెచ్ విశాఖపట్నంలో-10, గుంటూరు జనరల్ అసుపత్రిలో-10, కాకినాడలో-8, శ్రీకాకుళం రిమ్స్‌లో -10, విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీలో -10, వరంగల్ గవర్నమెంటు అసుపత్రిలో- 8, తిరుపతిలో -8, అనంతపురం -4 చొప్పున ఫేజ్ -I లో పెట్టడం జరిగింది. అలాగే ఫేజ్-II లో ఓంగోలు-10, నెల్లూరు-12, కడప-6, విజయనగరం-5 చొప్పున ఇప్పుడు ఇన్‌స్టాల్ చేస్తున్నాము. మహబూబ్ నగర్-6, నిజామాబాద్-6, ఏలూరు-10 ఈ విధంగా 55, మొత్తం 166 యూనిట్లను ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే, గిరిజన ప్రాంతాల్లో కూడా ఇలాంటి యూనిట్లను ఏమైనా ఏర్పాటు చేస్తారా అని సభ్యులు శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు అడిగారు. దీనికి ఒక సమస్య ఉంది. ప్రొఫెషనల్ నెఫ్రాలజిస్టులు కావాలి. నెఫ్రాలజిస్టులు చాలినంత మంది మనకు లేకపోయినప్పటికీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నారు. ఇప్పటికే 155 యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ప్రతి డైయాలసీస్‌కి రూ.1200 చొప్పున ఇస్తున్నాం. ఒక నెలలో ఎనిమిది సర్జరీలు చొప్పున రూ.10 వేల వరకు చేయించుకునే విధంగా ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే ఒక సంవత్సరంలో ఒక కుటుంబానికి రూ.2 లక్షల వరకు ఆరోగ్య శ్రీ పథకంలో ఉపయోగించుకునే విధంగా ప్రభుత్వం నిర్ణయించింది.

ఓవరాల్‌గా ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు దాదాపు 83,206 డయాలసిస్‌లు చేయడం జరిగింది. దీనిలో కార్పొరేట్ అసుపత్రుల్లో 8,452 మంది రోగులకు 54,202 డయాలసిస్ చేయడం ద్వారా రూ.54 కోట్లను ఖర్చు పెట్టడం జరిగింది. అదే ప్రభుత్వ అసుపత్రుల్లో 4,531 మంది రోగులకు 29,004 డయాలసిస్ చేయడం ద్వారా రూ.29 కోట్లను ఖర్చు పెట్టడం జరిగింది. దాదాపు ఇప్పటికే ప్రభుత్వ

అసుపత్రుల్లో ఈ ఎక్విప్‌మెంట్స్‌ను పెట్టాము. ఇవి పీపీపీ పద్ధతిలో మంచి సిస్టంను పెట్టడం వల్ల, చాలా వరకు అందరికీ మంచిగా అరోగ్యం అందుతుంది. డైయాలసీస్ విషయంలో అందరూ కూడా చాలా సంతృప్తికరంగా ఉన్నారు. ఏది ఏమైనా గౌరవ సభ్యుల ప్రాంతాల్లో ఇంకా ఏవైనా ఇబ్బందులుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినట్లయితే, ఖచ్చితంగా దాని మీద ఫర్దర్‌గా ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నం చేస్తాం. అదే విధంగా ఇప్పుడిచ్చిన ఈ డయాలసిస్‌లో కూడా ఇంకా కొన్ని క్రొత్త కంపెనీలు వస్తున్నాయి. కాబట్టి, క్రొత్త యూనిట్లను తక్కువ ఖర్చుతో పెట్టడమే కాకుండా, మంచి మేలైన ఆరోగ్యాన్ని ఇవ్వడానికి కూడా ఈ ప్రభుత్వం ముందుంది. ఈ ఆరోగ్య శ్రీ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు స్పష్టంగా ఉన్నారు. ఎన్ని కోట్లయినా ఖర్చు పెట్టడానికి గ్రీన్ ఛానల్‌ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

అదే విధంగా గౌరవ సభ్యులు శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి గారు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కి సంబంధించి ఒక ప్రశ్న అడిగారు. ఈ కిడ్నీ ట్రాన్స్‌ప్లంటేషన్ అనేది ఆరోగ్య శ్రీ లో రాలేదు. చాలా వరకు అది ఖర్చు ఎక్కువ కాబట్టి, సిఎం రిలీఫ్ ఫండ్‌ను ఇస్తున్నాం. అలాగే, ఈ కిడ్నీ ట్రాన్స్‌ప్లటేషన్‌కి స్పెషలైజ్డ్‌గా కొన్ని అసుపత్రులు మాత్రమే చూస్తున్నాం. అలాగే రాష్ట్రంలో కిడ్నీ ట్రాన్స్‌ప్లంటేషన్‌లు చాలా స్ట్రిక్ట్‌గా డిఎంఇ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. వచ్చిన రోగికి సంబంధించిన వారి బంధువులు ఉంటే కచ్చితంగా ఆ బంధువులను ట్రాన్స్‌ప్లంటేషన్‌కి సంబంధించిన అన్ని ప్రశ్నలను అడిగి, ఆ కమిటీ నిర్ణయిస్తుంది. మరి బందువులు కాకుండా బయటి వాళ్లయితే, ఆ ప్రతిపాదనలు ప్రభుత్వానికి వచ్చిన తర్వాత ప్రభుత్వం మరలా రీ-ఎంక్వైరీ చేసి తక్కువ పర్సెంటేజ్ అంటే.. 10 పర్సెంటు మెంబర్స్‌కి ఎలా చేయడం జరుగుతుంది. అది కూడా ప్రజాప్రతినిధులు వచ్చి చూసి ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ చేసిన తర్వాత మరలా కమిటీ సమావేశమై, ట్రాన్స్‌ప్లంటేషన్ విషయంలో రోగులకు కొంత సహాయం చేయడం జరుగుతుంది.

MR. SPEAKER : On the request of Sri Akbaruddin Owaisi, for increasing the number of dialysis.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ ః అధ్యక్షా, అవి కూడా నెలకు ఎనిమిది వరకు ఇప్పటికే ఇవ్వడం జరుగుతోంది. అయినప్పటికీ సభ్యులు శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ గారు చెప్పారు కాబట్టి, ఏ అసుపత్రిలోనైనా నిర్లక్ష్యం చేస్తే, వెంటనే వారి మీద చర్యలు తీసుకుంటాం. మరలా అన్ని కార్పొరేట్ ఆసుపత్రులకు ప్రభుత్వ ఆసుపత్రులకు ఒక సర్క్యులర్‌ను కూడా జారీ చేస్తాం. నెలకు ఎనిమిది వరకు ఎలిజిబులిటీ ఉంది కాబట్టి, వాటిని ఖచ్చితంగా చేయమని వారికి ఆదేశాలు జారీ చేస్తాం.

MR. SPEAKER : So, 8 dialyses per person in a month means two dialyses a week in all the hospitals. So more members wanted to talk on this question. We are running short of time.

SRI AKBARUDDIN OWAISI : But the patient requires dialyses thrice in a week instead of twice. The second question is acute renal failure. In the acute renal failures also, the package is Rs. 20,000/-. It gets exhausted in 3 days. For that 10 dialyses are permitted by Arogyasree. 10 dialyses are not enough. Again in three days, the patient will be discharged. Let us have complete treatment for the patient. Half treatment and discharging is not good. In these acute renal failure cases, the amount should b e increased from Rs.20,000/- to Rs. 50,000/- and the dialysis, three times per week may be permitted.

శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి : అధ్యక్షా, ఈ ఆరోగ్య శ్రీ అనేది డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు పేద వాళ్లకు ఇచ్చిన ఒక ధీమా సార్. దాంట్లో దాదాపుగా 153 జబ్బులను..

(ఈ సందర్భంలో ' కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది' అని ట్రెజరీ బెంచీల నుండి వినిపించింది)

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి హయంలో వచ్చిందని చెబుతున్నాము. కాదని చెబితే మంచిదే. డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ప్రవేశ పెట్టిన ఈ పథకం ద్వారా దాదాపు 153 జబ్బులను ప్రైవేటు అసుపత్రిలో కాకుండా గవర్నమెంటు అసుపత్రిల్లో వైద్యాన్ని పొందే విధంగా మార్చడం జరిగింది. ఈ రోజు ప్రైవేటు అసుపత్రిల్లో కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోడానికి – ప్రభుత్వ ఆసుపత్రులను ఏ మేరకు స్ట్రెంగ్తెన్ చేశారని అడుగుతున్నాను. అలాగే, ఎలాంటి సౌకర్యాలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో కల్పించారని గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

ఎందుకంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో చాలా చోట్ల మందులు లేవు, డాక్టర్లు లేరు. ఈ జబ్బులన్నింటినీ ప్రభుత్వ ఆసుపత్రులకు డైవర్ట్ చేసినప్పుడు, ప్రభుత్వ ఆసుపత్రులను ఏ మేరకు ప్రభుత్వం స్ట్రెంగ్దెన్ చేస్తుంది? దాని మీద ఉన్న విధానమేమిటో స్పష్టం చేయాల్సిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

MR.SPEAKER: The question is about dialysis in Arogyasri but not Arogyasri direct.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, యాక్సిడెంట్ జరిగి ఆసుపత్రికి వెళ్లితే ఆరోగ్యశ్రీలో తీసుకుంటూనే అన్ని రకాల వైద్యాలు చేయడం లేదు. అంటే..

MR.SPEAKER: I am sorry, Read the question first. క్వశ్చన్ దేని పైన ఉంది?

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అంటే డైయాలసీస్‌తో పాటు ఆరోగ్య శ్రీలో అన్ని జబ్బులకు వర్తింపజేస్తే బాగుంటుంది.

MR.SPEAKER: He has not understood the question.

శ్రీ పి.కిష్టారెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు జవాబు చెబుతూ, వేరే ప్రభుత్వ అసుపత్రుల్లో కూడా డయాలసిస్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మిగిలిన జిల్లాల విషయమేమో గానీ, మెదక్ జిల్లాలో మాత్రం ఎక్కడా లేదు. నేను ఒక్కటే అడుగుతున్నాను. సంగారెడ్డి ఆసుపత్రిలో కూడా డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారా? లేదా? అని అడుగుతున్నాను.

శ్రీ బి.గురునాథరెడ్డి (అనంతపురం-అర్బన్): అధ్యక్షా, గతంలో డైయాలసిస్ యూనిట్ల గురించి మా అనంతపురంలో చాలా ఇబ్బందులు ఉండేవి. సుదర్శన్ రెడ్డి గారు మంత్రిగా ఉండి మా ప్రాంతానికి విచ్చేసినప్పుడు, మంత్రులు రఘువీరా రెడ్డి గారు, శైలజానాథ్ గారు స్పందించి మా అందరి కోరిక మేరకు నాలుగు డయాలసిస్ యూనిట్లను మంజూరు చేయడం జరిగింది. కానీ, నాలుగు యూనిట్లను ఇవ్వగలిగారు గానీ దానికి సంబంధించిన టెక్నీషియన్స్ లేకపోవడం వలన, ఆ డయాలసిస్ యూనిట్‌ను ఉపయోగించి ఒక మనిషి చనిపోవడం జరిగింది. కాబట్టి, మా రిక్వెస్ట్ ఏమంటే, ఆ డయాలసిస్ యూనిట్లను ఉపయోగించగలిగే అనుభవం, అర్హత ఉన్న టెక్నీషియన్స్‌ను ఇవ్వమని కోరుతున్నాను. ఎందుకంటే మా అనంతపురం జిల్లా చాలా పేద జిల్లా సార్.. ఎక్కడికి వెళ్లాలన్నా రెండొందల కిలో మీటర్లు వెళితేగానీ డయాలసిస్ చేయించుకునే అవకాశం లేదు. కాబట్టి, మా అనంతపురం జిల్లాకు టెక్నీషియన్స్‌ను నియమించాల్సిందిగా గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

ఉ. 10.00

శ్రీ కొండ్రు మురళీ మోహన్: అధ్యక్షా, నేను ఇందాక మాట్లాడేటప్పుడు చిన్న పొరపాటు మాట్లాడాను. పేషెంటుకు అవసరమైతే 6 నుంచి 13 వరకు డయాలసిస్‌లు చేయడానికి పేషంటుకు ఎలిజిబిలిటీ ఉంది. అన్ని కార్పోరేట్ హాస్పటల్స్‌కి, గవర్నమెంట్ హాస్పటల్స్‌కి కూడా మళ్లీ సర్క్యులేట్ చేస్తాం. ఒకవేళ ఎక్కడైనా ఏదైనా పొరపాటు జరిగి ఉంటే అవి మా దృష్టికి తీసుకొస్తే అందుకు బాధ్యులైనవారి మీద కచ్చితంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఇందాక మేడమ్ గారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో 153 జబ్బులను నోటిఫై చేయడం జరిగిందని చెప్పారు. 938 జబ్బులను ఓవరాల్‌గా ఆరోగ్యశ్రీలో కవర్ చేస్తూండగా దాంట్లో 746 జబ్బులను గవర్నమెంట్ హాస్పటల్, ప్రైవేట్ హాస్పటల్‌లో ఎక్కడైనా చేసుకోవచ్చు. 133 జబ్బులను మాత్రం కచ్చితకంగా గవర్నమెంటులో చేసుకోవాలి. అవి చాలా చిన్న చిన్నవి. వాటిని కూడా కార్పోరేట్ హాస్పటల్స్‌లో చాలా వరకు చేయడానికి చూస్తున్నాం. ఎక్కువగా అట్రాక్ట్ అయి గవర్నమెంట్ హాస్పటల్స్‌లో అన్ని వసతులు ఉన్నా కూడా ప్రైవేట్ హాస్పటల్స్‌కు వెళుతున్నారని, చిన్న చిన్నవి గవర్నమెంట్ హాస్పటల్స్‌లో చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

రాష్ట్రంలో మందుల కొరత ఎక్కడా లేదు. మందుల కోసం మన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు బడ్జెట్‌లో ఇప్పటికే రూ.198 కోట్లు కేటాయించడం జరిగింది. నాలుగైదు పిహెచ్‌సిలకు కలిపి ఒక సిహెచ్‌సి పెట్టాం. గత బడ్జెట్‌లో కూడా అవసరమైన చోట ప్రతి క్వార్టర్‌కు ఎంత ఖరీదైన మందులైనా సరే నెట్‌లో చూసుకొని దాని ద్వారా తెలుసుకొని ఎన్ని మందులైనా కొనుగోలు చేసి ఇవ్వడం జరుగుతున్నది.

ఈ సంవత్సరం హాస్పటల్స్‌ను అభివృద్ధి చేయడానికి రూ.65 కోట్లు ఒక ఎక్విప్‌మెంట్‌కే ఖర్చు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందువల్ల గవర్నమెంట్ హాస్పటల్స్ అన్నీ చక్కగానే ఉన్నాయి. వాటినింకా మెరుగుపర్చడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అలాగే అనంతపురంలో పేషెంటు చనిపోయాడని చెప్పారు. మీడియాలో వచ్చిన దానిని ఇక్కడ చెప్పడం జరుగుతున్నది. అది కరెక్ట్ కాదు. ప్రతి హాస్పటల్‌లో డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేయాలంటే నెఫ్రాలజిస్ట్ అనే స్పెషలైజ్డ్ డాక్టరు కావాలి కాబట్టి ఎక్కడైతే అటువంటి స్పెషలైజ్డ్ డాక్టర్లు అవైలబుల్‌గా ఉన్నారో అక్కడ వెంటనే డయాలసిస్‌ను ఇన్‌స్టాల్ చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉంది. ఖచ్చితంగా దానిని కూడా ఇంప్రూవ్ చేస్తున్నాం. ఈ మధ్య పి.జి.స్టూడెంట్స్ నెఫ్రాలజీకి సంబంధించి వారి స్టడీ పూర్తి చేసుకొని బయటికొస్తే ఇంకా యూనిట్స్‌ను పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

మిస్టర్ స్పీకర్ః కిష్టారెడ్డి గారు అడినట్లుగా సంగారెడ్డిలో వంద పడకల ఆసుపత్రి గురించి చాలా మంది సభ్యులు అడుగుతున్నారు.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ః అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో మాకు ఇబ్బంది ఉన్నప్పుటికి శ్రీకాకుళం హెడ్ క్వార్టర్స్‌లో పెట్టడం జరిగింది. ఆ విధంగా ఎక్కడ స్పెషలైజ్డ్ డాక్టర్లు అవైలబుల్‌గా ఉంటే అక్కడ కచ్చితంగా పరిశీలించి పెట్టడం జరుగుతుంది.

MR.SPEAKER: Q.No.13(4629) is postponed. Now Q.No.14(5176).

(INTERRUPTIONS)

He will get back with all the details.

SRI AKBARUDDIN OWAISI: I am requesting. You are providing two Dialysis in a week. I think you can make them three in a week.

MR.SPEAKER: He has explained that the cycle is eleven not eight. Totally eleven cycles will be there.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ః అక్యూట్ పేషెంట్లకు సంబంధించి కూడా పరిశీలించడం జరుగుతుంది. దీని గురించి రూ.20,000/- నుంచి రూ.50,000/- చేయమని సభ్యులు అడిగారు. దాని గురించి ఒకసారి సమావేశం పెట్టుకొని నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

## రైతులకు విత్తనాల సరఫరా

ప్రశ్న నెం.14(5176)

సర్వశ్రీ ఇ. లక్ష్మీనారాయణ (నిజామాబాదు), జి. కిషన్‌రెడ్డి (అంబర్‌పేట) – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఖరీఫ్ సీజన్ కోసం రైతులకు అవసరమైన పరిమాణం మేరకు విత్తనాలను సరఫరా చేయటానికి విత్తనాలను సరఫరా చేసే కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందా?

ఆ) విత్తనాలపై సబ్సిడీని పెంచాలని, విత్తనాల ధరలను తగ్గించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):**

అ ) రైతుల ద్వారా నేరుగా ఇండెంటు చేసిన విత్తనాల పరిమాణాన్ని ఉత్పత్తి చేయటానికి ప్రభుత్వ ఏజెన్సీలు అంటే ఎ.పి రాష్ట్ర విత్తనాల అభివృద్ధి సంస్థ, ఎ.పి ఆయిల్ ఫెడ్, ఎ.పి మార్క్ ఫెడ్, హాకాలకు

ఇండెంట్లను సమర్పించడమయింది.

ఆ ) అవునండీ. వివిధ పంటల కోసం సముచిత ధరలతో ఉద్దేశించడమయింది.

ఇ ) (1) 2012, ఖరీఫ్‌లో సబ్సిడీ క్రింద రైతులకు 11.50 లక్షల క్వింటాళ్ల విత్తనాలను సరఫరా చేయాలనిప్రణాళికను రూపొందించడమయింది.

(2) సబ్సిడీని 75 శాతం వరకు పెంచుతూ కందులు, పెసలు, మినుములు, జొన్నలు, సజ్జలు, రాగులు, ఆముదం పంటలను వృద్ధి చేయాలని ప్రతిపాదించడమయింది. కాగా, వరి, వేరుశెనగ, శెనగలు మున్నగువంటి ఇతర పంటల విషయంలో ప్రస్తుతమున్న స్థాయిలలోనే సబ్సిడీ ధరను కొనసాగించడమవుతుంది.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణః అధ్యక్షా, గత ఖరీఫ్‌లో పత్తి విత్తనాల కోసం రైతులు క్యూలో నిలబడితే వారి మీద లాఠీచార్జి జరిగిన మాట వాస్తవమా కాదా? గత సంవత్సరం కంపెనీలో బి.టి పత్తి ధర నిర్ణయించడంలో ఆలస్యం అవడం కారణంగా తగిన సమయంలో విత్తనాలు అందక బ్లాక్ మార్కెట్ పెరిగి నిర్ణయించిన ధరకంటే రైతులు విత్తనాలను కొనే పరిస్థితి ఏర్పడిన విషయం వాస్తవమా కాదా? 2012-13 ఖరీఫ్‌కు బి.టి కాటన్ విత్తనం కొరకు ఇప్పుడే ధర ప్రకటించే విషయంలో ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నది. విత్తన కంపెనీలు ట్రూత్‌ఫుల్ సర్టిఫికేట్ తొంభై శాతం జెర్మినేషన్ ఏదైతే ఉండాలో ఆ విధంగా ఉండే విషయంలో మీరు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు.

బి.టి కాటన్ విత్తనాలకు సంబంధించి ప్రతి ప్యాకెట్‌లో వంద గ్రాముల నాన్ బి.టి కలుపుతున్న విషయం వాస్తవమేనా? ఒకవేళ అది వాస్తవమైతే రైతులకు నష్టం కాదా? గత సంవత్సరం ఖరీఫ్‌లో వేరుశెనగ విత్తనాలు అనంతపురం జిల్లాలో బూజు పట్టి పాడైపోయిన విషయం వాస్తవం కాదా? అదే విధంగా, గత సంవత్సరం ఖరీఫ్‌లో రూ. 120 కోట్ల సబ్సిడీ, రబీలో రూ. 60 కోట్ల సబ్సిడీ ఇచ్చినట్లు దృష్టికొచ్చింది. సబ్సిడీ విత్తనాలు రైతులకు అందడం లేదు. సబ్సిడీ కంపెనీలకు లాభం జరుగుతున్నది గనుక ఈ సబ్సిడీ నేరుగా రైతులకు అందే విధంగా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? ఎ.పి సీడ్స్ కార్పోరేషన్ విత్తనాలను రైతుల నుంచి కాకుండా మిల్లర్ల నుంచి కొనడం జరుగుతున్నది. ఈ విత్తనాలను రైతుల నుంచి నేరుగా కొనే విషయంలో ఏ విధమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నది. తెలంగాణ జిల్లాలలో ఎ.పి సీడ్స్ విత్తనాలు జర్మినేషన్ రాక రైతులు నష్టపోయిన విషయం వాస్తవమా కాదా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, గత సంవత్సరం ఖరీఫ్‌లో నాకున్న సమాచారం ప్రకారం విత్తనాలు ఎక్కడా షార్టేజ్ ఉన్న పరిస్థితి లేదు. బి.టి ధర నిర్ణయించే విషయంలో ముఖ్యమంత్రి గారు ఫైల్ అప్రూవ్ చేసినట్లు తెలిసింది. ఎందుకంటే నాకంటే ముందున్న మంత్రిగారి ద్వారా ఫైల్ సర్క్యులేట్ అయినట్లు, సర్క్యులేట్ అయిన తర్వాత ముఖ్యమంత్రి గారు అప్రూవ్ చేసినట్లున్నారు. త్వరలోనే దానికి సంబంధించిన జి.ఓను కూడా ఇష్యూ చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ట్రూత్‌ఫుల్ సర్టిఫికేట్ విషయంలో గాని ఇతర విషయాలలో గాని డిపార్ట్‌మెంట్ చాలా గట్టిగా చర్యలు

తీసుకుంటుంది. విత్తనాల విషయంలో ఎక్కడ కల్తీ వచ్చినా కూడా చాలా సీరియస్‌గా యాక్షన్ తీసుకోమని చెప్పడం జరిగింది. గత సంవత్సరం డిపార్ట్‌మెంట్ 10,949 శ్యాంపుల్స్ తీయడం జరిగింది. అందులో 279 సబ్‌స్టాండర్డ్ అని వచ్చింది. వాటి మీద చర్యలు కూడా చేపట్టడం జరిగింది. అలాగే బి.టి విత్తనాలలో కల్తీ కలుపుతున్నారని అన్నారు. రెగ్యులర్‌గా టైం టు టైం శ్యాంపుల్స్ కలెక్ట్ చేసి చెకప్ చేయడం జరుగుతుంది. వేరుశెనగ విత్తనాలు బూజు పట్టిన విషయం మాత్రం కనుక్కుంటాను. ఈ సంవత్సరం ఎ..పి సీడ్స్ సాధ్యమైనంత వరకు నేరుగా కొనుగోలు చేయడం జరిగింది. ఏవైనా ప్రత్యేక కారణాలు అంటే రైతుల దగ్గర దొరకని విత్తనాలు లేదంటే షార్టేజ్ ఉన్న విత్తనాలు అయితేనే మిల్లర్ల దగ్గర నుండి కొనుగోలు చేస్తున్నాము. రైతు దగ్గర అవైలబిలిటీ ఉంటే కచ్చితంగా రైతు దగ్గరి నుంచే క్వాలిటీ సీడ్‌ను తీసుకోమని చెప్పడం జరిగింది. ఇక ముందు కూడా సాధ్యమైనంత వరకు ఏ రైతు దగ్గరున్నా కూడా వాటిని వదలకుండా అవసరమున్నంత మేరకు తీసుకోమని ఆదేశాలివ్వడం జరుగుతుంది.

ఉ.10.10

అలాగే, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, రైతులకు నేరుగా విత్తనాల పంపిణీ జరగడం లేదని ప్రస్తావించారు. కానీ, అందులో వాస్తవం లేదు. సాధ్యమైనంతవరకు రైతులకు నేరుగానే విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని కూడా నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: He has already accepted your mention. Still you have anything to do? Otherwise, we will move to next question. ముఖ్యమంత్రి గారు ఆల్‌రెడీ సంబంధిత ఫైల్‌పై సంతకం చేసినట్టుగా మంత్రి గారు చెప్పారు. ఇంకా మీరు ఆ విషయమై మాట్లాడాల్సింది ఏమైనా ఉందా, లక్ష్మినారాయణ గారు? ఉంటే మాట్లాడండి.

శ్రీ ఇ. లక్ష్మినారాయణ: అధ్యక్షా, రైతుల నుంచి నేరుగా పర్చేజ్ చేసే విషయంలో వరి విత్తనాలకు సంబంధించినట్లైతే ఎక్కడ సమస్య ఎదురు కాదు. ఆ విషయంలో మంత్రి గారు విత్తనాలు దొరకకపోవడం అనేటటువంటి విషయమే ఉత్పన్నం కాదు కాబట్టి, ఆ విషయాన్ని కొంచెం సీరియస్‌గా మంత్రి గారు పరిశీలించాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఇంకో విషయం ఏమిటంటే, ఒక పాస్ పుస్తకంపై ఒక రైతుకు ఎన్ని ఎకరాల కొరకు విత్తనాల పంపిణీ జరుగుతుందనే విషయాన్ని మంత్రి గారు చెప్పవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కైతే ఐదు ఎకరాల వరకు, మార్జినల్ ఫార్మర్స్‌కైతే రెండు నుండి రెండున్నర ఎకరాల వరకు, పెద్ద రైతులకైతే ఎన్ని ఎకరాలున్నా సరే ఐదు ఎకరాల వరకు విత్తన పంపిణి జరుగుతోంది.

MR.SPEAKER: Question No. 15(4663). Minister for Information Technology & Communications.

## ఎ.పి.ఐ.ఐ.సి.చే ల్యాంకో హిల్స్‌కు భూమి కేటాయింపు

ప్రశ్న నెం.15(4663)

Sri P. Mahender Reddy (Thandur), A. Revanth Reddy (Kodangal), Payyavula Keshav (Uravakonda), Manschireddy Kishan Reddy (Ibrahimpatnam), Gali Muddukrishnama Naidu (Nagari) - Will the Minister for Agriculture be pleased to state:

(a) The guidelines followed in allotment of land to Lanco Infrastructure Limited at
Manikonda Village, Ranga Reddy district;
(b) The rate at which the said land has been allotted and
(c) The amount spent by APIIC and Lanco Company for the development of IT Park At Manikonda.

MINISTER FOR INFORMATION TECHNOLOGY (SRI PONNALA LAKSHMIAH):

(a) As per the Policy of the Government in order to provide state-of-the-art physical infrastructure of international standards for IT companies in a hassle free, plug & play and walk to work kind of office environment, APIIC has undertaken development of IT Parks in the State, through Expression of Interest-cum-Request. During the Bid process, out of 14 companies shown interest, M/s. LANCO Infratech Limited, Hyderabad was selected for allotment/development of land at IT Park, Manikonda.
(b) Rs. 4,27,00,500/- per acre.
(c) The amounts spent by APIIC-IALA is Rs. 8.80 crores towards civil and electrical works such as approach road to the site, side drains etc., and electrical works such as providing/shifting power supply lines to the site. The amount spent by LANCO is Rs. 2600 crores as in formed by M/s. LANCO.

SRI AKBARUDDIN OWAISI: My only submission to the Hon'ble Speaker is this matter is sub judice. With regard to this question relating to LANCO Hills the matter is sub judice and it is reserved for an order. So, what I would like to ask the Hon'ble Speaker is whether it is right for us to discuss on this matter on the floor of the House or do we postpone it till the court gives final order in this case? If you want to have discussion I would also like to participate in the discussion.

MR. SPEAKER: Let us hear the version from the Government.

SRI PONNALA LAKSHMAIAH: Sir, what the Hon'ble Member said is right. There are several cases upto the Supreme Court and also in the Tribunal of the Wakf Board and finally all the cases were put together in the High Court. The hearings are also completed. On last December 26th the hearings are completed and the case is reserved

for judgment. As far as land rights and land allocation and the Government's action – everything is held by the Hon'ble High Court.

MR. SPEAKER: At the request of the Member after hearing I will come back.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: సార్, ఓవైసీ గారు మాట్లాడుతూ, కేసు సబ్‌జుడీస్ అవుతుందని, జడ్జిమెంట్ రిజర్వులో ఉందని చెబుతూ,ఖీ ప్రశ్న పోస్ట్‌పోన్‌మెంట్ కొరకు అభ్యర్థించారు. Because, he is also a local M.L.A.and he also raised this point in the previous Assembly session also.

SRI AKBARUDDING OWAISI: I leave it to the Hon'ble Speaker's decision because I do not want to take it on me. If you are going to take it up for discussion we are going to participate.

SRI GALI MUDDU KRISHNAMA NAIDU: You postpone it till the judgement comes. However, it is left for you.

MR. SPEAKER: We will list it again. Question No. 16(4684), Minister for Horticulture.

## పసుపుకు మద్ధతు ధర

ప్రశ్న నెం. 16 (4684)

సర్వశ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి (బాన్స్‌వాడ), ఇ. రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి), ఈటెల రాజేందర్ (హుజూరాబాద్), కె. ఈశ్వర్ (ధర్మపురి), కె. సమ్మయ్య (సిర్పూరు), టి. హరీష్ రావు (సిద్ధిపేట), ఎన్. ఓదేలు (చెన్నూరు), డి. వినయ భాస్కర్ (వరంగల్-తూర్పు), కె. విద్యా సాగర్ రావు (కోరట్ల.), జి. అరవింద రెడ్డి (మంచిర్యాల), కె. తారక రామారావు (సిరిసిల్ల) – గౌరవనీయులైన ఉద్యానవన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాధానం తెలియజేస్తారా:

అ) పసుపు పంటకు సరైన మద్దతు ధర లేని కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) మార్కెఫెడ్ ద్వారా పసుపును కొనుగోలు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఇ) పసుపు మండలి, పసుపు పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

**ఉద్యానవన పట్టుపరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ఆర్.వెంకట్ రెడ్డి):**

అ) అవునండి.

ఆ) అవునండి.

ఇ) లేదండి. ప్రస్తుతం అట్టి ప్రతిపాదన ఏదీ లేదు.

MR.SPEAKER: Yes. Mr. Pocharam Srinivasa Reddy garu is not there. Please take the mike Annapurnamma garu. స్ట్రెయిట్‌గా క్వశ్చన్‌కు సంబంధించే అడగండమ్మా. సింగల్ సప్లిమెంటరీ అడగండమ్మా.

(Interruptions)

Single supplementary only. We have certain procedures and we cannot deviate from them.

శ్రీమతి ఏ.అన్నపూర్ణ (ఆర్మూరు): స్పీకర్ సార్, పసుపు పంటకు సరైన మద్దతు ధర లేని కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా, అని అడిగిన ' అ ' ప్రశ్నకు సంబంధించి, మంత్రి గారు " అవునండి " అని సమాధానం చెప్పారు. తరువాత ' ఆ ' ప్రశ్న అయినటువంటి, మార్క్‌ఫెడ్ ద్వారా పసుపును కొనుగోలు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా, అని అడిగిన ప్రశ్నకు కూడా " అవునండి " అనే సమాధానమే చెప్పారు. కానీ, వాస్తవానికి అది జరగడం లేదు. ఎందుకంటే, నిజామాబాద్ జిల్లాలో ముఖ్యంగా ఆర్మూర్ సబ్ డివిజన్‌లో ప్రధాన పంట పసుపు పంట. నిజామాబాద్ జిల్లాలో పండించే పసుపు పంట అంటే నాణ్యమైన పంట అనే ఒక పేరు దేశవ్యాప్తంగా ఉంది. ఆ పసుపు పంట పండించాలంటే, రైతుకు ఒక ఎకరానికి రూ.1,20,000/- ఖర్చు అవుతుంది. ఆ విధంగా సుమారు రూ.1,30,000/- మేర ఎకరం పసుపు పంటకు పెట్టుబడిగా పెడుతున్న రైతుకు ఈ రోజున క్వింటాలు పసుపుకు రూ.3,000/- నుంచి రూ.4,500/- మాత్రమే ధర వస్తుంది. గతంలో క్వింటాలు పసుపుకు రూ.16,000/- నుంచి రూ.17,500/- వరకు ధర పలికింది. గత సంవత్సరం పసుపు పంట జిల్లాలో తక్కువగా సాగు చేయడం వల్ల దిగుబడి ఎక్కువగా వచ్చింది. కానీ, ధర ఎక్కువ రావడం వల్ల ఈసారి పంట విస్తీర్ణం చాలా ఎక్కువగా ఉండడం వల్ల, రూ.16,000/-, 17,000/- నుంచి రూ.3,000/-, 4,500/- ఒక క్వింటాలుకు వస్తుంది. అంటే రైతుకు ఎకరం పసుపు పంటకు నికరంగా రూ.30,000/- మేరకు నష్టం జరుగుతోంది. మంత్రి గారేమో, మార్క్‌ఫెడ్ ద్వారా పసుపు పంటను కొనుగోలు చేస్తామనే విధంగా సభకు సమాధానం రూపంలో చెప్పారు. కానీ, ఎక్కడ కొనుగోలు చేశారనే విషయం ఎవరికీ తెలియరాలేదు. ఎందుకంటే ఎక్కడా కొనుగోలు చేసినట్టుగా కనబడలేదు. కాబట్టి, వాస్తవానికి అది కరెక్టు కాదు.

అయితే, మీకు గానీ, ప్రభుత్వంలో ఉన్నటువంటి నాయకులందరినీ కలిసి పసుపు పంటకు మద్దతు ధర ప్రకటించాలని రైతులు కోరడం జరిగింది. ఆ విధంగా రైతులు గతంలో ఎన్నోసార్లు అఖిలపక్షం వేసుకుని ప్రభుత్వంలో ఉన్నటువంటి నాయకులందరినీ కూడా కలిశారు. మద్దతు ధర ప్రకటించకపోగా, కొనుగోలు చేద్దామంటే కూడా ప్రభుత్వం ముందుకు రాలేదు. రైతులందరూ ఏమన్నారంటే, పసుపు పంటకు మద్దతు ధర ప్రకటిస్తూ, మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం పంటను కొనుగోలు చేసినట్లైతే, రైతు నష్టపోడనే విధంగా ఒక డిమాండ్ చేశాడు. మంత్రి గారు మార్క్‌ఫెడ్

ద్వారా పసుపును కొనుగోలు చేస్తున్నట్టుగా సమాధానం చెప్పారు. కానీ, ఎక్కడ కొనుగోలు చేస్తున్నారనే విషయాన్ని వారే చెప్పాలి.

అధ్యక్షా, ఇంకో విషయం ఏమిటంటే, పంటను అమ్ముకోవడానికి జిల్లా ప్రక్కన ఉన్నటువంటి మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన సాంఘ్లీకి రైతులు వెళ్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో రైతులు పండించే నాణ్యమైన పసుపు పంటకు చాలా డిమాండ్ ఉంది. ఇక్కడ క్వింటాలు పసుపును అమ్మితే రూ.3,000/-, 4,000/- వస్తే, అదే సాంఘ్లీ కెళ్లితే రూ.7,000/- ఒక క్వింటాలు పసుపుకు ధర పలుకుతుంది. రైతులను ఆదుకునే పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందా, లేదా? అడిగిన విషయాలకు మంత్రి గారు "కొనుగోలు చేస్తున్నామని" అంటున్నారు గానీ, ఎక్కడ మాకు కనపడటం లేదు. దయచేసి సమాధానం చెప్పాలని గౌరవ మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారు సమాధానం చెప్పండి.

ఉ.**10.20**

శ్రీ ఆర్. వెంకటరెడ్డి ః అన్నపూర్ణమ్మగారు చెప్పారు. వాస్తవానికి వారు చెప్పింది నిజమే. ఈ సంవత్సరం పసుపు 87,096 హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేయగా దిగుబడి 5,39,997 మెట్రిక్ టన్నులు ఉంది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 10 శాతం పెరిగింది. గత సంవత్సరం 71,954 హెక్టార్ల విస్తీర్ణంలో 46,112 మెట్రిక్ టన్నులు దిగుబడి వచ్చింది. వాస్తవమే. గత సంవత్సరం క్వింటాల్ రూ.11,000 నుండి రూ.500 వరకూ ధర ఉండగా, ప్రస్తుతం రూ.5,500 ప్రతి క్వింటాల్‌కి ఉంది. దానికి కారణం క్రిందటి సంవత్సరంకన్నా ఈ సంవత్సరం 10 శాతం ఎక్కువ ఉంది. ఈ ధర ఇంకా పడిపోతే భవిష్యత్తులో. పసుపు ఉత్పత్తిలో నష్టం వస్తుందని, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శక సూత్రాలకు మార్క్‌ఫెడ్ ద్వారా పసుపు కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రాన్ని కోరడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు శరద్ పవార్ గారికి లేఖ వ్రాయడం జరిగింది. 50 శాతం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించడానికి రూ.30 కోట్లు సిద్ధం చేయడం జరిగింది. దాని వల్ల 25,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడానికి రూ.120 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ విధంగా పసుపు రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఇదే కాకుండా, మా శాఖాపరంగా ఈనాడు టర్మరిక్ ఏరియా ఎక్స్‌పాన్షన్ విషయంలో విత్తనానికి హెక్టార్‌కి రూ.10,000 ఇస్తున్నాము. దానితోబాటు ప్లాంట్ ప్రొటెక్షన్ కి అంటే, సస్యరక్షణకై రూ.22,00,000 ఒక హెక్టార్‌కి రూ.12,500 లు 10 ఎకరాల వరకూ ఇస్తున్నాము. దానితోబాటు

బాయిలింగ్ విషయంలో 50 శాతం సబ్సిడీతో రూ.1.25 లక్షలు ఇస్తున్నాము. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు ధర బాగా తగ్గిపోయిందని శరద్ పవార్ గారికి లేఖ వ్రాయడం జరిగింది. అక్కడి నుండి సమాధానం వచ్చిన తరువాత పసుపు రైతులను ఆదుకొనే కార్యక్రమం చేస్తామని తమ ద్వారా సభ్యులందరికి తెలియచేస్తున్నాను.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః నిజామాబాద్ శాసన సభ్యులు మరియు పసుపు పంటలో ఇబ్బందులున్న ప్రాంతాల శాసనసభ్యులను పిలిచి ఈ విషయంలో ఒక సమావేశాన్ని ఎందుకు ఏర్పాటు చేయకూడదు?

( శ్రీమతి ఏ. అన్నపూర్ణమ్మ నుండి తీవ్ర అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డిః మేము మూడు సార్లు ఈ విషయంలో ముఖ్యమంత్రి గారిని కలిసాము.

మిస్టర్ స్పీకర్ః కిషన్‌రెడ్డి గారూ, డెసిషన్స్ సభలో అప్పటికప్పుడు తీసుకోబడవు. పరిష్కారం కోసం నేను మంత్రిగారికి సూచిస్తున్నాను. మీరు అందరూ కూర్చోండి.

శ్రీ ఆర్. వెంకటరెడ్డిః వాస్తవానికి క్రిందటి సంవత్సరం కన్నా ఈ సంవత్సరం బాగా పెరిగింది. దానికి కారణం క్రిందటి సంవత్సరం రేటు బాగా ఉంది. దానితోబాటు పసుపుకు మహారాష్ట్ర నుండి వస్తారు. ఈసారి వారు రాలేదు. దానితోబాటు పసుపు నిజామాబాద్, కరీంనగర్, గుంటూరు, వరంగల్‌లలోని వారు పంట కొనుగోలు చేస్తారు. వాస్తవానికి మహారాష్ట్ర నుండి వారు రాలేదు. కాబట్టి ధర తగ్గింది. యదార్థం. కాదని అనడానికి వీలు లేదు. దానితోబాటు పసుపు పంట రైతులతో ఖచ్చితంగా సమావేశం పెడతాను. అవసరమయితే ముఖ్యమంత్రిగారికి మరొక సారి లేఖను కేంద్రానికి పంపించవలసిందిగా రిమైండ్ చేస్తాను. ఖచ్చితంగా ప్రభుత్వం పసుపు రైతులను ఆదుకోవడానికి చర్యలు చేపడుతుందని తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః వచ్చే వారం గౌరవ సభ్యులందరితో ఒక సమావేశం ఏర్పాటు చేసి పసుపు రైతులను ఆదుకోవడానికి ఏమి చర్యలు తీసుకోవాలో వారి సూచనలు తీసుకొని ముఖ్యమంత్రిగారికి ఆ విషయాలు తెలియచేయండి.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు ః ఇప్పటికే సీజన్ ప్రారంభమయింది. ఇంకా ఆలస్యం చేస్తే లాభం లేదు....

శ్రీ జి. కిషన్ రెడ్డిః సీజన్ అయిపోతోంది.

మిస్టర్ స్పీకర్ః నేను మంత్రిగారికి వచ్చే వారంలో సంబంధిత శాసన సభ్యులను సమావేశానికి పిలవమని చెప్పాను.

( అంతరాయం )

ఆవేశాలు అవసరం లేదు. పరిష్కారం కోసం ప్రయత్నం చేద్దాము. రైతులను ఆదుకొనే ప్రయత్నం చేద్దాము.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి)ః అధ్యక్షా, కిషన్ రెడ్డి గారు చెప్పింది వాస్తవమే. శరత్ పవార్ గారితో మాట్లాడడం వాస్తవమే. కానీ ఫోన్‌లో చెప్పారు. దానికి ఆర్డర్ ఇవ్వాలి. 50 శాతం నష్టం వచ్చింది. భరిస్తామని చెప్పారు. డిసెంబరు నెలలో లేఖ వ్రాసాము. మళ్లీ ఫోన్‌లో మాట్లాడాము. రిమైండ్ చేసాము. ప్రభుత్వం అష్యూర్ చేసిన రేటు రైతు కోరుతున్న రేట్ల మధ్య వ్యత్యాసం బాగా ఉంది. క్రిందటి సంవత్సరం రేటు కావాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వం అష్యూర్ చేసిన రేటు ఇంత ఖర్చు అయితే, ఇంత ప్రొడక్షన్ వస్తుందని దానినిబట్టి ప్రైస్ అష్యూర్ చేసారు. ఎంత ఇస్తే రైతుకు లాభం ఉంటుంది, నష్టం లేకుండా ఉంటుందనేది లెక్క చేసి చెప్పాము. దాని మీద కేంద్ర ప్రభుత్వం కొర్రీస్ వేసి వెనుకకు పంపించింది. దానిని ఆన్సర్‌చేసి మళ్లీ పంపిస్తాము. ఏది ఏమైనా మార్క్‌ఫెడ్ నుండి సమావేశం పెట్టుకొని పర్చేజింగ్ ప్రైస్ ప్రారంభం చేయమని చెబుతాను. నష్టాన్ని భరించేందుకు వారి అనుమతి కొరకు ఆగకుండా, we will ask Mark-fed to go ahead with the purchase.

.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు (నిజామాబాదు-గ్రామీణ)ః కనీస ధర ఎంతో కనుక్కోండి. ధర చెప్పాలికదా?

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః అధ్యక్షా,వారు ఇవ్వలేదు కాబట్టి ఈ సమస్య. ధర ఇస్తే సమస్య ఉండదు. మనకు ఇండికేట్ చేసిన ధరకి మార్కెట్‌లో వచ్చే నష్టానికి మనం కొనుగోలు చేసిన ధర నుండి 50ః50 మనం, కేంద్రం భరించడానికి సిద్ధం చేసాక కొర్రీస్ వేసారు. మళ్లీ వెనుకకు పంపించడం జరుగుతోంది. ఈ పర్చేజింగ్ ప్రాసెస్ చేయడానికి మంత్రిగారి ద్వారా మార్కె ఫెడ్‌ని అమౌంట్ రిలీజు చేయవలసిందిగా చెప్పడం జరుగుతుంది.

## పాము కాటువల్ల మరణాలు

ప్రశ్న నెం. 17(4630)

సర్వశ్రీ ఎం. ఉగ్ర నరసింహా రెడ్డి (కనిగిరి), వి.ఎం. అబ్రహాం (అలంపూరు), డా.పి. రవి (పూతలపట్టు) – గౌరవనీయులైన వైద్య విద్యా, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా,

అ. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం పాముకాటు కారణంగా వేలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారన్న విషయం వాస్తవమేనా,

ఆ. రాష్ట్రంలో వివిధ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పాముకాటు విరుగుడు ఔషధాల కొరత ఉందన్న విషయం కూడా వాస్తవమేనా,

ఇ. అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

**ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా.డి.ఎల్. రవీంద్రా రెడ్డి ):**

అ. లేదండీ. 2011 లో రాష్ట్రంలో నమోదైన 27726 కేసులకు గాను (256) మరణాలు సంభవించాయి.

ఆ. లేదండీ. నేటి వరకూ యాంటీ స్నేక్ వీనం సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్‌లో ఇప్పటివరకూ 10,740 వయిల్స్ ఉన్నాయి. మా మూడు డిపార్ట్‌మెంట్స్ మూడవ క్వార్టర్‌కి 85,652 వయిల్స్ కావాలని అన్నారు. 85,000 ఇదివరకే సప్లై చేశాము. స్కేర్‌సిటి లేదు.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ వి.ఎం. అబ్రహాంః అధ్యక్షా, పాము కాటుకి ఎంత మంది చనిపోతున్నారు? ఎమర్జెన్సీ మందులు ప్రైమరీ హెల్త్ సెంటర్లలో, ఆసుపత్రులలో లేవు. ఎమర్జెన్సీ మందులు ప్రైమరీ హెల్త్ సెంటర్ల ద్వారా సరైన సమయంలో అందితే రోగులు చనిపోకుండా ఉంటారు. తప్పకుండా ఈ మందులు అక్కడ ఉంచాలి. ఈ మందులు ఉంటే ఆ బాధితులు చనిపోకుండా ఉండడానికి వీలుంటుంది. కాబట్టి తప్పకుండా ఈ మెడిసిన్స్ పిహెచ్‌సిలలో ఉండాలి. చాలా పిహెచ్‌సిలలో మందులు లేవు. యాంటీ స్నేక్ వీనం, పాలి వాలెంట్ యాంటీ స్నేక్ వీనం ఈ మందులు ఉంటే వారు చనిపోకుండా ఉండే ఆస్కారం ఉంటుంది. రెండవది, దాదాపు 256 మంది చనిపోయారని మాకు సమాధానం ఇచ్చారు. వీరికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చారా?

ఉ.10.30

సి.ఎమ్.ఆర్.ఎఫ్. క్రింద చాలా పెద్ద ఎత్తున ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నాం. ఈ విధంగా పాము కాటుకు గురైన వారికి ఎక్స్‌గ్రేషియా ఏమైనా ఇస్తున్నారా?

డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి : అధ్యక్షా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లో, ఎ.పి.వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో, టీచింగ్ ఆసుపత్రుల్లో అన్ని ఆసుపత్రుల్లో ఈ యాంటీ స్నేక్ వెనమ్ కొరత లేదు. గతంలో 2008వ సంవత్సరంలో 27494 కేసులు రిపోర్ట్ కాగా, అందులో 124 కేసుల్లో డెత్ జరిగింది. గత సంవత్సరాలతో పోల్చుకొంటే , పాము కాటుకు గురై చనిపోయిన వారి సంఖ్య కొంచెం ఎక్కువగా ఉన్న మాట వాస్తవం. మరణాలు సంభవించాయి. నాకు తెలిసినంతవరకు 'ఆపద్బంధు' కార్యక్రమంలో ఇది కవరౌతుంది. కాబట్టి, సి.ఎమ్. రిలీఫ్ ఫండ్‌లో కవర్ కాదు.

MR.SPEAKER: The CMs Relief Fund is applicable subject to post mortem and submission of other formalities. Question No. 4674, Minister for Primary Education.

**జవహర్ బాల ఆరోగ్య రక్షా పథకం**

ప్రశ్న నెం. 18(4674)

సర్వశ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి (వనపర్తి), పల్లె రఘునాధ రెడ్డి (పుట్టపర్తి), జి.నగేష్ (బోథ్), గాలి ముద్దు కృష్ణమ నాయుడు(నగరి), బి.శేషారావు (నిడదవోలు), దేవినేని ఉమా మహేశ్వరరావు (మైలవరం), జి.జైపాల్ యాదవ్ (కల్వకుర్తి) – గౌరవనీయులైన ప్రాథమిక విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ ఎ) జవహర్ బాల ఆరోగ్య రక్ష పథకం క్రింద ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారనే విషయం వాస్తవమేనా;

ఆ బి) అయితే, అందుకు సంధించిన వివరాలు ఏమిటి ;

ఇ సి) విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

**సమాధానం**

ప్రాథమిక పాఠశాల, సర్వశిక్ష అభియాన్ శాఖ మంత్రి (డా. ఎస్. శైలజానాథ్)

అ ఎ) అవునండీ.

ఆ బి) పాఠశాలలు / కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారన్న విషయం వాస్తవమే. మండల స్థాయిలోని కార్యాచరణ ప్రణాళికలో సంబంధిత మండల విద్యాధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య అధికారులతో రాష్ట్రమంతటా పిల్లలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించడమవుతున్నది. 1 నుండి 10వ తరగతి చదివే పిల్లలుగల ఆశ్రమ పాఠశాలలు, నైవాసిక పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ ప్రైవేటు పాఠశాలలు ప్రాధాన్యతా క్రమంలో భాగంగా వున్నాయి. ఈ కార్యక్రమాన్ని 2010, నవంబరు 14వ తేదీన ప్రారంభించడమయింది. ఇప్పటి వరకు వర్తింపు క్రింది విధంగా వున్నది.

-2-

జవహర్ బాల ఆరోగ్య రక్ష పథకం క్రింద వర్తింప చేస్తున్న మొత్తం పిల్లల సంఖ్య, మొత్తం పాఠశాలల సంఖ్య వరుసగా 7967543, 78702 గా వున్నది.

పాఠశాలలలోని స్క్రీనింగ్, తదనంతర కార్యకలాపాల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి:

| | | | |
|---|---|---|---|
| 1. | వైద్య పరీక్ష నిర్వహించిన పిల్లల సంఖ్య | - | 6242975 |
| 2. | వర్తింపచేసిన పాఠశాలల సంఖ్య | - | 70604 |
| 3. | వ్యాధి నిర్ధారణ | - | 1124067 |
| 4. | చికిత్స | - | 1047503 |
| 5. | రిఫరల్ | - | 79963 |
| 6. | కొనసాగింపు | - | 79963 |

సదరు కార్యకలాపాలు అమలులో వున్నాయి. క్రమబద్ధ రాష్ట్రస్థాయి ఉమ్మడి సమీక్షా సమావేశాలతో ఆరోగ్య, పాఠశాల విద్య (ఎస్ఎస్ఎ) శాఖలలో జిల్లాస్థాయి జవహర్ బాల ఆరోగ్యరక్ష సమన్వయ కర్తలచే ఈ కార్యక్రమాన్ని కొనసాగించడమయింది.

ఇ సి) విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలూ తీసుకోవడమవుతున్నది. ఇందుకు సంబంధించిన సమాచార ప్రతిని సభా సమక్షంలో ఉంచడమయింది.

ప్రశ్న నెం.4674 క్లాజ్ ' సి ' కు సమాధానం.

**విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టిన చర్యలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:-**

- పాఠశాల ఆరోగ్యం-కం-విద్యా రికార్డులు (ఎస్‌హెచ్‌ఇఆర్‌లు) వాటి తదనంతర కార్యకలాపాలు అంటే; ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో చికిత్స, రిఫరలు, వ్యాధి నిర్ధారణ, ప్రస్తుతం నిర్వహణలో ఉన్నట్టి నిర్దేశించిన పిల్లల ఆన్-లైన్ ట్రాకింగ్ ఆధారంగా అనుక్రమణిక చర్యతోపాటు రిఫరల్ ఆసుపత్రులలో చికిత్స వంటి వాటిని ఉపయోగించుకుంటూ పిల్లలందరి మెడికల్ స్క్రీనింగ్ ఒక క్రమబద్ధమైన ప్రక్రియగా ఉన్నది.

- సంవత్సరానికి రెండుసార్లు డీవార్మింగ్ నిమిత్తం 500 ఎంజిల మెబెండజోల్ అనే మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్‌ను 2011-12 సంవత్సరంలో పాఠశాలలన్నింటిలో నిర్వహించడమయింది. 2012-13 సంవత్సరానికి మొదటి పర్యాయంగా 2012, ఏప్రిల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రణాళికను రూపొందించడమయింది.

- పాఠశాలలన్నింటిలో మధ్యాహ్నభోజన పథకాన్ని ప్రారంభించిన దృష్ట్యా, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహనను కల్పించడానికి జిల్లాలన్నింటిలో 2011, అక్టోబరు 15వ తేదీన "గ్లోబల్ హ్యాండ్స్ వాషింగ్ డే" ను పాటించడమయింది. మధ్యాహ్న భోజన పథకంపై కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనల దృష్ట్యా, పాఠశాల విద్యాశాఖ డైరెక్టరు, మధ్యాహ్నభోజన పథకపు విభాగం సమన్వయంతో ఈ కార్యకలాపాన్ని పటిష్టపరచడమవుతున్నది.

- పిల్లల్లోనూ సమాజంలోనూ పారిశుధ్యం, ఆరోగ్య పరిరక్షణ పై అవగాహనను కల్పించడానికి స్వస్థ్ ఆన్ వీల్స్ అనే కార్యక్రమాన్ని అన్ని జిల్లాలలో 2012, జనవరి 26వ తేదీన ప్రారంభించడమయింది. మండల స్థాయిలోని కార్యాచరణ ప్రణాళికతో ప్రస్తుతం ఈ కార్యక్రమం అమలులో ఉన్నది.

-2-

-2-

- పిల్లలందరికి విజన్ స్క్రీనింగ్ పై ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రితో సమన్వయం కలిగివుండటం. తరువాత, కంటి సంరక్షణ పై శిక్షణ ఇవ్వడం.

- పాఠశాలల్లోని కౌమార దశలోని బాలికలలో రుతు సంబంధిత పరిశుభ్రతతో సహా కౌమార బాలల ఆరోగ్య విద్య పై నీలోఫర్ ఆసుపత్రిలోని కౌమార బాలల పునరుత్పాదక లైంగిక ఆరోగ్య కేంద్రంతో కలిసి పనిచేయడం ఈ కార్యక్రమంలో భాగంగా, 16-19 సంవత్సరాల వయోవర్గంలోని పాఠశాల బాలికలందరి కోసం 2012-13 విద్యా సంవత్సరం నుండి డబ్ల్యుఐఎఫ్ఎస్ (వీక్లీ ఐరన్ ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్) అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడమవుతున్నది.

- పాఠశాలల్లో వైద్య పరీక్షలు నిర్వహించే సమయంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం వర్తింపు క్రింద పొంగు, గవదబిళ్ళలు, రూబెల్లా వంటి వ్యాధులను కూడా చేర్చడమయింది.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెపుతూ, 62 లక్షల మంది పిల్లలకు వైద్య పరీక్ష చేస్తే దాదాపు 20 శాతం మంది పిల్లలు వ్యాధులతో బాధపడుతున్నారని చెప్పారు. బాల్యం దేవుడు ఇచ్చిన వరం. పిల్లలు విద్యను కష్టపడి కాకుండా ఇష్ట పడి చదవాలి. పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే బాగా చదవ గల్గుతారు. 20 శాతం మంది పిల్లలు అనారోగ్యంతో ఉన్నారని ఈనాడు తేలింది. అందులో 18 శాతం మందికి చికిత్స చేసినట్లు మరో 79000 మందికి చికిత్స కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈ రోగాలకు గల కారణాలను అనలైజ్ చేయాల్సిన అవసరం ఉంది. ఇంత శాతం మంది విద్యార్థులు రోగాల బారిన పడడం సమాజానికి, మనకు గౌరవ ప్రదం కాదు. నాకు తెలిసినంత వరకు పాఠశాలలో మంచి నీరు సరఫరా చేయకపోవడం, టాయిలెట్స్ లేకపోవడం, ముఖ్యంగా పదవ తరగతి చదివే విద్యార్థినుల పాఠశాలలో టాయిలెట్ ఫెసిలీటీలు లేకపోవడం శోచనీయం. మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందించే ఆహారం హైజీనిక్‌గా లేకపోవడం, ఆరు బయట వంటలు వండుతుండడం వల్ల వంట చేసే చోటు కూడా పరిశుభ్రంగా లేకపోవడం ఈ రోగాలకు ముఖ్య కారణాలుగా కనిపిస్తున్నాయి. మిడ్ డే మీల్స్ విషయం ఎందుకు ప్రస్తావించానంటే, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో చెప్పారు. అలాగే ఆడ పిల్లలకు సంబంధించిన శ్యానిటరీ విషయం కూడా చెప్పారు. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని, పిల్లలకు పీరియాడికల్‌గా వైద్య పరీక్షలు చేయించాలి. పి.హెచ్.సి.ల్లో డాక్టర్ల కొరత ఉంది. పి.హెచ్.సి.కి ఎప్పుడైనా విజిట్‌కి వెళితే, డాక్టర్లు స్కూల్ పిల్లల వైద్యం నిమిత్తం స్కూల్స్‌కి వెళ్లారని చెపుతున్నారు. వారంలో మూడు రోజుల పాటు డాక్టర్ స్కూల్స్‌కి వెళ్లి పరీక్షలు చేస్తుంటే, పి.హెచ్.సి.లో డాక్టర్స్ ఉండడం లేదని

ప్రజలు ఎవరూ రాకుండా పోయే పరిస్థితి వస్తోంది. అలాగని పిల్లల దగ్గరకు డాక్టర్స్‌ని వెళ్లవద్దనీ చెప్పలేం.ఈ విషయంలో ఒక మెకానిజం ఎవాల్వ్ చేయాలి. జవహర్ బాల ఆరోగ్య రక్ష పథకానికి కేంద్ర ప్రభుత్వం చాలా డబ్బు ఇస్తున్నది. దీనికి సంబంధించి పి.హెచ్.సి.ల కు వచ్చే మన బడ్జెట్ నుండి కాకుండా దీనికి సపరేట్ బడ్జెట్ ఉంది. దీని విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎంత డబ్బు ఇచ్చింది? ఎంతవరకు సొమ్ము వాడాం? పిల్లల వైద్యం నిమిత్తం వెళ్లినప్పుడు వారి చికిత్స ప్రభుత్వమే సంపూర్ణంగా చేస్తుందా? వచ్చిన తరువాత ఆ పిల్లల గురించి మనం పట్టించుకొంటున్నామా? పి.హెచ్.సి.ల్లో డాక్టర్ల కొరత ఒక కారణమైతే, మందుల కొరత మరో కారణంగా కూడా ఉంది. 'గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే' అనీ 2011 ఆక్టోబరు 15వ తేదీన చేశారు. పిల్లల ఆటపాటల విషయం వల్ల కూడా వారికి రక రకాలైన ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. స్కూల్ పిల్లల ఆరోగ్యం నిమిత్తం వారంలో ఒక రోజు కానీ, రోజూ కాని, ఒక టైమ్‌ని స్పెసిఫై చేయాలి. దీనికి సంబంధించి ఒక ఆరోగ్య కార్యకర్తను స్కూల్‌కి పంపిస్తారా? లేక వారిని ఎడ్యుకేట్ చేయడానికి ప్రభుత్వ పరంగా ఎటువంటి చర్యలు తీసుకొంటారో తెలియజేయాలి. విద్యార్థులు దేశ భవిష్యత్ సంపద. పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి డబ్బుకి వెనుకాడకండి. డాక్టర్లను సరిగా నియమించండి. పి.హెచ్.సి.లను స్ట్రెంథెన్ చేయండి. వీటి విషయంలో మంత్రి గారు చెప్పే సమాధానం సంతృప్తికరంగా లేకపోతే మళ్లీ సప్లిమెంటరీలు వేస్తాను. మీరు నాకు అవకాశం ఇవ్వరని అర్థమౌతోంది. ఇది పిల్లలకు సంబంధించి చాలా ముఖ్యమైన విషయం. పిల్లల ఆరోగ్యాన్ని సంరక్షించే నిమిత్తం డబ్బుకి వెనకాడరాదని తెలియజేస్తున్నాను.

డా.ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, కిరణ్ కుమార్ గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం ఎడ్యుకేషన్ పైన హెల్త్ పైన ప్రత్యేకమైన శ్రద్ధ పెడుతోంది. జవహర్ బాల ఆరోగ్య రక్ష కార్యక్రమం సెంట్రల్ గవర్నమెంట్ ఎన్.ఆర్.హెచ్.ఎమ్.లో భాగంగా వచ్చింది. గత ఏడాది చాలా తక్కువ ఫండ్స్ ఉన్నాయి. ఈ సంవత్సరం రూ.20 కోట్ల వరకు బడ్జెట్ అలకేషన్ వస్తోంది. దీనితోబాటు 'సర్వ శిక్షా అభియాన్' కార్యక్రమం ద్వారా రూ.3.5 కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధ పడ్డాం. 1993వ సంవత్సరంలో డి.ఎఫ్.ఐ.డి. లో 'చిరంజీవ సుఖీభవ' కార్యక్రమాన్ని టేకప్ చేశారు. ఈ ప్రోగ్రాం కొద్దిగా ప్రక్కదారి పట్టిందని దీన్ని డిస్‌కంటిన్యూ చేయడం జరిగింది. మరోసారి, కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు, పిల్లల ఆరోగ్యం చదువులతో ముడి పడి ఉన్నందున ఈకార్యక్రమాలు చేయడం జరుగుతోంది. ఇది ఒక మ్యాసీవ్ ప్రోగ్రామ్. ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని స్కూళ్లలోని విద్యార్థులందర్నీ, ఇప్పటికి 80 శాతం స్కూల్స్‌ని కవర్ చేయడం జరిగింది.

ఉ.10.40

ఒక పెద్ద ప్రయత్నం చేస్తున్నాము. వైద్య పరిభాషలో చిన్నదైనా పెద్దదైనా వ్యాధిగానే పరిగణిస్తాము. తిండి విషయం మొదలుకొని హెయిర్ టు నెయిల్ మొత్తం అన్ని విషయాలూ

సంయుక్తంగానే ఎడ్యుకేషన్ మరియు హెల్త్ డిపార్టుమెంట్లు ఒక ఫార్మాట్ తయారు చేసుకొని కాంప్రహెన్సివ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్స్ క్రింద టేకప్ చేశాము. డబ్బుల సమస్య ఎక్కడా పెట్టుకోలేదు. ఆల్ రెడీ ఆంధ్ర ప్రదేశ్‌లోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనేక ఆరోగ్యమైన పథకాలను ఆ సొసైటీల క్రింద పెట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఇవ్వాళ అనేక రెఫరల్ కేసులను ధైర్యంగా ముందుకు తీసుకెళుతున్నామంటే ఈ రోజున అనేకమైన పథకాల ద్వారా వారి ఆరోగ్యానికి గ్యారంటీ వుండేలా చేశాము. ఆరోగ్యశ్రీ క్రింద కూడా ఈ కేసుల్ని 20000 ల పై చిలుకు కేసులకు వైద్యం చేయించాము. ఈ రోజున పెద్దలు మాట్లాడుతూ 20 పర్సెంట్ అని మాట్లాడారు సార్ చాలా చిన్న చిన్న విషయాలున్నాయి. ఉదాహరణకు చేయి కడుక్కునే ప్రోగ్రామ్ గురించి మాట్లాడారు. పిల్లలు అన్నం తినబోయే ముందు చేతులు కడుక్కోవాలి. మూత్ర విసర్జన, మల విసర్జనకు వెళ్లివచ్చిన తరువాత కాళ్లూ, చేతులూ కడుక్కోవాలి అనే విషయాలను పాఠ్యాంశాల్లో భాగంగా బోధించినప్పటికీ రాష్ట్రంలోని విద్యార్థులందరికి ఒక రోజున ఎన్‌మాస్‌గా చేసే ఆ కార్యక్రమాన్ని ఒక పాజిటివ్ అంశంగా భావించమని కోరుతున్నాను. అట్లాగే ఈ రోజున ఎదిగే ఆడపిల్లల పట్ల చాలా కల్చర్ వున్న ప్రభుత్వమిది. ముఖ్యమంత్రి గారు ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన విద్యా పక్షోత్సవాల్లో ఆడపిల్లల చదువు పట్లగానీ వారి యాక్టివిజమ్ పట్ల గాని ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టమని చెప్పిన కారణాన ఈ రాష్ట్రంలో ఈ రోజున కస్తూర్బా బాలికా విద్యాలయాల పేరుతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక సొసైటీని ఫార్మ్ చేసి నిర్వహిస్తున్నాము. దానిలో భాగంగానే బాధ్యత కలిగిన, తలిదండ్రుల పక్షాన ఆలోచించే ఈ ప్రభుత్వం ఆడపిల్ల పెద్దమనిషి అయ్యే సమయంలో పర్సనల్ హైజీనిక్ గురించి నేర్పించాల్సిన అవసరముంది. ఆ అవసరాన్ని గుర్తించి ఆ సమయంలో బ్లడ్ బైటికి వెళ్తుంది కాబట్టి రక్తహీనత ఏర్పడుతుంది కాబట్టి వాళ్లకు కంటిన్యువస్‌గా ఐరన్ ఫోలిక్ ట్యాబ్లెట్స్ ను సప్లిమెంట్‌గా ఇచ్చే ఒక కార్యక్రమాన్ని వర్కౌట్ చేస్తున్నాము. టాయిలెట్స్ గురించి అనేక విషయాలు బైట చెప్పుకుంటుంటారు. ఇంతవరకు అంటే 2011 డిసెంబర్ నెల ఒకటవ తేది వరకు మేము ఐడెంటిఫై చేసిన పర్మనెంట్ టాయిలెట్స్ లేని స్కూళ్ల సంఖ్య 7,276. అంటే ప్రభుత్వాలు ఈ కాలంలో డిపెప్ దగ్గర్నుంచి కూడా 70000 పైచిలుకు స్కూళ్లలో కేవలం 7,276 స్కూళ్లలో తప్ప అన్నింటికి టాయిలెట్లు ఫిజికల్‌గా కట్టించడం జరిగింది. కాకపోతే వాటిలో కూడా గుర్తింపదగిన సంఖ్యలో ఉపయోగంలో లేని విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఉపయోగంలో లేకపోవడానికి గల కారణాలపై ఇక్కడున్న సభ్యులందరూ దయచేసి మనసు పెట్టాలని కోరుతున్నాను. గవర్నమెంటు నుంచి ఒక స్కూల్‌కు టాయిలెట్ ఇచ్చిన తరువాత దానిని సక్రమంగా ఉపయోగించుకోవటానికి కాని కాపాడుకోవడానికి కాని ఆ గ్రామంలో వున్న అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ల మీద బాధ్యత వుందన్న విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. దయచేసి ఆ విధంగా ఆలోచించమని, ఆ విధంగా ప్రోత్సహించమని కూడా కోరుతున్నాను. ఈ నిమిషానికైతే కేవలం 1689 టాయిలెట్లకు శాంక్షన్ ఇవ్వడం జరిగింది. మిగిలిన వాటికి కూడా మార్చి నెలాఖరు నాటికి శాంక్షన్ ఇవ్వడం జరుగుతుంది. ఈ మధ్యనే పేపర్లలో చూడడం జరిగిందేమిటంటే కేంద్ర మంత్రి, పెద్దలు జైరామ్‌రమేష్ గారు ఉపాధి హామీ పథకం

క్రింద కూడా స్కూళ్లలో టాయిలెట్లు కట్టుకోవచ్చునన్నట్లు చెప్పారు. అది అమలులోకి వస్తే భవిషత్తులో ఎక్కడైనా డెఫిసిట్ వున్నప్పుడు వినియోగించుకోవడానికి అవకాశముంటుంది. ఇప్పటికే కట్టిన, కట్టించిన టాయిలెట్ బ్లాకులను సక్రమంగా వాడుకునేందుకు, కాపాడుకునేందుకు మనమందరం కృషి చెయ్యాలని కోరుకుంటున్నాను. అలాగే మధ్యాహ్న భోజన పథకం గురించి కొంతమంది సభ్యులు మాట్లాడారు. దాదాపు 80, 90 శాతం స్కూళ్లలో భారతప్రభుత్వ స్టాండర్డ్స్ ప్రకారమే తిండి పెడుతున్నారు. కాకపోతే మరింత మెరుగుదల కోసం ఈ ప్రభుత్వం కూడా ప్రయత్నం చేస్తోంది. అందులో భాంగానే గౌ. ముఖ్యమంత్రి గారి అనుమతితో మరియు మాధ్యమిక విద్యా శాఖ మంత్రి పార్థసారధి గారి అనుమతితో వండే వారికి కూడా డబ్బులిచ్చే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అంటే వాళ్లకు కొంత ఆనరోరియం చెల్లించే ఏర్పాటు చేస్తున్నాము. అట్లాగే కొంతమంది సభ్యులు డాక్టర్ల గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేసినప్పుడే ఒక స్కూల్‌కి ఒక పారా మెడికల్ స్టాఫ్‌ని కూడా ఇచ్చేలా చూడడం జరిగింది. వారు సాధారణ జబ్బులను చూస్తారు. విద్యార్థులకు సంబంధించి తలెత్తిన ఏదైనా అనారోగ్య సమస్య పెద్దగా అనిపిస్తే సంబంధిత పిహెచ్‌సీకి రెఫర్ చేయడం జరుగుతుంది. పిహెచ్‌సి ఫంక్షన్స్‌లో స్కూల్ హెల్త్ కూడా ఒక భాగమే కాబట్టి డాక్టర్లు స్కూళ్లకు కూడా వెళ్లాల్సివుంటుంది. రోజూ వెళ్లడం కాదు కాని అవసరమైనప్పుడు వెళ్లాల్సి వుంటుంది. అక్కన్నుంచి మళ్లీ టెరిషెరి లెవెల్ వరకు రెఫరెన్స్ ఇస్తారు. దీనిలో ఈ సంవత్సరం రానున్న బడ్జెట్ రు. 20 కోట్లు. ఇంతకంటే ఎక్కువ బడ్జెట్ అవసరముండదు. అయినప్పటికీ ఇతరమైన హెల్త్ ప్రోగ్రామ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది కాబట్టి ఒకదానితో ఒకటి ఇంటర్‌లింక్ చేసుకోవడం ద్వారా భవిషత్‌లో మన పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ పెడుతున్నాము. అరోగ్యకరమైన విద్యార్థి మంచి చదువు చదువుకుంటాడని, మంచిచదువు చదువుకున్న విద్యార్థి కచ్చితంగా ఈ దేశానికి ఒక మంచి పౌరుడుగా తయారయ్యే అవకాశముంటుందని భావిస్తూ శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలోని ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో పని చేస్తుందని మనవి చేస్తున్నాను.

## అబ్కారీ శాఖ చెక్‌పోస్టులను పటిష్టపరచుట

**ప్రశ్న నెం.19(4637)**

సర్వశ్రీ జి.వెంకటరమణా రెడ్డి (భూపాలపల్లె), ఎ.మోహన్ (మాను కొండూరు), కె.సుధాకర్ (మడకశిర), ఎమ్.ఉగ్ర నరసింహా రెడ్డి –గౌరవనీయులైన ఆబ్కారీ, మద్య నిషేధం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. ఆబ్కారీ శాఖ చెక్ పోస్టుల వద్ద అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగారాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లుతున్న విషయం వాస్తవమేనా?

ఆ.  అయితే చెక్ పోస్టులను పటిష్ట పరచడానికి తీసుకుంటున్న చర్య లేమిటి?

**ఆబ్కారీ, మద్య నిషేధం శాఖ మంత్రి (శ్రీ మోపిదేవి వెంకట రమణ)** :

అ.  లేదండీ .

ఆ.  ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి. వెంకట రమణా రెడ్డిః ఈ రాష్ట్రంలో ని డిస్టిలరీస్ ఉత్పత్తి చేస్తున్న మద్యం మన రాష్ట్ర అవసరాలకు సరిపోతున్నదా? మన రాష్ట్రంలో మద్యం డిమాండుకు తగిన ఉత్పతి అవుతున్నదా? ఇతర రాష్ట్రాల నుండి దొంగతనంగా మద్యం మన రాష్ట్ర చెక్ పోస్టులను దాటు కొని రావడం వల్ల మన రాష్ట్రానికి రావలసిన ఆదాయం తగ్గిపోతుందనే ఆందోళన మాకున్నది. కాబట్టి మన రాష్ట్రంలో డిమాండ్‌కు తగిన సప్లై ఉందా లేదా? ఒకవేళ లేకపోతే మన రాష్ట్రంలోనే డిమాండ్‌కు తగిన ఉత్పత్తి చేసే అవకాశం ఉందా? ఆ విషయంలో ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా?

MR. SPEAKER: The question was about strengthening of check posts not about increasing of production.

శ్రీ మోపిదేవి వెంకట రమణః అధ్యక్షా, చెక్‌పోస్టులకు సంబంధించి ప్రశ్న వేయడంతోపాటు ఈ రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న మద్యం డిమాండ్‌కు అనుగుణంగా సప్లై ఉందా లేదా అని అడిగారు. ఈ ప్రశ్న అనంతరం ఎలాగూ దీనిపై చర్చ జరుగుతుంది కాబట్టి అన్ని వివరాలు ఆ చర్చ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేయటం జరుగుతుందని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో మొత్తం మీద 39 చెక్‌పోస్టులున్నాయి. వాటిని క్యాటగిరీ-1, క్యాటగిరి-2, క్యాటగిరి-3గా విభజించడం జరిగింది. వీటిలో ఐదు చెక్‌పోస్టులను పోలీసు, వాణిజ్యపన్నులు, అటవీ, రవాణా శాఖలతో కూడిన ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులుగా విడగొట్టటం జరిగింది. అందువల్ల వీటిని కేటగిరీ వన్ క్రింద ఉంచటం జరిగింది.

ఉ. 10.50

వీటికి సంబంధించి క్యాటగిరి -2 క్రింద విడగొడతారు. జిల్లా లోపల కాని జిల్లా టు జిల్లా కాని ప్రధానమైన కూడళ్లలో మూడవ క్యాటగిరీ క్రింద చెక్‌పోస్టులను విడగొడతారు. క్యాటగిరీ -1లో 10 చెక్‌పోస్టులు, క్యాటగిరి -2లో 4 చెక్‌పోస్టులు, క్యాటగిరి-3లో 25 చెక్‌పోస్టులు ఏర్పాటు చేయబడ్డాయి. చెక్‌పోస్టుల క్యాటగిరీని బట్టి అక్కడున్న స్టాఫ్ పాటర్న్‌ను నిర్ధారణ చేయడం జరుగుతుంది. చెక్‌పోస్టుల ద్వారా ఖజానాకు నష్టం జరుగుతుందని అన్నారు. వాటి ద్వారా అవకాశం ఉన్నంత మేరకు రాష్ట్ర ఖజానాకు ఉన్న ఇల్లీగల్ ట్రాన్సాక్షన్‌కు సంబంధించి ట్రాన్‌పోర్టేషన్ పెరగడం వల్ల రాష్ట్రానికి ఎంతో కొంత

ఆదాయం పెరిగే పరిస్థితి ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వాటిల్లే పరిస్థితి ఉండదు. 2010-11లో చెక్‌పోస్టులలో 54 కేసులు నమోదైతే ముగ్గురిని అరెస్ట్ చేశారు. 3270 లీటర్సు స్పిరిట్‌ను, 117 కేజీల గంజాయిని, 75.55 లీటర్ల ఎన్‌డిపి లిక్కర్‌ను, 230 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు. 9 వెహికిల్సును కూడా సీజ్ చేశారు. 2011-12 జనవరి వరకు 77 కేసులు నమోదు చేశారు. 63 మందిని అరెస్ట్ చేశారు. 113 లీటర్ల నాటు సారాయిని, 998 లీటర్ల ఎన్‌డిపి లిక్కర్‌ను , 48 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

MR. SPEAKER: Question No.20(4661) has been postponed at the request of the Member.

## జీరో అవర్

శ్రీ ధర్మాన కృష్ణదాస్(నరసన్నపేట)ః అధ్యక్షా, గ్రామాలలో పేద బడుగు బలహీన వర్గాల వారు కట్టుకునే పూరిళ్లు వేసవి కాలంలో ప్రమాద వశాత్తు కాలిపోవడం జరుగుతుంది. అప్పుడు లోకల్‌గా ఉన్న ఎమ్‌ఎల్‌ఎ వెళ్లి చూసినప్పుడు షార్ట్ సర్క్యూట్ వల్ల ఇళ్లు దగ్ధమవుతున్నాయని చెబుతున్నారు. అందువల్ల ఇంటిలోని సామాను, డబ్బు, సమస్తం కాలిపోయే పరిస్థితి ఉంది. అంతేకాక గవర్నమెంట్ నుండి రు.8000, 20 కిలోల బియ్యం కూడా ఇస్తున్నారు. ప్రతి పూరింటికి ఎలక్ట్రికల్ ట్రిప్పింగ్ ఫెసిలిటీ ఉంటే ఆ ప్రమాదాలు నివారించడానికి అవకాశం ఉంటుంది. ప్రతి ఒక్కరికీ పవర్ తీసుకునే వారికి నాణ్యమైన సర్వీస్ వైరు పెడితే కూడా ఇలాంటి ప్రమాదాలు నివారించడానికి అవకాశం ఉంటుంది. ఇళ్లు కాలిపోయిన వాళ్లకు సుమారు రు.65000 నుండి రు.85000 వెచ్చించి ఇల్లు కట్టించే విధానం కల్పిస్తున్నారు. పై జాగ్రత్తలు తీసుకుంటే గవర్నమెంట్‌కు కోట్లాది రూపాయలు కలిసి వస్తాయి. ప్రతి ఒక్క పోల్‌కు 20 కనెక్షన్స్ వరకు ఉంటాయి. అక్కడ కూడా ట్రిప్పింగ్ ఫెసిలిటీ పెడితే ఇళ్లు కాలవని మంత్రిగారికి తమ ద్వారా తెలియ చేస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి(ఆర్థిక శాఖా మంత్రి)ః గౌరవ సభ్యులు ప్రస్థావించిన విషయం నాలుగైదు శాఖలకు సంబంధించింది. నేను సంబందిత మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కనుక్కొని సమాధానం పంపుతాను.

శ్రీ పి. రఘునాధరెడ్డిః అధ్యక్షా, ప్రముఖ ఆద్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి సమీపంలో కొత్తచెరువు మండల కేంద్రంలో బుధవారం 22వ తేదిన సభ్య సమాజం తలవంచుకొనే విధంగా కొత్త చెరువు పోలీసులు అమాయకులైన ముగ్గురు రైతులను హీనాతిహీనంగా కొట్టి, నీచాతినీచంగా దుర్భాషలాడి తీవ్రంగా గాయపరిచారు. బసన్నగారి గోపాలం అనే రైతు మండల కేంద్రంలోని బిసి కాలనీలోకి వెళ్లి

కూలీలను పిలుచుకొని మోటారు సైకిల్ మీద తీసుకువస్తున్న సందర్భంలో ఇక్బాల్, బాబు అనే కానిస్టేబుల్సు రాంగ్ డైరెక్షన్‌లో వచ్చి, వారి మోటారు సైకిల్‌ను ఢీ కొట్టి, పత్రికలలో కూడా వ్రాయలేని రీతిలో హీనాతి హీనమైన భాషలో దుర్భాషలాడి, తీవ్రంగా కొట్టి రాక్షసులుల్లాగ ప్రవర్తించారు. వారిని అర కిలోమీటరు వరకు కొట్టుకొంటూ వెళ్లి, స్టేషన్ వరకు దారి వెంబడి ఈడ్చుకు వెళ్లారు. ఎర్రవెంగన్న గారి నాగేందర్, ఇంజమూరి శ్రీనివాస్‌లు అది దారుణమని అంటే వారిని కూడా ఒళ్లంతా హూనం అయ్యేలా కొట్టారు. దీనిని సరిదిద్దవలసిన ఎస్ఐ – ఇస్మాయిల్ ఆ కానిస్టేబుల్సును సమర్థించి, చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకొని ఆ ముగ్గురిని బూటు కాలితో తన్ని, లాఠీలతో కొట్టారు. ఆ ముగ్గురికి ఫ్రాక్చర్ అయింది. వారు హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. గ్రామ ప్రజలంతా పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా చేశారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగింది. గతంలో కూడా ఆ ఎస్ఐ మీద చాలా ఆరోపణలు ఉన్నాయి. ఆయన నరరూప రాక్షసుడిలాగా ప్రవర్తిస్తున్నాడు. పరమ లంచగొండి. శాంతిభద్రతలు కాపాడవలసిన పోలీసు అధికారి నరరూప రాక్షసుడిగా ప్రవర్తిస్తూ ఆ మండలాన్ని కలుషితం చేస్తున్నాడు. ఆ ఎస్ఐ మీద చర్య తీసుకోవాలి. ఆ ఇద్దరు పోలీసులను సస్పెండ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః సోదర సభ్యులు చెప్పిన విషయాన్ని హోమ్ శాఖా మంత్రిగారి దృష్టికి తీసుకు వెళ్లి సరైన నిర్ణయాన్ని తెలియ చేయడం జరుగుతుంది.

MD. VIRASAT RASOOL KHAN(Nampally): Speaker Sir, I thank you for giving me this opportunity in Zero Hour. I also thank the Hon'ble Chief Minister to be present in Zero Hour. I think he is for the first time present during Zero Hour. So, I am very lucky to see the Hon'ble Chief Minister during Zero Hour because all the Mentions during Zero Hour will not be implemented. Today we are lucky to have him.

The issue which I am now going to raise is very important. Corruption is rampant in Andhra Pradesh and has crossed all the limits. I don't want to go deep. Corruption is of various types. When it leads to death or innocent being sent to Jail, it is very dangerous. You are aware that Forensic Laboratory is available in Hyderabad where a criminal offence is committed, the samples of Blood, Semen, DNA and Finger Prints are sent to this FSL Laboratory and the Report of this FSL Laboratory is accepted by the Police. However, unfortunately, one foreign woman who is raped in Banjara Hills about six to eight months back, all the entire Police Force was alert because she was a foreigner. Fortunately or unfortunately nobody was caught immediately. The suspected people were rounded up. Their Blood samples were taken and sent to FSL Laboratory. It is a great shock. The Person who tested the Blood, Semen and DNA and sent the Report was offered bribe by one of the persons whose samples were taken and luckily caught.

ఉ.11.00

Sir, in FSL Laboratory the corruption is there. Persons who have committed crime will go scot-free and the innocent persons will be sent to jail. Nobody is believing in Government Laboratory's report. One of the Director from

FSL Laboratory was retired and he opened one private laboratory. People after taking reports from the Government Laboratories are going to private laboratory and checking the test done. Sir, there should be some mechanism, under any circumstances the corruption should not creep in the FSL Laboratory. It is the question of hundreds of people life. What happens to the innocent people sir?

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యుల ఆవేదనను అర్థం చేసుకోవడం జరిగింది. ఈ సాంపిల్స్ తీసుకొన్న విషయంలో చట్ట బద్ధంగా ఎక్కడైతే నివేదిక ఇవ్వాలో అక్కడే మోసం జరుగుతోందని, కరప్షన్ జరుగుతోందనే విషయాన్ని ప్రస్తావించారు. ఈ పరీక్షలకు వెళ్లిన వారికి న్యాయం జరగడం లేదని వారు ఆవేదనని వెలిబుచ్చారు. ముఖ్యమంత్రి గారు సభలోనే ఉన్నారు. సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇప్పించి దీనిని కరెక్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. భవిష్యత్తులో ఇటువంటి పొరపాట్లు, ఎఫ్.ఎస్.ఎల్ ల్యాబరేటరీలలో కాని ఇతర శాఖల్లో కాని లేకుండా చేసి తీసుకోవలసిన చర్యలను ముఖ్యమంత్రి గారు స్వయంగా తీసుకోవడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: We will call for a detailed report.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, ఇది గౌరవ ముఖ్యమంత్రి గారికి సంబంధించిన విషయం. ముఖ్యమంత్రి గారికి కనీసం పదిసార్లు రిప్రజెంట్ చేయడం జరిగింది. నగరి మున్సిపాలిటీ వద్దని, అక్కడి ప్రజలంతా ఏడెనిమిది సంవత్సరాల నుండి అజిటేషన్ చేస్తున్నారు. ఈ విషయాన్ని రాజశేఖర రెడ్డి గారున్నప్పుడు చెప్పాము, రోశయ్య గారున్నప్పుడు చెప్పాము. కిరణకుమార్ రెడ్డి గారికి అయిదారు పర్యాయాలు లెటర్స్ ఇవ్వడం జరిగింది. ఆ మున్సిపాలిటీని రద్దు చేయమని అడిగారు. నగరి తమిళనాడు బార్డర్‌లో ఉంది. కుచస్థలి అనే ప్రాంతం బార్డర్‌గా ఉంటుంది. తమిళనాడులో ఉన్న కనీసం ఒక తట్ట ఇసుకను కూడా మనం తీసుకోవడం లేదు. మన రాష్ట్ర బార్డర్ నుండి ఇసుక మొత్తాన్ని తమిళనాడుకు తీసుకెళ్తున్నారు. మన ఏరు అంతా ఖాళీ అవుతుంది. మట్టి కూడా ఇక్కడ నుండి చెన్నైకి వెళ్తుంది. దాని గురించి పట్టించుకునే నాథుడే లేడు. పుత్తూరులో రైల్వే ఓవర్ బ్రిడ్జ్, ఓవర్ బ్రిడ్జ్‌లు ల్యాండ్ అక్విజిషన్ వల్ల దాదాపు మూడేళ్ల నుండి ఉపయోగపడడం లేదు. ముఖ్యమంత్రి గారికి పలు పర్యాయాలు రిప్రజెంట్ చేయడం జరిగింది. వాటి మీద చర్యలు తీసుకోలేదు. డబ్బు ఖర్చు పెట్టకుండా, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిలు కట్టినప్పటికీ ల్యాండ్ అక్విజిషన్ వల్ల అది యూజ్ కావడం లేదు. ప్రజలకు ఉపయోగపడడం లేదు. నగరి మున్సిపాలిటీ రద్దు గురించి, ఇసుక, మట్టి స్మగ్లింగ్‌ని ఆపడానికి గవర్నమెంట్ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గారిని అభ్యర్థిస్తున్నాను.

MR. SPEAKER: Members are advised not to turn on their Cell Phones.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి : అధ్యక్షా, పెద్దలు ముద్దుకృష్ణమ నాయుడు గారు రెండు విషయాలను ప్రస్తావించడం జరిగింది. యూజవల్‌గా తమరి ఆదేశాల ప్రకారం జీరో అవర్‌లో ఒకే విషయాన్ని ప్రస్తావించాలి. నగరి మున్సిపాలిటీని తిరిగి గ్రామ పంచాయతీగా మార్చాలని కోరడం జరిగిందని వారు అన్నారు. పంచాయితీలను మున్సిపాలిటీలుగా చేయమని మనకు రిప్రజెంటేషన్లు వస్తుంటాయి. అన్ యూజవల్ రిక్వస్ట్ ముద్దు కృష్ణమనాయుడు గారి దగ్గర నుండి వచ్చింది. ఒకసారి గ్రామ పంచాయితీలను మున్సిపాలిటీలుగా మార్చాకా తిరిగి వెనక్కిపోవడం జరగదేమో! ఏది ఏమైనప్పటికీ, తప్పనిసరిగా వారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకొని సంబంధిత శాఖ మంత్రి గారికి తెలియజేస్తాను. శాండ్ విషయాన్ని కూడా చెప్పడం జరిగింది. శాండ్ విషయంలో కూడా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఏ. మహేశ్వర రెడ్డి (నిర్మల్): అధ్యక్షా, ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నిర్మించినప్పుడు దాదాపు 91 గ్రామాలు సబ్‌మర్జ్ అయ్యాయి. అందులో యాభై ఆరు గ్రామాలు అదిలాబాద్ జిల్లాకు సంబంధించినవి, మిగిలిన ముప్పై అయిదు గ్రామాలు నిజామాబాద్ జిల్లాకు సంబంధించినవి. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్ట్ నిర్మించేటప్పుడు ఎస్.ఆర్.ఎస్.పి ఆఫీసు నిర్మల్ నియోజకవర్గంలో ఉండేది. తరువాత జగిత్యాలకు షిఫ్ట్ చేయడం జరిగింది. జీ.ఓ.ఎం.ఎస్. 98 ఇంప్లిమెంటేషన్‌లో మా వాళ్లు అందరూ ఎంప్లాయిమెంట్‌కి సంబంధించి నాన్ లోకల్స్ అయి ఇబ్బంది పడుతున్నారు. దాదాపుగా యాభై ఆరు గ్రామాలలో నలభై రెండు గ్రామాలు నా నియోజకవర్గానికి సంబంధించినవి. అవి సబ్‌మర్జ్ అయ్యాయి. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నీళ్లన్నీ కేవలం కరీంనగర్, వరంగల్ జిల్లాలకు వెళ్లిపోతున్నాయి. దాని వల్ల ముప్పై వేల ఎకరాలకు సాగునీరు వస్తుంది. ఆ డిస్ప్లేస్డ్ ఫ్యామిలీస్‌కి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి జీ.ఓ.ఎం.ఎస్ నెం. 98 ను ఇష్యూ చేశారు. ఆ జీఓను బేస్ చేసుకొని ఇప్పటివరకూ మా జిల్లాలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. కరీంనగర్ జిల్లా వారికి నాలుగు వందల ఉద్యోగాలు ఇచ్చారు. నిజామాబాద్ జిల్లాకు 125 ఉద్యోగాలిచ్చారు. 56 గ్రామాలు ముంపుకు గురైన మా అదిలాబాద్ జిల్లాకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. వారిని తీసుకెళ్లి గౌరవ ముఖ్యమంత్రి గారికి రిప్రజెంటేషన్ ఇచ్చాము. 17 మందిని స్క్రూటినీ చేసి నలుగురికి ఉద్యోగాలిచ్చారు. ముంపుకు గురి కానప్పటికీ కేవలం ఎల్ అండ్ టి ప్రాజెక్ట్ ఉండడం వల్ల కరీంనగర్ జిల్లా వాసులకు నాలుగు వందల ఉద్యోగాలిచ్చారు. అదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేశారు. దీని మీద తప్పకుండా చర్య తీసుకోవాలి. కరీంనగర్‌కు షిఫ్ట్ చేసిన ఆఫీసర్లను అదిలాబాద్‌కి షిఫ్ట్ చేయాలని కోరుతున్నాను. అన్ ఎంప్లాయిడ్ యూత్‌ని లోకల్స్‌గా గుర్తించాలని కోరుతున్నాను. మా జిల్లాలో అన్ ఎంప్లాయిడ్ యూత్ ఉన్నారు. డిస్ప్లేస్డ్ ఫ్యామిలీస్ ఉన్నాయి. మా జిల్లా అన్ ఎంప్లాయిడ్ యూత్‌కు న్యాయం చేయాలి. గ్రామాలు సబ్‌మర్జ్ అయినప్పుడు ల్యాండ్ కాంపెన్సేషన్ విషయంలో కొంత మందికి న్యాయం జరిగింది, కొంత మందికి న్యాయం జరగలేదు. నలభై

గ్రామాలకు సంబంధించి డిస్‌ప్లేస్డ్ ఫ్యామిలీస్‌ను ఆదుకోవలసిందిగా తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, మహేశ్వర రెడ్డి గారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వాసులకు ఎక్కువ ఉద్యోగాలిచ్చారని అన్నారు. టెక్నికల్ డీటెయిల్స్‌కి వెళ్లకుండా, అదిలాబాద్ జిల్లాలోని ముంపు గురైన ప్రాంతాలకు సంబంధించి ఎలిజిబుల్ క్యాండిడేట్స్ అందరికీ ఉద్యోగాలివ్వమనడం న్యాయమైన కోరికే. ఎవరికి ఏ విధంగా చేయాలో టెక్నికల్‌గా చూసి, వారికి న్యాయం చేయడం జరుగుతోంది. వారు చెప్పిన విషయాలను నోట్ చేసుకొని సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతోంది.

శ్రీ ఏ. మహశ్వర రెడ్డి : గౌరవ మంత్రిగారైన శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకి ఎన్ని ఉద్యోగాలు వచ్చాయి అనే విషయాన్ని పక్కన పెట్టమనడం అన్యాయం సార్. కరీంనగర్ జిల్లాలో ఒక్క ఎకరం కూడా ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టుకు సంబంధించి ముంపుకు గురవ్వలేదు.

ఉ.11.10

ఎస్సారెస్పీలో ముంపుకు గురైన గ్రామాలు ఆదిలాబాద్‌లో 56, నిజామాబాద్ జిల్లాలో 35 గ్రామాలున్నాయి. కానీ 400 ఉద్యోగాలు మాత్రం కరీంనగర్ జిల్లాకు ఇచ్చారు. కానీ ఆ విషయాన్ని ప్రస్తావించినపుడు, మా జిల్లా వాసులకు అన్యాయం జరిగిందని అన్నప్పుడు మంత్రి గారు అప్రస్తుతం అనడం భావ్యం కాదు.

శ్రీ వి.చందర్ రావు(కోదాడ)ః అధ్యక్షా, నేను ప్రస్తావిస్తున్న అంశం ముఖ్యమంత్రి గారికి సంబంధించినది. కోదాడ నియోజకవర్గంలో లోవోల్టేజి ఎక్కువగా ఉండడం వలన కరెంటు మోటార్లు విపరీతంగా కాలిపోతున్నాయి. కోదాడ నియోజకవర్గంలో మెట్ట ప్రాంతం ఎక్కువగా ఉంది. మోతె మండలం మామిళ్లగూడెం గ్రామంలో 5 కెవి సబ్‌స్టేషన్ కొరకు రెండు సంవత్సరాల క్రితం అంచనాలు వేసి పంపించారు. కానీ ఆ సబ్‌స్టేషన్‌ను ఇంతవరకు మంజూరు చేయలేదు. చాలా మంది రైతులు చాలా పెద్ద ఎత్తున ధర్నాలు చేసి గందరగోళం సృష్టించినప్పటికీ కూడా దానిని ప్రభుత్వం పట్టించుకోలేదు. అదే విధంగా ఉర్లుగొండలో, నడిగూడెంలో, కదిరెలో, మునగాల మండలంలోని కాసారంలో 5 మె.వా సబ్ స్టేషన్‌లు నిర్మించడం కోసం సర్వే చేసి రెండు సంవత్సరాలు అయినప్పటికీ, అక్కడ అవసరమున్నప్పటికీ కూడా సబ్ స్టేషన్లను నిర్మించడంలేదు. అదే విధంగా సూర్యాపేటలో 400 కెవి సబ్ స్టేషన్ కోసం 40 ఎకరాల భూమి ప్రభుత్వం సేకరించినా కూడా నిర్మించకపోవడంతో ఎంతో దూర ప్రాంతాలనుంచి విద్యుత్ సరఫరా చేయడం వల్ల లోవోల్టేజి సమస్య వచ్చి రైతుల మోటార్లు కాలిపోవడంతో ఇబ్బందులు

పడుతున్నారు. ఈ విషయాన్ని జిల్లా సమీక్షా సమావేశాల్లో పలు మార్లు ప్రస్తావించినా కూడా ప్రభుత్వం వాటిపై ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు కోదాడ నియోజకవర్గంలోని సబ్ స్టేషన్ల గురించి, ట్రాన్స్‌ఫార్మర్ల గురించి ప్రస్తావించారు. సంబంధిత శాఖాధికారులకు తెలియజేసి తప్పకుండా వారికి సమాచారం పంపిస్తాను.

శ్రీ తైనాల విజయకుమార్ (విశాఖపట్నం-ఉత్తరం)ః అధ్యక్షా, విశాఖపట్నం నగరంలో ఆరు పోర్షన్లు ఉన్న ఇళ్లకు కరెంట్ కనెక్షన్ ఇవ్వడానికి ట్రాన్స్‌కో అధికారులు ఇబ్బంది పెడుతున్నారు. 5 పోర్షన్స్ వరకు కనెక్షన్స్ ఇస్తున్నారు గానీ ఆరో పోర్షన్స్‌కు కనెక్షన్ ఇవ్వడం లేదు. ఆరో దానికి కనెక్షన్ ఇవ్వాలంటే తప్పకుండా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసుకోవాలని చెబుతున్నారు. చిన్న చిన్న ఏరియాలో అనగా 100, 150 గజాలలో కట్టుకున్న ఇళ్లు కాబట్టి వారికి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసుకొనే తాహతు ఉండదు. అప్పటికే నాలుగు పోర్షన్లు కట్టుకుని పిల్లలు పెద్దవారయ్యారని ఇంకో ఫ్లోర్ వేసుకుంటే ఆ ఫ్లోర్లకు కరెంట్ కనెక్షన్ ఇవ్వడం లేదు. ఇది చాలా ఇబ్బందికరంగా ఉంది. గ్రూప్ హౌసింగ్‌కు, అపార్ట్‌మెంట్లకు ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టుకోవాలని నిబంధన విధించవచ్చు గానీ 100, 150 గజాలలో కట్టుకున్న ఇళ్లకు కూడా ట్రాన్స్‌ఫార్మర్ పెట్టుకోవాలని నిబంధన విధించడం సరికాదు. ఆరు పోర్షన్లు ఉన్నా డొమెస్టిక్ కనెక్షన్లు కాబట్టి ఎటువంటి ఇబ్బంది పెట్టకుండా ఆరు పోర్షన్ల వరకు కరెంట్ కనెక్షన్ ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు పంపించి వారికి సమాచారం పంపించే ఏర్పాటు చేస్తాను.

డా.బి.చంద్రావతి(వైరా)ః అధ్యక్షా, మా జిల్లా పర్యటనకు వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు జిల్లాలోని అన్ని మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. మన రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితి ఏమంటే, కరవు సంభవించిన రెండు, మూడు సీజన్ల తర్వాత గానీ పరిహారం అందడం లేదు. వాస్తవంగా జరుగుతున్నదదే. మా జిల్లాలో ఇప్పటివరకు ప్రభుత్వానికి అందిన లెక్కల ప్రకారం 2.5 లక్షల హెక్టార్లలో కరవు వలన పంటలు నష్టపోయారు. కానీ ఇంతవరకు కరవు సహాయక చర్యలు చేపట్టలేదు. వాస్తవంగా కరవు సహాయక చర్యల్లో మనం ఇచ్చే పరిహారం రైతులు పెట్టిన పెట్టుబడిలో సగం కూడా ఉండదు. దాని కోసం రైతులు నెలల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. వ్యవసాయం చేయలేక చాలా మంది ప్రజలు పల్లెలను వదలి పట్టణాలకు వలస వెళుతున్నారు. ఇటువంటి పరిస్థితే కొనసాగితే, ప్రభుత్వం నుంచి

రైతులకు ఏమాత్రం భరోసా, మద్దతు కొరవడినా భవిష్యత్తులో రైతులెవరూ మిగిలే పరిస్థితి ఉండదు. కాబట్టి కరవు వచ్చినపుడు, కరవు మండలాలుగా ప్రకటించినపుడు ఒక నెల లోపు పరిహారం అందించకపోతే తరవాత సీజన్‌లో రైతులు పెట్టుబడి పెట్టడానికి వారి దగ్గర డబ్బు ఉండదు. కాబట్టి తక్షణమే వారికి కరవు సహాయం అందించాలి. ముఖ్యంగా మా ఖమ్మం జిల్లాకు వెంటనే పరిహారం అందించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీధర్ బాబుః అధ్యక్షా, గౌరవసభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి సమాచారం పంపించి, సభ్యులకు సమాధానం పంపించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.రాంభూపాల్ రెడ్డి(పాణ్యం)ః అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేసేదొకటే. జాతీయ రహదారి 18 విస్తరణలో రైతులు తమ భూములను కోల్పోవడం జరిగింది. కానీ రెవిన్యూ అధికారులు మాత్రం భూములు నష్టపోయిన వారికి చాలా తక్కువ పరిహారం ఇస్తున్నారు. ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం రైతులకు డబ్బులు ఇప్పించే ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. దీనితోబాటు పవర్ గ్రిడ్ కోసం రెవిన్యూ అధికారులు ఆ సంస్థ నుంచి ఎకరాకు 14 లక్షల రూపాయల చొప్పున డిపాజిట్ చేయించుకొని రైతులకు కేవలం 7 లక్షల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. జాతీయ రహదారి పక్కన ఎకరా 25 నుంచి 30 లక్షల రూపాయలు విలువ ఉంది. కానీ భూములు కోల్పోయిన రైతులకు కేవలం రూ.5.25 లక్షలు మాత్రమే ఇస్తూ వారికి చాలా అన్యాయం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని చెప్పుకుంటున్నాం కాబట్టి భూములు కోల్పోయిన రైతులకు అన్యాయం జరగకుండా చూడాల్సిన అవసరముంది. కేవలం రైతుల ప్రభుత్వమని చెప్పుకోవడం కాకుండా కచ్చితంగా రైతులకు న్యాయం చేయాల్సిన అవసరముంది. ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి. రైతుల నుంచి భూములు తీసుకొని ఇచ్చే పరిహారంలో కూడా పది శాతం కోత విధిస్తూ మిగిలిన 90 శాతం మాత్రమే చెల్లిస్తున్నారు. తాతలు సంపాదించిన దాంట్లో ఎవరి మీదా ఆధారపడకుండా జీవనం సాగిస్తున్న రైతులకు వారు భూములను తీసుకొని వారికిచ్చే మొత్తంలోనుంచి పది శాతం కోత విధించడం చాలా అన్యాయం. నేరుగా రైతులకు డబ్బులు ఇచ్చే ఏర్పాటు చేయండి. రెవిన్యూ అధికారులు 14 లక్షలు పవర్‌గ్రిడ్ నుంచి డిపాజిట్ చేయించుకొని కేవలం 7 లక్షలు మాత్రమే రైతులకు ఇస్తున్నారు కాబట్టి అటువంటివి జరగకుండా పూర్తి మొత్తాన్ని రైతులకు ఇప్పించే ఏర్పాటు చేయడానికి మీకెందుకు అభ్యంతరం. వెంటనే ముఖ్యమంత్రి గారు కర్నూలు కలెక్టర్ గారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి రూ.14 లక్షలు రైతులకు ఇప్పించే ఏర్పాటు చేయవలసిందిగా, అదే విధంగా జాతీయ రహదారి విస్తరణలో నష్టపోయిన రైతులకు కూడా పూర్తిగా పరిహారం ఇప్పించాలని మీ ద్వారా ముఖ్యమంత్రిని కోరుతున్నాను.

ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖకు వారి విజ్ఞప్తిని తెలియజేయడం జరుగుతుంది.

శ్రీమతి టి.వనిత (గోపాలపురం)ః అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో మా గోపాలపురం నియోజకవర్గం పూర్తిగా మెట్ట ప్రాంతం కావడం వల్ల వ్యవసాయం పూర్తిగా బోరుబావుల మీద ఆధారపడి చేస్తున్నారు. మా నియోజకవర్గంలోని దేవరపల్లి మండలంలో వాణిజ్య పంట అయిన పొగాకును ఎక్కువగా సాగు చేస్తున్నారు. మా జిల్లాల్లో 40 లక్షల ఎకరాలలో పొగాకు సాగు చేస్తుంటే 20 లక్షల ఎకరాలు నా నియోజకవర్గంలో సాగులో ఉంది. పొగాకు సాగు చేయడానికి సొంత పొలం, బ్యారెన్ ఉన్నట్లయితే ఎకరాకు రూ.80000 ఖర్చు అవుతుంది. బ్యారెన్, పొలం లీజుకు తీసుకొన్నట్లయితే ఎకరాకు సాగు ఖర్చు లక్ష రూపాయలకు పైగా అవుతుంది. అంత ఖర్చు పెట్టి పొగాకు సాగు చేస్తుంటే, పంట చేతికి వచ్చిన సమయంలో నిల్వ చేయడానికి గోడౌన్లు అవసరం. ఆ సమయంలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. అగ్ని ప్రమాదం సంభవించిన తరవాత ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించిన తరవాత పక్కనున్న నియోజకవర్గాల నుంచి ఫైర్ ఇంజన్ రావడానికి చాలా సమయం పడుతుంది. గోపాలపురం నిజయోజకవర్గం నిడదవోలుకు 30 కిలోమీటర్లు, జంగారెడ్డిగూడెం నుంచి 40 కిలోమీటర్లు కొవ్వూరు నుంచి 25 కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడ నుంచి ఫైర్ ఇంజన్లు వచ్చే సరికి అంతా బూడిదైపోయి ఫలితం ఏమీ ఉండదు. అటువంటి పరిస్థితుల్లో రైతులు పూర్తి నష్టపోతున్నారు. వారికి ఎటువంటి సహాయం అందించలేని పరిస్థితిలో మేం ఉన్నాం. మా రైతుల పక్షాన మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే గోపాలపురం నియోజకవర్గంలోని గోపాలపురంలో గానీ, దేవరపల్లి మండలంలో గానీ ఫైర్ స్టేషన్ ఏర్పాటుచేయాలని కోరుతున్నాను.

ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి పంపించి వారికి సమాధానం పంపించడం జరుగుతుంది.

ఉ.11.20

శ్రీమతి హెచ్. హేమలత (సత్యవీడు)ః థాంక్యూ సార్. మాది సత్యవీడు నియోజక వర్గం. ఇటు చెన్నై హార్బర్‌కి అటు నెల్లూరు హార్బర్‌కి మధ్యలో ఉన్న నియోజక వర్గం మాది. మద్రాస్ నుంచి తుఫాన్ వస్తే ముందుగా సత్యవీడుని destroy చేసి నెల్లూరు వైపు వెళుతుంది. నెల్లూరు నుంచి తుఫాన్ వస్తే ముందుగా సత్యవీడుకి వచ్చి తరువాత మద్రాసు వైపు వెళుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో మాకు రెండు ప్రక్కల నుంచీ నష్టం జరుగుతున్నది. దీనివల్ల మా రోడ్లన్నీ చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. చాలా సార్లు ముఖ్యమంత్రి గారికి కూడా చెప్పాను. ముఖ్యమంత్రి గారు కూడా హామీ ఇచ్చారు. మరలా ఒకసారి

ముఖ్యమంత్రి గారికి రిమైండ్ చేస్తున్నాను. R & B రోడ్లు, పంచాయత్ రాజ్ రోడ్ల మీద శ్రద్ధ చూపించి వాటికి శాంక్షన్ చేయించే మార్గం చూడమని ముఖ్యమంత్రి గారిని వేడుకుంటున్నాను.

మరొక చిన్న విషయం ఏమిటంటే మాకు వేసవి కాలం రాబోతున్నది. ఇక్కడ త్రాగు నీటికి చాలా కష్టంగా ఉంది. గ్రౌండ్ లెవల్లో నీరు చాలా లోపలకు వెళ్లిపోతాయి. ఇటువంటి పరిస్థితుల్లో పది సంవత్సరాల ముందు సమ్మర్ స్టోరేజీ ట్యాంకు కొరకు ఫౌండేషన్ కూడా వేశారు. ఈ రోజు వరకూ నిధులు లేవు. కాబట్టి ఈ సందర్భంగా నేను ముఖ్యమంత్రి గారిని ఆ సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. దీని మీద సరియైన చర్యలు తీసుకుని వారికి సమాచారం పంపిస్తాను.

శ్రీమతి కె.సీత దయాకరరెడ్డి (దేవరకద్ర)ః థాంక్యూ సార్. నా నియోజక వర్గంలో మూడు మండల హెడ్ క్వార్టర్స్ నేషనల్ హైవే –7 మీద ఉన్నాయి. అయితే మూడు కంపెనీలు GMR, L&T, KMC హైవే ప్రాజెక్టును తీసుకోవడం జరిగింది. ఇంత వరకూ కలెక్టర్ గారితో, ఎస్పీ గారితో ఎన్ని మీటింగులు పెట్టినా వాళ్లు దేనికి కూడా సమాధానం చెప్పడం లేదు. మేము అడిగేది ఒక్కటే, ప్రాజెక్టు ఒప్పుకున్నప్పుడు ఏమేమి ఇస్తామన్నారు, అసలు ఏమి ప్రామిస్ చేశారు? స్కూలు బిల్డింగులు, జిల్లా పరిషత్ హైస్కూల్స్ ఇవన్నీ dismantle అయ్యి demolish అయిపోయాయి. దానికి నష్ట పరిహారం కొరకు ప్రభుత్వం నేషనల్ హైవేస్ నుంచి ఏమేమి ఒప్పుకున్నారు లిస్టు ఇవ్వమంటే ఇప్పటి వరకూ కలెక్టర్ గారికి కూడా ఇవ్వడం లేదు. కలెక్టర్ గారు 3, 4 సార్లు మీటింగులు పెట్టినా నేషనల్ హైవే అథారిటీస్ వాళ్లు ఎవరూ దానికి సమాధానం చెప్పడం లేదు. అక్కడ సర్వీసు రోడ్లు కూడా పూర్తి చేయలేదు. యాక్సిడెంట్స్ ఎక్కువగా జరుగుతున్నాయి. ఇప్పటికే ఆరు సంవత్సరాలైంది. కాబట్టి ముఖ్యమంత్రి గారి ద్వారా నేషనల్ హైవే అథారిటీస్‌తో ఒక సమావేశం పెట్టించాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖా మంత్రి గారికి తెలియచేసి సమాధానం వారికి పంపిస్తాము.

శ్రీ ఇ.లక్ష్మీ నారాయణ ః అధ్యక్షా, జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ లెక్చరర్లు, గ్రూప్–I, గ్రూప్-II ఉద్యోగాల నియామకాల కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంలో ఆ ఉద్యోగాల అర్హత విషయంలో గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమే 2004 వ సంవత్సరంలో గానీ, 2007 లో గానీ, 2008 లో గానీ అర్హత వయస్సును రిలాక్స్ చేసి 39 సంవత్సరాలకు పెంచారు. 2011 సంవత్సరం చివరలో ఆ

రిలాక్సేషన్‌ను తిరిగి తగ్గించడం వలన 6 లక్షల నిరుద్యోగులైన యువకులు అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ నియామకాలు లేక చకోర పక్షులుగా ఎదురు చూస్తున్న వాళ్లు ఇవాళ ఆవేదన చెంది, ఆందోళన పథాన్ని ఎంచుకున్న పరిస్థితి ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ అంశాన్ని సానుభూతితో పరిశీలించాలి ఎందుకంటే దీని వల్ల ప్రభుత్వానికి వచ్చే ఖర్చు గానీ, నష్టం గానీ ఏమీ లేదు కాబట్టి సానుభూతితో ఆలోచించి వారికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖకు సమాచారం పంపించి వారికి సమాధానం తెలియ పరుస్తాం.

శ్రీ వి.యం.అబ్రహాం : అధ్యక్షా, మీ ద్వారా హౌసింగ్ మినిస్టర్ మరియు ముఖ్యమంత్రి గారికి మనవి చేసేదేమంటే మా అలంపూర్ నియోజక వర్గం ఆర్థికంగా, సామాజికంగా, విద్యా పరంగా అన్ని రంగాల్లో వెనుకబడిన నియోజక వర్గం. మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్లు 2009 వ సంవత్సరం అక్టోబర్ 2, 3 తేదీల్లో వచ్చిన వరదలు దాదాపుగా వంద సంవత్సరాలుగా ఎప్పుడూ రానటువంటి పెద్ద యెత్తున వచ్చినటు వంటి వరదలు కృష్ణా, తుంగభద్ర నది వరదల ద్వారా దాదాపు 5 జిల్లాలు ఎఫెక్ట్ అయ్యాయి. అందులో అలంపూర్ నియోజక వర్గం బాగా దెబ్బ తిన్నది. దాదాపుగా 27 గ్రామాలు నీటి మట్టమయ్యాయి. ఆ విధంగా ఏవైతే ఎఫెక్ట్ అయ్యాయో దాంట్లో ఫ్లడ్ ఎఫెక్టెడ్ హౌసెస్ కొరకు ఇళ్లు కట్టడం జరిగింది. రాజోలి, తూర్పు కర్లపాడు, ఆర్.గర్లపాడు, కుట్కనూరు, మద్దూరు, తుమ్మెళ్ల, నసనూరు, అలంపూర్ ఈ గ్రామాల్లోని చాలా గ్రామాల్లో ఇళ్లు కట్టడం జరిగింది. కానీ అలంపూర్ ప్రాపర్‌లో ఇళ్లు కట్టడం జరగ లేదు. రాజోలి లో దాదాపు 3,157 ఇళ్లకు పట్టాలు ఇవ్వడం జరిగింది. దాంట్లో దాదాపుగా రూ.1.35 లక్షలు ఒక్కొక్క ఇంటికి ఇవ్వడం జరిగింది. ఫ్లడ్ ఎఫెక్టెడ్ హౌసెస్‌కి రూ.68,450/- చొప్పున ఇచ్చారు. కానీ ముఖ్యమంత్రి గారి చొరవ వల్ల వాళ్లందరికీ రూ.1.35 లక్షలు ఇవ్వడం జరిగింది. ఇళ్లు కూడా బాగా కట్టడం జరుగుతున్నది. కానీ అలంపూర్‌లో మాత్రం ల్యాండ్ ఎక్విజిషన్ లేటయ్యింది, ఇళ్లు కట్టడం లేదు. కాబట్టి మీ ద్వారా నేను హౌసింగ్ మినిస్టర్ గార్ని మరియు ముఖ్యమంత్రి గారిని కోరేదేమంటే అలంపూర్‌లో అతి త్వరలో ఇళ్లు కట్టినట్లైతే అక్కడ గుడారాల్లో ఉన్న ప్రజలకు చాలా ఇబ్బందులున్నాయి. పాములొస్తున్నాయి, తేళ్లు వస్తున్నాయని పేపర్లలో వార్తలు రావడం జరిగింది. కాబట్టి ఈ ఇళ్లను తొందరగా కట్టడానికి సహాయం చేయాలని మీ ద్వారా మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ పి.విశ్వరూప్ (పశుసంవర్ధక శాఖా మంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి సమాధానం పంపిస్తాను.

శ్రీ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి (కాకినాడ-సిటీ)ః సార్, కార్పోరేషన్లలో, మునిసిపాలిటీల్లో ఎక్కువగా జరుగుతున్నదేమంటే ట్రాఫిక్ పోలీసులు ముఖ్యంగా స్టూడెంట్స్‌ని ఆపి, మోటార్ బైక్స్ మీద వెళుతున్న వారిని ఆపి చెక్ చేసి ఫైన్స్ ఎక్కువగా వేయడం జరుగుతున్నది. రికార్డులు సరిగా లేకపోతే ఫైన్ వేయవచ్చు తప్పు లేదు. కానీ దీని వల్ల కరప్షన్ పెరిగి కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ లెవల్లో లంచాలు తీసుకోవడం ఎక్కువైంది. కాబట్టి దీని మీద తగు చర్య తీసుకుంటే బాగుంటుందని నా విజ్ఞప్తి. ముఖ్యంగా కాకినాడ, రాజమండ్రి పట్టణాల్లో ఈ ఇబ్బంది ఎక్కువగా ఉంది. కాబట్టి దయచేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి.విశ్వరూప్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖా మంత్రి గారితో మాట్లాడి సమాధానం పంపిస్తాము.

శ్రీ ఎమ్.షాజహాన్ భాషా (మదనపల్లి)ః అధ్యక్షా, మా మదనపల్లి నియోజక వర్గంలో రాష్ట్రంలో ఎక్కడ పవర్ సమస్య వచ్చినా ముందుగా మదనపల్లిలో పవర్ కట్ అవుతున్నది. ఈ రోజుకి కూడా మదనపల్లిలో రాత్రి 10.00 గంటల నుంచి రాత్రి 11.30 గంటల వరకు కరెంటు పోతున్నది. టౌన్‌లో ఉన్న ఇండస్ట్రీలకి కూడా సరైన కరెంటు లేదు. ఇండస్ట్రీలకు 3 ఫేస్ పవర్ ఉంది. దానిలో సింగిల్ ఫేస్‌కే పవర్ వస్తున్నది. సింగిల్ ఫేస్ ద్వారా ఎట్టి పరిస్థితులోనూ ఇండస్ట్రీస్ నడవవు. స్థానిక గ్రామాల్లో సమస్య ఉన్నది. చివరకు పట్టణంలో కూడా సమస్య ఉన్నది. రాత్రి 10 గంటల తరువాత పవర్ కట్ చేయడం వలన చాలా కష్టమవుతున్నది. కాబట్టి దయచేసి మీద్వారా ముఖ్యమంత్రి గారిని, సంబంధిత మంత్రి గారిని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి.విశ్వరూప్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత అధికారులతో మాట్లాడి సమాధానం పంపించడం జరుగుతుంది.

ఉ.11.30

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ)ః అధ్యక్షా, ఇంతకుముందు గౌరవ సభ్యులు లక్ష్మీనారాయణ గారు చెప్పిన విషయమే ఇది. ఏపీపీఎస్సీ ద్వారా జరిపే నియామకాల్లో మరియు ఇతర ఉద్యోగ నియామకాల్లో 39 సంవత్సరాలు వయోపరిమితిలో సడలింపునివ్వడం జరిగింది. ఆరు లక్షల మంది నిరుద్యోగులు ఇవాళ ఆందోళనగా వున్నారు. ఇంతకుముందు కూడా గవర్నమెంట్ రిలాక్సేషన్ ఇచ్చింది. ప్రస్తుతం 2, 3 సంవత్సరాల వ్యవధి తరువాత ఈ నోటిఫికేషన్లు ఇస్తున్నారు. ఆ విధంగా 2, 3 సంవత్సరాల గ్యాప్ రావడం వల్లనే వీళ్ల వయోపరిమితి పెరిగింది కాబట్టి, దయచేసి గౌరవ ముఖ్యమంత్రి

గారు సానుభూతితో, దయతో ఈ 39 సంవత్సరాల వయోపరిమితిలో రిలాక్సేషన్ ఇస్తూ, ఆ 6 లక్షల మంది ఉద్యోగాల్లో చేరడానికి అవకాశం కల్పించాలని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈ విషయమై అన్ని పార్టీల నుండి ఒక రిప్రజెంటేషన్ కూడా మళ్లీ వారికి అందజేయడం జరుగుతోంది.

శ్రీ పి. విశ్వరూప్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత అధికారులతో కూడా మాట్లాడి సమాధానం పంపించడం జరుగుతుంది.

سریمتی سمن راتھوڑ (Smt.Suman Rathod): اسپیکر صاحب! میں آپ کے ذریعہ چیف منسٹر صاحب کو ہاؤزنگ کے بارے میں بتانا چاہتی ہوں ۔ آپ کی حکومت میں اندر ماآلو ،اِنٹی اِنٹی سو بھا گیم جیسی اسکیمیں شروع کی گئیں،لیکن یہ غریبوں کی بدنصیبی ہے کہ آج تک ان کے گھروں کی تعمیر مکمل نہیں ہوسکی ۔ میری پاس پورے ضلع کی فہرست موجود ہے، اس کے علاوہ میرے پاس کچھ منڈلوں کی بھی فہرست موجود ہے ۔ اسٹور ہیڈکوارٹرس کے دواخانہ میں نہ مرد ڈاکٹرس موجود ہیں اور نہ لیڈی ڈاکٹرس موجود ہیں ۔ ضلع عادل آباد میں بھی بہت سی اسکیمیں شروع کی گئیں ،لیکن وہاں پر کچھ کام نہیں ہورہا ہے ۔ ضلع عادل آباد میں ایک بھی رچہ بنڈا اسکیم کامیاب نہیں ہوئی ۔ نہ ہاؤزنگ میں کچھ کام ہوا، نہ راشن کارڈس دئے گئے، نہ پنشنس دئے گئے، کسی چیز میں بھی حکومت کو کامیابی نہیں ملی ۔ صاحب! آپ چاہیں تو متعلقہ منسٹر صاحب سے بھی پوچھ سکتے ہیں،وہ آپ کو صحیح صحیح بتائیں گے کہ کون سے کام ہوئے اور کون سے نہیں ہوئے ۔ کروڑوں روپے کی اسکیمیں شروع کی گئیں لیکن آج تک حکومت کی کوئی اسکیم کامیاب نہیں ہوئی ۔ آپ سے میری ایک ہی گزارش ہے ---

جناب اسپیکر (Mr.Speaker): آپ ہاؤزنگ کی list یہاں پر بھیج دیجئے ۔

سریمتی سمن راتھوڑ (Smt.Suman Rathod): صاحب! وہ لسٹ ہی نہیں بلکہ کانگریس کے کارکنوں نے ہاؤزنگ میں جتنی دھاندلیاں کی ہیں،میرے پاس سب کی تفصیلات موجود ہیں ۔ صاحب! اس کو مذاق میں مت لیجئے،یہ ایک حقیقت ہے ۔ یہ غریب لوگوں کا مسئلہ ہے،یہ کوئی تلگودیشم پارٹی کا مسئلہ نہیں ہے ۔

جناب اسپیکر (Mr.Speaker): سنئے ،زیرو اَور میں آپ کو ایک ہی مسئلہ پر بات کرنا چاہئے ۔ آپ ایک ہی issue پر بات کیجئے ۔ آپ ہاؤزنگ کی لسٹ یہاں پر بھیج دیجئے، میں اس پر بات کرتا ہوں ۔

سریمتی سمن راتھوڑ (Smt.Suman Rathod): صاحب! میں ہمارے سی ایم صاحب سے ایک بات کہنا چاہتی ہوں ۔ وہ کہتے ہیں کہ ہماری حکومت کسانوں کی حکومت ہے،لیکن آج کسانوں کو بھی کافی پریشانیوں کا سامنا کرنا پڑ رہا ہے ۔ عادل آباد میں بھی صاحب ---

جناب اسپیکر (Mr.Speaker): آپ چار issues پر بات کررہے ہیں ۔ ایک ہی issue پر بات کرنا چاہئے ۔ آپ ہاؤزنگ شروع کئے، پھر رچہ بنڈا پر بولے، پھر میڈیکل پر بولے ۔ آپ ہاؤزنگ کی لسٹ میرے پاس بھیج دیجئے ۔

శ్రీ పి. విశ్వరూప్‌: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం. సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి సమాధానం పంపిస్తాము.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి (కొడంగల్)ః స్పీకర్ సార్, రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ విద్య కోసం పేద విద్యార్థుల కొరకు కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుబెడుతోంది. అయితే, ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం, తెచ్చిన స్కీమ్స్‌కు రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. కానీ, ముఖ్యమంత్రి గారూ.. నాకు తెలిసినంతవరకు మీరు... I am subject for correction. మీరు చదువుకున్న హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ మరియు రామంతపూర్ పబ్లిక్ స్కూల్స్‌లో ఎవరైతే దళిత, గిరిజన విద్యార్థులున్నారో, ఆ విద్యార్థులకు అడ్మిషన్లు వచ్చిన తరువాత ప్రభుత్వం కట్టాల్సిన ఫీజులు కట్టకపోవడం వల్ల ఈ రోజు ఆ విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంలోనూ, గాడాంధకారంలోను వుంది. ఈ రోజు ప్రభుత్వం ఆ విద్యార్థుల ఫీజులు కట్టకపోవడం వల్ల ఆ విద్యార్థుల కుటుంబాలు ఫీజులు కట్టుకునే పరిస్థితుల్లో లేవు. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం వాళ్లకు ఫీజులు చెల్లించకపోవడం వల్ల వాళ్లకు ఆబ్సెంట్లు వేస్తున్నారు. రేపు మార్చి, 3 వ తారీకున హైదరాబాద్ పబ్లిక్ స్కూలు, రామంతపూర్ పబ్లిక్ స్కూల్ మేనేజ్‌మెంట్ వాళ్లకు లాస్ట్ డేట్ విధించింది. ఈలోపుగా వాళ్లకు ఫీజులు కట్టకపోతే వాళ్లకు హాల్‌టిక్కెట్స్ ఇవ్వరు సార్. ఈ విషయంలో ఎం.పీ. మందా జగన్నాథం గారు ముఖ్యమంత్రి గారికి లేఖ వ్రాశారు. ముఖ్యమంత్రి గారు సంబంధిత శాఖలకు పేషీ నుండి లేఖ వ్రాయడం జరిగింది. ఈనాటి వరకు ఆ వందమంది ఆ దళిత మరియు గిరిజన విద్యార్థులకు ఫీజుల క్రింద కట్టాల్సింది దాదాపుగా రూ.52 లక్షలు. ఎక్కువ కూడా లేదు. ఈవిధంగా గిరిజన, దళిత విద్యార్థుల ఫీజులు కూడా కట్టకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ రకంగా చేసి వాళ్ల భవిష్యత్తును పాడుచేయడం మంచిది కాదు. ముఖ్యమంత్రి గారికి ఈ కాగితాలన్నీ ఇప్పుడే నేను ఇస్తాను. దయచేసి, వారు చదువుకున్న స్కూల్లో దళిత, గిరిజన విద్యార్థులు చదువుకోవడం వారికి ఇష్టమున్నదో, లేదో నాకు తెలియదు గాని ఆ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి గారి మీద వున్నది. వారి పేషీకి ఫిర్యాదులు చేసినా కూడా వారు చర్యలు తీసుకోకపోవడం వల్ల ఆ విద్యార్థులకు నష్టం జరుగుతోంది కాబట్టి, ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు ఈ అంశంపైన ప్రత్యేకమైన దృష్టి పెట్టి, ఆ విద్యార్థుల ఫీజులు చెల్లించి వారి భవిష్యత్తును కాపాడాల్సిందిగా ముఖ్యమంత్రి గారికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. విశ్వరూపుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. వెంటనే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ వెంకట సతీష్ కుమార్(ముమ్మడివరం)ః థాంక్యూ సార్. ఇది ముఖ్యంగా తీర ప్రాంతాల్లో పరిశ్రమలు రావడం వల్ల నష్టపోతున్న మత్స్యకారుల గురించి సార్. ప్రధానంగా ముమ్మిడివరం నియోజకవర్గంలో మూడు మండలాల్లో తీర ప్రాంతం ఎక్కువగా వుంది. ఇవాళ దేశం గర్వించే రిలయన్స్ పెట్రోలియం ఇండస్ట్రీ అక్కడ వున్నా వాళ్లు చేసింది మాత్రం శూన్యం. ఆ ఇండస్ట్రీ నెలకొల్పేటప్పుడు వాళ్లిచ్చిన హామీలేవీ కూడా వాళ్లు నెరవేర్చలేదు. ఈ మధ్యనే దేశమంతా కూడా చూశారు. అక్కడే గుజరాత్

పెట్రోలియం అనే సంస్థను ప్రారంభిస్తే, దానికి సంబంధించి అక్కడి మత్స్యకారులందరూ సుమారు వంద రోజులు నిరసన తెలియజేస్తే, ముందుగా వాళ్లు మేము కాంపెన్సేషన్ ఇవ్వడానికి సిద్ధంగా లేమని చెప్పి, ఈ ధర్నా చేసిన తరువాత వాళ్లు కాంపెన్సేషన్ ఇవ్వడానికి అంగీకరించడం జరిగింది. రాబోయే రోజుల్లో కూడా పెట్రో కారిడార్ లాంటి పరిశ్రమలు, తీర ప్రాంతాల్లో ఏర్పాటు చేసే పరిశ్రమలు రావడం వల్ల అక్కడి మత్స్యకారులు ప్రధానంగా నష్టపోతున్నారు. కాబట్టి, దీనికి సంబంధించి గవర్నమెంట్ ఆయా సంస్థలకు పర్మిషన్ ఇచ్చేటప్పుడే అక్కడ నష్టపోతున్న మత్స్యకారులను దృష్టిలో పెట్టుకుని, వాళ్ల జీవనోపాధికి ప్రత్యామ్నాయం చూపించిన తరువాతే వాళ్లకు పర్మిషన్లు ఇచ్చే విధంగా ఒక పాలసీని ప్రభుత్వం తయారుచేసి, వాళ్లకి పర్మిషన్లు ఇచ్చే ముందే వాళ్లకు తెలియజేసినట్లయితే, అక్కడున్న మత్స్యకారులకు న్యా యం చేసిన వాళ్లమౌతాం. కాబట్టి దీన్ని ఖచ్చితంగా అమలుచేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఏదైనా ఒక పరిశ్రమకు పర్మిషన్ ఇచ్చేటప్పుడు, అక్కడుండే మత్స్యకారులు నష్టపోయేవిధంగా కాకుండా వారికి న్యాయం జరిగే విధంగా చేయాలని మీ ద్వారా తెలియజేయడం జరుగుతోంది.

శ్రీ పి. విశ్వరూపుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఉ.11.40

శ్రీ చింతలపూడి వెంకటరామయ్య (గాజువాక)ః అధ్యక్షా, ఈ బడ్జెట్ సమావేశాల్లో మొట్టమొదటిసారిగా మాట్లాడే అవకాశాన్ని కల్పించినందుకు మీకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ప్రధానంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి తమరి ద్వారా ఒక విన్నపాన్ని తెలియజేస్తున్నాను. మా విశాఖపట్నంలో స్టీల్ ప్లాంటు నిర్వాసితులకు 18 సంవత్సరాల పాటు రిక్రూట్‌మెంటు ఇవ్వక 16,500 మందికి ఆహార కార్డులిచ్చి, 7,300 మందికి మాత్రమే ఉద్యోగాలను కల్పించారు. మిగిలిన 9000 మందికి ఉద్యోగాలను ఇవ్వలేదు. రిక్రూట్‌మెంట్లు లేకపోవడం వలన నిర్వాసితులందరూ వయోపరిమితిని దాటిపోయారు. ఆ విధంగా వయోపరిమితిని దాటిపోయిన వారి పిల్లలకి ఆహార కార్డుల నెంబర్ మార్పిడీ చేయడానికి ఒక జీవోను జారీ చేయవలసిందిగా తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి.విశ్వరూప్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పనిసరిగా సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ టి.వి.రామారావు (కొవ్వూరు)ః మాది కొవ్వూరు నియోజక వర్గం అధ్యక్షా. మా నియోజక వర్గంలోనే గోదావరి ఉంది. అక్కడే గోదావరికి గోపాద క్షేత్రమనే పుణ్యక్షేత్రం ఉంది. కానీ అక్కడికి వచ్చిన

భక్తులు, స్నానం చేయడానికి వెళ్లిన  వాళ్లు తిరిగి వస్తారో రారో తెలియని పరిస్థితులు అక్కడ ఉన్నాయి. దయచేసి అక్కడ భద్రతా ఏర్పాట్లు చేయాలి.  అక్కడ స్నానాలు చేసే స్నాన ఘట్టాలను భద్రపరచి, భద్రతను కల్పించి భక్తుల్ని ఆదుకోవాల్సిన అవసరం ఉంది.  మొన్న శ్రీనివాస్ అనే కుర్రాడు కాలుజారి నీటిలో పడి చనిపోయాడు. దయచేసి అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి.  అలాగే, అతి ముఖ్యమైన విషయం. ఆ పుణ్యక్షేత్రంలో రోడ్లు బాగోలేవు. అంతేకాకుండా అక్కడున్న బస్ డిపోను మూసేశారు. అక్కడ క్రొత్తగా బస్ డిపోను ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదు.  అక్కడ ఉన్నటువంటి డిపోని మూసేశారు గనుక, దయచేసి ఆ డిపోని తెరిపించి,  డివిజన్ హెడ్ క్వార్టర్ అయినందున ఆ డివిజన్లో ఉన్న ప్రజలందరినీ ఆదుకోవాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి.విశ్వరూప్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత అధికారులతో మాట్లాడి, సమాధానాన్ని గౌరవ సభ్యులకు పంపించడం జరుగుతుంది.

جناب محمد معظم خاں (Sri Mohd.Moazam Khan): اسپیکر صاحب! میری constituency میں میر عالم فلٹر اور جہاں نماء فلٹر واقع ہیں۔ میر عالم فلٹر کے لئے پچھلے سال کام منظور ہوا تھا، لیکن آج ایک سال ہونے کے باوجود بھی وہ کام ادھورا ہے۔ ڈی آر سی میٹنگ میں ایم۔ڈی۔ واٹر ورکس اور متعلقہ منسٹر صاحب کے سامنے کئی مرتبہ میں نے اس مسئلہ کو رکھا۔ اس کام کے نہ ہونے کی وجہ سے بہادر پورہ، چار مینار اور چندرائن گٹہ اسمبلی حلقے متاثر ہو رہے ہیں۔ اگر اس فلٹر کا کام مکمل ہو جائے تو اس سے کئی اسمبلی حلقوں کے لوگوں کو فائدہ ہوگا۔ کام ایک سال پہلے منظور ہونے کے بعد بھی آج بھی اس کو مکمل نہیں کیا جا رہا ہے۔ میں ایم۔ڈی۔ واٹر ورکس کو کئی مرتبہ بول چکا ہوں۔ اس کام کے نہ ہونے کی وجہ سے پانی میں پیلا پن آرہا ہے، پانی میں کیڑے آرہے ہیں اور پانی میں بو آرہی ہے۔ پرانے شہر میں جو پانی خراب آرہا ہے، اس کے بارے میں کئی اخبارات میں خبریں آچکی ہیں۔ ہم کئی مرتبہ نمائندگی کرنے کے باوجود بھی ایم۔ڈی۔ واٹر ورکس اس سلسلہ میں کوئی اقدامات نہیں کر رہے ہیں۔ اسی طرح سے جہاں نماء فلٹر جو بہادر پورہ اسمبلی حلقہ میں واقع ہے، اس کی بھی کوئی صفائی نہیں ہوئی ہے۔ کئی مرتبہ نمائندگی کرنے کے باوجود بھی ایم۔ڈی۔واٹر ورکس اور ان کے عہدیدار کوئی action نہیں لے رہے ہیں۔ بہادر پورہ چوراستہ کے پاس واٹر لائن ایک سال پہلے بچھائی جا چکی ہے، صرف روڈ کا جنکشن کراس کرنا باقی ہے۔ اگر یہ کام مکمل ہو جائے تو بہادر پورہ اور چار مینار اسمبلی حلقوں میں پانی کا مسئلہ حل ہو سکتا ہے۔ صاحب! موسم گرما کی آمد ہے، ہمارے علاقوں میں کئی جگہ واٹر ٹینکرس کی ضرورت ہے، پانی کے لائنوں کی ضرورت ہے، اور اسی طرح anchors اور boosters کی ضرورت ہے۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے گزارش کرنا چاہتا ہوں کہ میر عالم فلٹر اور جہاں نماء فلٹر کے کام مکمل کئے جائیں تو لوگوں کو پریشانی سے راحت مل سکتی ہے۔

శ్రీ పి.విశ్వరూప్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన ఈ సమస్య మీద తప్పనిసరిగా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకొని గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ పి.కిష్టారెడ్డి (నారాయణఖేడ్)ః అధ్యక్షా, నేను త్రాగు నీటి సమస్య గురించి చెప్పదల్చుకున్నాను. మెదక్ జిల్లా అన్ని జిల్లాల్లో కంటే చాలా వెనుకబడిన జిల్లా. గత సంవత్సరం వర్షాభావం వలన రోజు రోజుకు గ్రౌండ్ వాటర్ తగ్గిపోతోంది. ఉన్నటువంటి ఎగ్జిస్టింగ్ బోర్‌వెల్స్ అన్నీ డ్రై అయిపోయాయి. ఈ రోజు మనం ఫిబ్రవరి ఎండింగులో ఉన్నాం. ఇప్పటి వరకు మంచి మంచి బోర్ వెల్స్ కూడా ఎండిపోవడం జరిగింది. వేరే ఆల్టర్‌నేటీవ్ అరేంజ్‌మెంట్లు లేవు. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రొటెక్టెడ్ వాటర్ సప్లై గురించి ఎన్నో స్కీములను మంజూరు చేయడం జరిగింది. కానీ, స్టాప్ గ్యాప్ అరేంజ్‌మెంట్ అంటే ఇప్పుడు ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే వరకు ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వం పైన ఖచ్చితంగా ఉంది. కాబట్టి, తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, on war footing basis వెంటనే చర్యలు తీసుకొని, లేటెస్ట్ పొజీషన్ తెలుసుకొని, ఎక్కడైతే బోర్లు ఎక్కువగా డ్రై అయిపోయాయో.. వాటికి ఆల్టర్‌నేట్‌గా ట్రాన్స్‌పోర్టేషన్ పెట్టే విధంగా, ఏదైనా చిన్న చిన్న సమస్యలుంటే పైపు లైన్లు వేసి, మోటర్లు పెట్టి త్రాగు నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలి. మంజీరా నది ప్రవహిస్తుంది గానీ, ఆ నది క్రింద ఆ ప్రాజెక్టు ఈ ప్రాజెక్టును నింపేందుకే నీళ్లన్నీ వెళ్లిపోతున్నాయి. హైదరాబాదుకు కూడా మా ప్రాంతం నుండే నీళ్లు వస్తున్నాయి. తమరి ద్వారా నేను కోరేదేమంటే, వెంటనే యాక్షన్ తీసుకొని త్రాగునీటి సమస్యను తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి.విశ్వరూప్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, త్రాగు నీటి సమస్యకు సంబంధించి చర్యలు తీసుకొని గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.

## ప్రభుత్వ బిల్లు

## 2012, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు

**(ప్రవేశపెట్టబడినది)**

MR. SPEAKER : I request the Minister for Cooperation to move for leave to introduce the Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 2012.

MINISTER FOR COOPERATION (SRI KASU VENKATA KRISHNA REDDY): Sir, I beg to move—

"for leave to introduce the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2012."

MR. SPEAKER: Motion moved. The question is –

"That leave to introduce the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2012."

The Motion was adopted and the Bill was introduced.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ జి.కిషన్ రెడ్డి ః అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వం, శాసన సభ్యులందరూ కూడా తెలుసుకోవాల్సిన అంశంగా నేను తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ నెల అయిదవ తేదీన అయిదు క్లోజ్డ్ కంటెయినర్స్‌లో ఒక్కొక్క కంటెయినర్‌లో 25 కోడె గిత్తలను రెండు సంవత్సరాలు, అయిదు సంవత్సరాలు, ఆరు సంవత్సరాల వయస్సు ఉన్న కోడె గిత్తలను, వాటి ఫోటోలు చూస్తే అర్థమవుతుంది. ఇవి ఒంగోలు, గీరు, దేవని జాతులకు సంబంధించిన కోడె గిత్తలను, ఆంబోతులను మన రాష్ట్రం నుండి కలకత్తాకు చేర్చి, అక్కడ నుండి బంగ్లాదేశ్‌కి అక్కడ నుంచి బ్రెజిల్‌కు ఎగుమతి చేసే ఈ అక్రమ రవాణా వెనుక అంతర్జాతీయ ముఠా ఉన్నది. ఈ బ్రెజిల్ ప్రభుత్వానికి సంబంధించిన ఏజంట్లు మన రాష్ట్రంలో ఓంగోలు వంటి ప్రాంతాల్లో ఏజంట్లను ఏర్పాటు చేసుకొని, ఆ ఏజంట్లు గ్రామాల్లో తిరిగి ఏ రైతు దగ్గర మంచి కోడె గిత్తలు ఉన్నాయి. అవి ఏ రకమైన మేలు రకపు కోడెగిత్తలు అనే వివరాలను సేకరించి, మేము ఎక్స్‌పోర్టు చేస్తున్నామనే వివరాలను వారితో చెప్పకుండా, వాటికి నాలుగు లక్షలు అయిదు లక్షలు ధరను చెల్లించి, మొత్తం 124 మేలు జాతి కోడె గిత్తలను కలకత్తాకు ఎక్స్‌పోర్టు చేస్తుంటే, విశాఖపట్నం జిల్లా నక్కపల్లి దగ్గర స్థానిక ప్రజలు చూసి.. ఎందుకంటే ఈ గిత్తలను పగలంతా కంటెయినర్స్‌లో పెట్టి, ఒక నాలుగు వందల కిలో మీటర్లు ప్రయణం చేసిన తర్వాత రాత్రి సమయంలో, ఆ కంటెయినర్స్ నుండి దింపి వాటికి గడ్డి పెట్టి నీళ్లు త్రాగించి మరలా పగలంతా ఆ యొక్క కంటెయినర్స్ ద్వారా రవాణా చేస్తూ, ఈ రకంగా తీసుకుపోతున్నారు. వాటిని పట్టుకున్నటువంటి మనం అక్కడి పోలీస్ స్టేషన్‌లో కేసు ఫైల్ చేసి, వ్యవసాయ అధికారుల ద్వారా వాటిని పరిశీలించి, ఆ కోడె గిత్తలు ఒక్కొక్క దానికి రెడ్ కాంతార్ గానీ, తార్, తార్కర్, రెడ్ సిందూ, హర్యానా, కాంగ్రీజ్, గీర్, గోదావరి, సాహివీల్ లాంటి అనేకమైన మేలు జాతులకు సంబంధించిన పశువులను, వీటిని ఎక్స్‌పోర్ట్ చేస్తున్నది మాంసం కోసం కాదు అధ్యక్షా, వీటి వీర్యాన్ని జెనెటిక్ కోడ్‌ను బ్రెజిల్, స్విడ్జర్లాండ్ దేశాలకు ఎక్స్‌పోర్ట్ చేసి, అక్కడ ఉండే పశువులతో సంకరం చేసి అభివృద్ధి చేసే అక్రమ రవాణా ఇది.

ఉ. 11.50

ఇవి మొత్తం 124 ఎద్దులు. ఈ 104 ఎద్దుల మీద సుమారు ఆరు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామని పోలీసుల ముందు వారు అంగీకరించారు.

మిస్టర్ స్పీకర్: కిషన్ రెడ్డి గారు సంబంధిత వివరాలివ్వండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: పేటెంట్ కోసం ఈ రోజు వాటిని తీసుకెళుతున్నారు. అక్రమ రవాణా పెద్ద నేరం కాదు అనే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో మేం పట్టుకున్న 124 ఎద్దులను అక్కడి స్థానిక ప్రజల సంరక్షణలో పోలీసులు పెట్టారు. మేం మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే మేలు రకమైన ఎద్దులు ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఇతర దేశాలకు ఎగుమతి చేయబడుతున్నాయి. వీటి కణాలను ఆయా దేశాలలో పేటెంట్ చేస్తున్నారు. ఒంగోలు గిత్త భారత దేశంలో ఎక్కడా దొరకదు. ఒంగోలు గిత్తలు బ్రెజిల్ ద్వారా మన దేశానికొస్తున్నాయి.

మిస్టర్ స్పీకర్: వివరాలివ్వండి. మినిస్టర్ గారు యాక్షన్ తీసుకుంటారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, మీ ద్వారా ఇస్తున్నాను. రూ.1,100 కోట్లు పశుసంవర్ధన కోసం ఖర్చు పెడుతున్నాం. ఎందుకంటే వీటిని ఇతర దేశాలకు ఎగుమతి చేయడం కోసం మన పేటెంట్‌ను వాళ్లు తీసుకునే విధంగా కాదు. కాబట్టి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే ఇది అంతర్జాతీయంగా జరుగుతున్న గిత్తల అక్రమ రవాణాకు సంబంధించిన కుంభకోణం. దీనికి సంబంధించి ముఠాలున్నాయి. దీనిని సి.బి.ఐ ద్వారా దర్యాప్తు చేస్తారా ఏ విధంగా చేస్తారనేది ఆలోచించి చర్యలు చేపట్టాలి. సంబంధిత ఫోటోలను కూడా మీకు పంపిస్తున్నాను. వీటిని చూసిన తర్వాత మీరు ప్రభుత్వంతో మాట్లాడి అవసరమనుకుంటే సి.బి.ఐ ద్వారా గాని లేదంటే ఇంటర్నేషనల్ స్థాయిలో దర్యాప్తు చేసే ప్రయత్నం చేసి ఇటువంటి అక్రమ రవాణా చేసే ముఠాలకు ఖచ్చితంగా శిక్ష పడే విధంగా చేయాలి. అవసరమనుకుంటే చట్టాలలో కూడా మార్పులు చేసి మన పశువులను ఇతర దేశాలకు ఎగుమతి చేయకుండా, మన పేటెంట్లను ఇతర దేశాలకు ఎగుమతి కాకుండా చూడాల్సిందిగా మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్: అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు మంచి వ్యాలిడ్ పాయింట్ రెయిజ్ చేశారు. ఇది చట్టరీత్యా నేరం. దీని గురించి చాలా పకడ్బందీ చట్టం రూపొందించబడింది. ఎక్కడైతే ఈ ఒంగోలు గిత్తలను పట్టుకున్నారో దాని మీద తగు విచారణ చేపట్టి తప్పనిసరిగా భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూస్తాము. ఇప్పటికే పకడ్బందీ చట్టాలున్నాయి. ఎందుకంటే మన దేశంలో ఉండే మేలు జాతి పశువుల వీర్యాన్ని జర్మనీ వంటి తదితర దేశాలకు ఎగుమతి చేసి అక్కడ వాటిని ఉత్పత్తి చేసి దాని ద్వారా మాంసం దిగుమతి కోసం వారు చేస్తున్నారు. దీని గురించి చట్టం ఉన్నది కాబట్టి దీని మీద విచారణ చేసి తప్పనిసరిగా న్యాయం చేస్తాం.

MR.SPEAKER: Now the House is adjourned for Tea.

(Then at 11-53 a.m., the House adjourned for Tea.)

మ.12.30

(తేనేటి విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం గం. 12.35 ని.లకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు).

MR.SPEAKER: We will go into statement by the Hon'ble Minister for Agriculture, Sri Kanna Laxminarayana garu.

Minister for Legislative Affairs.

శ్రీ డి. శ్రీధర్ బాబు: సార్, ఏమి ఇబ్బంది లేదు. Just a technical view point I would like to bring to the notice of the august House. Sir, if you go through the Practices and Procedures in Parliament – Kaul & Shakdhar – Page 1066 you find this. "Discussion on matters pending adjudication before the courts of law should be avoided to be discussed on the Floor of the House so that the courts' functioning uninfluenced by going out of the ambit of trial in dealing with such matters."

అధ్యక్షా, ఇప్పుడు స్టేట్‌మెంట్ ప్రత్యేకంగా తీసుకుంటున్న సబ్జెక్ట్. I believe it is already sub judice. The court has already taken the matter into account. Investigations are going on. Whatever discussion you are permitting within the ambit of it if they talk and discuss it is fine.

శ్రీ మోత్కుపల్లి నరసింహులు (మైకులేకుండా) : ''ప్రభుత్వం తప్పించుకునేందుకు ప్రయత్నిస్తోంది, ఏ.సి.బి. నివేదికను సభలో ఉంచమనండి సార్'' .......

శ్రీ డి. శ్రీధర్ బాబు: సర్, తప్పించుకునే ప్రసక్తే లేదు. కేసు కోర్టులో ఉంది. ఇన్వెస్టిగేషన్‌కు ఇన్‌ఫ్లూయన్స్ అయ్యే ఏ కార్యక్రమం ఫ్లోర్ ఆఫ్ ది హౌస్‌లో చేయకూడదనే నిబంధన ఉంది. నేను నరసింహులు గారిని అడుగుతున్నదేమిటంటే, ఏ.సి.బి. కోర్టు, కోర్టు కాదా సార్.

Does not it have judicial powers?

(Interruptions)

What is he? Sir. It is my duty. I thought it my duty to bring the facts before the House. I want to share my views. You are a senior legislator. I would like to

bring to your notice any matter which is under adjudication by the court of law having jurisdiction in any part of India cannot be raised here in any form.

(Interruptions)

ఆ కోర్టుకు జుడిషియల్ పవర్స్ లేవా? ఏంటి సార్ ఇది. What is this? The ACB Court has judicial powers.

(Interruptions)

MR.SPEAKER: My advice ..

(Interruptions)

You must listen to me first. Please resume your seat. My advice to all Hon'ble Members is we all must try to improve the dignity and the functioning of the House. Please restrain yourself. దయచేసి వినండి. ఒక నిమిషం నేను చెప్పేది వినండి. Please restrain yourself. I can only urge the members that let the Hon'ble Minister complete his statement. Based on the statement discussion can go on. I will give opportunities for every party. As the Minister for Legislative Affairs has pointed out you must keep in view the facts, certain matters and the powers of the court will come under the clause of sub judice. Let him complete.

(Interruptions)

Why do you jump to conclusions. I am urging the Members to please be restrained and let us go on with the business of the House. Yes, Minister for Agriculture on behalf of the Chief Minister.

**వివరణ**

**మద్యం సిండికేట్ కేసులపై ఏ.సి.బి. నిర్వహించిన ఆకస్మిక తనిఖీలపై గౌరవ ముఖ్యమంత్రిగారి తరపున రాష్ట్ర శాసన సభలో గౌరవనీయులైన వ్యవసాయ, వ్యవసాయ సాంకేతిక మిషన్ శాఖ మంత్రి, శ్రీ కన్నా లక్ష్మీనారాయణ చేసిన వివరణ.**

1. 13-12-2011నాడు, ఏ.సి.బి వారు, నమ్మదగిన సమాచారం మేరకు, కరీంనగర్‌లో ఎక్సైజ్ శాఖకు చెందిన టాటా విక్టా వాహనమును ఆపి రూ.3,62,640/- నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ స్వాధీనం చేసుకున్న నగదుకు సరైన లెక్కలు సంతృప్తికరంగా చెప్పని కారణంగా ఈ నగదును ఎక్సైజ్ శాఖ వారు మద్యం షాపుల యజమానుల అనుకూల ప్రయోజనాలకు వారి నుండి వసూలు చేసిన దానిని లంచంగా అనుమానించడమైనది. ఈ మేరకు ఏ.సి.బి వారు 14-12-2011న క్రైమ్.నెం. 15/ఆర్.సి.ఓ-ఏ.సి.బి-కె.ఎన్.ఆర్/2011 అండర్ సెక్షన్ 13(1) (ఎ) మరియు (డి) ఆఫ్ పి.సి యాక్ట్, 1988 సెక్షన్.34, 120బి ఐ.పి.సి మరియు సెక్షన్ 41(1) (ఎ) మరియు 102 ఆఫ్ సి.ఆర్.పి.సి క్రింద కేసులు నమోదు చేశారు.

2. రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్స్‌కు చెందిన అధికారులు అక్రమంగా ఈ నగదును వసూలు చేసినట్లుగా విచారణలో కనుగొనడమైనది. కరీంనగర్ జిల్లాకు చెందిన కొందరు మద్యం షాపు యజమానులు ఒక సిండికేట్‌గా ఏర్పడి వారు ఎక్సైజ్ చట్టంలోని నిబంధనలు ఉల్లంఘించినప్పటికీ ఎక్సైజ్ అధికారులు వారిపై ఎటువంటి చర్య తీసుకోకుండా ఉండేందుకు ఈ నగదు చెల్లించినట్లుగా విచారణలో వెల్లడైనది.

3. ఈ రకమైన అక్రమ వసూళ్ళు ఇతర ప్రాంతాలలో కూడా జరిగినట్లు విచారణలో వెల్లడైనది. అందుచే, లభించిన సమాచారం మేరకు 13-12-2011 నుండి 17-12-2011 వరకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్ సిటీలలో గల 34 సిండికేట్స్ కార్యాలయాలలో ఏ.సి.బి వారు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనేక డాక్యుమెంట్లు, రికార్డులు స్వాధీనపరచుకోవడమైనది.

4. ఈ సోదాలకు సంబంధించిన, స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్లు/రికార్డులు ఏ.సి.బి కోర్టుకు సమర్పించగా ఏ.సి.బి కోర్టు వారు విచారణ నిమిత్తం ఏ.సి.బి వారికి తిరిగి ఇచ్చివేశారు. ఖాతా పుస్తకాలలో ఉన్న పద్దులను విశ్లేషించి, నివేదికలు తయారు చేసి, ఏ.సి.బి స్పెషల్ కోర్టు వారికి సమర్పించడమైనది.

5. స్వాధీనపరచుకున్న రికార్డులను పరిశీలించగా, మద్యం షాపులు/బార్ యజమానులు మద్యం సిండికేట్లను ఏర్పరచుకొని వ్యాపారం చేస్తున్నారు. ఈ సిండికేట్ల ప్రధాన ఉద్దేశం ఎం.ఆర్.పి. కన్నా ఎక్కువ రేట్లకు మద్యం అమ్మటం ద్వారా అధిక లాభాలు ఆర్జించడమే.

6. సిండికేట్‌లోని ముఖ్య నాయకుడు, మిగతా సభ్యుల నుంచి నగదు వసూలు చేసి, ఆ నగదును ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీస్‌కు సంబంధించిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు, ఇతరులకు పంపిణీ చేయడం జరిగిందని ప్రాథమిక పరిశీలనలో తెలిసింది.

7. రాష్ట్రంలో గల 6596 మద్యం షాపులలో కేవలం 350 షాపులకు సంబంధించిన సిండికేట్ కార్యాలయాలలో ఏ.సి.బి సోదాలు నిర్వహించింది. రికార్డులను విశ్లేషించిన అనంతరం, ఏ.సి.బి 23 కేసులను సెక్షన్ 7, 8, 12, 13 (1) (ఎ) (డి) ఆర్/డబ్ల్యూ 13(2) ఆఫ్ పి.సి యాక్ట్ 1988 మరియు సెక్షన్ 120బి, 34 మరియు 109 ఐ.పి.సి క్రింద కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినది.

8. పైన నమోదు చేసిన కేసుల ఆధారంగా 27-01-2012 నుంచి 08-02-2012 వరకు శ్రీకాకుళం, విశాఖపట్టణం, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, హైదరాబాద్ సిటీ, ఖమ్మం, కర్నూలు, ఆదిలాబాద్, వరంగల్, తూర్పు గోదావరి జిల్లాలలో వివిధ ప్రదేశాలలో సోదాలు నిర్వహించారు.

9. మద్యం సిండికేట్ల నుండి వరుసగా మామూళ్ళు, లంచాలు తీసుకోవడమే కాకుండా మద్యం వ్యాపారంలో పెట్టుబడులు పెట్టిన అధికారులు, తీవ్ర నేరాలు చేసిన ఇతరుల విషయంలో ఎక్కడెక్కడయితే స్వతంత్ర సాక్ష్యాలున్నయో, వారిపై ఏ.సి.బి తన దృష్టిని సారించింది. ఈ మద్యం వ్యాపారంలో అన్యాయంగా లాభాలు గడించే ఉమ్మడి ఉద్దేశంతో ఈ మద్యం సిండికేట్ల సభ్యులు అధికారులకు, వ్యక్తులకు తరచుగా మామూళ్ళు అందజేశారని ప్రాథమిక విచారణలో తేలింది.

10. వివిధ శాఖల్లో పని చేస్తున్న ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రయోజనాలతో నిమిత్తం లేకుండా తమ మరియు మద్యం సిండికేట్ మెంబర్ల అక్రమ సంపాదనే లక్ష్యంగా, తమ విధులను నిర్వర్తించకుండా, ఎక్సైజ్ చట్టాలను అమలు చేయకుండా, మద్యం వినియోగ దారులకు నష్టం కలిగించి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు.

11. రికార్డులలో నమోదు చేసిన ఎంట్రీలకు అదనంగా తగిన స్వతంత్ర సాక్ష్యాధారాలు లభ్యమైన కేసులలో అరెస్టులు చేయడం జరిగింది. నేరపూరితమైన కుట్ర, అభియోగము, సమిష్టి ఉద్దేశము, ప్రోత్సహించడము, నేర ప్రవర్తన మరియు నేర ప్రవృత్తి మొదలైన అభియోగాలను సెక్షన్ 7, 8, 12 మరియు 13 (1) (ఎ) (డి) ఆర్/డబ్ల్యూ 13 (2) పి.సి. యాక్ట్ 1988 మరియు సెక్షన్ 120బి, 34 మరియు 109 ఐ.పి.సి క్రింద ఇప్పటి వరకు 20 మంది సిండికేట్ సభ్యులను, 14 మంది అకౌంటెంట్లను మరియు గుమాస్తాలను, 8 మంది ఎక్సైజ్ ఉద్యోగులను అరెస్ట్ చేయడమైనది.

12. ఇప్పటి వరకు అరెస్టైన 24 మంది పెట్టుకున్న బెయిల్ పిటిషన్లు, నలుగురి (04) ముందస్తు బెయిల్ పిటిషన్లు, రెండు క్వాష్ (రద్దు) పిటిషన్లను ప్రత్యేక కోర్టులు తిరస్కరించడం జరిగింది. ఏ.సి.బి విశాఖపట్టణం కోర్టు వారు నలుగురు (04) ముద్దాయిలకు (అకౌంటెంట్లు) షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ, సిండికేట్ నాయకుల బెయిల్‌ను తిరస్కరించారు.

13. ఏ.సి.బి నిష్పచ్చిగా, నిష్పక్షపాతంగా విచారణను జరుపుచున్నది. ఏ.సి.బి కృత నిశ్చయంతో ఎవరు దోషులో, ఎవరు నిర్దోషులో తేల్చడానికి స్వతంత్ర సాక్ష్యాధారాలు సేకరించడంలో తన వంతు ప్రయత్నాలు కొనసాగిస్తున్నది.

14. మా ప్రభుత్వము ఈ తనిఖీల ద్వారా సేకరించిన సమాచారంతో, అందరి సలహాలు పరిగణలోనికి తీసుకొని ఎక్సైజ్ విధానంలో మార్పులు తేవడం జరుగుతుంది.

15. ఏ.సి.బి. విచారణ పూర్తి అయిన తరువాత ప్రభుత్వము హోదా లేదా పార్టీతో సంబంధము లేకుండా తప్పు చేసిన ప్రతి ఒక్కరిపై కఠినమైన చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వము నిజాయితీగా, పారదర్శకతతో ప్రజల ప్రయోజనాల కోసమే కట్టుబడి ఉంది.

మ.12.40

అధ్యక్షా, ఈ కేసు ప్రతిపక్షం వారు వెలుగులోకి తీసుకొచ్చిందో, లేక మీడియా ద్వారా ఇక్కడ చర్చ జరుగుతున్నదో కాదు. ప్రభుత్వ ఉద్దేశ్యం మేరకు ప్రభుత్వ ఉద్యోగులు తమ బాధ్యత నిర్వర్తించడంలో జరిగిన ప్రక్రియ. ఈ ప్రక్రియ మొదట్లోనే ఉంది. దయచేసి నేను తమ ద్వారా వారిని కోరేదేమంటే, ఇందాకే లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ గారు చెప్పారు. ఒక వైపు సబ్జక్ట్ సబ్‌జ్యుడీస్ అయినా మరొక ప్రక్క కేసు తప్పు దోవ పట్టించడానికో, లేక కేసు నీరు కారిపోవడానికో సభ్యులు మాట్లాడే మాటలు ఉండకూడదని అంటున్నాము.

( అంతరాయం )

ఆ విధంగా వ్యక్తిగతంగా మాట్లాడితే చాలా ఉన్నాయి. తమ ద్వారా సభ్యులను కోరేదేమంటే, కేసును నీరు కార్చే ప్రయత్నం, ఎవరినీ తప్పించాలనే ప్రయత్నం సభ ద్వారా చేయకుండా ఉండాలి. ఈ కేసు విషయంలో మా ప్రభుత్వం ఎక్కడా ఇంటర్‌ఫియర్ కావడం లేదు. అలా అయి ఉంటే పరిస్థితి ఇక్కడి వరకూ వచ్చి ఉండేది కాదు. తమ ద్వారా గౌరవ సభ్యులను కోరేదేమంటే, అటువంటి ప్రయత్నాలు చేయకుండా మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః అధ్యక్షా, ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి గారికి ఆ పోర్ట్‌ఫోలియో ఉంది. ఏసిబి సబ్జక్ట్ కూడా వారి దగ్గరే ఉంది. వారే స్టేట్‌మెంట్ ఇస్తారు, జవాబు

చెబుతారని అనుకొన్నాము. గత రెండు నెలలుగా పేద వారి సోమ్ము రూ.15,000 కోట్లు దోపిడీ అవుతోంది. మామూళ్ల రూపంలో పోతోందని అంటున్నారు. ఆ రిపోర్ట్‌ను బయట పెట్టండని అంటున్నాము. అందరూ చూద్దాము. ఎవరెవరి పేర్లు ఉన్నాయో చూద్దాము.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఈ జిఏడి సబ్జక్ట్ నాకు డెలిగేట్ చేసిన సందర్భంగా నేను జవాబు చెబుతున్నాను. ముద్దు కృష్ణమనాయుడుగారికి తెలియదేమో. ఈ హౌజ్‌లోనే కాదు. గత రెండు, మూడు సార్లు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా జిఏడి సబ్జక్ట్ నాకు డెలిగేట్ చేసారు కాబట్టి నేను జవాబు చెబుతున్నాను. నోటికి వచ్చిన మాటలు మాట్లాడి కేసును తప్పు దోవ పట్టించకుండా, పత్రికలలో వ్రాయించిన వార్తల ఆధారంగా ఈ శాసన సభలో మాట్లాడి కేసును తప్పు దోవ పట్టించడానికి ప్రయత్నం చేయవద్దనీ, గాలి మాటలు మట్లాడకుండా సబ్జక్ట్‌ని మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: ఇక్కడ ఎవరూ గాలి మాటలు మాట్లాడ లేదు. నేను ఆధారాలతో మాట్లాడుతున్నాను. ఏసిబి రిపోర్ట్ మా దగ్గర ఉంది. మేము కూడా సంపాదించాము. రిమైండ్‌కి సంబంధించిన విషయాలు మా దగ్గర ఉన్నాయి. అన్నీ ఆధారాలతో మాట్లాడుతున్నాము. ఆధారాలు లేకుండా మేము మాట్లాడడం లేదు. ఇది చాలా పెద్ద అంశం కాబట్టి ప్రజలకు సంబంధించింది, గత రెండు నెలలుగా దీని మీద ప్రజలందరూ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఎన్నో వేల కోట్ల రూపాయల దోపిడి జరుగుతోంది. కాబట్టి మొత్తం ఏసిబి రిపోర్ట్‌ని బయట పెట్టమనండి. ఈ శాసన సభ ముందు పెట్టమనండి. ఆ రిపోర్ట్ ప్రభుత్వానికి వచ్చింది. దానిని ఎందుకు దాచుతారు? ఈ సభకు ఆ రిపోర్ట్‌ను చూపవలసిన అవసరం లేదా? ముఖ్యమంత్రి గారు జవాబు చెప్ప లేదు. ఏసిబి రిపోర్ట్ ఉందని ఎవరో చెబితే పేపర్లో రాసే వారు లేరు. పేపర్ వారికి కూడా పత్రికా స్వేచ్ఛ ఉంది. పేపర్ వారి మీద మంత్రి గారు అవమానకరంగా మాట్లాడ రాదు. వారు రాయించారు, వీరు రాయించారని న్యూస్ పేపర్ల గురించి అన్నారు. ఒక మంత్రిగా ఉన్న వ్యక్తి మేము రాయించామని ఈ విధంగా మాట్లాడడం భావ్యమా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : పత్రికలలో ఒక వార్త రాయించి దానిని చదవడం, ఆ వార్తను శాసన సభలో చెప్పడం తప్ప 1989 నుండి ప్రతిపక్ష పార్టీ వారి పాత్ర ఈ రాష్ట్ర శాసన సభలో ఎలా తయారయిందో నాకు ఉన్న లాంగ్ ఎక్స్‌పీరియన్స్ వల్ల ఈ రోజు నేను చెబుతున్నాను. వారు రాయించిన వార్తల ఆధారంగా ఈ శాసన సభలో మాట్లాడడం కాదు. సమయాన్ని వృథా చేయకుండా ఉండాలని తమ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః మేము రాయించిన వార్తలు అని అంటున్నారు. పత్రికా స్వేచ్ఛ లేదా? అన్నీ తెలుగు దేశం పేపర్లేనా? ప్రజల సొమ్ముకి కన్నాలు వేసుకొని దోచుకుంటున్నారు వారు. తమ ద్వారా వారిని కోరేదేమంటే, ఏసిబి రిపోర్ట్ ప్రభుత్వానికి వచ్చింది. దానిని సభలో పెట్టమనండి. ఈ స్టేట్‌మెంట్‌లో ఏమీ లేదు.

మ.12.50

రిమాండ్ కేస్ డైరీలో మంత్రుల పేర్లు ఉంటే , వాటి గురించి ఈ స్టేట్‌మెంట్‌లో లేదు. మీరు ఈ స్టేట్‌మెంట్ ఇచ్చి ఏమి లాభం? రిమాండ్ కేస్ డైరీలో మంత్రి పేరు ఉంది. ఎ.సి.బి. కోర్టుకి ఇచ్చారు. ఆ పేర్లు కూడా మీరు చెప్పరా? మీరు మొత్తం బయట పెట్టండి. ఎ.సి.బి. రిపోర్టుని మీరు సభ ముందు పెట్టండి. ఎవరెవరికి ముడుపులు ముట్టాయో, ఏ రాజకీయ పార్టీల నాయకులకు ముడుపులు ముట్టాయో, ఎంత మంది మంత్రులకు ముడుపులు ముట్టాయో, అధికారులకు ఎంత ముట్టిందో, ఎ.సి.బి. వారికి, పోలీసు వారికి ఎన్‌ఫోర్స్‌మెంట్ వారికి ఎంత ముట్టిందో, అదే విధంగా ప్రెస్ వారికి కూడా ముడుపులు ముట్టినట్లు సమాచారం వస్తోంది. ప్రజలకు సంబంధించిన ఇంత పెద్ద అంశాన్ని తేలికగా తీసుకోవడం, ఎ.సి.బి. కోర్టులో ఉందని చెప్పి నీరు కారుస్తుంటే.....

(అంతరాయం)

మేం నీరు కారుస్తున్నామా? పేజీలకు పేజీలు వీరు తెప్పించారు. మీ క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్న డి.ఎల్. రవీంద్రారెడ్డే చెప్పారు. ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి చెందిన వారిని తప్పించడం కోసం ఒక పేజీనే తారు మారు చేసినట్లు చెప్పారు. దీనికి మీ ప్రభుత్వం ఏమి సమాధానం చెపుతుంది. ముఖ్యమంత్రి ఆయన తప్పు చేస్తే డిస్మిస్ చేయాలి లేకపోతే .....

MR. SPEAKER: No personal allegations please. Don't make personal allegations.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు :ఎలిగేషన్స్ కాకపోతే ఎట్లా అవుతుంది. He is not saying anything about the statement. Then where is the question of notice being given on this?

శ్రీ ఎన్. కిరణ్ కుమార్‌రెడ్డి : కేసు విషయాలు మంత్రి గారు ఎక్స్‌ప్లేన్ చేశారు. ఏ స్టేజ్‌లో ఉందో కేస్ చెప్పారు. మీరు మాట్లాడ్డానికి పర్మిషన్ ఇచ్చారు. ఇన్‌వెస్ట్ గేషన్ జరుగుతోంది. మనం హద్దులు మీరకుండా చర్చ చేద్దాం. ఒక అక్యూజ్డ్ ఇచ్చిన వాంగ్మూలంలో ఉందనేది అభియోగం. అది ఉందంటే మాట్లాడమనండి. మేం సమాధానం చెపుతాము. ఇవన్నీ కోర్టులో తేలాల్సిన విషయాలు . స్వీపింగ్

ఎలిగేషన్స్ చేయకుండా ఏమైనా వాస్తవాలు వారి దగ్గర ఉంటే, సంబంధిత మెటీరియల్ డాక్యుమెంట్స్ ఉంటే, మాట్లాడమనండి. ఆ డాక్యుమెంట్స్ మేరకు we will reply. We will go ahead with the discussion.

MR. SPEAKER: I think that is fairt.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం) : అధ్యక్షా, ఈ మద్యం ముడుపుల విషయం, సిండికేట్స్‌పై ఎ.సి.బి. దాడుల విషయంపై రాష్ట్ర మొత్తంలో చాలా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇస్యూ రోజు రోజుకు ఒక న్యూ డైమెన్షన్ తీసుకొంటోంది. పేపర్స్‌లో, టీవీల్లో అనేక రకాలైన కథనాలు వస్తున్నాయి. వాస్తవాలన్నింటిని సభ దృష్టికి తీసుకురావడం ప్రభుత్వం యొక్క బాధ్యత. వీటన్నిటిపైన ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ వ్యవహారంలో 140 మంది ప్రజా ప్రతినిధులు ఉన్నారని, 20 మంది మంత్రులు ఉన్నారని, సుమారు 1500 మంది ఎక్సైజ్ శాఖ ఆఫీసర్స్ ఉన్నారని, రెండు వేల మంది పోలీసులు ఉన్నారని, రూ.15000 కోట్ల ముడుపులు ముట్టాయని రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.

(అంతరాయం)

మద్యం ముడుపులపైన, సిండికేట్స్ పైన చర్చ జరగాలి. సమాచారాన్నంతా సభ ముందు పెట్టాలి. ప్రభుత్వం దగ్గర సమాచారం ఉంది. దాన్ని దాచిపెట్టడం కరెక్ట్ కాదు. మీ దగ్గర రిపోర్ట్స్ ఉన్నట్లు మా దగ్గర ఆధారాలు ఉన్నాయి. మీరు బయట పెట్టండి. మేం ప్రూవ్ చేస్తాం. మీ దగ్గర ఉన్న రిపోర్ట్స్ బయట పెట్టండి. సభ కంటే ముఖ్యం మరేదీ లేదు. మీరు డాక్యుమెంట్స్‌ని కూడా ట్యాంపర్ చేస్తున్నటు సమాచారం వస్తోంది. అవి కూడా వున్నాయి. ప్రభుత్వం ముందుకు రావాలని, వాస్తవాలు చెప్పాలని మేము స్పష్టంగా డిమాండ్ చేస్తున్నాం. ఒక విషయాన్ని మీరు ఆలోచిస్తే, ముడుపులు ఇచ్చిన వారు జైలుకి వెళ్లారు. ముడుపులు తీసుకొన్న ఆఫీసర్లను సస్పెండ్ చేసి జైలుకి పంపించారు. ప్రజా ప్రతినిధులు, డబ్బులు తీసుకొన్న వ్యక్తులు దర్జాగా హౌజ్‌లో కూర్చొనే పరిస్థితి వస్తే ఎట్లా? అదే రిపోర్టుపైన మీరు యాక్షన్ తీసుకొన్నారు కదా. మీ పై ఉన్న అపవాదుని తొలగించుకోండని మేం అడిగాం. మీరు ముందుకు రండి. మేం సహకరిస్తాం. ప్రక్షాళన చేద్దాం. ఎవరైతే ముడుపులు తీసుకొన్నారో అందర్ని ఎక్స్‌పోజ్ చేద్దాం, డిపార్ట్‌మెంట్‌ని ప్రక్షాళన చేద్దాం. ప్రజా ప్రతినిధులపై ఉండే అపవాదుని తొలగించుకొందాం. బేషరతుగా ముందుకు రావాలని ముఖ్యమంత్రి గార్ని డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతు చెప్పారు. నున్నా రమణ అనే ఆయన ఈయన తెలంగాణా ఏరియాలోని జనగాం ప్రాంతంలో తెలుగుదేశం పార్టీకి చాలా యాక్టీవ్ వర్కర్.

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

ఇతను ఖమ్మం వచ్చి, అక్కడ సెటిలై లిక్కర్ బిజినెస్ చేయడమే కాకుండా – ఇతని నేర చరిత్ర ఎంత ఉందంటే, మూడు గంజాయి కేసుల్లోనూ, ఒక డెకాయిట్ కేసులోనూ, ఒక అటెంప్టివ్ మర్డర్ కేసులోనూ ఉన్నాడు. రౌడీ షీట్ నెం.35 డోర్నకల్ పోలీసు స్టేషన్‌లో ఇతనిపై నమోదై ఉంది. ఇటువంటి నేరపూరితమైన తెలుగుదేశం పార్టీ యాక్టీవ్ కార్యకర్త చేత మంత్రులను ప్రభుత్వాన్ని డీఫేమ్ చేయించడానికి ఒక పథకం ప్రకారం జరిగిందే తప్ప మరొకటి కాదు. నేను, ముఖ్యమంత్రి గారు నిష్పక్షపాతంగా ఎంక్వైరీ చేయాలని ఉద్ధేశ్యం ఉండబట్టే ఈ కథ ఇంత దూరం వచ్చింది. లేకపోతే దాడులు జరిగిన మొట్టమొదటి రోజే కథ నాలుగు గోడల మధ్య ముగిసి పోయేది. ప్రభుత్వానికి ముఖ్యమంత్రి గార్కి, ఈ రాష్ట్రంలో ఉన్న మద్యం సిండికేట్లకు, ఎమ్.ఆర్.పి. రేటుని స్ట్రిక్ట్‌గా యింప్లిమెంట్ చేయాలనే ఉద్ధేశ్యంతో ఎక్సైజ్ శాఖ ఏవైతే చర్యలు తీసుకొందో, ఆ చర్యలకు ఎఫెక్ట్ అయిన ఒక క్రిమినల్ చేసిన స్టేట్‌మెంట్ ఆధారంగా ఈ రోజున ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడు .....

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

కోర్టుకి సబ్మిట్ చేశారు. కోర్టు తప్పని తేలిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకొంటామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. కోర్టులో ఉంది. చంద్రబాబునాయుడుగారు తీసుకొన్న చర్యల వల్ల రూ.672 కోట్ల నష్టం ఈ రాష్ట్రానికి జరిగిందని విజిలెన్స్ రిపోర్ట్ ఇస్తే, he simply signed on it. Sir, he has accepted it. ప్రభుత్వ ఖజానాకు గండి పడింది. ఇక్కడ ప్రభుత్వ ఖజానాకు గండి పడిందన్న సందర్భం కాదు.

ఇంతకు ముందు సుప్రీం కోర్టు జడ్జిమెంట్స్ ఉన్నాయి. Sir, I will quote the judgement given in Jain Hawala Case. It is CBI Vs Shukla. Sir, the judgement says that "the entries of books of accounts regularly kept in the course of the business are relevant. But such a statement will not alone be sufficient to charge any person with liability. It merely means that the plaintiff can not obtain a decree by merely proving admission of certain entries in books of accounts, even though those books are shown to be kept in the regular course of business. He will have to show further independent evidence that the entries represent really the honest transactions and the payments were made in accordance with those entries." అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు పెద్దగా అరిచి సాధించడం బాగా నేర్చుకొన్నారు. బాగా టోన్ పెంచి, బుకాయించి ఒక అబద్దాన్ని పది సార్లు చెప్పి ఈ సభను, ఈ సభ ద్వారా ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తే ఇక్కడెవరూ ఈల్డ్ అయ్యే పరిస్థితి లేదు. అందుకని ఏ పర్వ్యూలో మాట్లాడాలో మాట్లాడండి.

చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం.  కోర్టు డెసిషన్ తీసుకొంటే, ఎవరైనా ఎంత పెద్దవారైనా చర్యలు తీసుకొంటామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. దానికి బైండై మాట్లాడండి.

మ.1.00

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః  అధ్యక్షా,మంత్రి గారు ఒక విషయం చెప్పారు.  నేను ఏ మాత్రం ఎమోషనల్ కాను.  వాస్తవాలు మీ ముందు పెడతాను.  రాష్ట్ర ప్రజానీకం మొత్తం  టీవీల ముందున్నారు. వాళ్లుకూడా వాచ్ చేస్తున్నారు. వాస్తవాలు మొత్తం వాళ్ల దగ్గరకెళ్లాల్సిన అవసరముంది.  మంత్రి ఒక మాట మాట్లాడారు.  ఎవరైతే అరెస్ట్ చేయబడ్డారో నున్నా రమణ అనే వ్యక్తి   ఒక క్రిమినల్ మమ్మల్ని అప్రతిష్ట పాలు చేయడానికి ఆ విధంగా చేశారన్నారు.  నేనడుగుతున్నదేమంటే ఏసీబీ రెయిడ్స్ చేసిన మాట వాస్తవం అవునా కాదా? ఎన్ని షాపుల  మీద చేశారు, ఎంత డబ్బులొచ్చాయి,  ఎంత అవినీతి జరిగింది, ఎవరెవరి పేర్లున్నాయి ఆ  రిపోర్టులు మేము పెట్టమన్నాము. మంత్రి గారు మా మీద ఎదురు దాడి చేస్తున్నారు. ఇది ఒకసారి చూస్తే నున్నా రమణ ఇచ్చిన   అడ్వర్‌టైజ్‌మెంట్ .........(చూపిస్తూ అందులోని విషయాలు చదివారు )  "మా మిత్రుడు,   శ్రేయోభిలాషి , నిగర్వి, నిరాడంబరులు, రైతుబిడ్డ, నిత్య కృషీవలుడు, రైతుల నేస్తం మానకొండ రాధా కిషోర్ గారు ఖమ్మం జిల్లా మార్కెటింగ్ కమిటీ చైర్మన్'' అయితే ఒకపక్క ఆయన ఫోటో మరొకపక్క మంత్రి గారి ఫోటో.  వెంకట రెడ్డి గారి ఫొటో. దీనికి ఏం సమాధానం చెబుతారు?     మీ మంత్రులంతా క్రిమినల్స్‌తో వున్నారు.  అందుకే నేను వాస్తవాలు చెబుతున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుంచిఅంతరాయం )

నేను  మాట్లాడే ప్రతి విషయం డాక్యుమెంటరీ ఎవిడెన్సులతో సహా మీ ముందు పెడతాను. వీళ్లమాదిరిగా తప్పించుకోవాలని ప్రయత్నించడం కరెక్ట్ కాదు. దొంగల్ని పట్టుకొన్నట్లు  రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నా వీళ్లు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.  ఈ విషయంలో వీళ్లు తప్పించుకోలేరు.  ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి.   2011 సెప్టెంబర్ 12వ తేదీన మంత్రి  రామిరెడ్డి వెంకట్రెడ్డి గారి తల్లి పెద్ద కర్మకు హాజరైన  ముఖ్య సభ్యుల్లో రమణ కూర్చున్న దృశ్యం.   మీరు పెంచి పోషించి  వేరే వాళ్ల మీద మాట్లాడుతున్నారు.    మీరు సిండికేట్లలో భాగస్వాములయ్యారు. ఇందులో వాస్తవాలున్నాయి. మీరు చెప్పండి  వీటన్నిటికి  సమాధానం.  అంతేకాని  యాంటీ సోషల్ ఎలిమెంట్ అనే పేరుతో తప్పించుకోవాలని అనుకుంటున్నారు. మీరు తిరిగేదే సంఘ విద్రోహ శక్తులతో.  మీరే సంఘ విద్రోహ శక్తులుగా తయారయ్యే పరిస్థితికి వచ్చారు. అందుకనే  డీటెయిల్స్‌లోకి పోకండి.   మీ పరువు పోగొట్టుకోకండి. వాస్తవాలకొద్దాం.  మేం కూడా సహకరించడానికి సిద్ధంగా వున్నాం. ఎవరైనా సరే తప్పు చేస్తే అది మీ వాళ్లు కావచ్చు ఇంకెవరో కావచ్చు. యాక్షన్ తీసుకోండి మేం సిద్ధంగా వున్నాం. సహకరిస్తాం.

మీరు కావాలని ఎదురు దాడి చేస్తున్నారు. పది సంవత్సరాల గత చరిత్ర ఇప్పుడు చెబుతున్నారు. ఎవరైనా సరే ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. పది సంవత్సరాల చరిత్ర, 20 సంవత్సరాల చరిత్ర చెప్పి మీరు తప్పించుకోవాలని చూస్తున్నారు. మీరు ముఖ్యమంత్రి అయి సంవత్సరం పైనే అయ్యింది. వాస్తవాలన్నీ మీ దృష్టిలో వున్నాయి. ఫర్మ్ గా వుండండి. యాక్షన్ తీసుకోండి. ప్రక్షాళన చేయండి. మేం సహకరిస్తాం. దోషుల్ని దాచిపెట్టే పరిస్థితికి మీరొస్తే మిమ్మల్ని కూడా మేం వదిలిపెట్టే పరిస్థితి లేదు. వాస్తవాలు బయటికి రావాలి. ప్రజానీకం చూస్తున్నారు. అడ్డదారుల్లో మమ్మల్ని విమర్శించాలనే పరిస్థితి వద్దు. దయచేసి సహకరించండి.

(అధికార పక్ష సభ్యులచే అంతరాయం )

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః అధ్యక్షా, ఎవరో ఇచ్చిన అడ్వర్‌టైజ్‌మెంట్లను ఆధారం చేసుకొని మాట్లాడాల్సి వస్తే గతంలో దొంగనోట్లు ముద్రించిన రామ కృష్ణ గౌడ్ భుజం మీద చేయివేసుకొని ఫోటోలు దిగిన అంశంపై ఇదే అసెంబ్లీలో చర్చ జరిగిన సందర్భంలో ఎవరెవరో వస్తుంటారు, వాళ్ల భుజం మీద చేయివేస్తుంటామని చెప్పిన ఈ పెద్దమనిషి ఇవ్వాళ వాడెవడో ఇచ్చిన అడ్వర్‌టైజ్‌మెంట్ పట్టుకొచ్చి మాట్లాడుతున్నారు. నీ క్యాబినెట్‌లోనే 20 క్రిమినల్ కేసులున్న మినిస్టర్‌ను దాచిపెట్టి కూర్చున్న మీరు మా చిత్తశుద్ధి గురించి మాట్లాడుతున్నారా? ఆ రోజున మీరు అలాంటి మంత్రిని తప్పించి వుంటే ఈ రోజు మీరు మాట్లాడడానికి అవకాశముండేది. పెద్దగా గాలి పోగు చేసి సబ్జెక్ట్ లేని ప్లీడర్ గట్టిగా బల్ల గుద్ది మాట్లాడినట్లు మాట్లాడే పరిస్థితి వద్దు. ఎవర్ని కూడా క్షమించాలనే ఉద్దేశమే వుంటే రిమాండ్ రిపోర్టులు కోర్టు దాకా పోవు.

ముఖ్యమంత్రి గారికి గనుక ఆ చిత్తశుద్ధి లేకపోయి వుంటే ఆ రిమాండు రిపోర్టులు కోర్టుకు పోయివుండేవి కావు. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది కాబట్టే కోర్టుకెళ్లింది. దోషులెవరో నిర్దోషులెవరో కోర్టులో తేలనివ్వండి. ఒక ఎక్యూజ్డ్ పర్సన్ స్టేట్‌మెంట్‌ను సింపుల్‌గా బేస్ చేసుకొని ఇక్కడ రభస చేయటమన్నది కరెక్ట్ కాదు.

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ ఆర్.వెంకట రెడ్డిః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకుడు గారు ఒక ఫోటో చూపించి మా అమ్మ కర్మ రోజున రమణ వచ్చినట్లు చెప్పడం జరిగింది. మా అమ్మ కర్మ రోజున దాదాపు 70 వేల మంది వచ్చారు. దానికి వచ్చిన వారికి సంబంధించి నాపై ఎలిగేషన్ పెట్టారు. మా చరిత్ర ఏమిటో ఒకసారి తెలుసుకోవాలి చంద్ర బాబు నాయుడు గారూ, మేము గత 30 సంవత్సరాలకు పైగా రాజకీయాల్లో వున్నాము. నాలుగు సార్లు కాంగ్రెస్ పార్టీ నుంచే ఐదు సార్లు తమ్ముడు ఎమ్మెల్యే అయ్యాడు. ఎమ్మెల్యే

అయ్యాను. సమితి అధ్యక్ష పదవి నుంచి ఎమ్మెల్యే అయ్యాను. ఏ నాడు మా మీద మచ్చ లేదు. ఇప్పుడు కాదు ఎప్పుడైనా సరే నేను దోషిని అయితే శిక్షకు తయారుగా వున్నాను. అనవసరంగా లేనిపోని రాద్ధాంతాలు చేయవద్దు. మా చరిత్రను ఒకసారి తెలుసుకోమని ప్రతిపక్ష నాయకునికి మనవి చేస్తున్నాను. అనవసర అభాండాలు వేసే ముందు ఎవరి చరిత్ర ఏమిటో తెలుసుకుందామంటే మా తమ్ముడి ఇంటికి రండి. లేదా మీరు ఎక్కడికైనా రమ్మనండి. వుయ్ ఆర్ రెడీ టు ఫేస్.

శ్రీ వట్టి వసంత కుమార్ః పాయింటాఫ్ ఆర్డర్ సర్.....

మిస్టర్ స్పీకర్ః వాటీజ్ యువర్ పాయింట్? ......

శ్రీ వట్టి వసంత కుమార్ః అధ్యక్షా, స్పెసిఫిక్‌గా కండక్ట్ ఆఫ్ ది బిజినెస్ ఇన్ ది హౌస్ అండ్ ది ప్రొసీజర్ గురించి మళ్లీ ఒకసారి తమరి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఇందాకట్నుంచి కూడా వుయ్ ఆర్ డీవియేటింగ్ ది ప్రొసీజర్. I would like to quote Rule 319 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly.

319. A member while speaking shall not:

(i) refer to any matter of fact on which a judicial decision is pending;
(ii) make a personal charge against a member;
(iii) use offensive expression about the conduct of proceedings of the Parliament or any State Legislature;

రూల్స్ అండ్ ప్రొసీజర్స్‌లో చూసుకుంటే పేజ్ నెం. 121లో ఇవన్నీ కూడా వున్నాయి. At the same time, in the Practice and Procedure of Parliament by M.N.Kaul and S.L.Shakdher, Code of Conduct for Members was prescribed.

The Minister for Legislative Affairs has pointed out a specific thing that the *subjudice* matter should not be discussed.

MR.SPEAKER: We will follow the procedures of this House. Please co-operate.

SRI VATTI VASANT KUMAR: The issue of discipline and decorum is coming up before the House now and then. Now, it is the question before the House.

MR.SPEAKER: We will regulate the Business.

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, మంచికో చెడుకో చర్చ జరుగుతున్న సందర్భంగా నేను అందరినీ కోరేదొకటే. ఇక్కడ రెండు విషయాల మీద చర్చ జరగాలి. ఒకటి మద్యం సిండికేట్ల మీద. రెండోది మద్య నియంత్రణ మీద . ఈ రోజు రాష్ట్రంలో మద్యం కారణంగా లక్షలాది మంది ప్రజలు ఏరకంగా ఇబ్బందులకు గురవుతున్నారో దాని మీద కూడా చర్చ జరగాల్సిన అవసరమున్నది. మద్యం సిండికేట్ల మీద రాజకీయపరమైన చర్చ జరగడం వల్ల దోషులకు శిక్ష పడుతుంది. అయితే దాని వల్ల పేద ప్రజలకు ఒరిగేదేమీ లేదు. అయితే మద్యం సిండికేట్లతో పాటు మద్యం నియంత్రణ పైన కూడా చర్చ జరగాల్సిన అవసరమున్నది. ఈ విషయంలో ప్రభుత్వం కూడా ముందుకు రావాల్సిన అవసరమున్నది. నేను మద్య నిషేధం అనడం లేదు. మద్యం నియంత్రణ అంటున్నాను. మద్యం నియంత్రణను దశల వారీగా ఏరకంగా అమలు జరపాలన్నది చర్చ జరగాలనుకుంటున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, కిషన్ రెడ్డి గారు చెప్పినట్లు ఈ రోజు రెండు అంశాలపైన చర్చ జరగాలి. మద్యం సిండికేట్లు ఏ విధంగా ప్రజా ధనాన్ని, పేదల రక్తాన్ని తాగుతున్నారు, వారిని ఏ విధంగా పనిష్ చేయాలన్న దాని గురించి డిస్కస్ చేయాలి.

మ.1.10

మద్య నియంత్రణ చేయవలసి ఉంది. లేకపోతే సమాజం మొత్తం నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఉంది. ఆ విధంగా డిస్కస్ చేయాలి. వెంకట రెడ్డిగారు ఆయన చరిత్ర చెప్పారు. నేను దానిని డిస్ప్యూట్ చేయడం లేదు. రమణతో పరిచయం ఉందా, లేదా అని అడుగుతున్నాను. ఆయన క్రిమినల్ అని మీ మంత్రి చెప్పాడు. అటువంటి క్రిమినల్‌తో సంబంధం పెట్టుకోవడం కరెక్టా? రిమైండర్ రిపోర్టులో ఏడవ పేజీ మిస్ అయింది. వాస్తవంగా పేపర్‌లో ఆరవ పేజి అని వచ్చింది కాని అసలు ఏడవ పేజి మిస్ అయింది. మీ దగ్గర రిపోర్టులో మిస్ అయిందని మేము చెప్పడం కాదు, మీ మంత్రి చెప్పాడు. ముఖ్యమంత్రి కులానికి చెందిన ఒక మంత్రిని కాపాడడం కోసం కావాలని ఇంకొక మంత్రిని ఇరికించారని మీ మంత్రిగారే చెప్పారు. దానిపైన సమాధానం చెప్పాలి. ఏడవ పేజిలో ఏముందో కూడా చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ః పత్రికలలో వచ్చిన వాటిని ఇక్కడ ప్రస్తావించవలసిన అవసరం లేదు. పదేపదే ప్రస్తావించవద్దు. Let us not base on the newspaper clippings. We should not base the debate on the newspaper clippings.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః ఒక ఎలిగేషన్ వచ్చిన దానిపైన, ఎసిబి కోర్టులో ఉన్న దానిపైన చర్చకు ఎందుకు ఒప్పుకున్నామంటే దీని మీద ఒక అపోహ ఉంది, వాస్తవం ఏమిటి? బయట మీడియా కాని అపోజిషన్ పార్టీలు కాని ప్రచారం చేస్తున్నాయి. కాబట్టి వాస్తవాలను ఈ హౌస్ ద్వారా ప్రజలకు

తెలియ చెప్పాలని మేము చర్చకు ఒప్పుకున్నాము. కోర్టులో ఉన్న వాటిని చర్చకు తీసుకోకూడదని కౌల్ అండ్ షక్దర్‌లో స్పష్టంగా ఉంది. వాస్తవాలను ప్రజల దగ్గరకు తీసుకువెళ్లాలని మేము ఒప్పుకున్నాము. వారి దగ్గర ఉన్న వివరాలతో మాట్లాడమనండి. Let them conclude. If they do not have the subject, if they do not have the records, if they do not quote anything, we cannot help it. వారికి ఉన్న అంశాలను రుజువులతో పెట్టి ప్రూఫ్‌తో ఎమ్ఎల్ఎలపైన బయటి వారి పైన ఎలిగేషన్ చేసినప్పుడు రుజువులతో let them place before the House. The Government will answer to every question unless it comes under the purview of the court. అవి తప్ప మిగతావాటన్నిటికీ జవాబు చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. వారి చర్చ మొదలు కానివ్వండి. వైల్డ్ ఎలిగేషన్సు కాకుండా వారి వద్ద ఉన్న రుజువులతో మాట్లాడమనండి. అసెంబ్లీ రూల్సు ప్రకారం ఖచ్చితంగా అన్నిటికీ మేము సమాధానం చెబుతాము.

MR.SPEAKER: Let us leave it at that.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ఈ రోజు 2-జి స్పెక్ట్రమ్ వచ్చింది.

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

సాంప్రదాయాలు ప్రొసీజర్స్ గురించి మాట్లాడుతున్నాను. ఇది చట్టసభ. ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. ఎసిబిలో ......

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

సబ్జక్టు మాట్లాడుతుంటే కూర్చోండి. ఏమి మాట్లాడుతారు? చెప్పినా అర్థం చేసుకోకపోతే ఎలా? 2-జి స్పెక్ట్రమ్ విషయంలో సిఎజి రిపోర్టు వచ్చింది. పిఎసి ఎంక్వైరీ చేసింది. పార్లమెంట్‌లో డిస్కస్ చేశారు. విజిలెన్స్ డిస్కస్ చేశారు. సిబిఐకి వెళ్లింది. జెపిసి కాన్‌స్టిట్యూట్ చేశారు. సుప్రీంకోర్టులో కూడా పారలల్‌గా రెగ్యులర్‌గా మానిటర్ చేస్తున్న పరిస్థితి వచ్చింది. ఈ రోజు దీనిపైన చర్చ జరుగుతుంది. కామన్ వెల్త్ గేమ్స్ గురించి, ఆదర్శ్ కుంభకోణం లాంటివి కూడా ఉన్నాయి. అటువంటి వాటికి తక్కువేమి కాదు. రు.15000 కోట్లు ముడుపులు అందాయి. పెద్దయెత్తు అవినీతి జరిగింది. పేదవాళ్లు రు.60000 కోట్లు మద్యంపై ఖర్చు పెడుతున్నారు. అదే రూల్ ప్రకారం ఎవరైతే మీకు ఆధారాలు ఇచ్చారో, సిండికేట్సులో డబ్బులు ఇచ్చామని ఒప్పుకుంటున్నారో వారందరినీ అరెస్ట్ చేశారు, అధికారులను అరెస్ట్ చేశారు. వారికొక న్యాయం, మీకొక న్యాయం కాదు. న్యాయం అందరికీ సమానం . ఆ విధంగా డిస్కస్ చేయమని కోరుతున్నాము.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః ఇప్పుడే మేము డిమాండ్ చేశాము. ఆ రిపోర్టు బయట పెట్టాలని అడిగాము.

MR.SPEAKER: Statement has been laid on the Table of the House. If you want to react on the Statement, you can.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః ముఖ్యమంత్రిగారు అన్నారు. డి.ఎల్. రవీంద్రారెడ్డిగారు క్యాబినెట్‌లో మంత్రి . కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ ఉంటుంది. ఆయన కూడా 7వ పేజి తప్పించారని అన్నారు. ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి చెందిన వారిని తప్పించడం కోసం ఒక బిసి వ్యక్తిని ఇరికించారని అన్నారు. అది వాస్తవమైతే ఆ మంత్రిని తప్పించండి లేదా డి.ఎల్. రవీంద్రారెడ్డి చెప్పింది తప్పు అయితే డి.ఎల్. రవీంద్రారెడ్డిని తప్పించండి.

మిస్టర్ స్పీకర్ః స్టేట్‌మెంట్ పైన మాట్లాడదలచుకోలేదా? మీకు అవకాశం ఇస్తే పదే పదే అదే మాట్లాడితే ఎలా?

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ తీసుకోకపోతే, ముఖ్యమంత్రిగారు చర్య తీసుకోకపోతే ఇంకా ఈ అసెంబ్లీకి ఏమి గౌరవం ఉంటుంది? ఈ అసెంబ్లీకి ఏమి సంబంధం ఉంది? ఎవరైతే ఇన్‌వాల్వ్ అయ్యారో ఆ మంత్రితో సమాధానం చెప్పించండి. ఎయిర్‌పోర్టులో ** •

MR.SPEAKER: It will not go on record. Is that all you want to say? మీకు మైకు ఇస్తే పదే పదే ఒకే అంశంపై మాట్లాడితే ఎలా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః నేను అందుకే చెప్పాను. సబ్జక్ట్ డీవియేట్ కాకుండా చెప్పమనండి. **

MR.SPEAKER: Nothing will go on record.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః ఈయన వియ్యంకుడు అధ్యక్షా.............

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః **

MR.SPEAKER: You started pointing about his son unnecessarily. I have given you an opportunity. Please make use of it. No, it is not correct. Everybody

• Expunged as ordeed by the Chair

should behave in a way where we try to uplift the dignity of this House. You cannot make personal allegations like this against each other. Let us try to improve the dignity of the House.

(శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడులచే అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః కాంగ్రెస్ పార్టీ నుండి వెళ్లిపోయాడు. గాలి జనార్ధన రెడ్డి కేసులో ** •

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః **

శ్రీ కన్నా లక్ష్మీనారాయణఃగాలి మాటలు మాట్లడవద్దు. **

మ.1.20

MR. SPEAKER: Tempers are running very high in the House. I request the Members to please co-operate.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, నేను పేకాట ఆడుతుంటే మూడు పర్యాయాలు పట్టుబడ్డానని అన్నారు. ఎక్కడైనా సరే నా మీద పోలీసు కేసు ఉంటే, ఆ కేస్ నంబరు, ఆ పోలీస్ స్టేషన్ వివరాలు ఇవ్వమనండి. దేనికైనా నేను సిద్ధంగా ఉన్నాను. రెండవది, ఆయన కర్ణాటక విషయాలు చెప్పుకుంటున్నారు. కర్ణాటక విషయాల గురించి నాకు సంబంధం లేదు. నేను ఆరు పర్యాయాలు ఎం.ఎల్.ఏగా ఎన్నికయ్యాను. ఇదే సభలో మంత్రి గా ఉన్నాను. రాజశేఖర రెడ్డి గారు బ్రతికున్నప్పుడు ముద్దుకృష్ణమ నాయుడు నీతివంతుడు, ముద్దుకృష్ణమ నాయుడుకి చెడ్డ పేరు రాలేదు, ముద్దుకృష్ణమ నాయుడు అవినీతిపరుడు కాదని ఈ సభలో చెప్పారు. రికార్డ్స్ చూడండి. నా క్రెడిబిలిటీ గురించి, నా నిజాయితీ గురించి వారు సర్టిఫికేట్ ఇవ్వవలసిన అవసరం లేదు. జనం ఇస్తున్నారు. అవన్నీ చూసుకొని చెప్పు. భయం ఏముంది? నువ్వు బ్లాక్‌మెయిల్ చేస్తే భయపడతామా? మీ మంత్రులు దోచుకుంటున్నారు, దానికి జవాబు చెప్పు, సిండికేట్ల గురించి చెప్పు, సారా గురించి చెప్పు. బ్లాక్‌మెయిల్‌కి వెళ్తున్నావు. సార్ ఇది పెద్ద ఇష్యూ. పదిహేను వేల కోట్ల రూపాయలు, రాజకీయ నాయకులకు, ఉద్యోగస్తులకు ముడుపులు ముట్టాయి. అయిదు వేల మందికి ముడుపులు ముట్టాయని ఏ.సి. బి వారు చెప్పారు. నిన్న కూడా కన్‌ఫెషన్ రిపోర్ట్‌లో, రమణ అనే వ్యక్తి మంత్రికి ఇచ్చామని అన్నారు.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం )

---

• Expunged as ordeed by the Chair

MR. SPEAKER: Let him complete. ఆయన్ని మాట్లాడనివ్వండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు : ఈ చర్చ సజావుగా జరగాలంటే ఏ.సి.బి రిపోర్ట్‌ను ఇక్కడ పెట్టమనండి. ఏ.సి.బి రిపోర్ట్‌ని సభలో ఉన్న సభ్యులందరినీ చూడనివ్వండి. తరువాత వాస్తవాలు తెలుస్తాయి. ఆ రిపోర్ట్‌లో ఎవరెవరి పేర్లున్నాయో తెలుస్తుంది. దాదాపు ఇరవై మంది మంత్రులు, 140 మంది ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సిలు, ఎం.పీలు, మాజీ మంత్రులు .....

మిస్టర్ స్పీకర్ : ముఖ్యమంత్రి గారు క్లియర్‌గా చెప్పారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు : జనం కోసం ఈ సభ ఉంది. ప్రజలు కూడా వాస్తవాన్ని తెలుసుకోవాలి. కాబట్టి ముఖ్యమంత్రి గారిని ఏ.సి.బి రిపోర్ట్ పెట్టమనండి, చర్చిద్దాము. మా దగ్గర కొన్ని రిపోర్టులున్నాయి. ఇది ప్రజల యొక్క రక్తాన్ని తాగడం, ప్రజలను కొల్లగొట్టడం. రూ.23000 కోట్లు సంక్షేమ కోసం ఇస్తామని అన్నారు. పేద వాడి దగ్గర నుండి రూ.70000 కోట్లు తీసుకుంటున్నారు. పేద వాడి రక్తం తాగుతున్నారు. మీరు బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. యం.ఆర్.పి రేట్లకు అమ్మమని హైకోర్టు తొమ్మిది నెలల క్రితం డైరెక్షన్ ఇచ్చింది. మీరు అమ్మారా? ఎవరైనా నిజాయితీగా యం.ఆర్.పి రేటుకు అమ్మితే వారి మీద ఏ.సి.బి వాళ్లు కేసులు పెట్టారు. ఏ.సి.బి రిపోర్ట్స్ వచ్చాయి, నువ్వు ఏమైనా చర్య తీసుకుంటావా అని అడిగాము. మీరుకూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు. మేము చూసాము. ఆఫీషియల్స్ అందరినీ పిలిపించి అడిగాము. మేము ఏమి చేసేది, గవర్నమెంట్ అమ్మమంటే ఆమ్ముతున్నామని అని ఒక పెద్ద ఆఫీసర్ చెప్పారు. గవర్నమెంట్ అమ్మిస్తుందని చెప్పారు, టార్గెట్లు పెట్టారని చెప్పారు. బెల్టు షాపులున్నాయని, సిండికేట్లున్నాయని ముఖ్యమంత్రి గారికి తెలియదా? రహస్యంగా జరిగిందా? 6956 షాపులలో మద్యాన్ని ఎం.ఆర్.పి రేట్లకు అమ్మేవాళ్లు లేరు. మూడు లక్షలకు పైగా బెల్టు షాపులున్నాయి. 2004 లో మీరు ఏమి చెప్పారు? అధికారంలోకి వచ్చినప్పుడు ఏమి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఏమి చెప్పారు? అది చదివి వినిపిస్తాను.

" అన్ని మద్యం బెల్టు షాపులను మూసి వేయిస్తాము, అదే విధంగా మద్యం దురాచారానికి వ్యతిరేకంగా తీవ్ర స్థాయిలో ప్రజా ఉద్యమం నిర్వహించి దశల వారీగా మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టేందుకు కృషి చేస్తామన్నారు"

మధ్య నిషేధం పెడుతున్నారా? ఆ కమిటీ ఏమయ్యింది? కమిటీ వేశారా? ఎందుకు ఇవన్నీ? డబుల్, త్రిబుల్ రేట్లకు పెంచి అమ్మిస్తున్నారు. ఎం.ఆర్.పి రేటు కంటే ఎక్సెస్‌గా అమ్మిస్తున్నారు. బెల్టు షాపులు పెట్టిస్తున్నారు. ఇంత పెద్ద స్కాండల్‌ను ఏ.సి.బి వాళ్లు కనుగొన్నారు. ఇండియాలో ఇంత పెద్ద స్కాండల్ లేదు ప్రతిపక్షాలు చెప్పడమో, పత్రికలు చెప్పడమో కాదు. ఎంక్వైరీ జరిగింది. ఏ.సి.బి కోర్టులో

రిమాండ్‌కి పెట్టారు. ఆ రిపోర్ట్ ఉంది. దానిని బయట పెట్టవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది సార్. ఎందుకు బయట పెట్టరు? మీకు ఎందుకు భయం? ఈ ఏ.సి.బి రిపోర్ట్‌ను ముందు పెడితే చాలా మంది మంత్రి పదవులు పోతాయి. శాసన సభ్యుల పేర్లు బయటకి వస్తాయని మీరు భయపడుతున్నారు. ప్రభుత్వం కూలిపోతుందని భయపడుతున్నారు. ప్రభుత్వాన్ని రక్షించడం కోసం ఈ ఏ.సి.బి రిపోర్ట్‌ని బయటపెట్టకుండా బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. మీరు ప్రజల కోసం ఏమైనా చేస్తున్నారా? ఏ.సి.బి రిపోర్ట్ బయట పెట్టమని మా డిమాండ్ సార్. చర్చ చేయడానికి సబ్జెక్ట్ ఉంది. ఏ.సి.బి రిపోర్ట్ పెడతారా పెట్టరా అనే విషయాన్ని ముఖ్యమంత్రి గారిని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ : మీకేమైనా వివరాలుంటే చెప్పండి. చర్చలో పాల్గొనడానికి అవకాశం ఇచ్చినప్పుడు మీరు ఉపయోగించుకోకపోతే ఎట్లా?

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, నేను ప్రతిపక్ష నాయకులకు తెలియజేసేది ఏమిటంటే, ఒక ఇష్యూ మీద ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది. ఏ విధమైన ప్రవర్తనతో హౌస్‌లో మాట్లాడాలో నిర్ణయించవలసింది మీరు. మేము స్టేట్‌మెంట్ చేసాము. క్లారిఫికేషన్స్‌కి సమయం అడిగితే ఇస్తాము. చర్చ కాదు. క్లారిఫికేషన్స్ అడగమనండి. దేనికైనా సిద్ధంగా ఉన్నాము. రికార్డ్స్ పెట్టమని పదే పదే రిపీట్ చేస్తున్నారు. ఒక పక్క ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది. ఆ పత్రాలను సభలో పెట్టమంటున్నారు. అది ఏ విధంగా సబబు? వారు కూడా ప్రభుత్వాన్ని నడిపించారు. వారు కావాలని అడుగుతున్నారు, రాజకీయం చేయడం కోసం అడుగుతున్నారు. స్టేట్‌మెంట్ పరంగా క్లారిఫికేషన్స్ వరకే పరిమితమవుదామని మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, వాళ్లను ఏమైనా మాట్లాడమనండి, మా దగ్గర సమాధానం ఉంది. అన్నింటికీ సమాధానం చెబుతాము. ఏ.సి.బి వారు చేసిన రెయిడ్స్‌కి సంబంధించి ఇన్వెస్టిగేషన్ కూడా పూర్తి కాలేదు. కొన్ని కేసులు ఫైల్ చేశారు, కొన్ని ఫైల్ చేయలేదు. కేసు ప్రిలిమినరీ స్టేజ్‌లో ఉంది. కోర్టుకు కొన్ని ఎఫ్.ఐ.ఆర్స్ ఇచ్చారు. కొందరిని అరెస్ట్ చేశారు కాబట్టి రిమాండ్ రిపోర్ట్స్ ఇచ్చారు. రెండవది వారి దగ్గర ఏ సమాచారం ఉందో, దేనిని ఆధారం చేసుకొని మాట్లాడుతున్నారో తెలియదు. 7వ పేజ్ మిస్ అయ్యిందని అంటున్నారు. ఎందులో ఏడవ పేజీ? ఎక్కడ మిస్సయ్యింది? ఏ.సి.బి రిపోర్ట్‌లో మిస్సయ్యిందా? కోర్టులో మిస్ అయ్యిందా? ఏమైనా ఆధారాలుంటే చెప్పమనండి. మాకు తెలిసినంతవరకూ ఏ పేజ్ కూడా మిస్ కాలేదు. మిస్ అయ్యే పరిస్థితి ఉంటే ఈ చర్చే వచ్చేది కాదు. I am very clear. ట్రాన్స్‌పరెన్సీకి మేము క్లియర్‌గా ఉన్నాము. ఏ.సి.బి రెయిడ్స్‌కి సంబంధించి దోషులెవరూన్నా వారికి కచ్చితంగా శిక్ష పడేలాగ చేస్తాము. అమాయకులను ఇరికిస్తే కచ్చితంగా డిఫెండ్ చేస్తాము. వారికి సబ్జెక్ట్ లేదు. గంట సేపటి నుండి ఒక్క సెంటెన్స్ మాట్లాడుతున్నారు. మీడియాలో

వచ్చిన దానికి, టీవీలో వచ్చిన దానికి, వాస్తవం లేని, పత్రాలు లేని, ప్రూఫ్ లేని మాటలు తప్ప, వాస్తవాలు ఉండే విషయాలు చెప్పమనండి. అన్నింటికీ సమాధానం చెబుతాము.

మ.1.30

నిన్న ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ రూ.70000 కోట్లు అన్నారు. ముద్దుకృష్ణమ నాయుడు గారు మాట్లాడుతూ కూడా రూ.70000 కోట్లు అన్నారు. మద్యం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటివరకు వచ్చిన రెవిన్యూ రూ.7803 కోట్లు. వ్యాట్ ద్వారా వచ్చిన మొత్తం రూ.4638 కోట్లు. That is what we have got. That is the income the State has got till today this year. అవాస్తవాలు చెప్పేందుకు ఏదంటే అది మాట్లాడితే చర్చ ఎక్కడికో పోతుంది. వారు వాస్తవాలు మాట్లాడుతూ రికార్డులు ఉంటే పెట్టమనండి. మేము అన్నింటికి సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం.

(అంతరాయం)

MR.SPEAKER: Who is speaking from your party?

(అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు హెల్దీ డిబేట్ ఉండాలన్నారు. వాస్తవాలు బయటికి రావాలి. ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఒక మాట అన్నారు. ఎక్సైజ్‌లో ఇప్పటికి ఇంచుమించు వ్యాట్ రూపంలో గానీ, ఎక్సైజ్ డ్యూటీగా గాని రూ.12000 కోట్లు వస్తుందని చెప్పారు. మీరే ఈ సభలో చాలా సార్లు రూ.18,500 కోట్లు వస్తుందని చెప్పారు. అది వాస్తవం. ఎక్సైజ్ ఇయర్ పూర్తి కావడానికి ఇంకా మూడు, నాలుగు నెలలుంది. ఆ విధంగా మీకు రూ.18000 లేదా రూ.19000 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది. దానితో సమానంగా సుమారు రూ.15000 కోట్లు ముడుపులు ఉన్నాయి. మొత్తం కలిపితే సుమారు రూ.34000 కోట్లు అవుతుంది. ఇవి కాకుండా సెకండ్స్ అమ్ముతున్నారు. నాన్-డ్యూటీ మద్యం అమ్ముతున్నారు. ఇష్టానుసారం స్మగ్లింగ్ చేస్తున్నారు. టోటల్‌గా ఎక్సైజ్ డ్యూటీ ఎవేడ్ చేస్తున్నారు. మాన్యుఫ్యాక్చరర్స్‌కు ఇచ్చే డబ్బులు, ఇచ్చే కమిషన్లు అన్నీ కలుపుకుంటే రూ.60000 కోట్ల నుంచి రూ.70000 కోట్లు అవుతుంది. అలా పేదవారి రక్తాన్ని మద్యం ద్వారా ఈ ప్రభుత్వం తాగుతున్నది. ఇది వాస్తవం. దీనిని ఎస్టాబ్లిష్ చేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఈ రోజు ముఖ్య మంత్రి గారు ఒక మాట చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ః ఒక్క నిమిషం ఉండండి.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః ప్రొహిబిషన్ పెట్టిన తరవాత ఈ రాష్ట్రంలో మరలా మద్యాన్ని ఇంట్రడ్యూస్ చేసిందెవరు? రెండు రూపాయలకు కిలో బియ్యం పంపిణీకి డబ్బులు లేవని, ప్రొహిబిషన్ ఎత్తివేసి లిక్కర్ పాలసీని తీసుకొచ్చింది ఎవరు? సార్, ఏమిటి ఈ భాష? ఈ రాష్ట్రంలో ప్రొహిబిషన్ పెట్టలేమని, స్మగ్లింగ్ అవుతుందని చెప్పి రీఇంట్రడ్యూస్ చేసిన మనిషివి నీవైతే, బెల్ట్ షాపులనే కొత్త పదాన్ని డిక్షనరీలో వచ్చే విధంగా మీరు చేస్తే మీరు మాపైన నింద వేస్తారా? Let there be a healthy debate. Let it be confined to the subject. We are ready to answer.

(శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

MR.SPEAKER: Let him complete. మీరు ఒక్క నిమిషం కూర్చోండి. I will give you an opportunity.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మరలా వెనక్కి వెళ్లారు. బెల్ట్ షాపులు పెట్టి విచ్చలవిడిగా అమ్మిస్తున్నారు. రూ.60000 కోట్లు, రూ.70000 కోట్లు మీరు సంపాదించుకొని ఈ విధంగా చేస్తారా? నిన్న మీరు చెప్పిన లెక్కల ప్రకారం రూ.23000 కోట్లు సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెడుతున్నామని చెప్పారు. ఉచిత కరెంటుకు, ఉపకార వేతనాలకు, ఫీయింబర్స్‌మెంటుకు, సంక్షేమ హాస్టళ్లకు, విద్యకు అన్నింటికి కలిపి రూ.23000 కోట్లు ఖర్చు పెడుతున్నామని చెప్పారు. ఎక్సైజ్ డ్యూటీ ద్వారా ప్రభుత్వానికి రూ.19000 కోట్లు వస్తుంది. రూ.15,000 కోట్లు ముడుపుల రూపంలో దానికి సమానంగా తీసుకుంటున్నారు. మీరు సంక్షేమం చేయడం లేదు. పేదవారిని పూర్తిగా చితక్కొడుతున్నారు. పేదవారి జీవితాలతో ఆడుకుంటున్నారు, దోచుకుంటున్నారు, వారి ఆరోగ్యంతో వారి జీవితాలతో ఆడుకొనే పరిస్థితి వచ్చింది. నేను డాక్యుమెంటరీ ఎవిడెన్స్ కూడా పెడతాను.

MR.SPEAKER: I will give you mike. ముఖ్యమంత్రి గారు అడుగుతున్నారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఏమి రిపోర్టు ఉందని అడిగారు. ఇక్కడ రిపోర్టు ఉంది. అధ్యక్షా, ఆయన ముఖ్యమంత్రిగా ఉండి నన్ను 'నువ్వు' అంటున్నాడు. దానికి నాకేమీ సమస్య లేదు. మా శాసనసభ్యులు ఏమి మాట్లాడారో మీరు చెప్పండి. ముఖ్యమంత్రి హుందాగా ఉంటే సభకు హుందాతనం వస్తుంది. మీరు మాట్లాడిన దానికి మేం కూడా మాట్లాడవచ్చు. మీకంటె నాకు ఎక్కువ అనుభవముంది. ఆ కుర్చీలో మీ కంటె నేను ఎక్కువ సంవత్సరాలు కూర్చున్నాను, మీ నుంచి నేర్చుకోవాల్సిన అవసరం నాకు లేదు. ఎపుడైతే వ్యక్తులు ఫ్రస్టేషన్‌లో ఉంటారో అప్పుడు మాటలు కూడా తూలుతుంటారు. Control your tongue. కంట్రోల్ ఉంటే అది మీకు మంచిది, ఆరోగ్యంగా ఉంటుంది. లేకుంటే మీరు ఇబ్బందులలో పడతారు.

MR.SPEAKER: Yesterday he has already withdrawn. He has already corrected.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇపుడు వారు మాట్లాడారు. ఏకవచనం ఏమిటండీ? ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారా?

శ్రీ ఎస్.కిరణ్ కుమార్ రెడ్డిః ఆయన భాష ఆయన కంట్రోల్ చేసుకోవాలి. నేనెప్పుడూ అలా అనను, అనలేదు, అనను కూడా.

(అంతరాయం)

మీరు మాట్లాడే దానిలో సబ్జెక్ట్ లేదు. కావున సబ్జెక్ట్ డీవియేట్ చేస్తున్నారు. ఇన్ని రోజులు అసెంబ్లీ సమయాన్ని వృథా చేశారు. వారి దగ్గర ఏమైనా సమాచారం ఉంటే మాట్లాడమనండి. ఆయన దగ్గర నుంచి నేను నేర్చుకోవాల్సిన అవసరం లేదు. I don't have to learn from him. 'మీరు' అనే సంభోదిస్తాను,'నీవు' అనను. మీరలా అనడం కరెక్ట్ కాదు. మీరు గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులని సంభోదించడం జరిగింది. మీరిపుడు ఏమి మాట్లాడుతున్నారో చూసుకోండి. నిన్నటి నుంచి మీరేమి మాట్లాడుతున్నారో, మీ ఎక్స్‌ప్రెషన్స్ ఏవిధంగా ఉన్నాయో, స్పీకర్ గారి గురించి మీరేమి మాట్లాడుతున్నారో రీప్లే చేసుకొని చూసి మాట్లాడండి. ఎవరి టంగ్‌ను ఏ విధంగా కంట్రోల్ చేసుకోవాలో మీ దగ్గర నుంచి నేను నేర్చుకోవలసిన పని లేదు. బ్యాలెన్స్ ఎవరు కోల్పోతున్నారో, ఎవరు ఏమి మాట్లాడుతున్నారో ఒకసారి టీవీలో చూసుకొని మరలా మాట్లాడమనండి.

MR.SPEAKER: Leave it at that. We all felt that we should have a healthy debate. If you have any information, you can.

SRI NARA CHANDRABABU NAIDU: Yes Sir. Remand Case Diary, Part-I, Police Station, ACB, Warangal, Range Warangal, date and place of offence prior to 16-12-2011 at Khammam, CD for the date 3-2-2012. ఇందులో ఎగ్జాక్ట్‌గా డేటా ఉంది. ఏడవ పేజీ ఎక్కడుందో చెప్పమనండి, చూపించమనండి. మీరు రికార్డులను ట్యాంపర్ చేశారు, చేస్తున్నారు. రికార్డులలో ఉండడం లేదు. అందుకే మేం అన్ని రికార్డులను బయటపెట్టమని అడుగుతున్నాం.

(అంతరాయం)

రికార్డులు పంపించడి. ఏసీబీ దగ్గర, మీ దగ్గర ఉన్నాయి. ఆ రిపోర్టులో 20 మంది మంత్రులు, ఎంపీలున్నారు. 1500 మంది ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు, 2000 మంది పోలీసులున్నారు. వీరందరూ కలిసి

రూ.15000 కోట్లు పేదల రక్తాన్ని దోచుకున్నారు. ఇది వాస్తవం. మేం అందుకే పూర్తిగా రికార్డులను బయటపెట్టమని అడుగుతున్నాం. అన్ని రిపోర్టులు బయటపెట్టమని అడుగుతున్నాం. ఎసిబి రిపోర్టులన్నీ బయట పెట్టండి.

(అంతరాయం)

MR.SPEAKER: I will give you mike.

శ్రీ డి.శ్రీధర్ బాబుః అధ్యక్షా, నేను ప్రతిపక్ష నాయకులను మరొకసారి కోరుతున్నాను. ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న అంశంపై పూర్తి స్థాయిలో చర్చించలేం. రెండోది, ఆయన ఏడవ పేజీ గురించి మాట్లాడుతున్నారు. రిపోర్టు కేవలం నాలుగు పేజీలు మాత్రమే ఉంది. 5వ పేజీ, 6వ పేజీ ఎక్కడ ఉంది? పత్రికల్లో వచ్చిన కథనాల గురించి మాట్లాడుతున్నారు. సభను తప్పుదోవ పట్టించవద్దు. రిపోర్టు నాలుగు పేజీలే ఉంది. అటువంటి మాటలు మాట్లాడవద్దని కోరుతున్నాను. సత్యదూరమైన మాటలు మాట్లాడవద్దని కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః 12 పేజీలు ఉన్నాయి.

MR.SPEAKER: I will give you an opportunity.

మ.1.40

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః అధ్యక్షా 1994 లో రెండు రూపాయలకి కిలో బియ్యం పథకం ఇస్తామని, సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని చెప్పారు. అప్పుడు నేను ఈ సభలో ఉన్నాను. మీరు ఏ రకంగా ఇస్తారని అడిగాను. చిత్తుశుద్ధి ఉంటే ఏదైతే ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని పూర్తిగా గండి కొట్టి పందికొక్కుల్లాగా మంత్రులు మేస్తున్నారో, ఎక్కడైతే ప్రభుత్వానికి ఆదాయం రావడం లేదో వాటన్నింటికీ ప్లగ్గులు బిగించి నేను ట్యాక్స్ వసూలు చేసి రెండు రూపాయలకి కిలో బియ్యం పథకం, సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని ఈ పెద్ద మనిషి ఆరోజు సభలో చెప్పారు. కానీ డిసెంబరులో గవర్నమెంటు వచ్చింది. జనవరి లోనే రూ.500 కోట్లు పన్నులు వేశారు. ఈ పెద్ద మనిషి ఆయన మామ గారికి వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయిన తరువాత రూ.15000 కోట్లు ప్రజల మీద పన్నులు వేసి తరువాత రెండు రూపాయల కిలో బియ్యాన్ని ఐదున్నర రూపాయలకు పెంచారు. సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని......

(టిడిపి సభ్యులచే సభకు అంతరాయం)

MR.SPEAKER: Why all of you are shouting there? I don't understand why you are shouting. I want all the Hon'ble Members to come to the rescue of the Chair to run the Business of the House.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, నేను ప్రతిపక్ష సభ్యులకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. నేనేమి మాట్లాడుతున్నానో, వాళ్లు (అధికార పక్ష సభ్యులు) ఏమి మాట్లాడుతున్నారో రాష్ట్ర ప్రజానీకం వాచ్ చేస్తున్నారు. నేను చాలా స్పష్టంగా మళ్లీ ఒకసారి మీకు వినిపిస్తాను. Remand Case Diary Part-I, Police Station ACB, Warangal, FIR No.08/ACB/WKH/2012 Range Warangal, Date and Place of occurrence, Prior to 16.12.2001 at Khammam, CD. 03.02.2012. చాలా స్పష్టంగా పన్నెండు పేజీల రిపోర్టు ఉంటే నా దగ్గర నాలుగు పేజీలే ఉన్నాయని ఆయన వేరే రిపోర్టు చెప్పారు. ఆ రిపోర్టు ఏమిటో నాకు తెలియదు. నా దగ్గరున్న రిపోర్టు ఇది. మీరు రెండు నిమిషాలు సభను వాయిదా వేయండి. మా రిపోర్టు, వాళ్ల రిపోర్టులను పక్కపక్కన పెట్టి వాస్తవాలన్నీ ఎనలైజ్ చేద్దాం. నా ఎలిగేషన్ ఏమిటంటే మీరు రికార్డులు tamper చేసారని నేను చెప్పడం కాదు, మీ మంత్రి గారు కూడా చెప్పారు. మీరు రికార్డులన్నీ తారుమారు చేస్తున్నారని ప్రజలందరికీ అనుమానం ఉంది. అందుకనే నేను చాలా స్పష్టంగా మీరు మాటి మాటికీ మాట మారుస్తున్నారని చెబుతున్నాను. మొన్న పోలవరం ఇదే మాదిరిగా చేసి టెండర్లు కాన్సిల్ చేసే పరిస్థితికి వచ్చారు. అందుకనే ఏసీబీ రిపోర్టులన్నీ మీ పేషీలో పెట్టమనండి.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి ః స్పీకర్ సార్, ఏసీబీ సంస్థల్లో పనిచేసే వాళ్లు.......

(టిడిపి సభ్యులచే అభ్యంతరం)

సార్, ఆయనకు హెల్ప్ చేయడానికే చెబుతున్నాను. అపోజిషన్ లీడర్‌కు హెల్పు చేయడానికే చెబుతున్నాను. ఏసీబీలో పనిచేసే ఇద్దరు, ముగ్గురు సీనియర్ అధికారులు చాలా ఇంటిగ్రిటీ ఉన్నవాళ్లు. ఒకవేళ రికార్డులేమన్నా tamper చేసి ఉంటే I will suspend them from duty. I will promise this House that any tampering done in ACB, they will be suspended. ఇంటిగ్రిటీ తో పనిచేసే అధికారుల మీద ఇటువంటి అభాండాలు వేయడం శోచనీయం. It is not I who submit this to the Court. It is the ACB who submits to the Court. మీ దగ్గర వాస్తవం ఏమన్నా ఉంటే మాట్లాడండి. ప్రూఫ్ పెట్టండి. అన్నింటికీ సమాధానం చెబుతాను. No Report will be tampered with in ACB. It will submit the correct Report by the people with integrity. Don't

question their integrity. వారు tamper చేసి ఒక పేజీ ఇవ్వలేదని అంటే You are questioning their integrity. That is not correct.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, నేను ఇంటిగ్రిటీ ఆఫీసర్ల గురించి......

(శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరారు)

ఆయనేమి మాట్లాడతారు అధ్యక్షా? ఆయన కేవలం మా మీద ఆరోపణలు మాత్రమే చేస్తారు. వాటిని నేను పట్టించుకోవడం లేదు. ఆయన ఏమన్నా మాట్లాడుకోమనండి నాకనవసరం. వ్యక్తిగతంగా వంద సార్లు ఆరోపణలు చేసారు, ఇప్పుడు 101 వ సారి చేస్తున్నారు అంతే గదా. నేను మాట్లాడినప్పుడల్లా నా మీద బురద చల్లడానికి ఆయన తిరిగి మాట్లాడుతున్నారు. మాట్లాడుకోనీయండి. I am not replying that. మీకు చేతనైంది చేసుకోండి. (శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ నుద్దేశించి).

అధ్యక్షా, నేను ఒక్కటే అడుగుతున్నాను. ఏసీబీ రిపోర్టులో కొన్ని పేజీలు లేవు. పేపర్‌లో రకరకాలుగా వస్తున్నాయి. మీరు అధికారుల గురించి చెబుతున్నారు. నాకు అధికారుల పైన విశ్వాసం ఉంది. మీకు వారి ఇంటిగ్రిటీ కాదు, మీ సహచర మంత్రుల ఇంటిగ్రిటీ లేదు. తీసుకోవలసిన యాక్షన్ మీ మంత్రుల పైన తీసుకోవాలి తప్ప అధికారుల పైన కాదు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోండి. మీకు చిత్తశుద్ధి ఉంటే, మీకు ధైర్యం ఉంటే మీ మంత్రిని ఆరోజే డిస్మిస్ చేసి ఉండాల్సింది. అప్పుడు మేము అప్రిషియేట్ చేసే వాళ్లం. అధికారుల్ని సస్పెండ్ చేస్తారు. డబ్బులిచ్చిన వాళ్లను అరెస్ట్ చేస్తారు. అధికారులనీ అరెస్ట్ చేస్తారు కానీ మీ అవినీతి మంత్రులను మాత్రం ఇక్కడ వచ్చి సమాధానం చెప్పమంటారు. ఎక్కడుంది న్యాయం? అధికారులకి ఒక న్యాయం, ఈ మంత్రులకి ఒక న్యాయం కాదు. అవినీతి చేయడం వలన కొంత మంది చంచల్‌గూడ జైలులో ఉన్నారు. ఈరోజు అవినీతి చేసిన వాళ్లు రాజులు మాదిరిగా ఇక్కడ కూర్చుంటే అధికారులు ఇబ్బందుల పాలవుతున్నారు. ఆ విషయం గుర్తు పెట్టుకోండి. అధికారులకి ఒక న్యాయం, మీకు ఒక న్యాయం కరెక్ట్ కాదు. ముఖ్యమంత్రి గార్ని ముందుకు రమ్మనమనండి. ఏసీబీ రిపోర్టులను పెట్టమనండి. అందరూ ప్రతిపక్ష నాయకులు ఉన్నారు. మీ ఛాంబర్‌కి పిలవండి. మేము కూర్చుంటాం. రిపోర్టు మా దగ్గరుంది కావాలంటే మేము షేర్ చేస్తాం. అల్టిమేట్‌గా ఈ చర్చ అర్థవంతంగా ఉండాలి. దోషులు తప్పించుకోవడానికి వీలు లేదు. ఆ విధంగా మన చర్చ చేయాలి. మద్యం నియంత్రణ విషయంలో కూడా ముందుకు రండి. మీరు చేసారు కాబట్టి మేము కూడా చేస్తామని 9 వ సంవత్సరం కూడా తప్పులు చెప్పి తప్పించుకోలేరు. ఆ విషయం గుర్తు పెట్టుకోండి.

(శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరారు)

ఆయనేదో భుజాలు తడుముకుంటున్నాడు. అసలు ఈ వ్యక్తికి మాట్లాడే అర్హత కూడా లేదు. కొడుకు చేసిన దాన్ని సమర్థించుకునే నీచానికి పోయిన మంత్రికి మాట్లాడటానికి అర్హత లేదు.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : సార్, గౌరవ ప్రతిపక్ష నాయకులు confessional statement కి రిమాండ్ రిపోర్టుకి తేడా తెలియకుండా ఇంత కాలం నేను ముఖ్యమంత్రిగా చేసానని చెప్పుకోవడం ఖర్మ. ఆయన దగ్గరున్న రిపోర్టు confessional statement. అది 12 పేజీలుంది. రిమాండ్ రిపోర్టులో తీసేసారు అని ఆయన చెబుతున్నారు. నేను అనేది అదే. గాలి పోగు చేసి గోల చేస్తున్నారు. గౌరవ ప్రతిపక్ష నాయకులు గార్ని గౌరవంగా మాట్లాడమనండి. గౌరవాన్ని తప్పి 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన నాయకుడు ఈ సభలో నీచాతి నీచంగా దిగజారి కుటుంబంలోని పిల్లలను అడ్డం పెట్టుకుని మాట్లాడాలనుకుంటే, మీ చరిత్ర కర్షక పరిషత్ దగ్గర నుంచి ఎత్తుతాను. దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఈ సభలో మాట్లాడదామని ప్రయత్నం చేస్తే ఎవరూ ఒప్పుకోవడానికి సిద్ధంగా లేరు. నా ఇంటిగ్రిటీని మీరు క్వశ్చన్ చేస్తారా? అవినీతిలో పుట్టి, అవినీతిలో పెరిగి, అవినీతిలో బ్రతుకుతున్నది మీరు. మీరు మాట్లాడితే ఎట్లా? చంద్రబాబు నాయుడు గారు మద్యం గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉంది. Confessional report కి Remand report కి తేడా తెలియకుండా 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసానని చెప్పుకోవడం సిగ్గుచేటు.

(ఈ సందర్భంలో టిడిపి సభ్యులు " మంత్రివా, కంత్రీవా " అని నినాదాలు చేస్తూ పోడియం వద్దకు వెళ్లారు)

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ఏదో ఒక ఫాల్స్ రిపోర్టు చూపించి ఒక బేస్ లేకుండా ఒక డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌ని ప్రొడ్యూస్ చేస్తామని చెప్పి..... గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు మాట్లాడుతూ ఏసీబీ రిపోర్టు మా దగ్గరుంది అని చెప్పారు. ఏసీబీ రిపోర్టు చాలా కాన్ఫిడెన్షియల్ రిపోర్టు. ఆ రిపోర్టును ఈయన తీసుకున్నారంటే ముందు ఈయన మీద క్రిమినల్ కేసు పెట్టాలి.

మ.1.50

శ్రీ దానం నాగేందర్: ఒక కాన్ఫిడెన్షియల్ రిపోర్టు ఇతను తీసుకున్నాడంటే, first he should be punished. ఇతని మీద క్రిమినల్ కేసు పెట్టాలి. ఒక కాన్ఫిడెన్షియల్ రిపోర్టు ఆయన దగ్గరకు ఎలా వచ్చిందనేది చెప్పాలి. మద్యపాన నిషేధం మీద వారు మాట్లాడుతున్నారు. ముందు గౌరవ ప్రతిపక్ష నాయకుడు మద్యపాన నిషేధంపై మాట్లాడే ముందు ఈ హౌస్‌కు అన్‌కండీషనల్‌గా అపాలజీ చెప్పాలి.

1994 లో ఈ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి, ఆనాడు విజయభాస్కర్ రెడ్డి గారు సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని ప్రవేశపెడితే, ఈ రాష్ట్రంలో మేము మద్యపాన నిషేధాన్ని తీసుకొస్తాము, మహిళల రక్షణ కొరకు ఈ ప్రభుత్వం వుందని, ఈ ప్రభుత్వం తీసుకొస్తుందని చెప్పారు. కానీ ఆ రోజు మద్యపాన నిషేధాన్ని వీళ్లు అంచెలంచెలుగా ప్రవేశపెట్టి, పేద ప్రజల రక్తాన్ని త్రాగినటువంటి వీళ్లు ఈ రోజు నీతులు చెబుతున్నారంటే, దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా మాట్లాడుతున్నారు. గౌరవ ప్రతిపక్ష నాయకులు గారు ఈ రోజు ఇప్పుడే వారు చెప్పినట్లుగా గాలి మాటలు కాకుండా, ఏదో గొంతు వుందని మీరు ఈ రకంగా మాట్లాడినట్లయితే ప్రతి వాళ్ల నోట్లో నిప్పులు పెడతాము అధ్యక్షా. మీరు వాస్తవాలు చెప్పండి. గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా కేటగారికల్‌గా ఒక్కసారి కాదు time and again he is reiterating his words. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో, ట్రాన్స్‌పరెంట్‌గా ప్రభుత్వం ముందుకు పోతోందని చెప్పడం జరుగుతోంది. మీ దగ్గర ఒక్క డాక్యుమెంటరీ ప్రూఫ్ లేదు కాబట్టే, మీ దగ్గర సబ్జెక్టు లేదు కాబట్టే ఈ గొడవ చేస్తున్నారు. మీ దగ్గర సబ్జెక్టు వుండి వుంటే you would have come to the discussion. మీ దగ్గర సబ్జెక్టు వుండుంటే మీరు మాట్లాడేవారు. మీ దగ్గర సబ్జెక్టు లేదు కాబట్టే ఈ రకమైన వాదనకు మీరు దిగుతున్నారు. కాబట్టి, ఈ చర్చ పూర్తిగా కొనసాగినట్లయితే అల్టిమేట్‌గా ఈ రాష్ట్రంలో మీరు దోషులుగా నిలబడతారు. ఈ రాష్ట్ర ప్రజల ముందు మిమ్మల్ని దోషులుగా నిలబెట్టడానికి కావాల్సిన ఎవిడెన్స్ మా దగ్గర వుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(స్పీకర్ పోడియం వద్ద నుండి తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ, తమ స్థానాలకు వెళ్లారు)

MR. SPEAKER: Please call them back. Let him conclude - Kishan Reddy Garu. As long as you have sympathy to the Chair, I will appreciate. Let him complete.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, రిమాండ్ కేస్ డైరీ పార్ట్– 1 అని చెప్పి, అదేమాదిరిగా కన్‌ఫెషన్ కమ్ సీజర్ పంచనామా.. దాంట్లో రెండూ వుంటాయి. ఆ రిపోర్టులో నేను పేజీ నెం. 7 అడిగాను. అది ఎన్‌క్లోజర్. ఆ ఎన్‌క్లోజర్‌లో పేజీ నెం.7 లేదు. నేను ఒక్కటే మాట చెప్పాను. చాలా పేజీలు ఈ మాదిరిగా లేవని వస్తోంది. మీ మంత్రి చెప్పాడు, మీరు సమాధానం చెప్పలేదు. మేము అందుకనే అడిగాము. అందరి అభిప్రాయాలు తీసుకోండి. అందరి అభిప్రాయాలు తీసుకుని, ఏసీబీ రిపోర్టు హౌసులో పెట్టండి. అర్థవంతమైన చర్చ చేద్దాం. మొన్న మిమ్మల్ని అడిగాము. ఆ రోజు కూడా మేము ఏవైతే ఆరోపణలున్నాయో ఆ ఆరోపణలను ప్రూవ్ చేయడానికి మేము స్పష్టంగా, సిద్ధంగా వున్నాము. వీళ్లు తప్పించుకోలేరు. అందుకనే మీరు ఈ హౌస్‌లో అందరి అభిప్రాయాలు తీసుకోండి. నేను మిమ్మల్ని కోరేది ఏసీబీ రిపోర్టు కూడా ఈ హౌస్‌లో పెట్టించండి. వాళ్లు ఎన్నోసార్లు మాట్లాడుతూ ఇలాంటి చర్చ ఎక్కడా జరగలేదంటున్నారు. 2 జీ స్పెక్ట్రమ్, కామన్వెల్త్ గేమ్స్ అన్నీ చర్చ జరిగాయి. మీరు తప్పించుకోలేరు. ఇది

మామూలు స్కాం కాదు. రూ.15000 కోట్ల రూపాయల స్కాం ఇది . కాబట్టి చర్చ జరగాలి, దోషులను శిక్షించాలి. అందుకనే అందరి అభిప్రాయాలను తీసుకుని దాని ప్రకారమే ముందుకు వెళదాం.

మిస్టర్ స్పీకర్ః చర్చ జరగడానికి నేను అనుమతించాను. ప్రభుత్వం తరపు నుండి కూడా మాట్లాడటానికి సిద్ధంగా వున్నారు. మాట్లాడమని అవకాశమిస్తే మాట్లాడరు. How do we go ahead? Whatever allegations or Counter allegations you make them in your Presentation – Muddukrishnam Naidu garu.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు ః అధ్యక్షా, మా పార్టీ తరపున మా నాయకుడు క్లారిటీగా చెప్పారు. ఇప్పుడు ఆ ఏసీబీ రిపోర్టు మీద గాని, ఆ కన్ఫెషన్ రిపోర్టు మీద గాని 7 వ పేజీ మిస్సయ్యింది. ఏసీబీ.. 4 పేజీలే రిపోర్టు వుందని శ్రీధర్‌బాబు గారు చెప్పారు. ఏసీబీ యొక్క రిమాండ్ కేస్ డైరీ రిపోర్టుని పెట్టమని చెప్పండి. అన్నింటినీ కూడా పెట్టమని చెప్పండి. ఏసీబీ రిపోర్టును కూడా పెట్టమని చెప్పండి. 1200 పేజీల రిపోర్టు అది. మీ సమక్షానికి అన్నీ తెమ్మని చెప్పండి. మేం చెప్పింది వాస్తవమో, కాదో ముందు తేలుతుంది. మా దగ్గరున్న ఆధారాలను బట్టి ముందు 7 వ పేజీ లేదని చెబుతున్నాం.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః అధ్యక్షా, పెద్దలు మాట్లాడేటప్పుడు రిమాండ్ కేస్ డైరీ గురించి మాట్లాడారు. 4 పేజీలున్న రిపోర్టులో 7 వ పేజీ గురించి మాట్లాడారు. సార్, రిమాండ్ కేస్ డైరీ వేరే.. కన్ఫెషన్ స్టేట్‌మెంట్ అనేది - it forms part of the investigation process. కాబట్టి, ఆ 7 వ పేజీ అనేది 12 పేజీలకు సంబంధించిన కన్ఫెషన్ అధ్యక్షా. చాలామంది ఇక్కడ అడ్వకేట్లు వున్నారు. ఎవిడెన్స్ యాక్టు ప్రకారం ఒక అక్యూస్డ్ ఇచ్చిన కన్ఫెషన్ అడ్మిసిబుల్ అవుతుందా? పూర్తి స్థాయిలో నిర్ధారణ అయిన తరువాత వారు మాట్లాడితే దానికి ఒక న్యాయముంటుంది. ఇది వేరే. రిమాండ్ కేస్ డైరీ వేరే, కన్ఫెషన్ స్టేట్‌మెంట్ వేరే. క్రిమినల్ లాలో క్లారిటీ వుంది. అది కొద్దిగా గమనించమని కోరుతున్నాను. రిమాండ్ కేస్ డైరీ వేరే, అక్యూస్డ్‌కి సంబంధించిన అంశం వేరే. 7 వ పేజీ దాంట్లో మిస్ కాలేదు. 12 పేజీలున్నాయి. 7, 7 అని డబుల్ పేజీలు పెడతారేమో తెలియదు గాని, 7 వ పేజీ ఎక్కడా కూడా మిస్సయ్యింది లేదు. ఏ విధంగా వారికి ఆ డాక్యుమెంట్లు వచ్చాయో, లేక పత్రికల ద్వారా వాళ్లు చెప్పే కార్యక్రమం చెబుతున్నారో చెప్పమనండి అధ్యక్షా. నేను చెబుతున్నాను – Let's all the Opposition Members also speak.

ఏదన్నా రికార్డు వున్నా, ఏదన్నా మెటీరియల్ ఫ్యాక్ట్ వున్నా మాట్లాడమని చెప్పండి. గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడారు. చర్చకు మేం దూరంగా పోవడం లేదు. రికార్డ్సు పరంగా ఏ చర్చ సందర్భంలో అయినా పార్లమెంటులో గాని, ఇక్కడ గాని when the matter is sub judice, no record has to be placed before the House. We have to appreciate it. We have to respect it, because we are all Senior Leaders. You have to come to rescue. మీ ద్వారా కోరుతున్నాను సార్. వాళ్లతోబాటు, మిగతా ప్రతిపక్షాల సభ్యులు కూడా వున్నారు, వారికి సంబంధించిన అంశమున్నా

మాట్లాడదాం. మాకు ఈ ఎక్సైజ్ పరంగా గత అనేక సంవత్సరాలుగా ఈ రోజు నడుస్తున్న ఎక్సైజ్ యాక్టు ప్రకారం, ఎక్సైజ్ ఇయర్ వచ్చేవరకు ఏవిధమైన ప్రొవిజన్, ఏవిధంగా పెట్టాలని అనుకుంటున్నాం. ఈ రోజు మేం కూడా పూర్తి స్థాయిలో ఓపెన్ హార్టెడ్‌గా వున్నాము. తప్పు జరిగితే దాన్ని సవరణ చేసే మంచి కార్యక్రమం చేస్తున్నాం. వారిచ్చే మంచి సూచనలను, సలహాలను కూడా తీసుకుని ముందుకుపోయే ప్రయత్నం చేస్తున్నప్పుడు రాజకీయంగా దాన్ని ఒకరిపై రుద్దే ప్రయత్నం చేయొద్దని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః ముద్దు కృష్ణమ నాయుడు గారూ.. Yes, from the PRP who is speaking ...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి సభకు అంతరాయం)

శ్రీ కె.కన్నబాబుః అధ్యక్షా, ఈ రోజు అతి సున్నితమైన, అతి కీలకమైన ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన ఒక అంశం మీద చర్చ వచ్చింది. ఈ చర్చ సీరియస్‌గా జరుగుతోందనే ఒక అభిప్రాయాన్ని మనం ప్రజలకు కల్పించకపోతే రకరకాల అపోహలొస్తాయి. అధ్యక్షా.. అధికారంలో వున్నప్పుడు మద్యం ఆరోపణలు ఎదుర్కోని ప్రభుత్వమే లేదు. టిడిపి అయినా, కాంగ్రెస్ అయినా......

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు కొందరు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

మిస్టర్ స్పీకర్ః మీకు మైకిచ్చినా మీరు మాట్లాడరు. సభా సమయాన్ని ఉపయోగించుకోరు. మళ్లీ పోడియం దగ్గరకి మెంబర్స్‌ని పంపిస్తారు. ఇది ఏమాత్రం సబబో చెప్పండి. Almost, one and half hours time we have wasted. I have given an opportunity.

శ్రీ కె. కన్నబాబుః అధ్యక్షా.. అధికారంలో వున్నప్పుడు మద్యం ఆరోపణలు ఎదుర్కోని ప్రభుత్వం ఈ రాష్ట్రంలో లేదు.

మ.2.00

(అంతరాయం)

అధ్యక్షా, అధికారంలో ఉన్నప్పుడు మద్యం ఆరోపణలు ఎదుర్కోని ప్రభుత్వమే ఈ రాష్ట్రంలో లేదు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గానీ, అధికారంలో ఎవరున్నా.. ఏ ముఖ్యమంత్రి ఉన్నా.. ఏ మంత్రులున్నా.. దీని పైన ఆరోపణలు, విమర్శలు ఎదుర్కొనే పరిస్థితే ఉంది. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? ఎందుకు ఈ రోజు ప్రజల్లో ఈ అపోహలు వస్తున్నాయనే విషయంలో, సమస్య మూలాల్లోకి మనం వెళ్లవలసి ఉంది. సమస్య మూలల్లోకి వెళ్లకుండా, పరిష్కారానికి చొరవ తీసుకోకుండా, ప్రశ్నలకు జవాబులు వెతకకుండా, ఈ

విధంగా మాట్లాడుకుంటూ పోతే, ఎవరు అధికారంలో ఉన్నా, ఇప్పుడే కాదు భవిష్యత్తులో కూడా మద్యం పైన ఆరోపణలు ఎదుర్కోవాల్సి ఉంటుంది.

(ఈ దశలో 'ఏసీబీ నివేదిక బయట పెట్టాలి' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్ద నినాదాలను చేస్తూ అంతరాయం కలిగించ సాగారు)

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి (భూపాలపల్లె)ః అధ్యక్షా, మీరు ప్రతిపక్ష పార్టీలకు మైక్ ఇవ్వడం జరిగింది. మాట్లాడమంటే వాళ్ల దగ్గర సరుకు లేదు. వాళ్ల దగ్గర ఏమి సమాచారం లేదు. అయిదారు రోజుల నుండి ప్రతి రోజు ప్లకార్డులను పట్టుకొని రావడం, మద్యం మీద చర్చ జరగాలి.. మద్యం మీద మాట్లాడాలి.. ప్రభుత్వం స్పందించాలన్నారు. ఈ రోజు చర్చకు అనుమతిస్తే సరుకు లేనటువంటి వీళ్లు, స్పీకర్ పోడియం దగ్గరకు రావడమేమిటి? వీళ్లకు నిజంగా చిత్తశుద్ధుంటే, వాళ్ల దగ్గర సమాచారముంటే, ** • వాళ్లలో మాట్లాడగలిగే శక్తి ఉంటే మాట్లాడమనండి. ఈ రకంగా సభను అడ్డుకోవాలనే ప్రయత్నం, ఇలా చేయడం ఇది ఎంత వరకు సమంజసం. వాళ్ల దగ్గర ఏ మాత్రం సమాచారం లేదు. కేవలం ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలి. ప్రభుత్వంలో ఉన్న మంత్రుల మీద బురదజల్లాలనే ఏకైక లక్ష్యంతో ఉన్నారు. నిజంగా చర్చ జరిగితే వారి యొక్క పూర్వాపరాలు బయటకు వచ్చి మరొక్కసారి చంద్రబాబు నాయుడు యొక్క స్వరూపం బయట పడుతుందనే ఉద్దేశంతో, సభను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా చెబుతున్నాను. గౌరవ సభ్యులు కూర్చోవాలి. ఇంకా మాట్లాడవలసిన సభ్యులు చాలా మంది ఉన్నారు. వారు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి. అన్ని విషయాలు మాట్లాడిన తర్వాత.. ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా ఉందని గౌరవ ముఖ్యమంత్రి గారు పదే పదే చెబుతున్నారు. చెబుతున్నప్పటికీ, వారు ఆ రకంగా చర్చకు సహకరించకుండా ఈ విధంగా వ్యవహరించడం ఏ విధంగా సమంజసం. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజలందరు టీవీల దగ్గర నిలబడి చూస్తున్నారని వారు చెబుతున్నారు. ఆ టీవీల ముందు నిలబడి చూసే ప్రజలు వాస్తవాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, మీరు ప్రతిపక్ష నాయకుడికి మైకిస్తే, వారు మాట్లాడరు. ఈ రోజు సభను అడ్డుకోవాలనే ప్రయత్నం నినాదాలు చేయడం, స్పీకర్ పోడియం దగ్గరకు రమ్మని పిలవడం ఇది ఎంత వరకు సమంజసం. ఈ రోజు విలువైన సభాసమయాన్ని ఈ రకంగా దుర్వినియోగం చేయడం ఇది సభా హక్కుల ఉల్లంఘన క్రిందకు వస్తుందని చెబుతున్నాను. ఇప్పటికైనా దయచేసి గౌరవ ప్రతిపక్ష పార్టీ సభ్యులు వారి స్థానాలల్లోకి వెళ్లి కూర్చుంటే, ప్రభుత్వం ఏ చర్చకైనా సిద్ధంగా ఉందని, మరొక్కసారి ప్రభుత్వం తరపున తెలియజేస్తున్నాను.

(ఈ దశలో 'ఏసీబీ నివేదికను వెంటనే బయట పెట్టాలి' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేస్తూ పోడియం వద్ద నుండి తమ తమ స్థానాలకు వెళ్లారు.)

---

• Expunged as ordeed by the Chair

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, ఇప్పుడు ఏదైనా ఒక రిమాండ్ కేసు డైరీ గానీ, రిపోర్టు పెట్టేటప్పుడు గానీ, ఈ **confession cum seizure panchanama** పెడుతుంటారు. దాంట్లో ఎటువంటి అనుమానం లేదు. అదే మూలం. మేము కూడా ఇది ఎక్కడ సంపాదించామంటే, ఏసీబీ కోర్టులోనే తీసుకున్నాం. అది పబ్లిక్ డాక్యుమెంటు అయిపోయిది. ఏసీబీ కోర్టులో తీసుకున్నప్పుడు అందులో ఏడవ పేజీ మాకు సప్లై చేయలేదు. ఏసీబీ రిపోర్టులు మా దగ్గర ఉన్నాయంటే, వాళ్లు అంటున్నారూ.. అదేదో.. రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఉంది సార్.. రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్‌లో ఏమైనా తెచ్చుకోవచ్చు. ఆ మంత్రి గారికి ఆ విషయం కూడా తెలియదు. రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్‌లో మేము కూడా తెచ్చుకోవచ్చు. ఏసీబీ నాలుగు పేజీల రిపోర్టు మాకు కూడా వచ్చింది. ఈ యొక్క రిమాండ్ కేసు డైరీలన్నీ కూడా, ఈ యొక్క కన్‌ఫెషన్ స్టేట్‌మెంటుతో సహా మేము ఏసీబీ కోర్టులో రైట్ రాయల్‌గా తీసుకున్నదే గానీ, ఇదేమి దొంగిలించింది కాదు. ఇందులో ఏడవ పేజీ లేదు. మాకు ఇచ్చిన దాంట్లో ఏడవ పేజీ లేదు. మీకు కావాలంటే పంపిస్తాను చూడండి. దాని మీదే వివాదం జరిగింది. ఇప్పుడు మా దగ్గర ఉందని చెబుతున్నారు. వాళ్లేమైనా మరలా మార్చి రాసిపెట్టుకున్నారేమో మాకు తెలియదు. ఎందుకో ఏడవ పేజీని ఇవ్వలేదు.

MR.SPEAKER: Whatever information you have, whatever allegations you have made, it is placed on the Table of the Government.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : ఈ రోజు ఈ రాష్ట్రం మొత్తం మీద చర్చ దేని మీద జరుగుతుంది సార్? ఒక ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉన్న వ్యక్తి, ఆయన పేరును ఈ రిమాండ్ కేసు డైరీలో పెట్టిన తర్వాత, ఆ యొక్క రిమాండ్ కేసు డైరీలో వాళ్లేమి చెప్పారో చూడండి.

Sri Mopidevi Venkata Ramana, Minister for Excise and Prohibition collected Rs. 10 lakhs through myself and Babji , owner of Chandra Wines Khammam and Raju Babu alias Raja who is a class mate of Minister, at the Ministers Quarters , Rd. No. 12, Banjara Hills, Hyderabad.

ఆ యొక్క కేసు డైరీలోనే పేరు ఉంది. మీకు కావాలంటే ఈ రిమాండ్ కేసు డైరీని పంపిస్తాను, మీరు కూడా చూసుకోండి. అదే విధంగా ఈ మోపిదేవి వెంకటరమణ గారు ఎక్సైజ్ శాఖ మంత్రి అయ్యారు. ఎక్సైజ్ శాఖ మంత్రి అయిన తర్వాత ఈయన కొడుకు రాజీవ్ అని క్రెడెన్స్ వెంచర్ క్యాపిటల్ అనే ఒక సంస్థను, వెంకటేశ్వరమ్మ వాళ్ల బంధువు, ఈ రాజీవ్ అనే అతను 16.06.2011న రిజిష్టర్ చేసుకున్నారు. దాని తర్వాత 11.07.2011న ఇన్‌బేవ్ అనే కంపెనీతో బ్లాక్ ఈగిల్ బీరుని మార్కెటింగ్ కోసం వాళ్లతో కూడా ఒక అగ్రిమెంటు చేసుకున్నారు. వీళ్లకు ఇన్‌బేవ్ కంపెనీ వాళ్లు ఆర్డర్ కాపీని కూడా ఇచ్చారు. ఆ ఆర్డర్ కాపీని కూడా నేను ముఖ్యమంత్రి గారికి పంపిస్తాను. దాని తర్వాత ఇవన్నీ పేపర్లో వచ్చాయి. పేపర్లో వచ్చిన తర్వాత ఏమన్నారు. నా కొడుకు చదువుకుంటున్నాడూ.. నాకేమి సంబంధం

లేదన్నాడు మొదటి రోజు. రెండవ రోజు ఏమన్నాడూ.. ఆ క్రెడెన్స్ వెంచర్ క్యాపిటల్‌ని మా వాడు రిజిష్టర్ చేసుకున్న మాట వాస్తవమే, కానీ మేము ఆ బీరు వ్యాపారంలో లేము. ఈ వ్యాపారం ఎక్సైజ్ శాఖా మంత్రిగా ఉండి చేయడం తప్పని దానిని మానుకున్నానని చెప్పి అన్నాడు. దాని తర్వాత ఏమైయ్యింది. 12.01.2012 నాడు ఆర్తోస్ బేవరేజెస్ అనే వాళ్లతో కూడా ట్రైపార్జెయిట్ అగ్రిమెంటు చేసుకున్నారు. ఎవరూ.. క్రెడెన్స్ వెంచర్ క్యాపిటల్ వాళ్లుగానీ.. ఇన్‌బేవ్ వాళ్లు గానీ.. ఆర్తోస్ బేవరేజస్ వాళ్లు. వీళ్లకి ఆ ఇన్‌బేవ్ బ్లాక్ ఈగిల్ బీరుని ఆర్తోస్ వాళ్లు మాన్యుఫాక్చర్ చేసి వీళ్లకు సప్లై చేయడం, దానిని వాళ్లు మార్కెటింగ్ చేయడంగా అగ్రిమెంటు చేసుకున్నారు. అది కూడా మీకు కాపీని పంపిస్తాను. ఈ మూడు డాక్యుమెంట్లు ఉన్నాయి. Tripartite agreement entered on 12.01.2012. అదే విధంగా ఈ క్రెడెన్స్ వెంచర్ క్యాపిటల్‌ని 16.06.2011న రిజిష్టర్ చేసుకోవడం, తర్వాత 11.07.2011 నాడు ఆ యొక్క ఇన్‌బేవ్ కంపెనీ వాళ్లు వీళ్లకు ఏజన్సీని ఇవ్వడం, ఇవన్నీ కూడా జరిగాయి. ఇప్పుడు బీరు వ్యాపారం ఈ రాష్ట్రంలో తమిళనాడులో కూడా వాళ్లు చేస్తున్నట్లు మా దగ్గర ఆధారాలు ఉన్నాయి. ఆయన చేసిన మిస్టేకు ఇదొకటి. మరొకటి ఏమంటే, మీకందరికీ తెలుసు. సెకండ్సు రాకుండా ఉండేదాని కోసం, హోలోగ్రాం లేబుల్స్ అంతా కూడా క్రొత్తగా మన రాష్ట్రంలో ఇంట్రడ్యూస్ చేస్తున్నారు. 2005 నుంచే ఇండర్‌డ్యూస్ చేయమని కాగ్ వాళ్లు చెప్పారు. అప్పటి నుంచి పట్టించుకోలేదు. ఇప్పుడిప్పుడు మేము చేస్తామని టెండర్లు పిలిచారు. దాంట్లో హోలిస్టింగ్ ఇండియా లిమిటెడ్ అనే వాళ్లు కూడా అప్లై చేసారు. ఆ హోలిస్టింగ్ ఇండియా అనే వాళ్లుతో కూడా ఓఐటిసి అనే వాళ్ల కొలబరేషన్‌తో అప్లై చేశారు. ఈ ఓఐటిసి ఎండి, ఎవరంటే నిరంజన్ అగర్వాల్. ఆయన దుర్గా వైన్స్ అండ్ బేవరేజెస్‌కి ఓనర్, అంతేకాకుండా స్టేట్ వైన్స్ అండ్ బేవరేజెస్ అసోసియేషన్ ప్రెసిడెంటు. ఆయన అప్లై చేసాడు. ఎక్సైజ్ వాళ్లు ఏమని చెప్పారంటే, ఎవరైతే ఈ వ్యాపారాల్లో ఉంటారో వాళ్లు క్వాలిఫై కాదని డిస్‌క్వాలిఫై చేసారు. డిస్‌క్వాలిఫై చేస్తే, మంత్రి గారే స్వయంగా కమీషనర్‌కి నోట్ రాస్తాడు. చూడండి ఆ నోట్ ఏమని రాస్తాడో.. The Holistic India Ltd. who is a bider for the Hologram Project of the Prohibition and Excise Department submitted a representation . They have submitted that they were asked to attend the Excise Meeting on 21-12-2001 by the Department. In that Meeting, they were informed that the bid for the Hologram Project may be rejected on the ground that

1. Sri Niranjan Agarwal who was holding a license for the manufacturing of IMFL was on the Board of Directors of OYCC a Consortium Member and therefore there was a conflict of interest. M/s Holistic India has submitted a copy of legal opinion from Mr. B.P.Jeevan Reddy, former Supreme Court Judge, and Chairman, Law Commission of India. They also submitted another technical opinion from T.Subba Rao , Company Secretary. From this, it can be seen that with the exit of Niranjan Agarwal from OYCC, there is no forfiture of interest. Therefore, the Commissioner of Prohibition and Excise is directed to examine the request of Ms Holistic India . It is also pointed out that in the interest of more competition, no one should be disqualified on the technical grounds. The cause of public interest will be better served by the competition alone.

దీంట్లో ఒక డివో లెటర్ రాశారు. ఒఐటిసిలో నిరంజన్ అగర్వాల్ తప్పుకున్న తర్వాత రవీందర్ అగర్వాల్ అని వారి కొడుకునే మేనేజింగ్ డెరెక్టర్‌ను చేశారు. ఆయనకు ఈ బ్రూవరీస్ ఉంటే ఆయన కొడుక్కి దానిని ట్రాన్స్‌ఫర్ చేసుకొని తనకు ఎటువంటి సంబంధం లేదన్నట్లుగా లీగల్ ఒపీనియన్ తెప్పించుకొని ఈ మంత్రి గార్కి ఇస్తే అసలు ఈ మంత్రి గార్కి ఏం సంబంధమండీ? వారు ఎట్లా ఇన్‌వాల్వ్ అవుతారండీ. ఈ మంత్రులు టెండర్లలో కూడా ఇన్‌వాల్వ్ అవుతారా? పోలవరం టెండర్లలో ఏ విధంగా ముఖ్యమంత్రి గారి పేషీ ఇన్‌వాల్వ్ అయిందో అదే విధంగా ఈ మంత్రి గారు ఇన్‌వాల్వ్ అవుతారా? ఈ ప్రభుత్వానికేమైనా చిత్తశుద్ధి ఉందా? దొంగలకు మీరు సపోర్ట్ చేస్తారా? మంత్రి గారు తప్పు చేశారనే దాంట్లో ఎటువంటి అనుమానం లేదు. నిజాంపట్నంలో మంత్రిగారు మూడు షాపులు తీసుకున్నారు. ఆ మూడు షాపులు కూడా ఆఫ్‌సెట్ రేటుకే తీసుకున్నారు.

MR.SPEAKER: Any allegations that you are making please send copy.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః అంతే కాకుండా మినిస్టర్‌గా నోట్ కూడా రాశారు. "Please find enclosed herewith a representation received from M/s Browd (India) Limited requesting for sanction of additional hours, 12 hours per day beyond normal working hours as their brands are much demand to meet the summer season. అని కమీషనర్‌కు మరియు సెక్రటరీకి రాశారు. వాళ్ల దగ్గర ముడుపులు తీసుకొని ఈ విధంగా డైరెక్షన్‌లివ్వడం ఒక మంత్రికి తగిందేనా? మంత్రి గారు ఈ విధంగా ఇన్‌వాల్వ్ కావడం ధర్మమేనా?

SRI VATTI VASANTHA KUMAR(WITHOUT MIKE): Sir point of order. Beginning of the discussion you have given a direction that we would not go into the aspect which is sub-judice and the whole ambit of the discussion is now only going around the matter which is sub-judice. Is it appropriate to permit such kind of discussion.?

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః అధ్యక్షా, నిజాంపట్నంలో షాప్-1 వీళ్లు తీసుకున్నది రూ.23,15,715/- ఆఫ్‌సెట్ రేటు. వీరు తీసుకున్నది మాత్రం రూ.23,16,000/- అంటే ప్లస్ 246 రూపాయలు. అదే విధంగా , నిజాంపట్నంలో షాప్ నెం.2 రూ.23,67,389/- వీళ్లు తీసుకున్నది ఎంతంటే రూ.23,68,000/- ప్లస్ 611 రూపాయలు. అదే విధంగా , నిజాంపట్నంలో షాప్ నెం.3 రూ.22,54,639/-, 25లక్షల 250రూపాయలు. పెరిగింది 24లక్షల 561రూపాయలు. ఈ విధంగా రాష్ట్రమంతటా మూడు రెట్లు, నాలుగు రెట్లు, అయిదు రెట్లు వేలం పాటలో ఎక్కువ పోతే నిజాంపట్నంలో మాత్రం మంత్రి కాబట్టి అక్కడ ఆఫ్‌సెట్‌కే తీసుకోవడం జరిగింది. ఈ విధంగా మంత్రి గారు వారి మంత్రి

పదవిని దుర్వినియోగం చేసి హోలిస్టిక్ ఇండియా వాళ్లకు హోలోగ్రాం ఇవ్వాలని అంటారు. సెకండ్స్ అరికట్టాలని, టాక్స్ రెవెన్యూను కొల్లగొడుతున్నారు, దోచుకుంటున్నారు గనుక దానిని అరికట్టాలని హోలోగ్రాం పెడితే ఎవరికైతే బెవరేజెస్ ఉన్నాయో వారికే క్లారిఫై చేయమని లెటర్ రాస్తారు. ఇరవై నాలుగు గంటలూ బ్రాండీ, విస్కీ తయారు చేయమని చెబుతుంటాడు.

అదే విధంగా ఒక మంత్రికే పది లక్షల రూపాయలిచ్చామని చెప్పి రిపోర్ట్ పెట్టిన తర్వాత ఈ ప్రభుత్వం ఎందుకు ఆయనను డిస్మిస్ చేయడం లేదు? ఎందుకు ఆయన రాజీనామా చేయడం లేదు? ఆయన బి.సి కేటగిరీకి చెందిన మంత్రి గనుక ఆయనను ఇరికించారని, ఇతర సామాజిక వర్గానికి చెందిన వారినేమో తప్పించారని ఇంకొక మంత్రి గారంటారు. ఇదంతా ప్రజలు చూస్తున్నారు. ఈయనకు ఏ మాత్రం రైట్ లేదు. సంబంధిత మంత్రి తన మంత్రి పదవికి రాజీనామా చేసుండాల్సింది, లేదంటే ముఖ్యమంత్రి గారే ఆయనను డిస్మిస్ చేసుండాల్సింది.

పి.సి.సి ప్రెసిడెంట్ అయిన శ్రీ బొత్స సత్యనారాయణ గారు చెప్పిన మాటలన్నీ ప్రత్యేకంగా నేను చెప్పాల్సిన అవసరం లేదు. మీకందరికీ తెలుసు. వారు చెప్పిన మాటలేమిటంటే చట్టపరంగా జరిగే వ్యాపారం కాబట్టి పరోక్షంగా తనకు రెండు జిల్లాలలో మద్యం వ్యాపారాలున్నాయి, అవి కూడా తమ కుటుంబ సభ్యుల పేరిట ఉన్నాయని అన్నారు. విజయనగరం టౌన్‌కు సంబంధించి మద్యం వ్యాపారానికి సంబంధించి పది నుంచి పదిహేను శాతం మాత్రమే తమ కుటుంబ సభ్యులకు వాటా ఉన్నదని, అది వ్యాపారమని, అంతకు మించి ఏమున్నా టి.డి.పి నేతలే నడిపించుకోవచ్చని స్పష్టం చేశారు. " రాష్ట్రంలో మొత్తం ఏడు వేల మద్యం షాపులుంటే 31 షాపులు మాత్రమే నా కుటుంబ సభ్యులకున్నాయని 31 షాపులలో 27% వాటా మాత్రమే ఉన్నదని చెప్పారు. చట్టంలో ఏదైతే రూపొందించారో అది తప్ప మరొక వ్యాపారం చేయడం లేదు. మద్యం వ్యాపారం వేరు, ప్రోత్సాహం వేరు. ముందు వ్యాపారం గురించి మాట్లాడదాం. అయిదు జిల్లాలలో లేవు గానీ రెండు జిల్లాలలో ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా మా తమ్ముళ్లు చేస్తున్నారు. తమ్ముళ్లు చేసినా నేను ఎందుకు అంగీకరించానంటే మాది జాయింట్ ఫ్యామిలీ. అందుకని ఒక దగ్గర తమ్ముళ్లు చేసింది కాదని మరొక దగ్గర అవునని అంటే లాభం లేదు. కాబట్టి జాయింట్ ఫ్యామిలీలో ఎవరు ఏం చేసినా పూర్తి బాధ్యత వహించాల్సిందే. అయిదు జిల్లాలలో లేవు గానీ రెండు జిల్లాలలో 5% చొప్పున ఉన్న మాట వాస్తవం. ఇది చట్టబద్ధంగా జరుగుతున్న కార్యక్రమం. ప్రభుత్వపరంగా అంచెల వారీగా మద్య నిషేధం తేవాలి, దీనిని ఆపాలని ప్రయత్నిస్తున్నామని" ABN యంగిస్థాన్‌లో తేది. 20.11.2011 రోజున చెప్పారు.

SRI D. NAGENDER: Sir, point of order.

MR.SPEAKER: Yes, Nagender Garu.

SRI D. NAGENDER: Sir, I am on a point of order. A statement may be made by the Minister on a matter of public importance with the consent of the Speaker. But no question shall be asked at that time. Is it the discussion? Or the Clarification? Is it appropriate for you to allow this kind of discussion? He is misusing the time of the House.

(INTERRUPTIONS FROM TDP MEMBERS)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః అధ్యక్షా, బొత్స గారి ఇంట్లో ఉన్న పని మనుషుల పేర్లతో కూడా మద్యం షాపులున్నాయి. 31మద్యం షాపులు ఒక మంత్రి గార్కి ఉండొచ్చా అని నేను అడుగుతున్నాను. ఒక వ్యక్తి పేరుతో ఒక షాపు కంటే మించి ఉండకూడదని చట్టం చెబుతున్నది. ఒక మంత్రిగా, పి.సి.సి ప్రెసిడెంట్‌గా ఉన్న వ్యక్తి కన్‌ఫెస్ అయితే ఆయనను మంత్రి పదవిలో కొనసాగనిస్తారా?

ఆయన షాపులు ఇతరుల పేర్లతో ఉన్నాయి. అవి శ్రీలక్ష్మీ వైన్స్, ఎ.అప్పారావు, వార్డ్ నెం. 21, విజయనగరం, ఆఫ్‌సెట్ ప్రైస్ రూ.50,91,000/-. అదే విధంగా సెవెన్ హిల్స్ వైన్స్, సి.హెచ్ చిట్టిబాబు, వార్డ్ నెం.27, విజయనగరం. అదే విధంగా అంబికా బీర్ అండ్ వైన్స్, ఎల్.వెంకట రమణమ్మ, జయలక్ష్మీ వైన్స్, లక్ష్మణ్ నాయుడు వీళ్లంతా వారి ఇంట్లో పని మనుషులు. ఇంకొక సెవెన్ హిల్స్ వైన్స్, చిట్టిబాబు, విజయనగరం working as electrician in Botcha Satyanarayana's house. దాదాపు అయిదు షాపులను పని మనుషుల పేర్లతో, బినామీల పేర్లతో తీసుకున్నాడు. కుటుంబ సభ్యులందరి పేర్లతో కూడా తీసుకున్నాడు. ఆయన గాంధీ భవన్‌లో పి.సి.సి ప్రెసిడెంట్‌గా ఉన్నాడు. వారి ఎలక్షన్ మేనిఫెస్టోలో శ్రీమతి ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, రాజీవ్ గాంధీ గార్ల ఫోటోలు పెట్టారు. అందరు గాంధీ టోపీలు పెట్టుకుంటారు. గాంధీ పేరు చెబుతారు. గాంధీ భవన్ అంటారు.

మ.2.20

గాంధీ భవన్‌లో బ్రాందీ బాబులను పెడతారు. ఆయన్ను ఎట్లా పదవిలో కొనసాగిస్తారు సార్.

MR.SPEAKER: What are the clarifications you have to ask Muddu Krishnama Naidu garu?

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: సార్, జనవరి నెలలో కృష్ణా జిల్లా మైలవరంలో illicit liquor త్రాగడం వల్ల 19 మంది చనిపోయారు. అదే ఫిబ్రవరి మాసంలో మన ప్రక్కనున్న ఒడిషా రాష్ట్రంలో కూడా 19 మంది అదే కారణంగా చనిపోయారు. కానీ, అక్కడి ఎక్సైజ్ శాఖ మంత్రి, సింఘ్వీ గారు ఆ అంశానికి సంబంధించి నైతిక బాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేశాడు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మంత్రులు ప్రగల్భాలు పలుకుతున్నారు. అదే విధంగా ఆరోపణలు వస్తే, ఇక్కడి మంత్రులు రాజీనామా ఎందుకు చేయరు సార్? ముఖ్యమంత్రి గారు ఆయన్ను డిస్మిస్ చేయరా సార్? ఒడిషా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీనామా కొరకు డిమండ్ చేస్తే, అక్కడ ఆ మంత్రి గారు

రాజీనామా చేశాడు. నైతిక బాధ్యత వీళ్లకు లేదా సార్? ప్రజల్లో వీళ్లకు గౌరవం లేదా సార్? మాకు పదవే ముఖ్యం అని, డబ్బులే ముఖ్యమని, ప్రజలను దోచుకోవడమే మా ధ్యేయమని, మాకు కుర్చీయే ముఖ్యమనే రీతిలో కుర్చీల్లో కూర్చుంటారా, సార్? కనీసం నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి గదా! సార్.

మిస్టర్ స్పీకర్: ఒక నిమిషం ముద్దు కృష్ణమ నాయుడు గారు, మంత్రి గారు మాట్లాడతారు. కూర్చోండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : గతంలో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ కాలంలో గుంటూరు జిల్లా, మంగళగిరిలో, తాడేపల్లిలో ఎంత మంది చనిపోయారు సార్? అప్పుడు ఈ పెద్ద మనిషి ఎక్సైజ్ శాఖ మంత్రిచేత రాజీనామా చేయించారా? ఏమి మాట్లాడతాడు సార్ ఆయన. నేను అందుకే చెప్పాను. ఏమిటంటే, మద్యం పైన మాట్లాడడానికి మీకు హక్కు గానీ, అర్హత గానీ లేదు. మీరు మాట్లాడితే మళ్లీ చరిత్ర తిరగరాయాల్సి వస్తుంది. అందుకే నేను అనేదేమిటంటే, మీరు కనుక ఆ రోజున ఎక్సైజ్ శాఖ మంత్రినో, లేక పోతే ఒక మంత్రిగా ఉండే ఆయన పైన ఒకటి కాదు, రెండు కాదు, ఇరవై క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉండగా, అటువంటి వాళ్లను మంత్రులుగా కంటిన్యూ చేసినటువంటి మీకు, వాళ్లను సపోర్టు చేసినటువంటి, వాళ్లపైన ఉన్న కేసులను విత్‌డ్రా చేయించినటువంటి మీరు, ఆ అంశం గురించి మాట్లాడొద్దు. ఇవాళ ఉన్నటువంటి పరిస్థితుల్లో మీ దగ్గర సబ్జెక్ట్ ఏది ఉందో దాని గురించి మాట్లాడండి. గౌరవ ప్రతిపక్ష పార్టీ నాయకులు, శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఇందాక ఒక మాట అన్నారు. ఈ రాష్ట్రంలో క్రొత్తగా మద్యం పాలసీని తీసుకురావాల్సిన అవసరముందని, చర్చించాల్సిన అవసరముందని వారు అన్నారు. ఆ విషయంలో మాట్లాడండి. మీ సలహాలు, సూచనలు ఏమ్మైనా చేయండి. మీరిచ్చే సలహాలను తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీరు ఇచ్చిన సూచనలను, సలహాలను పరిగణనలోకి తీసుకుని నూతన మద్యం పాలసీని రాష్ట్రంలో తీసుకురావడానికి అవకాశం ఉంది. అంతేతప్ప, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్న ఈ తరుణంలో చర్చ సాగదు. అంతే గానీ, మీరు ఒకటంటే, మా దగ్గర పది ఉన్నాయి. పూర్తి రికార్డులు మా వద్ద ఉన్నాయి. అవన్నీ కాదు. మేము చిత్తశుద్ధితో ఉన్నాం. అవి కాకుండా, మీ దగ్గర ఈ సబ్జెక్టుకు సంబంధించి ఏమ్మైనా ఉంటే మాట్లాడండి. క్రొత్త పాలసీ వచ్చేందుకు అవకాశం ఉంది. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం సబబు కాదు. ఈ రాష్ట్రంలో సరైనటువంటి ఎం.ఆర్.పి. రేటుకు మద్యాన్ని విక్రయించే విధంగా మీరు ఇచ్చే సలహాలు ఉంటే ఇవ్వండని నేను మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు, ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: సార్, ఎన్నికల్లో గెలవడమంటే, ప్రజల సొమ్మును దోచుకోవడానికి ప్రజలు లైసెన్స్ ఇచ్చినట్టుగా అనుకోవద్దండి సార్ మీరు. రెండు సార్లు ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని గొప్పగా చెప్పుకుంటున్నారు. అదే గొప్ప అని అనుకుంటున్నారు. అంటే, సంవత్సరానికి 15,000 కోట్ల రూపాయల ప్రజల సొమ్మును దోచుకోవడానికి, ప్రజల రక్తం త్రాగడానికి ప్రజలు మీకు లైసెన్స్ ఇచ్చారా?

(గాలి మాటలు మాట్లాడొద్దనేటటువంటి మాటలు ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుండి వినిపించాయి)

( తిరిగి అంతరాయం)

మీరు వచ్చే ఎన్నికల్లో గాలికి కొట్టుకుపోతారు. సుడి గాలికి మీరందరూ కొట్టుకుపోతారు. ఆ గాలికి మీరు నిలవలేరు.

MR. SPEAKER: Muddu Krishnama Naidu garu, please address the Chair. Please address the Chair. ఒకరిపై ఒకరు ఇట్లా పరస్పర అభియోగాలు చేసుకుంటే ఎట్లా? How to run the House? Please sit down. Please address the Chair only.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: ఎనిమిది సంవత్సరాలుగా మీరు చంద్రబాబు నాయుడు గారి మీద ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ఆయన మీద వచ్చిన ఆరోపణలను వాళ్లు నిరూపించలేకపోతున్నారు. ఎన్నో హౌస్ కమిటీలను వేశారు. కానీ ఏ ఒక్కటి నిరూపించలేకపోయారు. ఏమి చేయలేకపోతున్నారు. ఇప్పటికే 32 పర్యాయాలు కోర్టుకు వెళ్లారు. 12 హౌస్ కమిటీలను వేశారు. కానీ ఏమి చేయలేకపోయారు. మీ దగ్గర దమ్ముంటే నిరూపించండి. నిన్ననే మా నాయకుడు హౌస్‌లో చెప్పాడు. ఒక కేసులో కూడా ఆరోపణలను నిరూపించలేకపోయారు. మీరా మాట్లాడేది. ప్రభుత్వం మీ చేతుల్లో ఉంది. ధైర్యముంటే నిరూపించండి. అధికారులు మీ దగ్గర ఉన్నారు. మేము తప్పు చేసి ఉంటే శిక్షించండి. అధికారం మీ చేతుల్లో పెట్టుకుని, మీరు ఏమి చేయలేని దద్దమ్మలు. మీది దద్దమ్మ ప్రభుత్వం. మీది అసమర్థ, దిక్కులేని ప్రభుత్వం.

(ట్రెజరీ బెంచెస్ నుండి తీవ్ర అంతరాయం)

MR. SPEAKER: Repeatedly I am requesting you. You address the Chair. Muddu Krishnama Naidu garu, do you want personal fight? Repeatedly I am advising you. Why are you addressing him? Repeatedly you are addressing him.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి :(మైక్ లేకుండా) స్పీకర్ సార్, ఇదే మంత్రి, కన్నా లక్ష్మీనారాయణ గారే చంద్రబాబు నాయుడు గారి మీద కోర్టుకు వెళ్లాడు, ఆ కేసును కోర్టు కొట్టేసింది. కావాలంటే రికార్డు పరిశీలించండి.

MR.SPEAKER: Please sit down Revanth Reddy garu. That did not go on record. Please sit down.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: మీరు మర్యాద తప్పొకండి

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: ఏమి చేస్తావు నీవు? మేము మర్యాద తప్పితే నీవు ఏమి చేస్తావు?

(తీవ్ర అంతరాయం)

MR. SPEAKER: Please advise your Members to go back.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి: (మైక్ లేకుండా) ఏమి సాంప్రదాయం అధ్యక్షా, వారిది. అలా మాట్లాడడం ఏమిటి? మేము కూడా మాట్లాడగలం.

MR.SPEAKER: Please sit down Venkata Ramana Reddy garu. మాట్లాడండి ముద్దు కృష్ణమ నాయుడు గారు.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: సార్, శ్రీకాకుళంలో రిమాండ్ కేస్ డైరీలో సాక్షాత్తు రాష్ట్ర మంత్రి, శ్రీ ధర్మాన ప్రసాదరావు గారు ఆయన యొక్క కొడుకు, చిన్ని పేరున, ఆయన పి.ఎ. అప్పారావు, ఆయన బంధువు వెంకట్, వీళ్లకంతా కలిపి దాదాపు 38 లక్షల రూపాయల నగదు ఇచ్చినట్టుగా ఆ మినిష్టర్ పి.ఎ. పేరుతో, ఆయన బంధువు పేరుతో ఉన్న లెటర్ కాపీని సభకు చదివి వినిపిస్తాను.

"In July, 2011, Chimmala Venkat, Chinni, Pabbala Hari and Mudda Appa Rao left the partnership and asked him i.e, Mr. Oruganti Eshwar Rao to refund the amount and they demanded double with the interest amount as benefit in the business for one year ie., from June, 2010 to June, 2011. He expressed his inability to pay such an amount for one year. Finally, he had given Rs.39.00 lakhs in instalments. These amounts are entered in the Register on the names of Appa Rao, P.A. to Minister, Venkat and Chinni on the direction of Chimmala Venkat and Pabbala Hari. He gave the amounts to Chinni, Appa Rao and Venkat. Out of the total amount paid to them Rs. 20 lakhs was given to Venkat, Rs. 14 lakhs to Appa Rao and Rs. 5 lakhs was paid to Chinni on different dates from February 2011 to December 2011".

ఇందులో ఉన్న "చిన్ని" అనే పేరు ఎవరిదంటే, మంత్రి గారి కుమారిడిది సార్. మొన్నే పెండ్లి జరిగింది. ఆ విషయమ్మై మొన్నే సభలో చర్చ కూడా జరిగింది. మా చంద్రబాబు నాయుడు గారు కూడా నూతన వధూవరులకు పెండ్లి శుభాకాంక్షలు చెప్పాడు. పెళ్లి రిసెప్షన్‌ను చాలా పెద్ద డిగ్రీ కాలేజీలో చేశాడు. ఏ ప్రభుత్వ పరీక్షనైనా అదే కాలేజీలో నిర్వహిస్తారు. ఆ రిసెప్షన్ వల్ల ప్రభుత్వ పరీక్ష నిర్వహించడానికి ఇబ్బంది కల్గిందని మాత్రమే సభలో చెప్పాం. ఆ కాలేజీలో నిర్వహించాల్సిన పరీక్షను దూరంగా వేరే సెంటర్‌కు మార్చడం వల్ల ఇబ్బంది కల్గిందని చెప్పాం.

MR. SPEAKER: Everyday you are repeating it.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు:కానీ, ఈ అడ్వటైజ్‌మెంట్‌లో "చిన్ని, మాధవి" లకు శుభాకాంక్షలు. చిన్ని అంటే మంత్రి గారి కొడుకు. ఇక్కడ మనమేమో, రామమనోహర్ నాయుడు అని మనం పిలుస్తాం, అక్కడ చిన్ని అనే పేరుతో పిలుస్తారు. అడ్వటైజ్‌మెంట్ కూడా చిన్ని అనే పేరుతోనే వచ్చింది. రిమాండ్ కేస్ డైరీలో కూడా చిన్ని అనే ఉంది. ఐదు లక్షల రూపాయలు కూడా చిన్నికి ఇచ్చినట్టుగా రిమాండ్ కేస్ డైరీలో ఉంది. ఎందుకు ఈ మంత్రులు పదవుల్లో కొనసాగుతారు? ఆయనే సత్యహరిశ్చంద్రుడైనట్టుగా, నిజాయితీపరుడైనట్టుగా, గొప్పగా చెప్తాడు. తండ్రి తనయులు డబ్బు కొట్టేసినా సంబంధం లేనట్టుగా చెప్పుకుంటారు.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ : అధ్యక్షా, ఒక్క నిమిషం .........

(తిరిగి అంతరాయం)

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు:ఉండవయ్యా మురళీ కృష్ణ, నిమ్మకూరులో నీకు పది ఎకరాల భూమి కొట్టేసిన చరిత్ర ఉంది. అన్నీ చెబుతాం. ఎందుకు తొందరపడతావు.

(అంతరాయం)

మ.2.30

అధ్యక్షా, ఇది కూడా పంపిస్తాను. దీనిని కూడా పరిశీలించండి. చిన్ని గురించి ఉంది. చూడండి. మంత్రి గారి కొడుకు.

MR. SPEAKER: You send copies to me. You go to the next thing.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు ః  అధ్యక్షా,మంత్రిగారి కొడుకుకి డబ్బులు ఇచ్చారని ఉంది. పిఏకి డబ్బులు ఇచ్చినట్లు ఉంది.  వారి బంధువులకి ఇచ్చినట్లు ఉంది.  ఈ  రూ.35 లక్షలు తీసుకున్నట్లయితే  ఈ మంత్రి గారు పదవిలో ఎలా కొనసాగుతారు?  వారిని ఎందుకు ముఖ్యమంత్రి గారు డిస్‌మిస్ చేయరు?  20 మంది మంత్రులు ఉన్నారని అంటే, కొంత మంది పేర్లు ఆధారాలతో ఉన్నాయి కాబట్టి వారివే చెబుతున్నాము.  ఆ రిమాండ్ కేసుల డైరి పంపిస్తాను.  మేము ఆధారాలు లేకుండా చెప్పడం లేదు.  కోర్ట్‌కి సబ్మిట్ చేసినవే.  అవాస్తవాలయితే ఏసిబి ఎందుకు సబ్మిట్ చేస్తుంది?  వారు నమ్మిందే వ్రాస్తారు.

ఇక ఆర్. వెంకటరెడ్డిగారి గురించి చెబుతాను.  7వ పేజీలోని రిపోర్ట్‌ను తీసివేసారు.  ఆయనకి సంబంధం ఉంది.  7వ పేజీలో తప్పించింది వెంటరెడ్డిని. ఆయనకు  నున్నా రమణకి సంబంధం ఉంది. మార్కెట్ కమిటి ఛైర్మన్‌గా నియమిస్తే అడ్వైర్‌టైజ్‌మెంట్ ఇచ్చారు.  వారి తల్లిగారు చనిపోతే దినాలకు రమణగారు అడ్వైర్‌టైజ్‌మెంట్ ఇచ్చారు.  ఈయనకు డబ్బులు ఇచ్చారు.  కాబట్టి వారిని మంత్రి వర్గం నుండి డిస్‌మిస్ చేయాలని తమ ద్వారా డిమాండ్ చేస్తున్నాము.

కన్నా లక్ష్మీనారాయణ గారు ఎగిరెగిరి పడుతున్నారు.  ఎవరైనా ఒకటి రెండు బాటిల్స్ తీసుకుంటే పరవాలేదు.  వారి కొడుకు తాగ వచ్చు, తాగితే తప్పు అని అనడం లేదు.  రూ.60 లక్షలకు సంబంధించినవి దొంగతనంగా తెచ్చుకుంటే ఎలా?  ఆయనా నీతులు మాట్లాడడం?  మీ ప్రభుత్వం 8 సంవత్సరాలు ఉంటే దద్దమ్మలు, ఇప్పుడు మిమ్మల్ని తేలుస్తామంటే  మా గురించి ఏమి తేలుస్తారు? అనుమానం లేదు, రేపు రాబోయేది మేమే.  ఆ కుర్చీలో (ముఖ్యమంత్రి గారి సీటునూ చూపిస్తూ ) చంద్రబాబునాయుడు గారు కూర్చుంటారు.  అప్పుడు వారందరి కథ తెరుస్తాము.  అనుమానం లేదు.

( అంతరాయం )

MR. SPEAKER: I have been repeatedly telling you to address the Chair only.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు ః  అధ్యక్షా,వారు బ్లాక్ మెయిలింగ్ చేసి ఎదురుదాడికి దిగుతారు.  రాజశేఖర రెడ్డి గారు చెప్పింది, చేస్తారు.  వారి పథకాలను వదిలేసారు.  మొత్తం అవినీతిలో కూరుకుపోయారు.  ఇక ఉండేది లేదని దోచుకోవడానికి చూస్తున్నారు.  నిన్నటి రోజు జరిగిన విషయాన్ని చెబుతాను.  మల్లిఖార్జునరావు అనే వ్యక్తి ఏసిబిలో సిఐగా పని చేస్తున్నారు.  వారు తప్పుడు రిపోర్ట్ ఇచ్చారని ఆయన పేరు నిన్నటి రోజున తీసివేసారు.  నిన్ననే రైడ్ చేసి  ఆ రికార్డును తీసివేసారు.ఆయనకు ముడుపు కడుతున్నట్లు మా వద్ద ఆధారాలు ఉన్నాయి.  వారిని  కూడా మంత్రి పదవి నుండి తప్పించాలని

డిమాండ్ చేస్తున్నాము. లేని వారి పేర్లు చెబుతున్నారు. వారు మా పేర్లు చెబుతున్నారు. మేము** • ఆడామట. ** అయ్యామట. ఇక్కడ ఉన్న ఎంఎల్ఏలలో 75 శాతం మంది ఎంఎల్ఏలు** ఆడేవారున్నారు.

MR. SPEAKER: They are wild allegations and leave them there.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు : అధ్యక్షా,** అయినట్లు చెప్పారు....

( అంతరాయం )

MR. SPEAKER: Please withdraw what you have said. You have made sweeping remarks on all the Members of the House. Please withdraw.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు : అధ్యక్షా, మీరు విత్‌డ్రా చేయమన్నారు. నా మీద ఆయన మాట్లాడారు. ఆయన విత్‌డ్రా చేసుకున్నారా?

( అంతరాయం )

ఓ.కె. మీరు చెప్పారు. మీ మీద ఉన్న గౌరవంతో ఆ మాటలు విత్‌డ్రా చేసుకుంటున్నాను. ఆయన మాట్లాడుతూ, ** • ఆ కేసు నంబరు ఉంటే చెప్పమనండి. దానిని బయటపెట్టమనండి. ఇది ఏమిటి? వారి ఎంపి ఉన్నారు. కాంగ్రెస్ ఎంపి చెప్పారని అన్నారు.

( అంతరాయం )

వారు విశాఖ పట్టణంలో ఫార్మా సిటిలో ** జూబ్లీహిల్స్‌లో స్థలాన్ని కోఆపరేటివ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు తీసుకోవడం అందరికి తెలిసినదే. ఆయన కథలు చాలా ఉన్నాయి. అన్నీ మాకు తెలుసు. ఇక్కడ మనం మద్యం గురించి మాట్లాడుకుంటున్నాము. ఇతర విషయాల గురించి మాట్లాడడం లేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : గౌరవ సభ్యుల క్యారెక్టర్ గురించి చెబుతున్నాను. ఇక్కడ వారు ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు గారి గురించి మాట్లాడుతూ, దేశాన్ని దోచేసారని చెప్పారు. వారు ఇందాక మాట్లాడుతూ, అందులోంచి మా పేరు తీసివేసారని అంటున్నారు.

( అంతరాయం )

వారితోబాటు** ఇందాకే చాలా మంది ** వారన్నారు. ఆయన ఒక విధంగా ఒప్పుకున్నారు. 70 శాతం మంది** చెప్పారు.

( అంతరాయం )

** చంద్రబాబునాయుడు గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ని నేను చదివాను. గతంలో మూడు సార్లు చంద్రబాబు నాయుడు గారు వివిధ సందర్భాలలో మాట్లాడినది ఉంది. గుంటూరులో ఎంపి రాయపాటి

---

• Expunged as ordeed by the Chair

• Expunged as ordeed by the Chair

సాంబశివరావు వ్యాఖ్యానించారు. గుంటూరులో కమ్మ జన సేవా సమితిలో ఆదివారం జరిగిన సమావేశంలో రాజ్య సభ సభ్యులు సుజనా చౌదరి గారు కూడా ఉన్నారు. అంతకు ముందు వేదికపై వారు ఇద్దరూ మాట్లాడుకున్నారు.

( అంతరాయం )

తరువాత సభలో మాట్లాడుతూ, నేను కూడా మనతో వచ్చే ఉద్దేశ్యంలో ఉన్నానన్నారు. ఇంతకు ముందు మూడు సందర్భాలలో చంద్రబాబునాయుడుగారు మాట్లాడడం జరిగిందని అన్నారు. అప్పట్లో చంద్రబాబునాయుడు గారు స్పష్టంగా అందరం ఒక చోట వద్దు, మీరు అక్కడే ఉండడం మంచిదని గత స్మృతులను నెమరువేసుకున్నారు.

శ్రీ ముద్దు కృష్ణమ నాయుడుః ఏ పేపర్లో చూసినా కూడా మద్యం ముఠాలు అని ఒక పేపర్లో, మద్యం సిండికేట్లు అని ఒక పేపర్‌లో, లక్షలు లంచాలు అని ఒక పేపర్లో, ముడుపులు ధర్మమేనా ధర్మాన ప్రసాదరావు అంటూ, మద్యం రుజువు - ధర్మాన అంటూ ( తమరికి అన్నీ పంపిస్తాను ) 6వ పేజీ మాయం. ఏసిబి రిమాండ్ రిపోర్ట్, ఇందాక మా నాయకులు చెప్పారు. అది 7వ పేజీ లేదు. మూడు జిల్లాల ** బొత్సా సత్యనారాయణ, ముడుపుల జాబితాలో ధర్మాన బంధువులు

మ.2.40PM

Dharmana and his family is involved in liquor controversy ఈ విధంగా పుంఖాను పుంఖాలుగా వచ్చాయి. మన ముఖ్యమంత్రి గారు ఎంత ధైర్యస్థుడంటే జి.ఓ.ఆర్.టి. నెం.1461 పెరాల్ డిస్టిలరీ వారికి ఒక కోటి ఐదు లక్షల లీటర్లు అడీషనల్‌గా ప్రొడక్షన్ చేసుకోడానికి పర్మిషన్ ఇచ్చారు. ఎ.పి.మెట్ ఇంజనీరింగ్ వారికి 24.85, ఆర్.కె. డిస్టిలరీస్ వారికి 12, అదే విధంగా సెంటినరీ బ్రూవరేజస్ వారికి 21 ఒక్క జీ.ఓ.లో ఒక్క రోజు 9.12.2011న ఒక కోటి 71 లక్షల అడీషనల్ లిక్కర్ తయారీకి పర్మిషన్ ఇచ్చారు. ఈయన ముఖ్యమంత్రి అయిన ఒక్క సంవత్సరంలోనే దాదాపు 3కోట్ల 85 లక్షల లీటర్స్‌కి అడీషనల్ కోటా ఇచ్చారు. ఇంత అడిషనల్ కోటా ఇచ్చిన ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో ఎవరూ లేరు. ఒక ముఖ్యమంత్రి ఇంత ఊరకే ఇస్తారా? ముఖ్యమంత్రి గారు డిస్టిలరీల్లో దోపిడి, వీరేమో షాపుల్లో దోపిడి, మంత్రులు, ఎమ్.ఎల్.ఏ.లు సిండికేట్స్‌లో దోపిడీ, ఈ విధంగా మద్యం రెండు లక్షల కేసులు ఉన్న దాన్ని నాలుగున్నర లక్షల కేసులకు తీసుకు వెళ్లారు. అదే విధంగా బీరు ఒక కోటి కేసులు ఉన్న దాన్ని మూడు కోట్ల కేసులకు తీసుకు వెళ్లారు. రాష్ట్ర ప్రజలనందర్ని పీడిస్తూ, 'మద్యాంధ్ర ప్రదేశ్'గా మార్చే విధంగా మూడున్నర కోట్ల కేసులకు ఈ ముఖ్యమంత్రి గారు అడీషనల్‌గా పర్మిషన్ ఇచ్చారు. మీరంతా అవినీతిలో కూరుకుపోయారు. ఎ.సి.బి. రిపోర్టుని బయట పెట్టాలి. ఎ.సి.బి. లిస్ట్‌లో ఉన్న ఈ టెయింటెడ్ మినిస్టర్స్‌ను తొలగించాలి. ముఖ్యమంత్రి గారు తానేదో క్లీన్ మ్యాన్ అని చెప్పుకొంటున్నారు. మీరు క్లీన్‌గా ఉంటే, మీరు ఆ మంత్రులను ఎందుకు తొలగించరు? ఎందుకు అట్టే పెట్టుకొంటున్నారు. మీరు వారిని

బ్లాక్‌మెయిల్ చేయడానికా? మీరు నిజంగా ఎమ్.ఆర్.పి. రేటుని కచ్చితంగా అమలు చేయించడానికే అని ప్రజలు అర్థం చేసుకోవాలా? ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు స్పందించాలి. టెయింటెడ్ మంత్రి ఆన్సర్ చెప్పబోతున్నారు. Kanna Laxminaryana is also a tainted Minister. ఆయన కూడా ఇన్వాల్వ్ అయ్యారు. ఈయన కొడుక్కి కూడా సంబంధం ఉంది. వీరిని మంత్రులుగా ఉంచితే ఎ.సి.బి. వారు ఏమి నిజాయితీ రిపోర్ట్ ఇస్తారు? ఎ.సి.బి. రిపోర్టుతెప్పించుకొని తప్పకుండా అరెస్ట్ చేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఈ విషయాలన్నిటిపైన సమాధానం చెప్పాలని మేం డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ మోపిదేవి వెంకట రమణారావు (మద్య నిషేధం మరియు అబ్కారీ శాఖా మంత్రి): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడేది చాలా ఓర్పుగా వింటున్నాం. అన్నిటికీ సమాధానం చెపుతాం. ముద్దు కృష్ణమ నాయుడు గారు ఎడీషనల్ కోటాకి సంబంధించి ముఖ్యమంత్రి గారు పర్మిషన్ ఇచ్చారని అన్నారు. అడీషనల్ కోటాకి సంబంధించిన ఏ ఫైల్ కూడా మఖ్యమంత్రి గారి పరిధిలో లేదు. డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి మా పరిధిలోనే ఉంటుంది. అడీషనల్ కోటాకి సంబంధించి ముఖ్యమంత్రి గార్కి సంబంధం ఉండదు. దయచేసి సభ్యులు కరెక్ట్ చేసుకోండి. అడీషనల్ కోటాకి సంబంధించి ముఖ్యమంత్రి గారి ప్రస్తావన తీసుకువచ్చారు కాబట్టి నేను ఇప్పుడు చెపుతున్నాను. మిగతా విషయాలన్నిటికి కూడా నేను సమాధానం చెపుతాను.

శ్రీ రాంరెడ్డి వెంకటరెడ్డి : అధ్యక్షా, అభాండాలు వేసే ముందు ముద్దు కృష్ణమనాయుడు గారు కొద్దిగా ఆలోచించండి. గాలి మాటాలు మాట్లాడే వారం కాము మేము. గాలి వ్యవహారం కాదు. అమ్మ చనిపోయినప్పుడు 70 వేల మంది వచ్చారు. అది యదార్థం. నేను ఛాలెంజ్ చేసి చెపుతున్నాను. తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులను చెప్పమని చెప్పండి. వెంకటరెడ్డి గారు అవినీతి పరుడని చెపితే నేను ఇప్పుడే రిజైన్ చేసి పోతాను. ఖమ్మం జిల్లా చరిత్ర మీకు తెలియంది కాదు. మా కుటుంబ చరిత్ర మీకు తెలియంది కాదు. మీ నాయన గారు మా దగ్గర ఎమ్.పి. గా ఉన్నారు. ఇప్పుడు కాదు భవిష్యత్తులో కూడా ఎక్కడైనా చందాలు తీసుకొన్న సందర్భం గానీ, ముడుపులు తీసుకొన్న సందర్భం గానీ ఉంటే ఇప్పటికిప్పుడే రాజీనామా చేసి పోతాను. రాజకీయాలకు దూరంగా ఉంటాను. ముద్దు కృష్ణమ నాయుడు గారు దయచేసి గాలి మాటలు మాట్లాడ వద్దు. నా కుటుంబ పరిస్థితిని దయచేసి తెలుసుకోవాలి. కాంగ్రెస్ కుటుంబంలో ఒకే కుటుంబంలో పుట్టిన అన్న దమ్ములం. ఒకరు ఐదు పర్యాయాలు ఎమ్.ఎల్.ఏ. అయ్యారు. నేను నాలుగు పర్యాయాలు ఎమ్.ఎల్.ఏ. అయ్యాను. ఎప్పుడూ కూడా ముడుపులు, చందాలు తీసుకొన్న సందర్భమేలేదు. ఛాలెంజ్‌చేసి చెపుతున్నాను. ముద్దు కృష్ణమనాయుడు కానీ, చంద్రబాబునాయుడు గారు కాని ఎప్పుడైనా మీరు ప్రూవ్ చేయండి. ఊరకే ఏడవ పేజీ ఏడవ పేజీ అని అంటున్నారు. ఊరకే ఆ కాగితాలను ఎందుకు చూపిస్తారు? యదార్థం చెప్పండి. ఆనాడు దైవసాక్షిగా మంత్రిగా ప్రమాణం చేశాను. ఇప్పుడు కూడా దైవ సాక్షిగా చెపుతున్నాను. అటువంటి ముడుపులు

తీసుకొనే సాంప్రదాయం మాది కాదు. బాగా ఆలోచించాలని కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీ సంస్కృతి ఏమిటో ఒకసారి మీరు ఆలోచించుకోవాలి. కాంగ్రెస్ పార్టీలో ఉండి తెలుగుదేశం పార్టీవారిని తిడతావు. తెలుగుదేశం పార్టీలో ఉండి కాంగ్రెస్ వారిని తిడతావు.

(అంతరాయం)

మీరెప్పుడు మాట్లాడినా దయచేసి గాలి మాటలు మాట్లడవద్దని సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ దర్మాన ప్రసాద రావు(రోడ్లు, భవనాల శాఖా మంత్రి): అధ్యక్షా, నాపైన ఏదో ఒక మోటీవ్‌ని ప్రతిసారి ఆట్రిబ్యూట్ చేస్తారని నాకు, మీకు అందరికీ తెలుసు. ఎందుకు చేస్తారో నాకు, ఇక్కడున్న చాలా మందికి కూడా తెలుసు. గౌరవ సభ్యులు ముద్దు కృష్ణమ నాయుడు గారు ఒక పేజీ చదివారు. వారు చదివిన పేజీ మా దగ్గర కూడా ఉంది. దాంట్లో కాంట్రడిక్షన్ ఉంది. "In July, 2011 Chinnala Venkat Chinni, Pabbala Hari and Muddada Appa Rao, left the partnership and asked him (Eshwar Rao) to refund the amount and they have demanded double the invested amount as a benefit in the business for one year ie., from June 2010-11. He expressed his inability to pay such an amount for one year period. Finally he had given them Rs. 39 lakhs for investment. మీరు చదివిందే కదా. ఇదే కదా నీవు చదివింది. దీన్ని బేస్ చేసుకొనే కదా నీవు చెప్పావు. ఇందులో ఎక్కడుందో చెప్పు. ఇందులో నాకు ఇచ్చాడని ఎక్కడుందో చదువు.

(అంతరాయం)

రెండవది, నా గురించి చెప్పాలి.

(అంతరాయం)

ముద్దు కృష్ణమనాయుడు గారు మీరు కూర్చోండి. మీరు చదివిన ఆ కాగితం, ఈ కాగితం ఒకటే. నా వరకు సంబంధించిన విషయాలు నేను చెపుతాను. మిగతా విషయాలు అసెంబ్లీకి సంబంధించినంత వరకు కన్నా లక్ష్మీనారాయణ గారు ముఖ్యమంత్రి గారి తరపున జి.ఏ.డి. శాఖ వారు చూస్తున్నందున వారు చెపుతారు. ఆ జోలికి నేను పోను. ముఖ్యమంత్రి గారు ఫైనల్‌గా సభకి ఏమి చెపుతారో అది – నాకు సంబంధించినంత వరకు మీ ద్వారా సభ్యులకే కాదు, రాష్ట్రానికి కూడా చెపుతాను. 1985వ సంవత్సరంలో నేను శాసనసభకు పోటీ చేయడం జరిగింది. ఆ రోజే డెసిషన్ తీసుకున్నాను. ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ, ఈ బిజినెస్‌లో ఉండడం గానీ, చేయకూడదని ఇన్ ప్రిన్సిపుల్ డెసిషన్ తీసుకొన్నాను. ఎవరు నమ్మితే నమ్మండీ లేకపోతే లేదు. జిల్లాలో నా పరిధిలో ఉండే వారికి ఆ విషయం తెలుసు. ఎప్పుడూ ఆ

బిజినెస్ జోలికి పోలేదు. ఇన్ ప్రిన్సిపుల్ డెసిషన్ తీసుకొన్నాను. దానికి ఈ రోజు కట్టుబడి ఉన్నాను. రేపూ కట్టుబడే ఉంటాను. రాజకీయాల్లో ఉన్నంత కాలం కట్టుబడే ఉంటాను.

వారు నాపై ఎందుకు మోటీవ్స్ అట్రిబ్యూట్ చేస్తున్నారో అతను పట్టుకొన్న పేపర్‌లోనే ఉంది. ఎవరో ఇన్‌వెస్ట్‌మెంట్ పెట్టారు. ఆ ఇన్‌వెస్ట్‌మెంట్‌లో రిఫండ్ ఇవ్వడానికి వారు డిమాండ్ చేశారు. ఆ అమౌంట్ రిఫండ్ చేయడానికి ఆయన చదివిందీ అదే ,అది చదివి నాకు మోటీవ్ అట్రిబ్యూట్ చేశారు. సహజంగానే నాపై మోటీవ్స్ అట్రీబ్యూట్ చేస్తారు. ఫ్రంట్‌లైన్‌లో నేను మిమ్మల్ని క్రిటిసైజ్ చేస్తాను కనుక మీరు పత్రికల్లో వ్రాయిస్తుంటారు. అవి పట్టుకొనివచ్చి మీరు పేర్లు చూపిస్తుంటారు. నాకేమీ భయంలేదు. ముద్దు కృష్ణమ నాయుడు అందరి గురించి డిమాండ్ చేస్తున్నారు. ఒక ప్రక్క నుండి చంద్రబాబునాయుడు గారు ఆయనకు సపోర్ట్ చేస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం ఆయన ఇటుండేవారు. ఎన్ని మాటలు ఆయన్ని అన్నాడో ఒక్కసారి కనుక మీ మాటలను నమ్మి గవర్నమెంట్ తీసేసి ఉంటే మీరు చెప్పిన సభ్యులను ఉరితీసేయాలి. అందులో నేడున్న అపోజిషన్ లీడరు పై కూడా నీవే ఎక్కువ ఆరోపణలు చేశావు.

(అంతరాయం)

అటు వెళితే ఒక మాట, ఇటు ఉంటే ఒక మాట ఏమిటండీ ఇదీ. మీరా మట్లాడేది.

**మ. 2.50**

ఏదైనా ఎలిగేషన్ చేస్తే సరియైన ఆధారాలుండాలి. పద్ధతిగా వుండాలి. ఇలాంటివి పెట్టుకోవద్దని మనవి చేస్తున్నాను. నాకు కాని, నా కుమారునికి కాని, నా కుటుంబానికి కాని, ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఈలాంటి వ్యాపారాలతో సంబంధం లేదు. రేపు ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది. డీటెయిల్డ్ ఇన్వెస్టిగేషన్ రిపోర్టు రానీ, ఏసీబీ చెప్పనీ ఒక మినిస్టర్‌గా నేను కాదని చెప్పను. అది ధర్మం కాదు. ఒకవేళ ఈ సిండికేట్‌కు, నాకు సబంధం వుంటే ఏసీబీ వరకు ఎందుకు? మీ ఎర్రన్నాయుడు తమ్ముడు రు.3.70 కోట్లకు షాపు పాడి ఈ సిండికేట్‌లో వున్నాడు. అతనికి తెలుస్తుంది కదా? అతన్ని అడిగి తెలుసుకోండి. నాతో రెండు సార్లు పోటీ చేసి ఓడిపోయిన మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పల సూర్య నారాయణకు తెలుస్తుంది అతన్ని అడగండి. ధర్మాన ప్రసాదరావు ఇలాంటి విషయాల్లో ఎంత క్లీన్‌గా వుంటాడో తెలుసుకొని అప్పుడు మాట్లాడండి. దయచేసి ఫాల్స్ ఎలిగేషన్స్ చేయకండి. ప్రజా జీవితంలో క్లీన్‌గా వుండాలనుకుంటున్న నాలాంటి వాణ్ణి దయచేసి మలినం చేసే ప్రయత్నం చేయవద్దని మనవి చేస్తున్నాను. ఇలాంటివి బయట అందరూ గమనిస్తున్నారు. మీలాగా అటు వుంటే అటు, ఇటు వుంటే ఇటు, అటొక మాట ఇటొక మాట మాట్లాడే పద్ధతి మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఒకరి కెరియర్ గురించి

అలిగేషన్ చేసినప్పుడు చాలా జాగ్రత్తగా మాట్లాడాల్సిన అవసరముంటుంది. దయచేసి గాలి మాటలు మాట్లాడ వద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ......

మిస్టర్ స్పీకర్ః కన్నా లక్ష్మినారాయణ గారూ...

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

కాదండీ ఆయనపై పర్సనల్ అలిగేషన్స్ చేశారు కదా? ఆయన మాట్లాడిన తరువాత మీకు అవకాశమిస్తాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః అధ్యక్షా, ముద్దుకృష్ణమ నాయుడు గారు ఏదైతే మాట్లాడుతున్నారో... అందుకనే నేను చెప్పాను. తెలుగుదేశం పార్టీ మద్యం గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా వుంటుందని. అందుకని మీరు దాని జోలికి పోకుండా ఉన్నటువంటి ఏసీబీ కేసు ప్రకారం, దీని ప్రకారం చర్చించండని అన్నాను. ఇప్పుడాయన గాలి పోగు చేసి మాట్లాడటంలో సిద్ధహస్తుడు. ఇక్కడున్నప్పుడు వేల కోట్ల రూపాయలు చంద్రబాబు నాయుడు గారు దోచేశారని ఇదే హౌసులో ఇక్కడ నుండి మాట్లాడారు, వాటికి రికార్డులున్నాయి. అలాగే ఇప్పడు నేను చెప్పాను. చాలా నీచాతి నీచంగా దిగజారి మాట్లాడొద్దని. ఇప్పుడు పిల్లలు సంగతి తీసుకుని వస్తే..... ఇప్పుడనుకుందాం. ** • అవన్నీ ఎట్లా సార్? నేను ఇందాకే చెప్పాను. పంపుల దగ్గర మాట్లాడుకున్నట్లు పిల్లల సంగతి, లేకపోతే వాళ్ల సంగతీ, వీళ్ల సంగతి ఇవన్నీ వద్దు. మీరు విషయం మాట్లాడండి.

MR. SPEAKER: Leave it at that.....that will not go into record.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః మీరు విషయం మాట్లాడి.. ఫాల్స్ ఎలిగేషన్స్ పెడితే నేను చెప్పాను. గాలి కేసులో ** పట్టుకున్నారని, ** పట్టుకున్నారని చెప్పాను. ఇవన్నీ గాలి మాటలు వద్దు. ఇందాకె నేను చెప్పాను. ఈ సబ్జెక్టుకు సంబంధించి నేను ఆన్సర్ చేస్తాను. గుంటూరు జిల్లాలో 80 శాతం మంది లిక్కర్ సిండికేట్లలో తెలుగుదేశం పార్టీ నాయకులే వున్నారు. నిన్న గుంటూరు నుండి అరెస్ట్ చేసినాయన ఎవరు? అందుకనే నేనేమంటున్నానంటే 80 శాతం మొత్తం లిక్కర్ సిండికేటు మీ చేతుల్లోనే వుంది. ఈ రోజు బెల్టుషాపు సిద్ధాంతం గాని, సిండికేట్ సిద్ధాంతం గాని పూర్తిగా మీ హయాంలోనే మొదలైన సంఘటన. అందుకని మీరు వాటి జోలికి పోకుండా ఇవాళ ఈ రాష్ట్రంలో ఏదైతే మద్యం ఎంఆర్పి ద్వారా ప్రజలను

• Expunged as ordeed by the Chair

లూటీ చేయబడుతున్న పరిస్థితి వుందో దాన్ని మనం ఎట్లా చేద్దామన్నది చూడండ్డి దాని మీద చర్చ చేయండే తప్ప ఎట్లా గాలి పోగు చేద్దామన్నది కాదు. ఈ రకంగా గాలి పోగు చేసి.. అందుకనే గాలి పోగు చేసి గోల చేస్తారనే ఇతన్ని పెట్టి మాట్లాడుతున్నారు. ఎందుకంటే గాలి పోగు చేసి గోల చేయడంలో సిద్ధహస్తుడు సార్ ఆయన. అట్లా కాకుండా మీరేదన్నా వుంటే చెప్పండి. This is the FIR copy. అట్లా ఇవన్నీ చెబితే చాలా చెబుతాం. వద్దు... నేను అందుకే చెబుతున్నాను. మీరు పది చెబితే నేను వంద చెబుతాను, మీరు వంద చెబితే నేను రెండొందలు చెబుతాను. ఎక్కడికి ఎండ్ అవుతుంది ఇది? అట్లా వద్దు. మీరు దీని మీద చర్చించండి, మీకు కావాల్సిందేమిటో చెప్పండి.

ముఖ్యమంత్రి గారు చాలా క్లియర్‌గా చెప్పారు. It is in the Court. కోర్టులో ఎవరిది తప్పని తేలినా, ఎవరు దోషులని తేలినా ఖచ్చితంగా ఏ పార్టీ నుంచి వున్నా, ఏ స్థాయిలో వున్నా చర్య తీసుకుంటామని చెప్పారు. నేను మీ ద్వారా ప్రతిపక్ష నాయకుడి గారిని అడుగుతున్నాను. అసలు మద్యం మీద మీ సిద్ధాంతమేమిటో చెప్పండి. ఏద్దైతే పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనపడినట్లు నెట్టెం రఘురాం గారిని ఎందుకు మంత్రివర్గం నుండి తీసేశారు? ** దొరికాయి సార్. ఎక్సైజ్ శాఖా మంత్రిగా ** దొరికాయి. మీరంతా కూడా అట్లానే మాట్లాడితే ఎట్లా? ఇవన్నీ కాదు. ఎక్సైజ్ శాఖామంత్రిగా ** దొరికాయి మరి. మరి ఆయన్ని మంత్రివర్గం నుండి ఎందుకు తీసేశారు సార్? ఆ కల్చరా మీరిక్కడ చెప్పేది. ఆయనకేదో యాభై వేల రూపాయలిచ్చాడు, పది వేల రూపాయలిచ్చాడు అనేవి చిల్లర మాటలు. నేననేది మీ దగ్గర సబ్జెక్టు వుంటే మీరు మాట్లాడండి. This is the early stage.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఒక్క నిమిషం

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః బస్తాలతో దొరికాయి.... బస్తాలతో దొరికాయి. అట్లా కాకుండా....ఏం చెబుతార్లే కూర్చోండి...

MR.SPEAKER: Leave it. Wherever personal allegations have been made, I will give you an opportunity. That did not go on record.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః నేను...

మిస్టర్ స్పీకర్ః మీకే ఇస్తానండీ. ఒక్క నిమిషం. I will give it to you only. Next, I will give you the opportunity. ఇది అయిపోనివ్వండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మా ** •విషయం, మా ** విషయం నిన్న కూడా చెప్పాను. ఏవిధంగా మాట్లాడారో మీరే చూశారు.

MR.SPEAKER: That will not go on record.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః కాదండీ. మీరు వినాలి. అన్నాడు కాబట్టే రికార్డు చూడండి. మీరు చెప్పారు. మీరు చెబితే లాభం లేదండీ. ఆయన అనిందేమిటి? నోరుందని ఇష్టప్రకారం పారేసుకుంటే అది మంచిది కాదు అధ్యక్షా. కానీ ప్రజల కోసం మేం భరిస్తున్నాం, తప్పకుండా భరిస్తాం. వీళ్లు ఎన్ని అన్నా భరించడానికి సిద్ధంగా వున్నాం, నేను వ్యక్తిగతంగా పోవడం లేదు. ధర్మాన ప్రసాదరావు గారి కొడుకు పేరు ఎందుకు వచ్చింది అధ్యక్షా? ఇందులో వుంది కాబట్టి వచ్చింది. Otherwise, we don't want to bring. కానీ వీళ్లకి సభ్యత లేదు. ఒక పద్ధతి లేదు. ఎదురుదాడి చేసి బెదిరిస్తే భయపడి పోతారన్న ఆలోచన తప్ప ఇంకొకటి లేదు. నేను ఆ డీటెయిల్స్‌లోకి పోవడం లేదు. ఎవరేంటనేది ప్రజలే నిర్ణయిస్తారు. వాస్తవంగా నేను మా అబ్బాయి, మా డాటర్-ఇన్-లాని గురించి గర్వపడుతున్నాను. ఇక్కడ ఎవ్వరూ చదువుకోని విధంగా స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి ఇద్దరూ పోయారంటే నేను గర్వపడుతున్నాను. చేతనైతే మీ పిల్లలను కూడా చదివించండి, సంస్కారం నేర్పించండి, రాబోయే రోజుల్లో సమాజానికి వారు ఒక ఎస్సెట్‌గా తయారౌతారే తప్ప, మీ పిల్లల చేత చిల్లర వ్యాపారాలు చేయించి చెడగొట్టుకున్నారు. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది. నేను ఆ విషయాల జోలికి పోను.

(అధికార పక్ష సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా... ఔనయ్యా మీలో ఎవ్వడూ చదువుకోలేకపోయారు. నా son, daughter-in-law ఇద్దరూ కూడా స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి వెళ్లారంటే ప్రపంచంలోనే one of the best university కి పోయారు, అందుకు నేను గర్వపడుతున్నాను. మీకు ధైర్యముంటే ఒక్కరన్నా చెప్పండి. వదిలిపెట్టండి మీరు. మీరు సమాజానికే భారమయ్యారు. పిల్లలను కించపరిచే విధంగా పెంచారు.. అధ్యక్షా, నేను వాళ్లను గురించి మాట్లాడను.

(అధికార పక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

ఏమిటి అధ్యక్షా? నేనేం చెప్పాను. ఆ మాదిరిగా మాట్లాడటం కరెక్టా? వదిలిపెట్టండి. అందుకనే అధ్యక్షా. ఏదైతే ధర్మాన ప్రసాదరావు గారు ఏం చెప్పారో....

MR.SPEAKER: I will give you an opportunity again.

• Expunged as ordeed by the Chair

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా.. నేను ఈ రోజు చెప్పడం కాదు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి గారు బ్రతికుండగా చెప్పాను. మా అబ్బాయి విషయం తీసుకొస్తే, రాజశేఖర్ రెడ్డి గారూ... మీ అబ్బాయిని అమెరికాకు పంపించారు, తిరుగు టపాలో వచ్చాడు. మీరు పిల్లలను పెంచడం నేర్చుకోండి. వాళ్లు సమాజానికి ఎస్సెట్‌గా తయారౌతారు, మీ పెంపకంలో లోపముందని ఆ రోజే రాజశేఖర్ రెడ్డి గారికి చెప్పాను. ఆ విషయమే ఈ రోజు కాంగ్రెస్ వాళ్లకి చెబుతున్నాను. అధ్యక్షా, ఇక్కడ మంత్రి గారు ఒక మాట మాట్లాడారు. ఏ తప్పూ చేయనట్లు, మేమేదో ఆయనపైన ఆరోపణలు చేయించినట్లు మాట్లాడుతున్నారు. ఇక్కడ చూస్తే, ఇది ఏసీబీ రిపోర్టు. పేజీ నెం.12. ఏసీబీ రిపోర్టులో...

(అధికార పక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

ఇవ్వండి అధ్యక్షా.. మీరు అందరికి అవకాశమివ్వాలి. వాస్తవాలు రావాలి. వాళ్లని తిట్టమనండి. మేం తిట్టించుకుంటాం. ప్రజల కోసం పోరాడతాం. డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌తో సహా మీ ముందు పెడతాం. వాళ్ల మాదిరిగా ఏదో జరిగిందని, ఒక ఫిక్షన్‌లో మేం మాట్లాడటం లేదు. వివరాలతో, డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌తో సహా మీ ముందు పెడుతున్నాం.

మ.3.00

SRI N.CHANDRA BABU NAIDU: I will read ACB report at page 12 as it is: “In July, 2011 Chinnamala Venkat Chinni, Pabbala Hari, and Muddada Appa Rao, Left the partnership and asked him (Eshwar Rao) to refund the amount and they have demanded double the investment amount as benefited in business for one year that is from June 2010-11”. లిక్కర్ వ్యాపారమేమిటి అధ్యక్షా? సిండికేటు పెట్టుకోవడానికి లేదు. ఒకరికి ఒక షాపు మాత్రమే పెట్టుకోవాలి. అది లిక్కర్ పాలసీ. ఒక షాపు పెట్టుకున్నప్పుడు ఇన్‌వెస్టిమెంట్ ఎక్కడ పెడతారు? వాళ్లు ఒప్పుకున్నారు. మేము ఇన్‌వెస్ట్‌మెంట్ పెట్టాము దానికి బదులు డబ్బులు ఇవ్వమని ఒప్పుకున్నారు. సిండికేట్ పెట్టి ఆ సిండికేట్‌లో పార్ట్‌నర్‌షిప్‌కు చేరి మొత్తం ఎమ్ఆర్‌పిలో డబుల్ రేటుకు అమ్మామని మంత్రిగారు ఒప్పుకున్నారు. మొత్తం చదివి వినిపిస్తాను. మోటివ్స్ అట్రిబ్యూట్ చేయలేదు. రిపోర్టు యాజ్ ఇటీజ్ చదువుతున్నాను.

“Finally, he had given Rs. 39 lakhs in investment . These amounts are entered in the Register on the names of Appa Rao, PA to Minister, Venkat and and Chinni. On the directions of Chinnamala Venkat and Subbala Hari, he gave the amount to Chiini, Venkat and Appa Rao . Out of the total amount paid to them, Rs. 20 lakhs was given to Venkat and Rs. 14 Lakhs was paid to Appa Rao and Rs.

5 Lakhs was paid to Chinni on different date from February 2011 to December 2011. When questioned, Eshwar Rao whether he made any entry in any Register any where about the investment of Rs. 20 Lakhs in the syndicate by Chinnamala Venkat and his friend, he stated that he neither made any entry nor entered in any Partnership agreement with them. Further stated that he did not make any entries in the Registers due to fear of income-tax".

అంటే ఏమిటి అధ్యక్షా? ఇన్‌వెస్ట్ చేశామని వాళ్లు చెబితే దాని గురించి రికార్డులలో లేదు. ఇన్‌వెస్ట్‌మెంట్ పెట్టారు. ఐటికి భయపడి పెట్టలేదని చెప్పిన తరువాత సిండికేట్సు నుండి డబ్బు తీసుకున్నారు తప్ప ఇంకొకటి కాదని దీనిని బట్టి అర్థం అవుతుంది. ఇప్పుడు ఏమి చెబుతారు మంత్రిగారు. సిండికేట్సులో ఇన్‌వెస్ట్‌మెంట్ చేయడానికి అర్హత లేదు. ఇన్‌వెస్ట్‌మెంట్ చేసిన తరువాత పార్ట్‌నర్‌షిప్ పెట్టుకోవడానికి అర్హత లేదు. ఈ రోజు మీ కొడుకు పేరు పెట్టుకోవడానికి లేదు. మీ పి.ఎ. పేరు పెట్టడానికి లేదు. మీ బందువుల పేర్లు పెట్టుకొని ముడుపులు తీసుకొని ఈ రోజు ఇవన్నీ మాట్లాడే పరిస్థితికి వచ్చారు. నేను తిరిగి మాట్లాడడం లేదు. సాక్ష్యాధారాలతో సహా చరిత్ర మొత్తం మీ ముందు పెడుతున్నాను. కావాలంటే డిబేట్ చేయండి. మీరు చెప్పండి నేను చెబుతాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః ఎసిబి రిపోర్టులో చిన్ని అన్న పేరును నాకు అట్రిబ్యూట్ చేయడానికి చూస్తున్నారు. నేను మాట్లాడేటప్పుడే చెప్పాను. నాకు కాని మా అబ్బాయికి కాని అసలు బిజినెస్‌తో సంబంధం లేదు. గాలి ముద్దు కృష్ణమ నాయుడుగారు మాట్లాడుతూ ఏ కాగితం చూసి చదివి వినిపించారో, దాని గురించి రిఫర్ చేశాను. అందులోనే ఇన్‌వెస్ట్‌మెంట్ అని ఉంది. ఆ మోటివ్స్ అట్రిబ్యూట్ చేస్తేనే దాని మీద అడిగాను తప్ప మరొకటి కాదు. ఇన్‌వెస్ట్‌మెంట్ నేను పెట్టానని కాని ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పినప్పుడు, ఎసిబి ఇచ్చిన వివరాలన్నీ చెబుతారు. ఎసిబిలో ఫైనల్ ఇన్‌వెస్టిగేషన్ జరుగుతుంది. అందులో వివరాలన్నీ వస్తాయి. దీనిని కూడా నేను ముందే చెప్పాను. 1985లో నేను అసెంబ్లీకి పోటి చేసినప్పుడే, ఇటువంటి వ్యవహారాలతో సంబంధం ఉండకూడదని నిర్ణయం తీసుకున్న వ్యక్తిని నేను. మీ మోటివ్స్ మీద మీ ఆలోచనలకు మేము సమాధానం చెప్పగలము. ఎసిబిలో ఏమి ఉందో ముఖ్యమంత్రిగారు చెబుతారు. తరువాత మీరు దాన్ని వినండి .

MR.SPEAKER: So many of you please sit down.

డా. ఎస్. శైలజానాథ్ (ప్రాథమిక విద్యా శాఖా మంత్రి)ః అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారు పెద్దలు దయచేసి వాళ్లు, వాళ్ల పిల్లల గురించి ఏమైనా పొగుడుకోమని చెప్పండి. వాళ్లు స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ నుండి కాకపోతే ఇంకా మంచి యూనివర్సిటీకి వెళ్లి చదువుకోమని చెప్పండి. మేము కూడా వారి ఆర్థిక స్థోమతకు తలవంచుతాము. కాని ఒకటి రెండు ఇన్సిడెంట్ కోట్ చేస్తూ ఇంతమంది

సభ్యులను చూపిస్తూ సంస్కారం పెంచుకోమని  అన్నారు.   మీ పిల్లలను సంస్కారంతో పెంచుకోమని అంటున్నారు.  మాకు సంస్కారం బాగా తెలుసు. పిల్లల గురించి మాట్లాడేటప్పుడు  ఒక తండ్రిగా ఆలోచన  చేసి మాట్లాడాలని కోరుకుంటున్నాను.  మీ పిల్లలకంటే మా పిల్లలు ఇప్పటికే ప్రజల పట్ల ప్రేమగా భూమి మీద బ్రతుకుతున్నారు.   దయచేసి పిల్లల గురించి మాట్లాడేటప్పుడు కొద్దిగా తండ్రిగా ఆలోచించాలని కోరుతున్నాను.  ఇది చాలా బాధగా మాట్లాడుతున్నాను.  సభ్యత, సంస్కారం స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో  చదివితేనే వస్తాయా,  మేము చదువుకున్నది గవర్నమెంట్ ఎయిడెడ్ స్కూల్‌లోనే. గవర్నమెంట్ స్కూల్‌లో చదివే  పిల్లలకు అవన్నీ  తెలియవా?  దయచేసి స్పెసిఫిక్‌గా మాట్లాడమని కోరుకుంటున్నాను.   This is not at all good on the part of the Hon'ble Leader of opposition, Sir.

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం )

MR.SPEAKER:  How can this go on like this?

శ్రీ కె. మధుసూధన్  (గుంతకల్)ః అధ్యక్షా, ఈ రోజు శాసనసభలో ప్రతిపక్ష నాయకులు దాదాపు 30 సంవత్సరాల పాటు యాక్టివ్ రాజకీయాలలో ఉండి, 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి దేశభక్తి చాలా ఉందని జెండాలు పట్టుకొని తిరిగే మహనీయులు  ఈ రోజు ఆయన  తన మనస్సులోని మాట చెప్పారు.  భారతదేశంలో చదువుకున్న పిల్లలకు సంస్కృతి సాంప్రదాయాలు ఉండవని కేవలం స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో  చదువుకున్న వారికి మాత్రమే సభ్యత సంస్కారం ఉంటాయని ఈ సభలోని సభ్యులకు చెప్పడం అనేది చాలా దురదృష్టకరము.  తన దేశం మీద నమ్మకం లేని నాయకుడు ఈ రాష్ట్రాన్ని ఎలా పాలించగలడు?  ఈ యువతకు ఎలాంటి భవిష్యత్తు ఇవ్వగలడని ప్రశ్నిస్తున్నాను.  ఈ రాష్ట్రంలో అందరినీ మోసం చేశాము ఇక మిగిలింది యువతరమని చెప్పి, యువ తరంగాలని చెప్పి కొత్తగా వస్తున్న పిల్లలను మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాడు.  భారత దేశ చరిత్ర మీద, భారత దేశంలో ఉన్న విద్యావ్యవస్థ మీద, భారత దేశ ప్రజల పట్ల కాని ఈ రోజు ఆయనకు ఉన్న ఉద్దేశ్యం, ఆయన   మనసులోని మాట ఎలా బయట పెట్టాడో  అందరూ గమనించండి అధ్యక్షా.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఎవరినో అవమానపరచాలని కాని పిల్లలను కించపరచాలనే ఉద్దేశ్యము కాని నాకు లేదు.  మన దేశంలో పిల్లలు చాలామంది బాగా చదువుకుంటున్నారు.  కొంతమంది పిల్లలు విదేశాలకు వెళ్లే పరిస్థితి ఉంది.  కొంతమంది పిల్లలు చెడిపోయే పరిస్థితి వస్తుంది.  ఇప్పుడే మంత్రిగారి అబ్బాయి ఎయిర్‌పోర్టులో లిక్కర్ తీసుకువస్తూ పట్టుపడ్డారు.

అటువంటివి జరగకుండా ఉండాలని, ఆయన నా గురించి మాట్లాడినప్పుడు చెప్పాను తప్ప ఇంకొక ఉద్దేశ్యం నాకు లేదు. వేరే శాసన సభ్యులను కించపరచాలనే ఉద్దేశ్యం కూడా నాకు లేదు.

మ.3.10

అలాంటివి జరగకుండా, ఆయన నన్ను గురించి మాట్లాడవద్దని చెప్పాను తప్ప, వేరే ఎం.ఎల్.ఏను కించపరిచే ఉద్దేశ్యం నాకు లేదు. మీ పిల్లలను బాగా చదివించండి, ప్రయోజకులను చేయండి, సమాజానికి ఉపయోగపడతారు. మీరు, మీ పిల్లలకు ఎంత ఆస్తిని ఇచ్చారనే దానికంటే బాగా వారిని బాగా చదివిస్తే, వారు ప్రయోజకులై దేశానికి, మీకు ఉపయోగపడతారు. మీకు ఒక అసెట్‌గా తయారవుతారని చెప్పాను తప్ప ఎవరినీ కించపరిచే ఉద్దేశ్యం నాకు లేదు. ఎం.ఎల్.ఏల పిల్లలు చాలా మంది బాగా చదువుకుంటున్నారు. వాళ్లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

శ్రీ కె. కన్నబాబు (కాకినాడ-గ్రామీణ): అధ్యక్షా, ఈరోజు జరుగుతున్న చర్చ చాలా సున్నితమైనది, ప్రజాప్రయోజనాలకు సంబంధించినది. సమస్య మూలాలలోకి వెళ్లకుండా, కేవలం ఇదేదో ఒక ఇన్సిడెంట్‌కి సంబంధించిన విషయం లాగ మనం మాట్లాడుకుంటే ఈ విషయాన్ని కంక్లూడ్ చేయకుండా ఓపెన్ డిబేట్ లాగ వదిలి వేసినట్లు అవుతుంది. ఈరోజు జరుగుతున్న చర్చ విషయంలో అధికారంలో ఏ పార్టీ ఉన్నా, అధికారంలో ఏ నాయకుడున్నా ఇవే ఆరోపణలు, ఇవే విమర్శలు ఎదుర్కొంటున్నారు. గౌరవ ప్రతిపక్షనాయకులు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, చాలా మంది ఈ రాష్ట్రంలో సిండికేట్లు రాజ్యం ఏలుతున్నాయని, మద్యం ఆదాయం కోసం ప్రజల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని, ఈ రాష్ట్రంలో ప్రభుత్వం మద్యం వ్యాపారి లాగ తయారయ్యిందని ఆరోపణలు చేసిన సందర్భాలున్నాయి. ఇప్పటికీ అవే ఆరోపణలు ఈ ప్రభుత్వం కూడా ఎదుర్కొంటుంది. దీనికి కారణం కేవలం పాలసీలో ఉన్న లోపాలు. మద్యం విధానంలో ఉన్న లోపాల వల్ల, మద్యం అమ్మకాలను ఆదాయ వనరుల్లాగా ప్రభుత్వాలు చూడడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. ఈ ఆంధ్రప్రదేశ్‌ను మధ్యాంధ్రప్రదేశ్ అని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు మాట నిలబెట్టుకోలేదని, ఇలాంటి చాలా రకాలైన విమర్శలు గతంలో వచ్చాయి. దీనిపైన అప్పట్లో ప్రతిపక్ష పార్టీలు అప్పుడున్న ప్రభుత్వం పైన పుస్తకాలు వేశాయి. 1997 మార్చి 20వ తేదీన, ''సంపూర్ణ మద్య నిషేధం అమలులో మేము విఫలమయ్యాము'', ''రాష్ట్ర హితం కోసం మేము నిషేధాన్ని ఎత్తివేస్తాం'', ''చీప్ లిక్కర్‌ని ప్రవేశపెట్టాము'', ''సారా మీద నిషేధాన్ని తొలగించబోము'', ''షాపులను పరిమిత వేళల్లో అనుమతిస్తాము'', ''బహరంగ ప్రదేశాలలో మద్యాన్ని తాగనివ్వము'', ''వచ్చే డబ్బును అభివృద్ధి కార్యక్రమాలకు మేము వెచ్చిస్తామని'' అప్పటి తెలుగుదేశ ప్రభుత్వం అధినేతగా ఉన్న వ్యక్తి ప్రకటించినట్లుగా మనకి ఒక డాక్యుమెంట్ ఉంది. 2003 సంవత్సరంలో, అంటే అప్పటికే ఈ రాష్ట్రంలో సంపూర్ణ మద్య నిషేధం ఫెయిల్ అయ్యింది. దాని వల్ల బూట్‌లెగ్గర్స్ వస్తున్నారు. దాని వల్ల పెద్ద ఎత్తున

ఆక్రమణదారులు వచ్చి అక్రమ మార్గంలో మద్యాన్ని, సారాని తీసుకొచ్చి ఈ రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చేస్తారని ఆరోపణలు రావడంతో ఆ విధానాలను మార్పు చేసినా పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. సిండికేట్ విధానం ద్వారా రాష్ట్రంలో మద్యం వ్యాపారులు మద్యపానం సేవించే వారి జేబులు కొల్లగొడుతున్నారు. సంపూర్ణ మద్య నిషేదం ఎత్తివేసిన నాటి నుండి ఇప్పటి వరకు రెండు పద్ధతులు అవలంభించడం జరిగింది. ఓపెన్ ఆక్షన్ సిస్టమ్ లేదంటే ఆ తరువాత వచ్చిన సిస్టమ్‌ని మార్చడం ద్వారా మద్యానికి సంబంధించిన వ్యవహారంతో రాష్ట్రంలోని ప్రజాప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన డాక్యుమెంట్స్ ఉన్నాయి.

అధ్యక్షా, 1999 సంవత్సరంలో "మద్యం సిండికేట్లు రాష్ట్ర ఖజానాకి తూట్లు" అని ఒక ఆర్టికల్‌ను నేను ఈ సందర్భంగా ప్రస్తావిస్తాను. ఈ ఆర్టికల్‌లో చాలా క్లియర్‌గా ఉంది. ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న షాపులన్నీ సిండికేట్ల నీడలోకి వచ్చేందుకు అటు లైసెన్సుదారులకు, సిండికేట్ల మధ్య బేరసారాలు సాగించి, రాజీ కుదిర్చి పెద్ద మొత్తంలో ఎక్సైజ్ అధికారులు లాభపడ్డారని చెప్పుకుంటూ ఆ రోజు కూడా ఇలాంటి ఆరోపణలు వచ్చాయి. నేను ఎందుకు ఈ విషయాన్ని ప్రస్తావిస్తున్నానంటే నాయకుల మీద, ప్రజాప్రతినిధుల మీద ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. "మద్యం స్మగ్లర్ల జాబితాలో దేశం ఎం.పి, ఇద్దరు ఎం.ఎల్.ఏలు" ఇలాంటి ఆరోపణలు వచ్చాయి. వీటిల్లో ఎంత నిజం ఉంది, ఎలాంటి ప్రచారం జరిగింది, పత్రికలలో ఎలాంటి వార్తలు వచ్చాయనేవి పక్కన పెడితే, ఇలాంటి ఆరోపణలు ప్రతి రాజకీయ నాయకుడు, ప్రజాప్రతినిధి ఎదుర్కొనవలసి వస్తున్న దుర్గతి ఈ రాష్ట్రంలో ఉంది. " మద్యం అమ్మకాలలో వంద కోట్ల కుంభకోణం" , "మందు బాబుల నిలువు దోపిడి" - ఇవి మైసూర రెడ్డి గారి ఆరోపణలు. మైసూరా రెడ్డి గారు ఇప్పుడు తెలుగుదేశం ఎం.పిగా ఉన్నారు. ఆ రోజు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఆయన చంద్రబాబు నాయుడి గారి మీద ఈ ఆరోపణలు చేశారు. నేను ఎందుకు చెబుతున్నానంటే, మనం మద్యం పాలసీని మార్చకుండా, ఆరోపణలు, ప్రత్యారోపణలు, నిందారోపణలతో, ఈ సభను వేదికగా చేసుకొని, ఒక రోజో, రెండు రోజులో, పది రోజులు డిస్కస్ చేసి మళ్లీ ఆ తరువాత మొదటికి వస్తే ప్రజలకు, ప్రజా ప్రయోజనాలకు కచ్చితంగా విఘాతం కలుగుతుంది. నేను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని ఒక కోరిక కోరుతున్నాను. మంచికో, చెడుకో ఒక డిబేట్ స్టార్ట్ అయ్యింది. ఈ డిబేట్‌ను అర్థాంతరంగా ఆపడం కాదు. ఈ రాష్ట్రంలో భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, మద్యం పాలసీని, సక్రమ విధానంలో మద్యం విక్రయాలు ఈ రాష్ట్రంలో జరగవలసి వస్తే, అది ప్రజలకు గాని, ప్రజల ఆరోగ్యానికి అతి తక్కువ హాని జరిగే విధంగా మార్పు చేయాలని కోరుతున్నాను. ఇక్కడున్న శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు గ్రామాలలోకి వెళ్లినప్పుడు ఇరవై ఏళ్లు నిండకుండానే వైధవ్యం సంప్రాప్తించిన ఆడపడుచులు కనిపిస్తున్నారు. చిన్న చిన్న పిల్లలుంటున్నారు. భర్త వ్యసనపరుడు కావడం వల్లో, మరో వ్యవహారం వల్లో వాళ్లు చనిపోతే దిక్కూమొక్కూ లేని కుటుంబాలను ఈ రాష్ట్రంలో మనం చూస్తున్నాము. మన పాలసీ పైన, పాలసీలో ఉన్న లోపాల పైన చర్చించవలసిన అవసరం ఉంది. ఆ రోజు సంపూర్ణ

మద్యపాన నిషేధాన్ని ఎత్తివేయడానికి చాలా కసరత్తు ఈ రాష్ట్రంలో జరిగి ఉంటుంది. ప్రభుత్వంలో విమర్శలు వస్తాయి. ఆ విమర్శలు రాజకీయంగా జీవితాంతం ఎదుర్కోవలసి వస్తుందని తెలిసినా కూడా బహుశ : ఆ నిర్ణయం తీసుకున్నారంటే అంతటి ప్రమాదకర పరిస్థితులు మద్యనిషేధం వల్ల ఈ రాష్ట్రంలో ఉత్పన్నమవుతున్నాయనే ఉద్దేశ్యంతో తీసుకొని ఉంటారని నేను భావిస్తున్నాను. ఆ తరువాత తీసుకొచ్చిన పాలసీ ఎంతవరకూ సమర్థవంతంగా ఉంది? ఎప్పటికప్పుడు పాలసీ మీద రెవ్యూ జరుగుతోందా మన రాష్ట్రంలో? ఎందుకు జరగడం లేదు? బెల్టు షాపులని కొత్తగా ఒక పదం వచ్చింది. ఆ బెల్టు షాపులు అసలు షాపుల కన్నా ఎక్కువ విక్రయించే విక్రయశాలలుగా ఉన్నాయి. 24 గంటలూ విక్రయిస్తున్నారు. ఈ రేట్లకి సంబంధించిన తారతమ్యాలు ఇవ్వాళ కొత్తగా వచ్చినవి కావు. గత ఎనిమిది, పదేళ్లను మీరు గమనిస్తే, ఏ పత్రికలను తిరగేసినా మద్యం మీద డిబేట్ జరిగినప్పుడల్లా అవే వార్తలు వస్తున్నాయి. వ్యక్తులు మారుతున్నారు, ఆరోపణలు చేసుకునే వారు మారుతున్నారు తప్ప విషయం మాత్రం అదే అధ్యక్షా. ఏలూరులో నోట్ల కట్టల కేసు అధ్యక్షా. ఒక సందర్భంలో ఏలూరులో గమేళాలు తయారుచేసుకునే కొ ంతమంది ఘర్షణ పడ్డారు. అందులో ఒక వ్యక్తి ట్రంకు పెట్టి పట్టుకొని పారిపోతుంటే ఆ ట్రంకు పెట్టెను నడి రోడ్డు మీద ఓపెన్ చేస్తే అందులో నోట్ల కట్టలు దొరికాయి. చివరికి దినవారీ కూలి పని చేసుకునే వ్యక్తులకు ఇంత సొమ్ము ఎక్కడ నుండి వచ్చిందని ఆరా తీయడం జరిగింది. అలా ఆరా తీసినప్పుడు మేము ఒక ఇంట్లో దొంగతనం చేసామని వాళ్లు ఒప్పుకున్నారు. ఆ ఇంట్లో బస్తాల కొద్దీ నోట్లున్నాయని పెద్ద చర్చానీయంశమై ఈ రాష్ట్రాన్ని కుదిపేసే విధంగా వార్తలు వచ్చాయి. అలా జరిగినప్పుడు ఎంక్వైరీ కూడా వేశారు. చివరకి దాని మూలాలను పట్టుకొని, అది ఎక్కడికో వెళ్లి ఆ తరువాత పరిణామ క్రమంలో ఒక ఎక్సైజ్ మంత్రి గారిని ఆ పదవి నుండి తప్పించడం జరిగింది. అలా పరిణామం జరిగింది. ఎందుకు నేను మాట్లాడుతున్నానంటే, వ్యక్తులు మారుతున్నారు, పార్టీలు మారుతున్నాయి, ప్రభుత్వాలు మారుతున్నాయి, వ్యవస్థ మాత్రం మారడం లేదు. పాలసీని మార్చకుండా మీరు ఎంత చర్చించినా లాభం లేదు. ఇందాక గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు చెప్పినట్లుగా ప్రభుత్వం మారి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా పాలసీని మార్చకపోతే అప్పుడు కూడా మీరు ఇదే ఆరోపణను ఎదుర్కోవలసి వస్తుంది. ఇవ్వాళ ఒక డిబేట్ స్టార్ట్ అయ్యింది. ఆ చర్చను అర్థవంతమైన దిశకు చేర్చవలసిన అవసరం ఉంది. ఏ.సి.బి రిపోర్ట్స్ లేక విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్ట్స్ ఉన్నాయి. మద్యం ధరలలో వ్యత్యాసాల వల్ల ఈ రాష్ట్రంలో ఒక్క సంవత్సరంలో రూ.200 కోట్ల ఆదాయం ప్రభుత్వం కోల్పోయిందని విజిలెన్స్ రిపోర్ట్ ఇచ్చింది. అప్పుడున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమీషనర్ ప్రభుత్వానికి ఒక కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్ ఇచ్చారు. తరువాత దీని మీద చాలా చర్చ జరిగింది. దీనిలో ఒక వాఖ్యానాన్ని నేను ఈ సందర్భంగా చదివి వినిపిస్తాను.

The action of the Sub Committee in arriving at basic procurement prices without taking cognizance of the prices prevailing in neighbouring States had definitely caused the exchequer clearly and we have conferred undue advantage to the suppliers.

విధానాలలో, మనకున్న నిఘా వ్యవస్థలో ఎక్కడో లోపాలున్నాయి. ఆ లోపాల వల్ల మనకున్న ఎక్స్‌ఛెకర్ అనేది ప్రతిసారి నష్టపోతుంది. ఇప్పుడు కూడా ఉంది. ఇంతకు ముందు పెద్దలు ఆందోళన చెందిన విషయంలో ఏమి ఆక్షేపించవలసిన విషయం లేదు. డిబేట్ జరుగుతుంది.

మ.3.20

అయితే దీనిలో ఒక అభ్యంతరకర విషయం ఉన్నది. మద్య నియంత్రణపై మనం చర్చించుకోకపోతే రేపు మార్చి లోనో, ఏప్రిల్ లోనో, మే లోనో పాలసీ మార్చే రోజులు వస్తున్నాయి. ఆ లోపు ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడానికి ఇంకొంత సమయం ఉంది కాబట్టి సమస్యలు రాకుండా చూసుకోవాలి. మద్యం పైన చర్చ జరిగింది. ఇది అర్థవంతమైన చర్చగా మారింది. ప్రజాప్రతినిధుల మీద నిందలు కొత్త కాదు. పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధుల మీద ఆరోపణలు వస్తున్నాయి, పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. ఇవన్నీ గతంలోనూ ఉన్నాయి. "శాసనసభ్యులా, చీకటి రాజులా" అని వార్తలు వస్తున్నాయి. ఇలాంటివన్నీ రావడంతో ప్రజల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నాం. ప్రజల ముందు తల దించుకొనే పరిస్థితి ఇవాళ ప్రజాప్రతినిధులకు వస్తుంది కాబట్టి దయచేసి నేను ముఖ్యమంత్రి గారిని, ప్రధాన ప్రతిపక్ష నాయకులను కోరేదేమంటే, పాలసీ మార్చవలసిన అవసరముంది, దాని మీద చర్చ జరిగే విధంగా మీరు నిర్ణయాలు తీసుకోండి. మాలాంటి శాసనసభ్యులను అవసరమైతే భాగస్వాములను చేయండి. ప్రజాప్రతినిధులుగా మేమందరం కూడా సహకరిస్తాం. కొంచెం ఆవేశకావేశాలు తగ్గించుకొని ప్రజాప్రతినిధులపై ఆరోపణలు వచ్చినపుడు, వాటి గురించి ఒక కన్‌క్లూజన్‌కు వచ్చే విధంగా పాలసీ మార్చడానికి, భవిష్యత్తులో ఇటువంటి జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలి, మద్య నియంత్రణకు చర్యలు చేపట్టాలి. మద్య నియంత్రణ తీసుకరాకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయి. 18 సంవత్సరాలు నిండని వారికి కూడా మద్యం అమ్ముతున్నారు. వయసు తక్కువ ఉన్న వారు మద్యం సేవించి ఆ మత్తులో కారు తీసుకెళ్లి వేగంగా నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. కాబట్టి మద్యం సేవించడానికి, ప్రమాదాలు జరగడానికి ఒక లింక్ ఉంది. అవసరమైతే ఉన్నత స్థాయిలో శాసనసభ కమిటీని నియమించి పాలసీ ఎలా ఉండాలి, ఈ రాష్ట్రాన్ని మద్యం లేకుండా ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలని అనే ఆలోచన చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా గత ఏడాది కోనసీమలోని అమలాపురంలో కల్తీ మద్యం తాగి కొంత మంది చనిపోయారు. ఇటీవల కృష్ణా జిల్లా మైలవరంలో కల్తీ మద్యం సేవించి మృతి చెందిన సంఘటన చూశాం. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేయాలి. ఇలాంటివి జరిగినపుడు మనమందరం ఆవేదన చెందుతున్నాం, తరవాత పరిస్థితులు మామూలైపోతున్నాయి. జరిగే

సంఘటనలు జరుగుతున్నాయి. ఎక్స్‌గ్రేషియా ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదు. ఇపుడు మంచి నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు ప్రతిపక్ష పార్టీల నుంచి కూడా తీసుకొని ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, 1946లో ఆంధ్ర రాష్ట్రంలో సంపూర్ణ మద్య నిషేధం అమలులో ఉంది. కానీ ఆ తరవాత ముఖ్యమంత్రిగా వచ్చిన కాసు బ్రహ్మానందరెడ్డిగారు మద్య నిషేధాన్ని ఎత్తివేసి అబ్కారీ విధానాన్ని ప్రవేశపెట్టారు.

శ్రీ దానం నాగేందర్: అధ్యక్షా, మొదటగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కిషన్ రెడ్డి గారికి చాలా సేపటి తరవాత అవకాశం వచ్చినా మీరు నాకు మాట్లాడేందుకు అవకాశమిచ్చారు. ఇపుడు గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడిన తరవాత బయటికి వెళితే కొంత మంది నాకు ఫోన్ చేశారు. అదృష్టవశాత్తో, దురదృష్టవశాత్తో ఆయన ఇన్ని సంవత్సరాలు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, ఏదైనా డెరొగేటరీ గానీ, అన్‌పార్లమెంటరీ గాని మాట్లాడితే చేయవచ్చు. వారు మాట్లాడిన మాటలు విని కొంత మంది హర్ట్ అయి ఫోన్ చేశారు. I just thought let me bring it to the notice of the august House. బయటికి వెళ్లినపుడు వారు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు గారు దేశ రాజకీయాలను ఫింగర్ టిప్స్ మీద ఆడించిన వ్యక్తి, ఆయనకు పేట్రియాటిజం ఉందని అన్నారు. On behalf of them, I request the Hon'ble Leader of the Opposition to speak with responsibility and maturity. ఆయన రెస్పాన్సిబుల్ సిటిజెన్‌గా మాట్లాడితే, బాగుంటుందని అంటున్నారు. We want a responsible Opposition.

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, మద్యం సేవించడం సామాజిక సమస్యగా మనం భావించాలి. ఒక వైపు మద్యం సిండికేట్లు, మద్యానికి సంబంధించిన అక్రమాలు, అవినీతిపై చర్చ జరుగుతున్నది. ఇది ఖచ్చితంగా, కఠినంగా ఉక్కు పాదంతో అణచివేయాల్సిన అవసరముంది. మౌలిక సమస్యలను వదలిపెట్టి మనం ఈ రోజు సిండికేట్ల గురించి ఆలోచిస్తున్నాం తప్ప వ్యవస్థ ఎటు పోతుంది, పేద ప్రజలు గానీ, సామాన్య ప్రజలు గానీ, యువతగానీ మద్యం కారణంగా ఎలా బలైపోతున్నారని రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న విషయాలను దృష్టిలో పెట్టుకోకుండా మద్యానికి బానిసలవుతున్న కారణంగా ప్రభుత్వం ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నా దానికి పదింతలుగా వ్యవస్థ నాశనమవుతున్నది. తాత్కాలికమైన కొన్ని సంక్షేమ కార్యక్రమాల కోసం మద్యం అమ్మకాలకు టార్గెట్లు పెట్టి పోషించవచ్చు కానీ ఎంతో నష్టపోతున్నాం. మెదక్ జిల్లాలో వేలాది మంది మహిళలు మద్యం కారణంగా భర్తలు చనిపోయి, అనారోగ్యానికి గురై,

ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు. హైదరాబాదు నగరంలోని అనేక మురికివాడలలో వందలాది మంది ప్రజలు మద్యానికి బానిసలై చనిపోవడంతో పిల్లలు అనాథలవుతున్నారు. మద్యం సిండికేట్లకే ఈ ప్రభుత్వం పరిమితం కాకుండా మద్యం నియంత్రించే విషయంలో చర్చ జరగాలి. ఏసీబీ నివేదికలోని పూర్తి వివరాలు బయటపెట్టి దోషులకు శిక్షపడే విధంగా, వారిని సామాజికంగా వెలివేయాలి. మద్యం వలన పేద కుటుంబాలు నాశనమవుతున్నాయి, బాల కార్మిక వ్యవస్థ పెరిగిపోతున్నది. అనేక మంది పేద మహిళలు వ్యభిచార వృత్తిలోకి బలవంతంగా నెట్టబడుతున్నారు. నేరాలు, హత్యలు జరుగుతున్నాయి. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన నిత్యం దారుణాలు జరుగుతున్నాయి. మద్యం షాపులకు, బార్లకు పేపర్ల మీదనే నిబంధనలు, నియమాలున్నాయి. దీనికి సంబంధించి మార్పు రావలసిన అవసరముంది.

మద్య నియంత్రణ విషయంలో ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా ఆలోచించి సభా సంఘం నియమించి అధ్యయనం చేసి ఏ రకంగా మద్య నియంత్రణ సంబంధించి చర్యలు తీసుకోవాలో పరిశీలించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఉదార స్వభావంతో ప్రభుత్వానికి నష్టం జరుగుతున్నా, ప్రభుత్వ ఆదాయం తగ్గుతున్నా రాష్ట్ర అభివృద్ధి కోసం ఈ రాష్ట్రంలోని పేద బడుగు, బలహీన వర్గాలు, యువత అభివృద్ధి కోసం మద్య నియంత్రణ చేసేందుకు ముందుకు రావలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మన రాష్ట్రంలో అనేక రకాల నియమాలు పెట్టుకొన్నాం. భారతదేశంలో ఢిల్లీ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో ఎక్సైజ్ పాలసీ ఉంది. ప్రభుత్వమే అక్కడ మద్యం షాపులు నిర్వహిస్తుంది. రాష్ట్రంలో దశల వారీగా మద్య నియంత్రణ విధించేందుకు చర్యలు తీసుకోవాలి. మద్యం అమ్మకాలను ఆదాయ వనరులుగా చూడకూడదని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మద్య నిషేధ శాఖను మద్యం పోషించే శాఖగా చేయవద్దని కోరుతున్నాను. ఇది మద్య నిషేధ శాఖ. కానీ ఈ శాఖను మద్యాన్ని పోషించే శాఖగా మార్చారు కాబట్టి మద్య నిషేధ శాఖగా మనం ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. శాఖ పేరును కూడా మద్య నియంత్రణ శాఖగా మార్పు చేయాల్సిన అవసరముంది.

మ.3.30

రాష్ట్రంలో రెండు లక్షల బెల్టు షాపులున్నాయి. గతంలో రాజశేఖర్ రెడ్డి గారు ఈ సభలో అనేక సార్లు ఖచ్చితంగా బెల్టు షాపులను తొలగిస్తాను, అందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. కానీ ఆరోజు నుంచి ఈ రోజు వరకూ బెల్టు షాపులు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. ప్రభుత్వం మద్య విమోచన కమిటీ ఒకటి ఏర్పాటు చేసింది. ఆ కమిటీని కూడా పూర్తిగా రద్దు చేసారు. మద్య విమోచన కమిటీ అనేది మద్యపానం వల్ల కలిగే నష్టాలను ప్రజల్లో ప్రచారం చేయడం కొరకు ప్రభుత్వ ఖర్చుతో పనిచేసేది. ఆ కమిటీ ఇప్పుడు పనిచేయడం లేదు. కాబట్టి ఆ కమిటీని కానిస్టిట్యూట్ చేయవలసిన

అవసరం ఉంది. రూ.8/-లతో ఉత్పత్తి అయ్యే చీప్ లిక్కర్ ఈరోజు రూ.80/-లకి అమ్ముతున్నారు. దీన్ని పేద తరగతి, మధ్య తరగతి ప్రజలకు అమ్ముతూ ఆ డబ్బును వెల్ఫేర్ యాక్టివిటీస్‌కు ఖర్చు పెడుతున్నామని చెబుతున్నారు. ఎయిడ్స్ అనేది భయంకర వ్యాధి కాబట్టి ప్రభుత్వం ఎయిడ్స్ నియంత్రణ కొరకు ఖర్చు పెడుతున్నది. కానీ ఎయిడ్స్ వల్ల చనిపోయే వారి కంటే మద్యపానం వల్ల ఎక్కువ మంది చనిపోతున్నారు. ఐదారు మంది మద్యానికి బానిసై చనిపోయిన వారి అంత్యక్రియలకు నేను ఈ మధ్య వెళ్లాను. వాళ్ల కుటుంబ సభ్యులు మావాడు మద్యానికి బానిసై, ఆరోగ్యం పాడై చనిపోయాడని ఏడుస్తున్నారు. కాబట్టి ఎయిడ్స్ మీద ఎంత ఖర్చు పెడుతున్నామో అలాగే మద్యపానాన్ని నియంత్రించడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది.

అవినీతి తగ్గాలంటే, సిండికేట్లు పోవాలంటే, MRP రేట్ల కంటే ఎక్కువకు అమ్మేవారిని నియంత్రించ వలసిన అవసరం ఉంది. అందుకే బడి, గుడి, ఆసుపత్రి నివాస ప్రాంతాలకు దూరంగా మద్యపాన షాపులను పెట్టాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. శ్రీమతి ఇందిరా గాంధీ గారు మద్యపానంకి సంబంధించి 12 అంశాలను పెట్టారు. ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం, ఇంటింటా సౌభాగ్యం అంటున్నది. కాబట్టి ఇందిరా గాంధీ గారు పెట్టిన 12 అంశాలను ఈ రాష్ట్రంలో మద్యం నియంత్రణ కొరకు ముఖ్యమంత్రి గారు అమలు చేయాలని నేను కోరుతున్నాను. మీకు ఇందిరా గాంధీ గారి మీద ఏ మాత్రం ప్రేమ ఉన్నా, ఆమె సిద్ధాంతం మీద మీకు ఏ మాత్రం అవగాహన ఉన్నా ఆమె పెట్టిన 12 అంశాలను మద్య నియంత్రణ కొరకు ఈ శాసన సభలో ముఖ్యమంత్రి గారు ఇందిరా గాంధీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నానని ప్రకటించాల్సిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: On clarifications please.

శ్రీ జి.కిషన్ రెడ్డి ః అధ్యక్షా, ఇంత వరకూ ప్రజలకు సంబంధం లేని అంశాల మీద తిట్టుకున్నారు. ప్రజలకు అవసరం లేని చర్చ జరిగింది. ఇప్పుడు నేను మద్యపాన నియంత్రణ కొరకు ఈ ప్రజలకు, ఈ రాష్ట్రానికి అవసరమైన సూచనలిస్తున్నాను తప్ప నేనక్కడా ఆరోపణలు చేయడం లేదు.

మిస్టర్ స్పీకర్ ః సూచనలు మాత్రమే ఇవ్వండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి ః ఇది ఇందిరా గాంధీ ప్రభుత్వం, ఇంటింటా సౌభాగ్యం అనే నినాదంతో బయట బోర్డులున్నాయి. కాబట్టి ఇందిరా గాంధీ గారి ఆశయాలను అమలు చేయడం కోసం ఆమె ప్రవేశ పెట్టిన ఈ పన్నెండు అంశాలను చెబుతున్నాను.

(1) మద్యపానాన్ని ప్రోత్సహించే వ్యాపార ప్రకటనలను పూర్తిగా నిలిపి వేయాలి.

(2) హోటళ్లు, హాస్టల్స్, రెస్టారెంట్లు, క్లబ్‌ల సమావేశాల్లో మద్యపాన సరఫరా ఆపాలి.

(3) కార్మికులను మద్యపాన దురలవాట్లకు దూరంగా ఉంచడానికై పారిశ్రామిక ప్రాంతాలలో, నీటి పారుదల తదితర అభివృద్ధి

ప్రాజెక్టులకు సమీపంలో మద్యం దుకాణాలను పెట్టరాదు.

(4) పట్టణాలలో, గ్రామాలలో, జాతీయ రహదార్లకు, నివాస ప్రాంతాలకు, విద్యా సంస్థలు, ధార్మిక సంస్థలు, కార్మిక వాడలకు

సమీపంలో మద్యం దుకాణాలు పెట్టరాదు.

(5) వివిధ ప్రాంతాల్లో జీతాలు చెల్లించే రోజున సమగ్ర మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలి.

(6) మోటార్ డ్రైవర్లు, పైలట్లు డ్యూటీల్లో ఉన్నప్పుడు మద్యం సేవించకుండా ఖచ్చితంగా నిఘా ఉంచాలి, నిబంధనలను

ఉల్లంఘించిన వారి లైసెన్సులను దీర్ఘకాలంగా రద్దు చేసి, కఠిన శిక్షలను విధించాలి.

(7) ప్రభుత్వ యాజమాన్యంలోని పరిశ్రమలు తదితర తరగతులకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు బహిరంగంగా గానీ, విధి

నిర్వహణలో గానీ మద్యం సేవించిన ఎడల వారిని కఠినంగా శిక్షించాలి.

(8) కేవలం ఎక్సైజ్ సుంకం ఆదాయాన్ని పెంచుకోవడం కోసం దేశంలో ఎక్కడా కొత్తగా మద్యం దుకాణాలు పెట్టకూడదు.

(9) నూటికి నూరు శాతం ఎగుమతి చేయడానికి నిర్దేశించిన సందర్భాల్లో తప్ప మద్యాన్ని తయారు చేసే పరిశ్రమలకు కొత్తగా

లైసెన్సులు ఇవ్వకూడదు.

(10) నేరస్థులను తీవ్రంగా శిక్షించడానికి వీలుగా ప్రస్తుతం ఉన్న శాసనాలను పటిష్టం చేయడం, అవసరమైతే పోలీస్ నిఘా

విభాగాలను ఏర్పాటు చేసి మద్యపాన నియంత్రణను అమలు చేయాలి.

(11) మద్యపాన దూరాచారం గురించి అధికార సంస్థల ద్వారా, అనధికార సంస్థల ద్వారా ప్రచారం చేయాలి.

ఇవన్నీ పాటించాలని ఇందిరా గాంధీ గారు చెప్పారు. మద్యం సిండికేట్లు ఏవైతే ఉన్నాయో ఆ సిండికేట్ల విషయం కూడా శ్రీమతి ఇందిరా గాంధీ గారు తమ చివరి అంశమైన పన్నెండవ అంశం గురించి చెప్పారు. కాబట్టి ఈరోజు ఈ సిండికేట్‌లో ఎవరన్నా భాగస్వాములైతే , ఏ శాసన సభ్యుడు గానీ, ఏ ప్రజా ప్రతినిధి గానీ, ఏ మంత్రి గానీ సిండికేట్‌లో భాగస్వామి అయితే శ్రీమతి ఇందిరా గాంధీ గారు తమ పన్నెండవ అంశంగా ఈ క్రింది విషయం చెప్పారు.

(12) ప్రజాభిప్రాయానికి ప్రాతినిధ్యం వహించే నాయకులు తమ వ్యక్తిగతమైన ఆదర్శ ప్రవర్తన ద్వారా ఇతరులకు

అనుసరణీయంగా ఉండాలి.

కాబట్టి ఈ పన్నెండు అంశాలను అమలు చేయడం కోసం మీకు అధికారం ఉంది కాబట్టి ఒక హౌస్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మద్యాన్ని ప్రజల మీద రుద్ది ప్రజల ఆరోగ్యాన్ని, ప్రజల ఆర్థిక శక్తిని కొల్లగొడుతున్న ప్రభుత్వ విధానం ఏదైతే ఉందో దాన్ని పూర్తిగా ఆపే శక్తి మీకుంది కాబట్టి ఒక హౌస్ కమిటీని నియమించాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈరోజు వ్యవస్థ పాడైపోతున్నది. ఈ రోజు పండుగలను చూస్తుంటే మద్యాన్ని త్రాగడమే లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. హైస్కూలు పిల్లలు త్రాగుతున్నారు. కాబట్టి మద్యపానాన్ని నియంత్రించడానికి ముఖ్యమంత్రి గారు ముందుకు రావాలి. మీరు కూడా ముందుకు రావాలి. మీరిద్దరూ యువకులు కాబట్టి ముందుకు వచ్చి మద్యపాన నియంత్రణ కోసం కఠినమైన చట్టాలను తీసుకు రావాలి. ఇందిరా గాంధీ గారు చెప్పిన పన్నెండు అంశాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి గారు చెప్పాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Hon'ble Speaker Sir, before I speak on the multi-crore Liquor Scam, I would like to give a brief background.

For long Andhra Pradesh has been called a land of scams. Irrespective of the party in power, Governments and politicians in the State got embroiled in various Scams. Whether it was the Congress in the past or now and whether it was the Telugu Desam in power till Eight years ago, scams have been a regular feature of our politico administrative culture.

There have been umpteen Inquiries and probes by the Anti Corruption Bureau, Central Bureau of Investigation, Vigilance and Enforcement Department, House Committees, Judicial Inquiry Commissions, A.P. Lokayukta, besides A.P. High Court and Supreme Court cases, into many of these scams. The list is quite long and I need not recall the details which are well known to many of my colleagues in this august House. In recent years, newspapers and T.V. news channels are going to town with one scam or the other surfacing every other day.

మ.3.40

There is no doubt that many of these scams have been flourishing due to the politician-bureaucrat-busineeman-contractor nexus. In the recent past, the State has witnessed lot of fireworks on account of court cases and CBI, ACB and other probes into various issues ranging from the aborted Vokswagen deal to Jalayagnam contracts, land allotments for SEZs and other ventures, mining leases and illegal iron ore mining, disproportionate assets of some high-profile political leaders who have swapped treasury and opposition benches etc.,

I don't like to take any names nor do I want to cast aspersions on anyone since the judicial dictum says: "everyone charged with a criminal offence shall be presumed innocent unless proven guilty."

Also, liquor syndicates, liquor barons and liquor contractors have been part and parcel of State Politics for decades. Liquor barons and contractors have adorned high offices in the State, right from Zilla Parishad Chairman's posts to Ministerial berths in the State Cabinet. Some of them were elected to the State Legislature and the Parliament. Instances are there wherein a liquor contractor became Endowments Minister and a liquor baron headed a high-profile temple Trust Board. No district and no region of the State can claim immunity from the influences of the liquor lobby on local politics.

Moreover, Andhra Pradesh holds the dubious distinction of clamping and lifting prohibition whenever it suited the powers-that-be. I was glancing through the Statement of Excise Demand No. VI 2011-12 when I found the background of our 'prohibition policy'. Prohibition was in force in Seemandhra area during the British rule from 1937 through the Andhra State (1953-1956) and even after the formation of Andhra Pradesh. Prohibition was lifted in Seemandhra area from November 1, 1969. I am told that the then Chief Minister Shri Kasu Brahmananda Reddy made the announcement on lifting of Prohibition on October 2, 1969, which was incidentally the Gandhi Jayanthi day and coincided with the birth centenary of Mahatma Gandhi.

After N.T. Rama Rao became the Chief Minister, his Government had introduced Varuna Vahini Scheme in 1986-87. A.P. Beverages Corporation was established in 1986 as a fully owned undertaking of the Government, with the main objective of supplying hygienic packed arrack (bottled arrack) to the poor people. The Corporation had set up 22 arrack bottling plants at various district locations at a cost of Rs. 32.65 crore. Later, the arrack bottles were replaced with arrack sachets. At that time, the Congress, which was in the Opposition, had raised a hue and cry about the "Varuna Vahini Scam" linking it to an arrack baron from Tamil Naidu.

Varuna Vahini flourished for about six years from January, 1987 till September 1993 when the Kotla Vijayabhaskar Reddy Government banned sale of arrack in the entire State. Arrack ban was first imposed in Nellore District from April 1993 after NTR backed the anti-arrack movement launched by women. Sale of IMFL was, however, continued. NTR regained power in 1994 on the slogan of total prohibition and imposed total prohibition, except on toddy, in the State from 16 January, 1995.

To quote from the Statement on Excise Demand, "however, taking into account the experience gained in implementing total prohibition and the growing menace of illicit liquor and smuggling of liquor from across the borders, the Government took a decision to permit sale of Indian Made Liquor and Beer from Arpil, 1997." To put the record straight, it was Chandrababu Naidu Saab who partially lifted prohibition months after re-imposing the ban of the People's War Group of Naxalites.

During the short tenure when total prohibition was in force, four Prohibition and Excise Commissioners were changed in quick succession and they included Jannat Hussain and A.K. Mohanty. In fact, Mohanty had submitted a report on the menace of illicit liquor and smuggling of liquor from across the borders and named many leaders, including legislators at that time, as the kingpins behind this racket. Moreover, within this short period, lakhs of persons were booked, arrested and jailed for smuggling and illicit consumption of liquor.

The moral behind citing this history is that both Congress and Telugu Desam imposed and lifted prohibition at their convenience, without caring for the lives and livelihood of people. Other parties too, adopted opportunistic stance on the issue of

prohibition, demanding its imposition sometimes and tacitly supporting its withdrawal on some other occasions. It is only our party – the MIM – that has maintained a consistent stand on the issue of prohibition. We have always opposed the consumption of liquor and campaigned for total prohibition from public platforms.

As MIM President, Legislator and MP, my father Salar-e-Millat Janab Sultan Salahuddin Owaisi lent support to anti-liquor movements whenever these surfaced in the State. He had attended the Aikya Vedika Meeting convened by Ramoji Rao Saab when the anti-arrack Vedika Meeting convened by Ramoji Rao Saab when the anti-arrack movement peaked in the State in 1992. Similarly, Janab Asaduddin Owaisi, when he was Member of this august House, had fully supported NTR when he imposed total prohibition. He had stoutly opposed when Chandrababu Saab partially lifted prohibition in 1997.

I am also campaigning for prohibition in this august House since 2004. It was in this context that, when the no-trust motion against Chief Minister Kiran Kumar Reddy Saab was debated in this House on December 5 last year, I was the first one to raise the issue of the menace posed by the liquor mafia. I quote from my speech “A liquor mafia seems to be taking firm roots in the State these days, with some powerful persons forming or controlling syndicates of liquor outlets in various districts. If the liquor mafia is not controlled in time, this may pose a big threat to the Chief Minister and the State Government in the near future. Like the legendary liquor and drug mafias of New York and Chicago, the liquor mafia is flexing its muscles in the State.”

I had also pointed out that “they are making quick money by resorting to sale of liquor on much higher prices than the printed MRP mandated by the Government. In one district alone, they are said to be raking in Rs. 600 crore a year through this modus operandi. Their operations are similar to the mining and land mafias and the powers-that-be would be playing with fire if these trends are not curbed immediately.

I went on to add that “Our Party has always pleaded for total prohibition on all kinds of liquor – arrack and IMFL and other cheap liquors – but, after imposing prohibition in 1993-94, the successive Congress and TDP Governments not only lifted the ban on IMFL but also actively promoted the liquor consumption in the State. Now that liquor consumption has become a necessary evil, we support the Government’s move to increase the levy of excise duty on IMFL and beer from 85 per cent to 100 per cent as well as rise in VAT on IMFL and beer from 70 per cent to 100 per cent. These twin measures I had pointed out, would yield an additional revenue of Rs. 4,000/- crore, which would be sufficient to fund the new or modified schemes launched by the Chief Minister, including Rajiv Yuva Kiranulu, Rs. one-a-kg rice scheme and interest waiver on loans to women’s self-help groups. At the same time, I had asked the Government to keep a close watch on the liquor mafia who are looting the tipplers by overcharging them.

Yesterday, again, I had referred to the liquor menace with these words, “Apart from land allotment and mining scams, the liquor mafia grip on the State is unfolding. Anti Corruption Bureau raids on these liquor syndicates have kicked off a storm. I may recall that I was the first to raise the issue of the liquor mafia operating in the State during my speech on the no-trust motion in December. Now, after the ACB raids, the Government has come to realize the magnitude of the loot by the liquor syndicates with the connivance of politicians, excise and police officers and media persons and the sharing of the spoils among them.

“Over 500 political leaders, including a score of members of the State Cabinet and 173 Legislators, and thousands of Excise and Police Personnel, besides many Media Persons, have been reportedly named by the liquor syndicates as recipients of

their mamools. Most of the irregularities in the liquor trade and Prohibition and Excise Department have been brought out by the Comptroller and Auditor General of India (CAG) in the report on the functioning of this Department during 2009-10. The situation has only turned worse in the last couple of years."

"Liquor mafia's operations are spread to every village and municipal ward with thousands of belt shops flourishing in the State. The turnover of AP Beverages Corporation has shot up to Rs. 10,000 crore in the first eight months of the current financial year (April-November, 2011). The annual turnover is expected to cross Rs. 15,000/- crore. Through Maximum Retail Price violations, the liquor syndicates are amassing another Rs. 15,000 crore a year."

మ. 3.50

The diary seized from a liquor syndicate in Vizag district mentions the "MRP settlement Minister" among the beneficiaries of the mamools. The "MRP Settlement Minister" is not to be confused with the "district Minister or "district in-charge Minister". Allegations have been leveled about the connections of several ministers, including three ministers handling important portfolios, with the liquor trade in the State.

The Executive Summary of the Report of the CAG on the functioning of the Prohibition and Excise Department, tabled in this House during the winter session in December 2011, says that the Prohibition and Excise Department plays the dual role of enforcing prohibition on arrack and procuring revenue through regulation of Indian Made Foreign Liquor and toddy. Duty paid on manufacture and license fee fetched through auction of sales outlets constituted 94 per cent of the revenue receipts of this department.

Though the recent recession had affected several sectors of the economy, liquor trade in the State was on a rise and revenue on this account became the second largest source of the tax receipts of the State. The Excise Revenues increased from Rs. 2,684 crore in 2005-06 to Rs. 5,848 crore in 2009-10, the CAG report noted. The report, spread over five chapters, came up with five key recommendations.

The magnitude of liquor trade can be gauged from the quantum of liquor consumption and the revenues it fetches both to the State Government and the A.P. Beverages Corporation. The State's excise revenues have shot up manifold from Rs. 887 crore in 1997-98 to Rs.8,265 crore in 2010-11. The total turnover of A.P.Beverages Corporation has gone from only R. 1,105 crore in 1994-95 to Rs.13,406 crore in 2010-11. The turnover may touch Rs. 15,000 crore this year. The Finance Minister Mr. Anam Ramanarayana Reddy has estimated the excise revenues for the next year 2012-13 to shoot up to Rs.10,820 crore from Rs. 9,014 crore in the current financial year.

Till 2005-06, Hyderabad topped the districts in liquor consumption, excise revenues and turnover of A..P. Beverages Corporation However, Rangareddy tops

the list of districts on this score from 2006-07 onwards. Other high consumption districts, which contribute substantially to excise revenues and beverages corporation turnover, are Visakhapatnam, Karimnagar, Guntur, Krishna, East Godavari, Chittoor, Warangal, Nellore, West Godavari, Nalgonda and Mahbubnagar. The remaining districts—Kurnool, Medak, Prakasam, Kadapa, Anantapur, Adilabad, Vizianagaram, Khammam, Srikakulam and Nizamabad—are fast catching up.

To quote from the statement on excise demand, "there was a sudden spurt in the excise revenue during the year 2005-06 due to fuctioning of retail liquor outlets designated as A4 shops. The levy of excise duty that dominated upto the year 2006-07 gave way to APBCL margins to top the list till 2009-10. However, the lease amount/license fee has overtaken other heads of revenue for 2010-11 as the auction of A4 shops for the lease period 2010-12 fetched lease amount with an increase of 120 per cent over that for the previous lease period."

The enormous increase in lease amount under the auction system is evident from these details. 6,586 A4 shops were auctioned for a lease amount of Rs.620 core in 2005-06. This rose to Rs. 1,648 crore during 2006-08 and again doubled to Rs.1,184 crore during 2008-10. For the 2010-12 lease period, the lease amount fetched is Rs. 6,990. crore.

There is a huge rush for the lease of A4 shops. More than 19,400 people participated in the auctions in 2008 and over 48,600 during the auctions in 2010. The excise department had to hire stadia in the district towns for conducting the auctions. Apart from liquor traders and contractors, real estate dealers and builders also joined the race for liquor shops. The government realised Rs.48 crore the sale of tender documents. Each bid was worth more than a crore of rupees.

The highest bid laws as high as Rs.5.21 crore for a shop in Nadikudi in Guntur District. The lowest bid was s. 25 lakh in Lingana village in Mahbubnagar district. In Visakhapatnam, the highest bid of Rs. 4.72 crore was made for a shop in Old Alwal area of Ranga Reddy district. Other major bids were Rs. 3.16 crore for a A4 shop in Kothapet, Rs. 2.95 crore in Bandlaguda, Rs. 2.8 crore in L.B.Nagar, Rs. 2.31 crore in Madhapur and Rs. 2.23 crore in Kukatpally.

I would like to recall what a journalist friend has written about "Liquor Pradesh", because Andhra Pradesh holds the dubious distinction of topping all the states in liquor consumption in the country. No other state—including Maharashtra, Uttar Pradesh, Bihar, West Bengal—can outbid AP's record. The decline of real estate was a major reason for the boom in liquor trade. The politicians who earlier dominated the shady real estate deals have now extended their tentacles to liquor business.

The article pointed out that “the ruling party politicians dominated in this game. But, the opposition party leaders gave a feeble but discernible competition. The faction friends within the Congress had their reflection in liquor trade war too. Many as 53 MLAs were directly involved in the liquor tenders. In many areas, other MLAs, ex-MLAs, MPs and other politicians had their say. Interestingly even the DMK legislators were involved in liquor tenders in the areas adjoining Tamil Nadu. Even the followers of ministers ran for liquor shops. The politicians mafia provides the much needed protection for the liquor trade. In turn, the liquor mafia patronized the politics.”

There had been an unprecedented increase in the bid amounts not only in the urban areas but also in rural areas. This was due to the fact that the A4 licensees are allowed to operate belt shops in the villages. The menace of belt shops is ruining village economy and making a mockery of Mahatma Gandhi, National Rural Employment Guarantee Scheme because most of the poor are squandering the money they get on liquor.

The MGNREGS is one of the flagship programmes of the UPA government. This is a centrally sponsored scheme funded by the Central government and the State Government in the ratio of 9:1 Thousands of crores of rupees have been spent on this scheme in the last few years. This is a laudable scheme but the Government should ensure that the poor who are benefited do not ruin their lives by squandering away their wages on liquor. Otherwise, the liquor syndicates may reap their bonanza from such schemes.

The mushrooming of belt shops is a not only ruining the economy of the poor and the middle class but also destroying the social fabric. Liquor consumption has become rampant among both men and women and even teenagers and youth are falling into this habit. Apart from belt shops in the rural areas, the Prohibition and Excise Department permits the A4 shop licensees to run permit rooms in places where population is 5,000 and above, except in municipalities, municipal corporations and notified tourism centres. About 470 permit room licenses were granted during 2010-12.

Bar licenses are granted in municipalities, municipal corporations and notified tourism centres, except places of religious tourism. About 1,430 licensed bars are functioning in the state with annual license fees of Rs. 400 crore. Also, 38 club licenses are issued in the state. Liquor consumption is booming because of thousands of belt shops.

Though liquor consumption is prohibited in public places, it is common to find a large number of tipplers consuming liquor right near the liquor shops, with the police and excise personnel turning a blind eye in lieu of huge mamools. These

road-side tipplers have no fear of the law and they are a nuisance for the passers-by especially girls and women. They are also turning out to be a menace for the neighborhoods due to drunken brawls and harassment of locals.

Despite our repeated protests, the excise department has been merrily allotting liquor shops right near the places of worship o all communities whether these be mosques, dargahs, temples, mutts, churches and gurudwaras. You will also find liquor shops right across schools and colleges and also near bursting homes and hospitals. You can imagine the plight of the people who have to bear with the nuisance of the tipplers, leading to law and order problems sometimes.

.

సా. 4.00

Other evils like flesh trade are flourishing alongside liquor consumption. Thousands of cases of harassment of wives and children by drunkards, resulting in sexual assaults and killings some times are reported across the State. The poor women do not go to family courts or lodge complaints with the Police on domestic violence they as are subjected to by men under the influence of alcohol.

The liquor consumption is touching the skies now. The demand for premium varieties of liquor is shooting up even as the sales of ordinary and medium varieties are also soaring. The demand for beer, especially for strong variety is growing faster than larger variety and the sales of beer peak during the summer months. Also, the liquor consumption is the highest just around the time when elections are held for panchayat raj and urban local bodies, Assembly/Council and the Lok Sabha.

Incidentally, the turnover of the liquor syndicates is higher than the annual plan outlay of the State Government for the social services sector which includes education, medical and public health, water supply and sanitation, housing, urban development, social security, nutrition, labour and employment and welfare of Scheduled Castes, Scheduled Tribes, Backward Classes, minorities and women and children.

The liquor syndicates' turnover in the State has been estimated at Rs. 30,000 crore, with Beverages Corporation raking in revenues of Rs. 15,000 crore and the syndicates making another Rs. 15,000 crore on their allowed margin plus MRP violations. The plan outlay for social services in the 2012-13 budget is Rs. 19,247 crore and the outlay for agriculture, rural development, irrigation, power, transport and other general economic services together comes to Rs. 29,688 crore. Now, it is obvious why the liquor syndicates are so powerful in the State.

I may also recall that this is not the first time that the liquor scams have been investigated by the ACB or Vigilance and Enforcement Directorate. Earlier, too, the ACB had investigated into an alleged scam, basing on the report of the CAG. A Special Anti-Corruption Bureau court had ordered investigations against the then Chief Minister, Chandrababu Saab, then Excise Minister Tummula Nageswara Rao and 69 other TDP leaders on a complaint by a Congress leader in 2003 that a loss of Rs. 500 crore was caused to the State exchequer on account of irregularities in the award of excise contracts.

I know that Chandrababu Saab has been vindicated after the AP High Court struck down the complaint and the Supreme Court dismissed the special leave petition

filed by the Congress leader. However, the matter dragged on in the courts for more than seven years till the Supreme Court threw out the SLP in July 2010.

Lot of details are coming out about the ramifications of the liquor scam and the loot indulged in by the liquor mafia as well as the quantum of money transfers to excise, police and even revenue officials, politicians and political activists and journalists and other media personnel. ACB has submitted reports to the Government and also filed first information reports on the raids conducted in various districts. Several small fry have been arrested and sent to jail and a few excise officials have been suspended. But, no action is taken against the erring police officials and politicians and syndicate kingpins.

Remand notes and diaries seized from the syndicates throw light on the quantum of mamools and the identity of those benefiting from the loot. Incidentally, those whose names are mentioned in the seized diaries include leaders and elected representatives from across the political spectrum, barring the MIM and Lok Satta Party.

It is strange to find that those who have been offering bribe s are being arrested while the alleged recipients of these mamools are left out by the ACB. Under the Prevention of Corruption Act and other anti-graft provisions, both the bribe giver and the recipient are equally liable for punishment for the offence of corruption. But, the ACB seems to treat these two categories separately as if only the syndicates and excise officials are the real mischief mongers while police personnel, politicians and media persons have only a peripheral role. This is totally unfair. Politicians, police officials and media persons are equally accountable and they cannot be allowed to go scot free.

We do not know where the ACB raids and inquiries will all lead upto. But our demand is that ACB should be given a free hand to conduct more raids, unearth incriminating material and complete thorough investigations into the liquor scam within a short time so that all those who shared the loot are brought to book by arresting and charge-sheeting them.

I may recall that almost all the successive excise ministers in the State, especially those from 1982 onwards, have found themselves in controversies. You know how these excise ministers were targeted by their political rivals when Congress and Telugu Desam shared power by turns. Some excise ministers had to quit the cabinet in the wake of the storm they faced.

To go deeper into this liquor scam, several options are available. Apart from ACB, other agencies such as Vigilance and Enforcement Department and AP Vigilance Commission can take up investigations. Other options can include inquiry by Lok Ayukta or appointment of a House Committee or even constitution of an enquiry commission. All these options have their limitations and matters can drag on for several months and may be years. Therefore, even as the Chief Minister mulls over these options, the ACB investigations should go on unhindered.

Excise and prohibition department is a virtual goldmine for real gold diggers. It may turn into a coal mine and blacken their faces if those at the helm of affairs are indiscreet in their dealings. The very nature of liquor trade is such that it fetches huge unaccounted returns to its stake-holders and patrons very quickly.

For all these reasons, we have been stressing on the successive governments time and again to enforce total prohibition and enforce it stringently so as to put down the menace of liquor once and for all. I am sorry to point out that both the Congress and Telugu Desam have only lukewarm commitment to prohibition for public consumption and they allow the liquor sales to flourish in the State.

اسپیکر صاحب! میں آخر میں یہی مطالبہ کروں گا کہ ریاستِ آندھرا پردیش میں مکمل نشہ بندی نافذ کی جانی چاہئے۔ اس کے ذریعہ سے ہم سماج میں پھیلی برائیوں کو اور بدکاریوں کو ختم کر سکتے ہیں۔ میں آپ کا بہت شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے وقت دیا۔

I thank the Speaker, Sir, for giving me this opportunity.

(ఈ సందర్భంలో గౌరవ ఉపసభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ మంచికో చెడుకో మద్యం సమస్య ఈ సభలో చర్చకు వచ్చిందన్నారు. చెడు ఏం లేదు, మంచి కోసమే వచ్చింది. ఎప్పుడైనా చెడు పెరిగినప్పుడే ఆ సమస్య ముందుకొస్తుంది, మంచి గురించి ఆలోచించడానికి ప్రయత్నం చేస్తాం. దొంగలు దొంగలు పోట్లాడుకుంటే ఊర్లో ఉన్న పెద్దమనుషుల పేర్లన్నీ బయటికొచ్చాయని అప్పుడప్పుడు పెద్దలు చెబుతుంటారు. నేను ఎవర్నీ కించపర్చాలని కాదు, సంబంధిత ఇష్యూ గురించి మనందరం ఆలోచించాలి. మహాత్మాగాంధీ గారి ఫోటో ఇక్కడున్నది. మన ప్రవర్తన, మన సభ నడుస్తున్న తీరు, మన చర్చలు, మనం చేస్తున్న పనులు, మన అలవాట్లు మొదలైనవన్నీ చూసి వారు నవ్వుకుంటున్నారు. మహాత్మాగాంధీ గారు మద్యం ఎవ్వరూ ముట్టకూడదని మన సమాజానికి, దేశానికి చెప్పారు. మనం ఉదయం లేచిన దగ్గరి నుంచి గాంధీ గారి వారసులమంటాం. కానీ బ్రాందీ వారసులుగా తయారవుతున్నాం. ఇది వాస్తవమా కాదా అనేది ఎవరికి వారు పరిశీలించుకోవాలి. గతంలో అనేక మంది పెద్దలను చూశాం. ఏదైనా ఒక మంత్రి మీద ఆరోపణ వచ్చిందంటే ఆ ఆరోపణ రుజువు చేసుకునే వరకు వాళ్లంతట వారే విజ్ఞతతో రాజీనామాలు చేసి కూడా మళ్లీ వారి మీద ఆరోపణలు లేవని రుజువు చేసుకొని తిరిగి పదవిలోకి వచ్చిన వారున్నారు. ఇప్పుడు ఆ విజ్ఞత కూడా పోయింది. మంత్రి పదవి నుంచి తొలగించే వరకు వారు వెళ్లే పరిస్థితి లేదు.

మద్యానికి సంబంధించి మనం ఆలోచించినట్లైతే మద్యం మీదనే ఎక్కువ ఆదాయం ప్రభుత్వానికి రాబట్టాలనే ఆలోచన చేయడం జరుగుతున్నది. గతంలో ఉన్న ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు కూడా అదే పద్ధతిలో చేస్తున్నారు, ఇంకా ఎక్కువ కూడా చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం కాపాడటం అనేది ముఖ్యం. ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బ తీసే ఈ మద్యం మనకు అవసరమా? మద్యాన్ని వ్యాపారం చేసి ఎక్కువ ఆదాయం రాబట్టడం అవసరమా అన్నది మనం ఆలోచించాలి. ఒక చెయ్యితో ఇస్తున్నాం, ఇంకొక చెయ్యితో లాక్కుంటున్నాం. మద్యం ద్వారా వచ్చే డబ్బులతోనే అనేక సంక్షేమ పథకాల పేరుతో రూపాయికి కిలో బియ్యం గాని ఆరోగ్యశ్రీ గాని ఇంకా రక రకాల పథకాలను పెట్టడం జరుగుతున్నది. గౌరవ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో కొత్త కొత్త ఆలోచనలు చేస్తున్నారు. మీ కిరణాలు కొత్తగా ఉండాలంటే కొత్త ఆలోచన చేయండి. మద్యాన్ని పూర్తిగా నియంత్రిస్తే ఒక రూపాయికి కిలో బియ్యం అవసరం లేదు. ఆరోగ్యశ్రీకి ఇన్ని మందులు, ఇంత డబ్బు ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు. ఇంతమంది పోలీసులు కూడా అవసరం లేదు. నేరాలు, ఘోరాలు తగ్గిపోతాయి, ప్రజల ఆరోగ్యం బాగుంటుంది.

వ్యవసాయ కూలీలకు మధ్య తరగతి చిన్న తరగతి రైతులకు డబ్బులు మిగులుతాయి. గ్రామాలలో వెళ్లి చూస్తే ముప్పై, నలభై సంవత్సరాల వయసు గల యువకులు చనిపోయి మన సోదరీమణులు వితంతువులుగా మిగిలిపోతున్నారు. ఏ గ్రామానికి వెళ్లి చూసినా కూడా ఆడవాళ్లు అరవై శాతముంటే మగవాళ్లు నలభై శాతమే ఉంటున్నారు. దీనికి కారణమేమిటని ఆలోచిస్తే యువకులు తాగి తాగి ముప్పై, నలభై, యాభై సంవత్సరాలలోపే చనిపోతున్నారు. రాష్ట్రంలో ఎన్నికలొచ్చాయంటే మద్యంలోనే మునిగి తేలుతుంటారు. ఇరు పార్టీలకు చెందిన వారు మద్యంలో ముంచి తేలుస్తారు. మన ఆంధ్రప్రదేశ్ మొత్తం మద్యాంధ్రప్రదేశ్‌గా తయారు చేసే పరిస్థితికి తీసుకొచ్చాం.

సా. 4.10.

దాన్నుంచి మనం బయటపడాల్సినటువంటి అవసరముంది. 14, 15 సంవత్సరాల వయస్సు ఉన్నటువంటి వాళ్లు కూడా విచ్చలవిడిగా మద్యాన్ని త్రాగుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే. దేవాలయాల దగ్గర అవే, స్కూల్స్ దగ్గర అవే, తరువాత కోర్టుల దగ్గర కూడా అవే కనిపిస్తుంటాయి. గుడి లేదు, బడి లేదు, న్యాయస్థానం లేదు, ఎక్కడపడితే అక్కడ బెల్ట్‌షాపులు, వైన్ షాపులు వెలుస్తున్నాయి. ఆ కారణంగా ఆ షాపుల ప్రక్కల, ముందర స్కూటర్ల మీద, కార్ల మీద కూర్చొని, త్రాగి అనేక మందిని వేధించడం, తిట్టడం, కొట్టడం ఇంట్లో పెళ్లాలను కొట్టడం, పిల్లల్ని కొట్టడం అత్యాచారాలు, మానభంగాలు, నేరాలు, ఘోరాలు ఈ మద్యం త్రాగడం మూలానే వస్తున్నాయి. ఈ త్రాగుడును నియంత్రిస్తే, చాలా వరకు సమస్యలనేవి పరిష్కారం కావడానికి ఆస్కారం ఉంటుంది. త్రాగిన వ్యక్తి మానవత్వం మరచిపోయి, ఏమి చేస్తున్నాడో కూడా తెలియనటువంటి పరిస్థితిని మనం ఈనాడు చూడడమనేది జరుగుతోంది. అందుకే ఆ విషయంలో నియంత్రించడానికి కావల్సినటువంటి ఆలోచనను తమరు సీరియస్‌గా చేయాలని చెబుతూ, దాని వల్ల ఒక మంచి పేరు అనేటటువంటిది మీకు, మీ ప్రభుత్వానికి వస్తుందని, ఆ దిశగా ఆలోచించమని నేను ముఖ్యంగా తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇంకో విషయమేమిటంటే, తమరి ఆధ్వర్యంలో, గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఈ నిండు సభలో ఉన్నటువంటి అందరు సభ్యులు కూడా ఈ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఈ సభకు వచ్చాం. మనమైనా కనీసం ఈ రోజు నుంచి ఎవరం త్రాగమని, ఎవరం కూడా మద్యం వ్యాపారంతో సంబంధాలు పెట్టుకోమని, సంబంధాలు లేకుండా ఉంటామని ప్రమాణం చేయించండి. అందుకు సభలో ఉన్న ఎంత మంది సిద్ధంగా ఉంటారో తెలుస్తుంది. గాంధీ మహాత్ముడి ఫోటో అక్కడ ఉంది, ఆయన పెద్ద మనిషి, మనల్ని చూసి నవ్వుతూ ఉన్నాడు. మీ ఆధ్వర్యంలో అందరితో ప్రమాణం చేయించండి. మీరే ఒక ఆదర్శంగా ఉండాలి. మాకు అలాంటి అలవాట్లు లేవు. మాకేమి భయం అక్కర్లేదు. ఆ విధంగా ప్రమాణం

చేసినట్లైతే, మీ ఆరోగ్యాలు బాగుంటాయి. తరువాత మీ సంఘం బాగుంటుంది. మీ ఆరోగ్యం కూడా బాగుంటుంది. అందులో తప్పేముంది. ఈ రోజు నుంచి ఎవరం త్రాగమని, ఎవరం కూడా ఆ వ్యాపారాలతో సంబంధం పెట్టుకోమని ప్రమాణం చేయండి. అందులో తప్పేముంది. రాష్ట్ర ప్రజలందరు కూడా హర్షిస్తారు. మా ప్రజాప్రతినిధులు ఇక నుంచైనా ఒక మార్పుకు శ్రీకారం చుట్టారనే విధంగా రాష్ట్ర ప్రజలందరూ హర్షిస్తారు. దానివల్ల ప్రజలు కూడా మనల్ని ఆదర్శంగా తీసుకొని వాళ్లకు ఏమైనా చెడు అలవాట్లుంటే మానడానికి అవకాశం ఉంటుంది. మనమే త్రాగుడుకు అలవాటుపడినట్లైతే, మన క్రింద ఉన్నటువంటి కార్యకర్తలు త్రాగుతారు, మళ్లీ వాళ్ల క్రింద ఉన్నటువంటి వాళ్లు కూడా ఇంకా త్రాగుతారు. దానివల్ల అంతా త్రాగుబోతులయ్యే పరిస్థితి వస్తుంది.

అందువల్ల, నిర్మాణాత్మకంగా, క్రొత్తదనంలో ఒక మార్పు రావాలి. అటువంటి మార్పు రావాలంటే, అందరం కలిసి ఒక campaign గా ఎంతో చైతన్యవంతంగా కృషి చేయాలి. ఎందుకంటే, ఈ రాష్ట్రాన్ని అంతా కూడా మంచి త్రోవలో నడపవలసిన సభ ఇది. ఇక్కడ కూర్చున్న మనమంతా కూడా ఒక ఆలోచన చేయాలి. ఈ రాష్ట్ర భవిష్యతు, ప్రజల భవిష్యతు అంతా కూడా ఈ సభలో తీసుకున్న నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇక్కడ చేసినటువంటి చట్టాలపైనే ఆధారపడి ఉంటుంది. మంచైనా, చెడైనా ఈ ప్రభుత్వం అనుసరించే విధానాలపైనే ఆధారపడి ఉంటుంది. అందులో తప్పేమి లేదు. మంచి నిర్ణయాలను ప్రభుత్వం తీసుకున్నట్లైతే ప్రజలు హర్షిస్తారు. కాబట్టి ఆ రకమైనటువంటి అవగాహన ప్రజల్లో కల్పించడానికి మనం ప్రయత్నించాలి. ఈ రోజున మనం గ్రామాల్లోకి వెళ్లే పరిస్థితి ఉందా? మనం రచ్చబండ కార్యక్రమాలకు వెళ్తున్నాం. తప్పకుండా ప్రతి గ్రామంలో నలుగురు, ఐదుగురు, పది మంది దాక వాళ్లు ఏమి మాట్లాడుతున్నారో మనకు అర్థం కానటువంటి పరిస్థితి మనకు కనబడుతోంది. ఎందుకు ఆ పరిస్థితి వచ్చిందనే దిశగా మనమంతా కూడా ఆలోచించాలి. ఒక రకంగా చెప్పాలంటే, అప్పుడు గానీ, ఇప్పుడు గానీ, ఎక్కువనో, తక్కువనో.................

(ట్రెజరీ బెంచెస్ నుంచి ''ఆ విషయం ప్రతిపక్ష పార్టీ సభ్యులకు కూడా చెప్పాలనే'' మాటలు వినిపించాయి)

మీరు వాళ్ల బాటలోనే నడుచుకుంటారా, వాళ్లే మీకు ఆదర్శమా? చెప్పండి. వాళ్లే ఆదర్శమైతే, గతంలో వాళ్లు చేసిన పనులనే మీరు చేయండి. మద్యం నియంత్రణ విషయంలో అందరు కూడా చాలా సీరియస్‌గా ఆలోచించవలసినటువంటి అవసరం ఉంది.

అధ్యక్షా, ఇవాళ మన రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయం చూసినట్లైతే, కొన్ని చిన్న, చిన్న రాష్ట్రాల యొక్క సంవత్సరపు బడ్జెట్ ఎంత ఉంటుందో, ఆ మేరకు మన రాష్ట్రంలో మద్యం మీద ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. కొన్ని రాష్ట్రాల యొక్క సంవత్సర బడ్జెట్ ఎంతో, మన రాష్ట్రంలో మద్యం మీద వచ్చే

ఆదాయం అంత.  ఒక రకంగా చెప్పాలంటే, మనం గుండె మీద చేయి వేసుకొని ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఒక చేయితో ప్రజలకు ఇస్తున్నాం, మరొక చేయితో లాక్కుంటున్నాం. దీంట్లో ఏమి లేదు. అక్కడ ప్రజలకు ఆ మందు పోస్తున్నాం, ఇక్కడ ఈ మందు ఇస్తున్నాం. ఆ మందుతో వచ్చే డబ్బుతో, ఆరోగ్యశ్రీ పేరుతో ఈ మందులు ఇస్తున్నాం. కాబట్టి దీని వల్ల ఏమి ఉపయోగం లేదు.  ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి, సమాజం ఆరోగ్యంగా ఉండాలి. అందరు కూడా ఆరోగ్యంగా ఉండాలనేటటువంటి ఆలోచనా సరళి రావాలి.   మా ముఖాల్లో నవ్వు చూడాలని ఎప్పుడు కూడా అంటుంటారు కదా!  మనం గ్రామాలకు వెళ్లినప్పుడు ఏ ఒక్కరి ముఖంలో నైనా నవ్వు కనబడుతుందా?  త్రాగి, త్రాగి వాళ్ల కళ్లు లొట్టపోయి, కళ్లు నల్లగైపోయి, ఒక్కడి ముఖం కూడా కళగా ఉన్నట్టి పరిస్థితి కనబడడం లేదు. త్రాగి,త్రాగి త్రాగుబోతులుగా తయారైపోతున్నారు.  దాన్నుంచి వాళ్లను బయటపడేయాలి.  అవసరమైతే ఆ విషయమై మీరు  ఒక campaign పెట్టండి.  ఆరోగ్యం పట్ల సంవత్సరానికొకసారో, ఆరునెలలకొకసారో లేదా పదహేను రోజులకొకసారో ఒక campaign ను ఏర్పాటు చేయండి.  ఈ రకంగా త్రాగడం వల్ల ఆరోగ్యాలు చెడిపోతాయి.

అధ్యక్షా, నిజంగా 99 శాతం నేరాలు, ఘోరాలు జరగడం,  ఆరోగ్యం  చెడిపోవడమనేది మద్యం సేవించడం వల్లనే జరుగుతోంది.

(ఆ దశలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి కేకలు వినిపించాయి)

మీకేంటి బాధ.  అంటే మీరు అట్లే పాడైపోతారా? ఎందుకండి, కేకలు వేస్తున్నారని నేను అంటున్నాను.  అందుకోసమే నేను చెబుతున్నాను. మీరు బాగుండాలి, మీ ఆరోగ్యాలు బాగుండాలి, రాష్ట్రంలో మంచి పరిపాలన సాగించాలంటే ఈ అలవాట్లన్నీ కూడా దూరం చేసుకోవాలని నేను చెబుతుంటే, ఆ విషయాన్ని కూడా మీరు  వినకపోతే ఎట్లా?   ఇప్పుడు ఏ పరిస్థితుల్లో కూడా  మన రాష్ట్రం మద్యాంధ్రప్రదేశ్‌గా ఉండకూడదు,  దేశంలోనే  మన రాష్ట్రం ఒక ఆదర్శవంతంగా ఉండాలంటే, దీనిపైన ఖచ్చితంగా ఒక నియంత్రణ ఉంచి, వేలం పాటల విషయంలో ఇప్పుడున్న విధానాన్ని పూర్తిగా నియంత్రణ చేసే విధంగా ఆలోచన చేయండి. లేదా ఆ విధంగా నియంత్రణ చేసే వరకు ప్రభుత్వమే షాపులకు లైసెన్స్‌లిచ్చి, ప్రభుత్వమే నిర్ణయించిన ధరలకు, మిగతా రాష్ట్రాల్లో అటువంటి విధానం ఉంది కాబట్టి ఆ దిశగా ప్రయత్నం చేయండి.  ఆ విధంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యాన్ని విక్రయించే విధంగా ఖచ్చితమైన ఆదేశాలను షాపు యజమానులకు ఇచ్చి అమలుపర్చే విధంగా చర్యలు చేపట్టండి.  ఆ విధంగా ఆలోచించి పూర్తిగా నియంత్రించడానికి కావల్సినటువంటి ప్రయత్నాలు ప్రభుత్వం చేయకపోతే మాత్రం రాబోయే రోజుల్లో  మనకెవరికీ గౌరవం లేనటువంటి పరిస్థితి ఆ రకంగా రావడం జరుగుతుంది. కాబట్టే ముఖ్యంగా  గౌరవ ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా కోరేదేమిటంటే, ఏ.సి.బి. అధికారుల ద్వారా అనేక రకమైన పద్ధతుల్లో మద్యం షాపులపై తనిఖీలు నిర్వహించారు.  చాలా మంది పేర్లు, చాలా సమాచారం

ప్రభుత్వానికి వచ్చింది. అటు గానీ, ఇటు గానీ, మధ్యలో గానీ ఎవరున్నా సరే, ఏ స్థాయిలో ఉన్నా, ఏ బాధ్యతలో ఉన్నా, ఎంత గొప్ప వాళ్లైనా కూడా అన్ని విషయాలను బయటపెట్టండి. సమాజానికి కూడా తెలుస్తుంది. ప్రజలకు తెలియాలి. మీరు ఏ.సి.బి. అధికారులతో ఆ సమాచారాన్నంతా సేకరించి ఎ.సి. రూమ్‌లో ఎందుకంత భద్రంగా దాచిపెడతారు. ఆ ఎ.సి. రూమ్‌లో నుంచి బయటకు తీయండి. బయటకు తీసి ఈ హౌస్ ముందు ఉంచండి. మొత్తం రాష్ట్ర ప్రజల ముందు ఉంచండి. ఎవరేమిటో, ఏంచేస్తున్నారో ప్రజలకు అర్థమవుతుంది. అప్పుడే మీ ప్రభుత్వం గానీ, మీరు గానీ, మీ చిత్తశుద్ధిని ప్రజల ముందు నిరూపించుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఇటువంటి విషయాలను గోప్యంగా ఉంచుకోవాల్సిన పని లేదు. మీకు వచ్చిన సమాచారం ఏదైతే ఉందో, ఏ.సి.బి. నుంచి నివేదికలు ఏవైతే ఉన్నాయో వాటిని ఖచ్చితంగా సమాజం ముందు, ప్రజల ముందు, ఈ సభ ముందు ఉంచినట్లైతే మీకు గౌరవం ఉంటుంది. ముందుంచడానికి వెనుకాడవలసిన అవసరం లేదు. ఏ స్థాయిలో ఉన్నా, ఏ పార్టీలో ఉన్నా, ఏ బాధ్యతల్లో ఉన్నా సరే, ఆ విధంగా నివేదికను సభ ముందు ఉంచాలని నేను ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను. ఆ రకంగా మీరు ముందుకు వచ్చినప్పుడే, మీ చిత్తశుద్ధి ఏమిటనేది అర్థం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది తప్ప మరొకటి కాదని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

MR.DEPUTY SPEAKER: Ranga Reddy garu, please conclude.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, ఈ మద్యపానం వల్ల కొంత మంది మరణించారు. త్రాగి,త్రాగి చాలా మంది చనిపోయారు. వారి బార్య, పిల్లలు ఏ దిక్కు లేకుండా ఉన్నారు. మొత్తం వారి కుటుంబాలే దిక్కులేనివిగా ఉన్నాయి. వాళ్ల కుటుంబాలకు కాస్త ఈ డబ్బు నుంచైనా ఇచ్చే ఏర్పాటు చేయండి. ఆ కుటుంబాలను ఆదుకోవడానికి ఈ డబ్బు నుంచే ఎక్స్‌గ్రేషియాను ఇవ్వండి. రెండు లక్షలు గానీ, మూడు లక్షలు గానీ, నాలుగు లక్షల రూపాయలు గానీ ఇచ్చినట్లైతే ఆ బార్య, పిల్లలు బాగుపడతారు. ఎందుకంటే వాళ్ల భర్తలు,తండ్రులు మద్యం త్రాగి, త్రాగి, ప్రభుత్వానికి పన్నులు కట్టి, కట్టి చనిపోయారు. వాళ్లు ఏ దిక్కు లేకుండా ఉన్నారు. కనీసం ఈ బడ్జెట్ నుంచైనా వారి కుటుంబాలను ఆదుకోవడానికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడమనేది అవసరం. ఆ రకమైనటువంటి ఆలోచన చేయాలని కోరుతున్నాను. రాష్ట్రంలో బెల్ట్ షాపులు ఎక్కడ కూడా ఉండడానికి వీలు లేదు. వాటిని పూర్తిగా రద్దు చేయాలి. మద్యం పైన ప్రభుత్వం ఒక పాలసీని నిర్ణయించాలి. ఆ నిర్ణయం అయ్యే వరకు మద్యాన్ని ఎం.ఆర్.పి. ధరకు, లైసెన్స్‌లు ఇచ్చి అమ్మించే పద్ధతిలో ప్రయత్నం చేయడం అవసరం. క్రమంగా మద్యాన్ని పూర్తిగా రాష్ట్రంలో నిషేదించి, ప్రజల ఆరోగ్యం కాపాడడమనేది ప్రభుత్వానికి ముఖ్యం కాబట్టి ఈ విషయాలపై ఒక నూతన పాలసీని నిర్ణయించి, మద్యం అమ్మకాన్ని నియంత్రించడానికి కావల్సిన ఆలోచన చేయడానికి హౌస్ కమిటీనా, అఖిల పక్ష కమిటీనా అని గానీ, ఏ కమిటీని వేసినా కూడా మద్యం విషయంలో నియంత్రించడానికి కావల్సిన ఒక ఆలోచన చాలా సీరియస్‌గా ప్రభుత్వం చేయాలి. మన రాష్ట్రాన్ని

మద్యాంధ్ర ప్రదేశ్‌గా కాకుండా మద్యం లేని ఆంధ్రప్రదేశ్‌గా అభివృద్ధి చేయాలి. ఆ రకమైనటువంటి అవగాహన, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి.

సా.4.20

అధ్యక్షా, మన రాష్ట్రాన్ని '' మధ్యాంధ్రప్రదేశ్‌గా కాకుండా మద్యం లేని ఆంధ్ర ప్రదేశ్‌గా'' అభివృద్ధి చేయాలి. ఆ విధమైన అవగాహన ప్రజలలో అటువంటి చైతన్యం తీసుకురావాలి దానికి క్యాంపేన్‌గా ఒక కార్యక్రమాన్ని తీసుకురావడానికి ప్రప్రథమంగా ప్రభుత్వం ముందుకు రావాలి. అన్ని పార్టీలకు సంబంధించిన వారందరూ పాల్గొని పార్టీలకు అతీతంగా ప్రజలు, సమాజము, వ్యవస్థ అన్నీ ముఖ్యమనే ఆలోచనతో మనందరం ఇన్‌వాల్వ్ అయి ప్రజలకు అతీతంగా మంచి ఆలోచన చేసి జరుగుతున్న, జరిగిన వాటి మీద విచారణ జరపాలి. వారిపై చర్యలు తీసుకోవాలి. ఇక నుండి అటువంటివి జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవడానికి పాలసీని నిర్ణయించడానికి అందరూ ఇన్‌వాల్వ్ అయి మంచి ఆలోచన చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా.ఎన్.జయ ప్రకాష్ నారాయణ (కూకట్‌పల్లి)ః అధ్యక్షా, నిజానికి రాత్రి నుండి నేను తీవ్రమైన తలనొప్పి, వాంతులతో బాధపడుతున్నాను. ఇది కీలకమైన అంశమని ఈ రోజు సభకు వస్తే, గంట సేపటి చర్చ తప్ప అంతకు ముందు నిరాశ ఎదురయ్యింది. దూషణలు, తీవ్రమైన వాగ్వివాదాలు, ప్రజా సంక్షేమం విస్మరించి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం జరుగుతోంది. ఖచ్చితంగా ఈ రోజు చర్చా సరళిలో ప్రజలకు సంతృప్తి కలిగి ఉండదు. ఇంత గంభీరమైన విషయం మీద ఇప్పటివరకూ ఏ దారిలో వెళ్లామో, పొరపాటు ఎక్కడ జరిగిందో, వాటిని సవరించుకోవడానికి ఆలోచన చేస్తారని ప్రజలు ఆశిస్తారు. అది లేకుండా దీనిని కూడా రాజకీయ అంశంగా భావించి ఏ విధంగా దీర్ఘకాలిక లబ్ధి పొందుతామో ఒకరి మీద ఒకరు దుమ్ము లేపడం కాదు. ఆ వ్యక్తుల జోలికి, ఆ పార్టీల జోలికి నేను వెళ్లను. ఆ పేర్లు చెప్పను. నిర్ధిష్టంగా కొన్ని అంశాలకు పరిమితమవుతాను. మొట్టమొదట ఈ రోజు బయటపెట్టిన ఏసిబి వివరాలు చెబుతాను. స్థూల స్వరూపం మాత్రమే చెబుతాను. ఇందాక చాలా చర్చ జరిగింది. కాగితాలు వస్తాయా లేదా అని అడిగారు. నాకు చట్టబద్ధంగా సమాచార హక్కు చట్టం క్రింద ఆ సమాచారం లభించింది. ఇది బయట పెట్టడంలో రహస్యం, ఇబ్బంది ఏమిటో నాకు అర్థం కావడం లేదు. చట్టబద్ధంగా తెచ్చుకున్నాము. కేవలం ఏసిబి నివేదిక ప్రకారంగా 350 షాపులకి సంబంధించిన సమాచారం బయట పెట్టారు. అందులో వారు ఇచ్చిన సమాచారం ప్రకారంగా రూ.1,257 కోట్లు వివిధ కాలాల్లో అంటే ఒకటి, ఒకటిన్నర సంవత్సరాల కాలంలో చేతులు మారాయి. మొత్తం 6,496 షాపులు రాష్ట్రంలో ఉన్నాయి. అవి కాకుండా వేరే బార్లు ఉన్నాయి. అన్నీ కలిపితే రూ.250 కోట్లు రాష్ట్రంలో ఏడాదిలో ముడుపులు చేతులు మారుతున్నాయి. లేదని నటించవద్దు. ఏ పార్టీ ఉన్నా ఎక్సైజ్ నుండి ఈ స్థాయిలో, ఇంతకన్నా ఎక్కువ

స్థాయిలో ముడుపులు చేతులు మారుతున్నాయి. ఈ పార్టీ ఆ పార్టీ అని కాదు. ఒక్క షాపుకి సగటున నెలకు రూ.15,000 నుండి రూ.20,000 చేతులు మారుతున్నాయి. ఒక్కో స్థాయిలో ఒక్కో విధంగా మారుతోంది. ఇన్స్పెక్టర్‌కి రూ.5,000, సూపరింటెండెంట్‌కి రూ.2,000 ఎక్కువ షాపులు ఆయన క్రింద ఉంటాయి, రెవెన్యూ వారికి ఇంత అని చక్కగా పెట్టుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో రైస్ మిల్లర్స్ అప్పుడు లంచాలు చాలా మందికి ఇవ్వవలసి వస్తుందని, కన్‌ఫ్యూషన్‌తో 26 మంది వివిధ శాఖల వారున్నారని ఒక్కో లారీ లోడ్‌కి ఇవ్వవలసిన లంచాన్ని ఎంతెంత ఎవరికెవరికి అని ఒక సర్క్యులర్ విడుదల చేశారు. ఇది కూడా అలా జరుగుతోంది. ఆశ్చర్యాన్ని అభినయించవలసిన అవసరం లేదు. కాకపోతే సాక్ష్యాలతో బయట పడింది.

సంస్కృతంలో ఒక నానుడి ఉంది. అపరిశుభ్రమైన గొంగళిలో భోజనం చేస్తూ, అన్నంలో వెంట్రుక ఉందని వాపోయాట్ట, ఇది అనవసరం. ఈ మనిషి, ఆ అధికారి, ఆ పార్టీ అని కాదు. నిజాయితీపరులైన అధికారులున్నారు. నిజాయితీపరులైన రాజకీయ నాయకులూ ఉన్నారు. అందర్నీ అనవలసిన అవసరం లేదు. అందరు అధికారులు తీసుకున్నారని అంటే తప్పు. నిజాయితీపరులు చాలా మంది ఉన్నారు. వ్యాపారంలోనూ ఉన్నారు. వారంతా వ్యాపారం చేస్తున్నారు. వారు దేశ ద్రోహులు కాదు. మనం మాఫియా, మాఫియా అనే పద జాలం వాడుతూ ఉంటాము. ఎవరి వ్యాపారం వారిది. నాకు ఏ మాత్రమూ ఇష్టం లేని వ్యాపారాన్ని నేను చట్టబద్ధంగా చేయవచ్చు. లాభం కోసం చేస్తారు. నష్టం కోసం కాదు. డబ్బులు ఇచ్చారంటే, రాజకీయ అండ ఉంటుందనో, అధికారుల అండ ఉంటుందనో, వారి అభయహస్తం ఉంటుందనో ఎంఆర్‌పిని దాటి పెంచుకొవడానికి ఇటువంటివన్నీ చేస్తున్నారు.

ఒక్క విషయం తెలియాలి. నిర్ధిష్టమైన కేసుల విషయంలో ప్రభుత్వం ఏ విధంగా వీటిని పరిగణనలోకి తీసుకోవాలి. తదుపరి చర్యలు ఎలా ఉండాలి, దీనికి మాత్రమే పరిమితమయితే మనకు మనం మోసం చేసుకున్నట్లు అవుతుంది. వేలాది కోట్ల రూపాయల పంపిణీ నెలసరి మామూళ్ల రూపంలో పోతోందని అందరికి తెలుసు. ఈ విషయంలో ఆలొచన చేయాలి. ఎక్సైజ్ విధానంలో ఎటువంటి మార్పులు రావాలని చూడాలి. ఈ మూడు అంశాలకు మాత్రమే పరిమితమవుదాము. 1. ఇప్పుడు మన ముందున్న ఈ సాక్ష్యాలు, ఆధారాలు, నివేదికలు వీటి క్రింద ఈ రోజు చర్చ జరిగింది. కొన్ని సాంకేతిక అంశాలు వచ్చాయి. కేవలం నిందితుడు ఇచ్చిన వాంగ్మూలాన్ని ఆధారం చేసుకొని ఎలా చర్యలు తీసుకుంటారని అడిగారు. ఆ వాదనని కొట్టిపారేయలేము. గౌరవ ముఖ్య మంత్రిగారు సభలో లేరు. వారు ఈ చర్చలు చూస్తూ ఉంటారని అనుకుంటున్నాను. వారి మీద గురుతరమైన బాధ్యత ఉంది. రెండు అంశాలను ఆయన పరిగణనలోకి తీసుకోవాలి. మొట్టమొదట సాంకేతికంగా ఎన్ని వాదనలు చేసినా, నమ్మదగిందా కాదా అనేది తెలుసుకోవాలి. కొన్ని ప్రమాణాలు ఉన్నాయి. ఒకే రీతి ఉందా లేదా, స్పష్టమైన అర్ధమైన రీతిలో ఉందా, లేదా చూడాలి. రెండవది, కన్సిస్‌టెన్సీ గందరగోళంగా ఉందా అనేది

చూడాలి. ఒక చోట ఒక రకంగా ఇంకో చోట మరొక రకంగా ఉందా అనేది పరిశీలించాలి. మూడవది, Conformity with the known facts, మనందరం నిన్న పుట్టిన వారం కాదు. ఈ లంచాల భాగవతం ఏమి జరుగుతుందో అర్థం చేసుకుంటాము. సభలో లేని వారికి అందరికి అర్థమయ్యే విషయాలకు, వీటికి పొంతన ఉందా అనేది చూడాలి. వికృతంగా బయట పడే అంశమా, కాదా చూడాలి. ఉదాహరణకి మద్యంలో రూ.30,000 కోట్లు లంచాలు ఉంటే విచిత్రం అవుతుంది, రూ.300 కోట్లు లంచం లేదని అంటే అది ఆశ్చర్యం, are they in conformity with known facts, నాలుగవది Circumstantial evidence. దీనితోబాటు ఏ సందర్భంలో ఇవి బయటకు వచ్చాయి, ఏ పరిస్థితిలో అనేది చూడాలి. ఐదవది, Corroborative evidence. దీనిని వేరే దానితో పోలిస్తే మనకు భాగవతం అంతా చెబుతారు. ఇవన్నీ చూసి నిర్ణయాలు చేయాలి కానీ, కేవలం సాంకేతిక కారణాలు చెప్పి కోర్ట్‌లో ఉందన్న వంకతోనో, నిందితుడు ఇచ్చిన వాంగ్మూలంతో ఎలా పట్టించుకుంటారని వదిలేస్తే దీనిలో గడుసుతనం ఉంది కానీ చిత్తశుద్ధి లేదు. ఇంతకన్నా ముఖ్యమైన విషయం, ఒక కోర్ట్‌లో ముద్దాయి నేరస్థుడిగా నిర్ణయించడం కోసం standard of prove beyond any reasonable doubt కానీ, ఒక వ్యక్తి ప్రజా జీవనంలో అధికారిగా ఎన్నికైన ఒక సభ్యుడిగా , మంత్రిగా కొనసాగడానికి పనికి వస్తారా, లేదా చూడడానికి కోర్ట్‌లో శిక్ష పడితే అనర్హుడు శిక్ష పడకపోతే అర్హుడని అంటే దేశం పూర్తిగా బుగ్గిపాలైనట్లే. ఈ రెండింటిలో మౌలికమైన బేధం ఉంది. సభ్యులు చాలా మంది ఈ విషయాన్ని విస్మరించారు. The standard of prove requires conviction in a Court of law, is beyond reasonable doubt, whereas in public office and to enjoy public trust, the standard requires is, credibility.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా........

సా.4.30

డా. ఎన్. జయప్రకాష్ నారాయణ్ : ఇది అందరికీ వస్తుంది. లక్ష్మీనారాయణ గారు, నేను ఒక్క పదం కూడా ఒకరి గురించి మాట్లాడను. ఇవ్వాళ కూడా మాట్లాడటం లేదు. దయచేసి వ్యక్తి గతంగా అనుకోకండి. నా మనస్సులో ఏ ద్వేషం లేదు. అధ్యక్షా, H.D.Mudgal case..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : కంక్లూడ్ చేయండి.

డా. ఎన్. జయప్రకాష్ నారాయణ్ : అధ్యక్షా, ఒకర్ని ఒకరు బూతులు తిట్టుకోవడం కోసం సభను కొన్ని గంటల సేపు వృధా చేశారు. నేను చెప్పేవి పనికి వచ్చే అంశాలు. రాష్ట్ర భవిష్యత్తుకు మార్గాలు చూపే అంశాలు చెపుతున్నాను కొద్దిగా ఒపిక పట్టండి. నాకు కూడా ఎక్కువ ఓపిక లేదు. ఈ రోజు ఇప్పటి వరకూ మంచి నీళ్లు కూడా త్రాగలేదు. సెప్టెంబరు 24వ తేదీ 1951వ సంవత్సరం మొదటి లోక్‌సభ ఎన్నికలు కూడా జరగలేదు. ట్రెడిషనల్ పార్లమెంట్ సభ్యుడైన ముద్గల్‌ని ఆనాడు పార్లమెంట్ బహిష్కరించింది.

ఆయన కేవలం రూ.2700లు తీసుకొన్నాడు. అది లంచంగా కాదు.  ఆయనకు ఒక పబ్లిక్ రిలేషన్ ఫర్మ్ ఉంది. దాని మీద బాంబె మిలియన్ మర్చెంట్స్ అసోసియేషన్‌కి కొన్ని సమస్యలు ఉన్నాయి. నేను నా పరపతిని పలుకుబడిని ఉపయోగించి మీ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తాను అని అన్నాడు.  ఆనాడు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న టి.టి. కృష్ణమాచారి గారికి ఫోన్‌చేసి అయ్యా, వీర్ని కలవండి వారి నుండి ఒక బృందం వస్తుంది వారి బాధలు వినండి అన్నారు.  ఆ కారణంగా జవహర్ లాల్ నెహ్రూ, టి.టి. కృష్ణమాచారిగార్ని అధ్యక్షుడిగా పెట్టి ఒక సభా సఘం వేశాడు.  ఆయన తన కాంగ్రెస్ పార్టీకే చెందిన సభ్యుడు. రూ.2700 లకు రసీదు ఇచ్చి తీసుకొన్నందుకు ఆయన పదవి పోగొట్టుకొన్నాడు. అధ్యక్షా, ఇంతకు ముందు సోదరుడు కిషన్ రెడ్డి గారు ఇందిరాగాంధీ గారి 12 సూత్రాలను ఈ మద్యం విషయంలో చెప్పారు.  జవహర్‌లాల్ నెహ్రూ గారేమన్నారో ఒక్క క్షణంలో చెపుతాను. Defending the action taken against  Mudgal, the then Prime Minister Sri Jawarharlal Nehru said " if the House does express its will in such matters in clear, unambiguous and forceful terms, a doubt may very well arise in public mind as to whether the House is very definite about such matters or not."   అధ్యక్షా, ఈ సభ సాంకేతికాంశాల్లోకి వెళ్లి తప్పించినట్లైతే, ప్రజా జీవనంలో అత్యున్నత ప్రమాణాలకు కట్టుబడి ఉన్నామన్న సంకేతాలు ఇవ్వకపోతే, ఈ ప్రభుత్వం, సభానాయకుడు ముఖ్యమంత్రి గారు కానీ, ఈ సభ కానీ, ఈ రాష్ట్ర ప్రజలు దీన్ని ఉపేక్ష వహిస్తే,  భారతదేశం అవినీతిలో కూరుకుపోయింది. దీని నుండి బయటకు పడాలన్న సంకల్పం మనకు లేదని స్పష్టంగా చెప్పినట్లు అవుతుంది. కాబట్టి అట్లా కాకుండా మనం నిర్దోషులుగా బయట పడి తే, మళ్లీ రాజకీయ జీవితం ప్రారభించుకోవచ్చు. జవహర్ లాల్ నెహ్రూ చెప్పారు. ఈ దేశంలో ఎన్నో రాజ్యాంగ సంస్థలను ఏర్పాటు చేసి, తొలి 18 ఏళ్లు ఈ దేశానికి నాయకత్వం ఇచ్చాడు కాబట్టే ఈనాడు పాకిస్థాన్‌కి మనకు ఇంత తేడా ఉంది. ఈనాడు భారతదేశం ఇంత అవినీతిలో కూరుకుపోకుండా ఇలా నిలబడిందంటే, కేవలం, నెహ్రూ లాంటి జాతి నిర్మాతలు చేసిన ప్రయత్నమే. వాటిని విస్మరిస్తే పునాది కూలి పోతుంది.

ఈ రోజు బహిరంగంగా కూడా కొంత చర్చ వచ్చింది. కొంత మంది పార్టీల కోసం తీసుకొన్నామని అన్నారు.  ఒక సంస్థ కోసం విరాళం తీసుకొన్నారు.  అంతూలే కేసులో  ఆయన 'ఇందిరా ప్రతిభా పురస్తాన్ ట్రస్ట్' అనే నిజాయితీగా పెట్టిన సంస్థ కోసం, విద్యార్థుల ఉపకారవేతనాల కోసం, వారి చదువు కోసం తీసుకొన్నారు. అనాథ విద్యార్థుల కోసం తీసుకొన్నారు. కానీ ఎప్పుడైతే రాజకీయ పార్టీ కల్పించే రక్షణకు, ప్రభుత్వం చేసే నిర్ణయానికి, ఒక అధికారి చేసే నిర్ణయానికి  తీసుకొన్న డబ్బుకి మధ్య సంబంధం ఉంటే, నేనేదో చట్టం గురించి, ఆదర్శాల గురించి చెప్పడం లేదు. ఆ విధంగా చూస్తే ఏ ఒక్కరో ఇద్దరో ఉంటారు. దాంట్లోకి వెళ్లడం లేదు. అది వదిలేద్దాం. కానీ, మీరు చేసే పనికి అధికారం ఉండగా, పలుకుబడితో  మీరు తీసుకొన్న డబ్బుకి సంబంధం ఎప్పుడున్నా సరే అది అవినీతే అవుతుంది. అందుకే అంతులే ఆ చిన్న కారణంగా పదవి కోల్పోయారు. ఈనాడు వేల కోట్లాది రూపాయలు తినేసినా  కోర్టులో సాక్షం పెట్టలేదు. క్రింద కోర్టులో శిక్ష పడ్డా, పై కోర్టు లేదా అంటున్నారు. సాంకేతిక కారణాలతో బయట పడిపోతే, పరిపాలన

మా జన్మ హక్కు అనుకొంటున్నారు. దీన్నుండి బయట పడాలి. 1983లో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు గారు సదుద్దేశ్యంతో అనాలోచితంగా ఒక పథకాన్ని ప్రవేశ పెట్టారు. ప్రొహిబిషన్ పెట్టారు, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ఎలా సాధ్యమౌతుందని అంటే, మనం తలచుకొంటే, మంచి కార్యం కోసం జనమంతా విరాళాలు ఇస్తారు, విరాళాలు సేకరిద్దామని దాని నిమిత్తం ఒక జీఓ జారీ చేశారు. నాలాంటి వారం చాలా మందిమి ఆయనకు చెప్పాం. అయ్యా ప్రభుత్వం పెట్టే ఖర్చుతో పోలిస్తే, విరాళాలు చాలా తక్కువగా ఉంటాయి, పరువు పోగొట్టుకోవడం తప్ప ఉపయోగం ఉండదని, తలనొప్పి తప్ప ఫలితం ఉండదు అని అంటే వినలేదు. ఆ నేపథ్యంలో ఒక పారిశ్రామిక వేత్త నా దగ్గరకు వచ్చాడు. ఆయన పరిశ్రమ చాలా కాలంగా ఖాయిలా పడింది. ఆ సమయంలో కాంట్రాక్టెడ్ లోడ్, విద్యుత్‌ని వినియోగించ లేదు కాబట్టి పెనాల్టీ వేశారు. ఈ పెనాల్టీలను తీసేస్తే, మేము పే చేయాల్సింది చేస్తాం. కొన్ని వేల మందికి ఉపాధి ఇస్తాము. దయచేసి ఆలోచించండి అన్నారు. తప్పకుండా పరిశీలిస్తాము మీరు మాకు కాగితం ఇవ్వండని చెప్పాను. ఆ తరువాత ఒక చిన్న తప్పు చేశాడు. ఇవన్నీ తీసేస్తే ముఖ్యమంత్రి నిధిలోకి ఈ రెండు రూపాయల కిలో బియ్యం పథకం కోసం ఈ డబ్బు విరాళంగా ఇస్తామని అన్నాడు. మరుక్షణమే ఆయన్ని మెడ పట్టుకొని బయటకు పంపాను. సత్కార్యం కోసం చేసినా, మీరు ప్రభుత్వంలో చేసే పనికి, మీ దగ్గరకు వచ్చే డబ్బుకీ మధ్య ఏ మాత్రం సంబంధం కల్పించినా సరే అది అవినీతికి దారి తీస్తుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : దయచేసి కంక్లూడ్ చేయండి.

డా. ఎన్. జయప్రకాష్ నారాయణ్ : ఈ రోజు వ్యవస్థను మనం బాగుచేస్తున్నాం అన్న సంకేతం ఇవ్వాల్సిన అవసరం ఉంది. బ్రిటన్‌లో గత పార్లమెంట్‌లో హౌజ్ ఆఫ్ కమన్స్‌లో 122 మంది పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. చాలా చిన్న తప్పిదం చేశారు. ఎక్స్‌పెండీచర్ అకౌంట్ క్రింద పార్లమెంట్ చూసే వారు కొంచెం ఎక్కువ డబ్బు డ్రా చేశారు. వెయ్యి పౌండ్లో, రెండు వేల పౌండ్లో. అక్కడి తలసరి ఆదాయంతో పోలిస్తే చాలా చాలా తక్కువ. ఆ కారణంగా 122 మంది పార్లమెంట్ సభ్యుల భవిష్యత్తు సమాధి అయింది. కొన్ని సందర్భాలో అత్యంత కర్కశంగా ఉండకపోయినట్లైతే సంక్షోభంలో పడ్డ జాతి మరొకటి ఉండదు. అందుకే నేను ముఖ్యమంత్రి గార్ని కోరుతున్నాను. ఈ రోజు ఆయనపై ముఖ్యమైన పెద్ద బాధ్యత ఉంది. రాజకీయ నాయకుడుగా కాకుండా, సభా నాయకుడుగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యత ఉంది. సి.ఆర్.పి.సి. సెక్షన్ 197 ప్రకారం ఆధారాలు ఉన్న వారందరిపై కూడా ప్రాసిక్యూషన్ ఆదేశించాల్సిన బాధ్యత ప్రభుత్వం బాధ్యత. వెంటనే ప్రాసిక్యూషన్‌కి ఆదేశాలు ఇవ్వండి. పూర్తిగా స్వేచ్ఛ ఇవ్వండి. ఈ 350 షాపులే కాదు, 6596 షాప్స్‌కి పుర్తిగా వివరాలు బయట పడే ఏర్పాటు చేయండి. నిర్భయంగా, నిష్పక్షపాతంగా చేయండి. మనస్సులో రాగ ద్వేషాలకు తావు లేకుండా చేయండి. చరిత్ర మిమ్మల్ని గౌరవిస్తుంది, నెత్తిన పెట్టుకొంటుంది. రాజకీయంగా తీసుకోవాల్సిన నిర్ణయాలు ఉన్నాయి. క్రిమినల్ ప్రాసిక్యూషన్ కాకుండా. కొన్ని ప్రమాణాలు ఇంతకు ముందు నేను చెప్పాను. జవహర్‌లాల్ నెహ్రూ ఏ

ప్రమాణాలు పాటించాడో ఆ ప్రమాణాలు మీరు ధైర్యంగా పాటించండి. ఈ జాతి, ఈ గడ్డ మిమ్మల్ని గౌరవిస్తుంది.

కరప్షన్ అన్నది ఈ ఒక్క శాఖకే పరిమితమైంది కాదు. రిజిస్ట్రేషన్స్, ట్రాన్స్‌పోర్టు, సేల్స్‌ట్యాక్స్ లేదా వ్యాట్, రెవెన్యూ, పోలీస్ వంటి మరికొన్ని శాఖలు ఉన్నాయి. ఓపిక లేక అన్ని చెప్పడం లేదు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ కూడా ఉంది.

సా.4.40

అధ్యక్షా, ఎప్పుడో 32 ఏళ్ల క్రితం ఈరాష్ట్రంలోనే పరిశోధన చేసిన ఒక సుప్రసిద్ధ పరిశోధకుడు ఓ మాటన్నాడు. There is a well developed market for public office in India అని ఆంధ్ర ప్రదేశ్ గురించే మాట్లాడాడు. ఇవ్వాళ ఇది కొత్త కాదు. 32 ఏళ్ల క్రితమే వుంది. చాలా సందర్భాలలో కొన్ని పదవులకు పోటీ పడుతున్నారు. వేలం పాటలు వేస్తున్నారు. వేలంలో నెగ్గిన వారినే కీలక పదవుల్లో నియమిస్తున్నారు. లేదా ఈ పదవికింత అని రేట్లు పెట్టారు. ఆ రేట్లు ఇచ్చిన వారి నే నియమిస్తున్నారు అని చాలా స్పష్టంగా ఆనాడే రుజువైంది. చాలా ఏళ్ల క్రితం...... నేను సంవత్సరాలు, పార్టీలు చెప్పను. ఒక ప్రభుత్వంలో, ఒక నగరంలో ఒక సబ్ రిజిస్ట్రార్‌ను భూముల బదలాయింపు విషయంలో అవినీతికి పాల్పడుతున్నాడని సస్పెండ్ చేస్తే మళ్లీ ఇంకొక ప్రభుత్వ మొచ్చాక అతన్ని రీయిన్‌స్టేట్ చేయటమే కాక ఒక గొప్ప దేశభక్తుని లాగా , స్వాతంత్ర్య సమరయోధునిలాగా పూలదండలతో సత్కరించి ఊరేగింపుగా తీసుకొచ్చి అదే సీట్లో కూర్చోబెట్టారు. కొన్ని సందర్భాల్లో క్రిమినల్ కోర్టులో అవినీతి రుజవై శిక్ష పడిన సందర్భాలలో అన్నీ పక్కన పెట్టేసి మళ్లీ రీయిన్‌స్టేట్ చేసి వాళ్లకు మళ్లీ ప్రమోషన్స్ ఇచ్చారు. ఈ రాష్ట్రంలోనే కాదు చాలా రాష్ట్రాలలో ఒక ట్రాన్స్‌పరెన్ట్ ఇండ్రస్ట్రీ నడుస్తున్నది. అధికారుల బదిలీల కోసం, కీలకమైన పదవుల నియామకం కోసం ఒక ఇండస్ట్రీ నడుస్తున్నది. రాష్ట్రంలో చాలా చోట్ల ఫెయిర్ ప్రైస్ షాపు డీలర్ల నియామకం కోసం మూడు లక్షల రూపాయలు తీసుకుంటున్నారు. నేను బహిరంగాగానే చెబుతున్నాను. ఇప్పటికైనా సరే దీని నుంచి బయటపడాలంటే ట్రాన్స్‌ఫర్ల విషయంలో ఒక విధానం ప్రకటించి ఒక చట్టాన్ని చేయండి. మహారాష్ట్రలో అన్నా హజారే గారు కొన్నేళ్ల క్రితం నిరాహార దీక్ష చేస్తే మేం అభినందించాం. ఆనాడు మహారాష్ట్రలో ఒక చట్టాన్ని చేశారు. పోలీసు శాఖ తదితర కీలక శాఖలలో కొన్ని కీలక నియామకాల్లో ప్రభుత్వ అధికారాన్ని గౌరవాన్ని తొక్కి పట్టి వుంచకుండా, ప్రజాస్వామ్యం దెబ్బతినకుండా అధికారం దుర్వినియోగం కాకుండా కాపాడే విధంగా కొన్ని ప్రమాణాలు పాటించే విధంగా ఆ చట్టం చేయటం జరిగింది. కీలకమైన ఉద్యోగాలను విపణి వీధిలో అమ్మకుండా, పోస్టింగులు, ట్రాన్స్‌ఫర్లు వేలం పాటల్లో డబ్బులకు అమ్ముడు పోవడం జరగకుండా నిరోధించటం కోసం ఒక మంచి ప్రమాణాల కోసం చట్టం చేశారు. అంతకంటే మంచి చట్టం మనం కూడా చేయాలి. జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పటికైనా కూడా ఈ అవినీతి రాజ్యం నుంచి విముక్తి కల్పిస్తున్నామన్న విశ్వాసాన్ని

ప్రజల్లో కల్పిద్దాం. ఇందాక మంత్రి కన్నా లక్ష్మీనారాయణ గారు ముఖ్యమంత్రిగారికి చిత్తశుద్ధి వుంది కాబట్టే రిమాండ్ రిపోర్టులు కోర్టు దాకా వెళ్లాయని ఒక మంచి మాటన్నారు. వాస్తవం. నేను ఒప్పుకుంటున్నాను. ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రికి ఆ సంకల్పం లేకపోతే కోర్టు దాకా వెళ్లి వుండేవి కావు. ముఖ్యమంత్రికి కోర్టు దాకా తీసుకువెళ్లే సంకల్పం లేకపోతే, అవి కోర్టుకు వెళ్లకపోతే మాత్రం ఈ జాతికి, రాజ్యాంగానికి చాలా ప్రమాదం. చట్టాల్ని పాటించిడంలో, నేరస్తులను విచారించడంలో, శిక్షించడంలో రాజకీయ జోక్యం ఎందుకు? ఈ పార్టీ కావచ్చు ఆ పార్టీ కావచ్చు, ఈ ప్రభుత్వం కావచ్చు, ఆ ప్రభుత్వం కావచ్చు. నిర్దాక్షిణ్యంగా రాగద్వేషాలకతీతంగా తప్పెవరు చేసినా శిక్ష పడుతుందనే వ్యవస్థ నిర్మాణం, చట్టబద్ధ పాలన చేయకపోతే ఇక ప్రజాస్వామ్యమేముంటుంది? ప్రజలకు ఎలాంటి పాలన అందిస్తాం? ఈ రాష్ట్రంలో ఇప్పుడున్న రంగు, రుచి వాసన లేని లోకాయుక్త కాకుండా ఒక బలమైన స్వతంత్ర ప్రతిపత్తి గల చట్టాన్ని, కేంద్రంలో మీ ప్రభుత్వమే ప్రతిపాదించినటువంటి చట్టాన్ని తేవాలి. ఎందుకంటే ఇవ్వాళ కేంద్రంలోని పార్లమెంటు చట్టం తెచ్చే పరిస్థితి దాటిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకుంటే అలాంటి చట్టం ఈ రాష్ట్రంలో తీసుకురావచ్చు. దానితోపాటుఎవరైనా సరే అవినీతిపరులను ప్రభుత్వం ప్రాసిక్యూషన్ చేయకుండా కూర్చుంటుందనే భావన లేకుండా ఏసీబీకి స్వయం ప్రతిపత్తి ఇవ్వండి. ఇవ్వాళ ఏసీబీ కొంతైనా ధైర్యంతో పని చేస్తున్నది కాబట్టి ఈ వాస్తవాలు వెలుగులోకొచ్చాయి. అట్లాగే అవినీతి నిరోధక చట్టం 19వ సెక్షన్ అంటే ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రాసిక్యూషన్ చేయకూడదనే సెక్షన్, సిఆర్‌పిసిలో 197వ సెక్షన్ మళ్లీ అదే అలాంటివి తొలగించండి. అలాంటివి తొలగిస్తే ఇలాంటి బాధాకరమైన వాస్తవాలనుంచి విముక్తి కల్పించవచ్చు.

దాని కోసం అసెంబ్లీలో ఒక కమిటీ పెడదాము. ఎవరినైనా సరే తలమీద పెట్టుకొని వాడేమి చేసినా భరిస్తుంటే ఈ ప్రజాస్వామ్యం నాశనమవుతుంది. దానికోసం ఒక లెజిస్లేటివ్ కమిటీని ఏర్పాటు చేసుకొని వారి పని తీరుమీద పర్యవేక్షించే ఏర్పాటు చేసుకుందాము. ఉదాహరణకు ఆస్ట్రేలియాలోని న్యూ సౌత్‌వేల్స్‌లో అక్కడ రాష్ట్ర చట్టంలో ఆంబుడ్స్‌మెన్ ఏర్పాటు చేశారు. కాబట్టి పరిష్కారాలున్నాయి. వేరే ప్రపంచ దేశాలలో పెట్టారు. మన దేశంలో కూడా తీసుకురావచ్చు. దీనికి మూలమంతా కూడా ఎన్నికలు, డబ్బుల్లో వుంది. ఎప్పుడో ఒకప్పుడు బయటపడేదే. మనం ఐదు కోట్లో పది కోట్లో ఖర్చు పెట్టి ఇక్కడికొచ్చాక మనం ఏం మాట్లాడుకున్నా మళ్లీ డబ్బు రూపంలో తిరిగి రాకపోతే రాజకీయ ప్రక్రియ నడవదు. నాకు ఆ విషయం తెలుసు. అందుకనే నేను ఎవర్నీ వ్యక్తిగతంగా విమర్శించను. అవినీతిలో కూరుకుపోయారంటున్నారు. కాని దానిని నేను ఒక నైతిక విషయంగా భావించటం లేదు. దాని నుంచి బయటపడే ప్రయత్నం ఇప్పటికైనా చేద్దాము. ఎందుక ంటే ఊబిలో పడిపోయినా కూడా బయటపడే బాధ్యత మనదే. పార్లమెంటు, అసెంబ్లీ కాక ఎవరు చేస్తారు? దీని గురించి ఆలోచిద్దాము. 2003లో ఏ అధికారంలో లేకుండా ఈ దేశంలో తొలిసారిగా నిజాయితీ అయిన రాజకీయం కోసం, నిధుల సేకరణ కోసమని ఒక బలమైన చట్టాన్ని ప్రవేశపెట్టడంలో బలమైన పాత్ర పోషించింది లోక్‌సత్తా. నా కోరిక మేరకు

తెహల్కా నేపథ్యంలో ఎవరు డబ్బులు తీసుకున్నారన్నది తరువాత చూద్దామని, దానికవసరమైన మార్పులు చేద్దామని చెప్పిన సందర్భంలో అప్పుడు ప్రతిపక్షంలో వున్న మన్మోహన్ సింగ్ అధ్యక్షతన కాంగ్రెస్ ఒక కమిటీని ఏర్పాటు చేసింది. అప్పుడు అధికారంలో వున్న ఎన్‌డిఎ గవర్నమెంటు. మన్మోహన్ సింగ్ కమిటీ ఇచ్చిన నివేదికను నూటికి నూరు పాళ్లూ ఆమోదించి పార్లమెంటులో చట్టం చేశారు. ఆ కారణంగానే ఇవ్వాళ రాజకీయ పార్టీలు నిజాయితీ అయిన రాజకీయం కోసం నిధులు సేకరించాలంటే గడ్డి తినాల్సిన అవసరం లేకుండా, నల్ల డబ్బు జోలికి పోకుండా నిధుల్ని సేకరించి దానికి పన్ను రాయితీ కల్పించే చట్టం ఆనాడు చేయటం జరిగింది. దురదృష్ట వశాన భారత దేశంలో లోక్‌సత్తా పార్టీ మాత్రమే దానిని నూటికి నూరు పాళ్లూ అమలు చేస్తున్నది. ఆనాడు మాది పార్టీ కాదు. పార్టీ కావాలని కూడా కోరుకోలేదు. ఈ దేశంలో రాజకీయాలను మార్చాలి. రెండోది అలాంటి చట్టం కూడా వుండాలి. ఓట్ల కొనుగోలుకు సాయపడని వ్యవస్థ కావాలి.

(బెల్)

మద్యం వల్ల జరిగే దుష్పరిణామాల గురించి పెద్దలు కిషన్ రెడ్డి గారు, రంగా రెడ్డి గారు చెప్పారు. దానిలోకి నేను వెళ్లను. పరిష్కారమేమిటి? రంగారెడ్డి గారు దీనిని ఒక నైతిక సమస్యగా మలిచే ప్రయత్నం చేశారు. నేను దానితో అంగీకరించను. ఇది నైతిక సమస్య కాదు. మద్యం తాగినవాడు దుర్మార్గుడు,తాగని వాడు పవిత్రుడు అంటే నేను అంగీకరించను. ఈ రాష్ట్ర ప్రజలకు ఇదొక జీవన్మరణ సమస్య. ముఖ్యంగా నిరుపేదలకు, దిగువ మధ్యతరగతికి ఇదొక తీవ్రమైన ఆర్థిక, సామాజిక, ఆరోగ్య సమస్య. మనం నైతిక సమస్యగా మార్చి వేసి ఒక ఉదాత్తమైన ఆశయంతో కొన్ని మాటలు చెప్పటం ద్వారా ఫలితం లేకుండా చేయటం కంటే ఆచరణసాధ్యమైన మార్గమేమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఇప్పటికే చాలా సమయం తీసుకున్నారు. ప్లీజ్ కంక్లూడ్ .....

డాక్టర్ ఎన్. జయప్రకాష్ నారాయణః అయిపోయింది అధ్యక్షా, చివరి అంశానికొచ్చేశాను. నిషేధం సంగతి పక్కన పెడదాము. ఎప్పుడైతే ఆక్షన్లు పెట్టారో ...... ఇందాక గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ గారు చెప్పినట్లు ఒక్క నడికుడిలోనే ఎప్పుడైతే మద్యం షాపును రూ.5.18 కోట్లకు పాడడం జరిగిందో ఆ తరువాత ఎమ్మార్పీకి అమ్మమని చెప్పే హక్కు మీకు లేదు. ఆక్షన్ల ద్వారా లంచాలు పెట్టి కొనుక్కున్న షాపు వాళ్లను ఎమ్మార్పీ ధరలకు అమ్మాలని చెప్పే హక్కు మీకు లేదు. ఆక్షన్ల కోసం ఏమైనా పరిమితి పెట్టారా? దేశమేమైనా పరవాలేదు మాకు రెవిన్యూ ముఖ్యం అనే ప్రభుత్వ విధానంలోనే తప్పుంది. ముఖ్యమంత్రి గారు కొన్ని అంకెలనిచ్చారు. నేను ఆ అంకెలు ఎక్కడ దొరుకుతాయా అని ఆలోచిస్తున్నాను. నాకు అందాజుగా తెలుసు కాని అధికారికమైన అంకెలు ఆయనే పెట్టారు. వారి లెక్కల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం మొన్న జనవరి వరకు అంటే పది మాసాల కాలంలో రూ.7,803 కోట్లు ఎక్సయిజ్ డ్యూటీ,

రూ.4,638 కోట్లు వ్యాట్ అంటే మొత్తం రూ.12,441 కోట్లు. మరి పన్నెండు నెలలకు లెక్కేస్తే దాదాపు 15 నుంచి 16 వేల కోట్ల రూపాయలవుతుంది. ముఖ్యమంత్రి గారికి బహుశా సమాధానం రాలేదో, లేక వారు చెప్పలేదో కాని వారు చెప్పనివి రెండున్నాయి. బెవరేజెస్ కార్పోరేషన్ వారే వివిధ రూపాల్లో ప్రివిలేజ్ ఫీ, స్పెషల్ ప్రివిలేజ్ ఫీ, సిఎమ్స్ రిలీఫ్ ఫండ్ ఇవన్నీ కలిపి మొత్తం రూ. 3,010 కోట్లు వసూలు చేశారు. అలాగే ఏడాదికి రూ.3,500 కోట్లు లైసన్స్ ఫీజు కూడా ఇందులో రాలేదు. ఆ రెండూ కలిపితే మరొక రూ.6000 కోట్లు అవుతుంది. గత సంవత్సరమున్నవే అవి. అంటే మొత్తం కలుపుకుంటే ముఖ్యమంత్రి గారి లెక్కల ప్రకారమే ప్రభుత్వానికి ప్రత్యక్షంగా పన్నుల రూపంలో రు.22000 కోట్లు ఈ 2011-12 సంవత్సరంలో మద్యం అమ్మకాల ద్వారా వస్తుంది.

మ.4.50

అంటే కనీసం అథమ పక్షంగా రు.70000 కోట్లు . సుమారు రూ.35000 కోట్లు అమ్మకం లేకుండా ప్రభుత్వానికి ఇది సాధ్యం కాదు. కనీసం బీదలను మనం రక్షించుకోవాలంటే ప్రయివేటు రిటెయిల్ దుకాణాలను తీసివేసి ఆక్షన్‌లను తీసి వేసి ప్రభుత్వమే రిటెయిల్ షాపు పెడితే బాగుంటుంది. కర్నాటకలో, తమిళనాడులో ఆ విధానం ఉంది. ఢిల్లీలో కూడా పబ్లిక్, ప్రయివేటు పార్ట్‌నర్‌షిప్‌లో జరుగుతుంది. నాకు దాని గురించి పూర్తిగా తెలియదు. ప్రభుత్వమే చేస్తే బెల్టు షాపుల సమస్య ఉండదు. ఆ వ్యాపారానికి లైసెన్సుల కోసం కోట్లరూపాయలు , వాటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఒక వ్యాపారస్తుడు ఖర్చు పెట్టిన తరువాత వాడికి లాభం లేక పోతే దివాలా తీస్తాడు. దాని కోసం భార్యా బిడ్డలను తాకట్టు పెట్టి దివాలా తీయడం కోసం వ్యాపారంలోకి రాలేదు. వాళ్లు సంపాదించడం కోసం వచ్చారు. లైసెన్సు తీసి వేద్దాము. ఆక్షన్ తీసివేసి లాభాపేక్షతో కాకుండా ప్రభుత్వమే చేస్తే బాగుంటుంది. ఇది గొప్ప అవకాశం . ముఖ్యమంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. ఖజానాకు ఇబ్బంది లేకుండా ఆ సారాయిని పేద ప్రజలకు త్రాగించడం కోసం ఒక ఉద్యమంలాగా పెట్టుకోకుండా 70 లక్షల పేద కుటుంబాల బ్రతుకును భవిష్యత్తును కాలరాయకుండా చర్యలు తీసుకోవాలి. సంక్షేమం పేరుతో రూ.23000 కోట్లు ఖర్చు పెడుతున్నాము. రూ.30000 కోట్లు వారితో త్రాగపెడుతున్నాము. ఖజనాకు ఇబ్బంది లేకుండా చేస్తే బాగుంటుంది. ఆర్థిక మంత్రిగారికి ఇబ్బంది లేకుండా పేదలను రక్షించగలగితే అంత కంటే మంచి ఇంకొకటి ఉండదు అధ్యక్షా.

ప్రభుత్వ రంగమే పూర్తిగా చేస్తే సెకండ్స్ వస్తాయి. ఇలిసిట్ లిక్కర్ వస్తుంది. ఈ రోజు ప్రయివేటు వ్యాపారులు కనీసం వాటిని అడ్డుకుంటున్నారు. రేపు అది జరగదు. గ్రామ పంచాయితీలకు, స్థానిక ప్రభుత్వాలకు ఎక్సైజ్ శాఖ, పోలీసు శాఖ మొదలైన వారందరికీ అధికారాలు ఇవ్వండి. వారందరూ కలిసి ఆ అక్రమాలను అడ్డుకోకపోతే వారి పదవులను పీకి వేయండి. అప్పుడు మనకు

వారిని అడిగే హక్కు ఉంటుంది. ఒక్క షాపు ఆపాలంటే తల ప్రాణం తోకకొస్తుంది. ఒకవేళ ఎలగో ఆపినా మరల ఆ షాపును తెరుస్తున్నారు. నిజాయితీతో మొదలు పెడితే ప్రభుత్వ ఖజానాకు నష్టం లేకుండా రూ.17000 కోట్ల ఆదాయాన్ని కొనిసాగిస్తూనే నిషేధం విధించకుండానే పేదలకు, దిగువ మద్య తరగతి వారికి మంచి చేసిన వారమవుతాము. దయచేసి ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. ఇది చరిత్రాత్మకమైనది. ఈ సంక్షోభాన్ని అవకాశంగా మలచుకొని రాష్ట్ర భవిష్యత్తుకు పునాది వేయండి. మంచి మనస్సుతో పార్టీలకు అతీతంగా అందరం కలిసి పోరాడుదాము. ఒకళ్ల తప్పులు ఒకళ్లు బయట పెట్టండి. మంచిదే కాని దానిని రాజకీయ అస్త్రంగా వాడుకోవాలని అనుకోకండి. వ్యవస్థను మార్చడానికి వినియోగిస్తారని ఆశిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను.

డా.శ్రీమతి బి. చంద్రావతి(వైరా)ః అధ్యక్షా, ఈ రోజు చాలా మంచి టాపిక్ డిస్కషన్‌కు వచ్చింది చాలా సంతోషం . బడ్జెట్ సెషన్ స్టార్ట్ అయిన తరువాత ఎక్కువ రోజులు ఉంటుందని, ఏదైనా మంచి సబ్జక్టు తీసుకొని మాట్లాడాలని అనుకున్నాను. కాని మా లీడర్లు అందరూ కరీంనగర్‌లో ఉండడం వల్ల నాకు ఈ అవకాశం వచ్చింది. ఒక మహిళా ప్రతినిధిగా ఇక్కడ జరుగుతున్న తీరు చూస్తుంటే, మీరేమి చేశారు? మేము ఏమి చేశాము అని తక్కువ కాకుండా మాట్లాడుకుంటున్నారు. మనందరం ప్రేమతో గెలిపించి శాసన సభకు పంపించిన శాసనసభ్యులు మన కోసం మంచి నిర్ణయాలు చేస్తారని మహిళలందరూ ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. కొత్తగా వచ్చిన శాసనసభ్యురాలిగా నేను రెక్వెస్ట్ చేస్తున్నాను. ఇక్కడున్న సీనియర్ శాసనసభ్యులందరూ కూడా దీనిని అర్థవంతమైన డిస్కషన్‌గా మార్చి మంచి నిర్ణయాలు తీసుకుంటే రాజకీయాల మీద గౌరవం పెరగడానికి అవకాశం ఉంటుంది.

మద్యం అంటే చెడు అని ఆరోగ్యానికి మంచిది కాదని అందరికీ తెలుసు. ఒక డాక్టరుగానే కాకుండా సామాన్య ప్రజలందరికీ తెలిసిన విషయం . ప్రతి ఒక బాటిల్ మీద మద్యం త్రాగడం హానికరం అని లేబుల్ పెట్టి అమ్ముతున్నారు. ఆ విషయం కొనే వాళ్ల విజ్ఞతకే వదలి వేస్తున్నామని , మీరు త్రాగితే మాకు సంబంధం లేదన్నది ప్రభుత్వ వైఖరిగా కనపడుతుంది. టివి సీరియల్స్లు, సినిమాలలో సిగరెట్ త్రాగేటప్పుడు, ఆల్కహాల్ త్రాగుతున్నా ఆ దృశ్యాలను బ్లర్ చేసి చూపిస్తున్నారు. ప్రజలకు ఎంత హానికరమో మనం ఒకసారి ఆలోచించుకోవాలి. చట్టాల మీద ప్రజలకు ఒక గౌరవం, నమ్మకం ఏర్పడాలంటే మనం కూడా వాటిని పాటించవలసిన అవసరం ఉంది. మొన్న బడ్జెట్ సెషన్స్ అప్పుడు ముఖ్యమంత్రిగారు మన ప్రెస్ మిత్రులతో మాట్లాడుతూ ఒక మాట అన్నారు. మద్యం అనేది ఒక ఆదాయ వనరుగా అనుకోవడం లేదని అన్నారు. కాని ఇక్కడ ప్రజలందరూ కూడా అనుకుంటున్నారు. డైరెక్టుగా కాని, ఇండైరెక్టుగా కాని ప్రభుత్వానికి కాని మద్యం వ్యాపారులకు కాని ఇది ఒక మంచి ఆదాయ వనరుగా మారింది. అది మనకు ప్రత్యక్షంగా కనపడుతుంది. ప్రభుత్వం చెప్పే దానికి చేసే దానికి చాలా వ్యత్యాసం ఉంది.

( ఈ దశలో కాంగ్రెస్ వైపు నుండి ఒక శాసన సభ్యుడు మీ పార్టీ ఫండ్సు ఎక్కడ నుండి వస్తున్నాయని అన్నారు.)

చెబుతాను సర్. మీరు ఆన్ రికార్డ్ మాట్లాడితే నేను కూడా మాట్లాడుతాను. దయచేసి నన్ను మాట్లాడనివ్వండి. నాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనివ్వండి. దీనిలో ఉన్న వారందరి పేర్లు బయట పెడదాము. ఎటువంటి చర్చకు అయినా కమ్యూనిస్టు పార్టీ సిద్ధంగా ఉంది. మీరు చేసే తాటాకు చప్పుళ్లకు భయపడే సీను మాకు లేదు. అందరి గురించి మాట్లాడుదాము. మీరు రెడీగా ఉంటే మేము కూడా మాట్లాడుతాము. ఆ పేర్లను ఫస్టు బయట పెట్టవలసిన బాధ్యత మీ మీద ఉంది. అప్పుడు మేము చర్చకు వస్తాము.

మా ఖమ్మం జిల్లాలో, మీరు (గౌరవ ఉపసభాపతి) కూడా మా జిల్లా వాసి కాబట్టి మా మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి చెబుతున్నాను, మెడికల్ షాపుకు వెళ్లాలంటే కొంత దూరం నడవాలి. కాని మద్యం అనేది పక్కనే దొరుకుతుంది. మద్యం షాపులు మెడికల్ షాపుల కంటే ఎక్కువగా ఉన్నాయి. ఒక కార్నర్‌లో నాలుగైదు షాపులున్నాయి. ఎమ్ఆర్‌పి ధరల కంటే ఎక్కువ చేసి అమ్ముతున్నారు. అవన్నీ పక్కన పెడదాము. మొన్న మైలవరంలోని పోరాటనగర్‌లో కల్తీ సారా త్రాగి ఎంతోమంది చనిపోయారు. అక్కడికి నేను కూడా వెళ్లాను. 18 సంవత్సరాలు కూడా నిండకుండానే పెండ్లి అయి, పిల్లలను చంకలో ఎత్తుకొని మా జీవితాలు ఎలా గడుస్తాయని అడుగుతున్నారు. మనందరం పోటీ పడి అక్కడికి వెళ్లి మేము రూ.50000 ఇస్తాము, మేము లక్ష రూపాయలు ఇస్తామని అంటే అది కాదు వాళ్లు ఎదురు చూసేది. అటువంటి వాటి మీద శాసనసభ్యులుగా ఒక పరిష్కారాన్ని చూపించవలసిన అవసరం ఉంది. మీరు ఏమి చేశారు? మేము ఏమి చేశామని అనుకోకుండా ఈ డిస్కషన్ ఎక్కడికి పోతుంది సర్?

సా.5.00

అర్థవంతమైన డిస్కషన్ జరగాలని, టీవీల ద్వారా ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ విషయంలో డిస్కషన్ జరగకుండా ఉండకూడదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రోజు చాలా బాధ కలుగుతుంది. మద్యానికి, నాటుసారాకి బానిసలవుతున్న వారు ఎక్కువగా గిరిజన తాండాలలో ఉన్నటువంటి వారు, పేద ప్రజలు, ఎస్.సి, ఎస్.టిలు ఉన్నారు. వీరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాము, ఇది చేస్తున్నాము, అది చేస్తున్నామని అంటున్నారు. ఈ రోజు గ్రామాలలోకి వెళ్తే మహిళలందరూ కళ్ల నీళ్లు పెట్టుకొని చెబుతున్నారు. రోజంతా కష్టపడి పనిచేసి, సాయంత్రం ఆ డబ్బులను తీసుకెళ్లి బెల్టు షాపుల దగ్గర, ఆల్కహాల్ అమ్మే షాపుల దగ్గరకు వెళ్లి అక్కడ పెట్టేస్తున్నారు. మా కుటుంబాలు ఎలా గడవాలని అడుగుతున్నారు. చాలా మంది సీనియర్ సభ్యులున్నారు. ఈరోజు ఓల్డేజ్ పెన్షన్స్ లిస్ట్ కంటే విడో పెన్షన్స్

లిస్ట్ ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నాయి. ఇలాంటి లిస్ట్ ఎందుకు వస్తుంది. ఈ తాగుడుకి బానిసలు అవడం వల్ల గృహిణులు కూడా ఎన్నో రకాల హింసలకు గురవుతున్నారు. చాలా చోట్ల గృహ హింసకు బలవుతున్నారు. మనందరం చేతులు దులుపుకొని మాకు సంబంధం లేదు, దీంట్లో ఏమీ అంటదు అనడం తప్పు సార్. ప్రజా ఆరోగ్యంతో ప్రభుత్వం, డైరెక్ట్‌గా గాని ఇన్‌డైరెక్ట్‌గా గాని చెలగాటం ఆడుతోంది. కటువుగా ఉన్నా నేను ఒక మాట చెప్పదలచుకున్నాను. ఒక పాయిజన్‌కి లేబుల్ పెట్టి మార్కెట్‌కి పంపించి మీరు తాగండి అని వదిలేసినట్లుగా ఉంది. ఇది కటువుగా ఉన్నా అందరూ ఆలోచించవలసిన ప్రశ్న సార్. సిండికేట్లును ఎవరూ ప్రోత్సహించలేదు, గవర్నమెంటే ప్రోత్సహించింది. ఇందాక జె.పి గారు మాట్లాడుతూ ఒక మంచి మాట చెప్పారు. మీరు ఆన్ రికార్డ్ మాట్లాడితే, నేను కూడా ఆన్ రికార్డ్ మాట్లాడుతాను సార్. భారత కమ్యూనిస్ట్ పార్టీ నుంచి డిమాండ్ చేసేది ఏమిటంటే, ఏ.సి.బి ద్వారా మీరు ఏవైతే దాడులు చేయిస్తున్నారో ఆ దాడులను ప్రతి చోటా చేయించండి. ఎవరి పేర్లైతే ఉంటాయో ఆ పేర్లను బహిర్గతం చేయండి. అసెంబ్లీలో కాదు, ప్రజల మధ్యలోకి తీసుకెళ్దాము, వాళ్లనే అడుగుదాము ఎవరిది తప్పో, ఎవరిది ఒప్పో తెలుస్తోంది. ఇక్కడ ఆదాయనికే పెద్ద పీట వేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పక్కన పెడుతున్నారు. ఒక వైపు ఆరోగ్య శ్రీ అని వేల కోట్ల ప్రాణాలను ప్రైవేట్ ఆసుపత్రులకు ధారాదత్తం చేస్తున్నారు. ఇటువంటి వాటిని కూడా ఆదాయవనరుల క్రింద మార్చుకుంటే ఎట్లా అని ఒకసారి ఆలోచించుకోవాలని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఒక డాక్టర్‌గా నేను ప్రభుత్వానికి ఏమి సలహా ఇస్తున్నానంటే, మీకు ట్యాక్సెస్ ద్వారా ఎన్ని కోట్ల రూపాయలు వస్తున్నాయో, అందులో ఇరవై అయిదు శాతం వెచ్చించి "డీ అడిక్షన్" సెంటర్స్‌ని మండల స్థాయిలో పెట్టించాలని కోరుతున్నాను. ఆల్కహాల్‌కి బానిసయ్యే వారిని డీ ఎడిక్ట్ చేసే బాధ్యత గవర్నమెంట్ పైన ఉంది. ముఖ్యంగా చిల్డ్రన్, యంగ్‌స్టర్స్ అంతా కూడా ఆల్కహాల్‌కి బానిసలవుతున్నారు. చాలా మేజర్ యాక్సిడెంట్స్ దీని వల్ల అవుతున్నాయి. స్కూల్ డేస్ నుండి, కాలేజ్ డేస్ నుండి వాళ్లను ఎన్‌లైటన్ చేయడానికి, డాక్యుమెంటరీ ప్రోగ్రామ్స్ ఇతరత్రా కార్యక్రమాలను చేపట్టి ఆల్కహాల్ బారిన పడకుండా చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిదే కాబట్టి ఆ రకంగా కృషి చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఏ.సి.బి లిస్ట్‌లో ఎవరెవరి పేర్లు ఉంటాయో తెలుసుకొని చర్చిద్దాము. మీరు కూడా చర్చకు సిద్ధంగా ఉండండి. ప్రజల కోసం, కుటుంబాన్ని పక్కన పెట్టి పోరాటం చేసిన కమ్యూనిస్టుల పేర్లే వస్తున్నాయి సార్. అధికారంలో ఉన్నటువంటి వాళ్లందరి పేర్లు బయటకు రావలసిన అవసరం ఉంది. మా జిల్లాలో వచ్చింది. మేము ఏమీ భయపడడం లేదు. మీరు ఇక్కడ కామెంట్ చేస్తున్నారు కాబట్టి చెబుతున్నాను. మీరు ఆరోపణ చేస్తున్నటువంటి వ్యక్తి ఇక్కడ లేరు. మీరే రూల్ బుక్స్ తీసి చూపిస్తున్నారు కాబట్టి మీకే చెబుతున్నాను. ఆ రూల్ బుక్‌లో తీసుకుందాము. ఇక్కడున్నటువంటి వాళ్ల గురించి మాట్లాడితే బాగుంటుంది. లేని వాళ్ల గురించి మాట్లాడడం నాకు కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. ఒక మహిళా ప్రతినిధిగా నేను కోరేది ఏమిటంటే, నాలుగైదు సంవత్సరాల టార్గెట్ పెట్టుకొని మీరు నిషేధం

వైపు వెళ్తే  సమాజం బాగుపడుతుంది. ఆ రకంగా చర్యలు తీసుకోవాలని గవర్నమెంట్‌ను కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఆమంచి కృష్ణమోహన్ (చీరాల):  అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సభలో ప్రసంగించినటువంటి వివిధ పార్టీలకు సంబంధించిన నాయకుల యొక్క ప్రసంగాలు - ఎస్పెషల్లీ  మద్య నిషేధం గురించి నేను వినడం జరిగింది.  ప్రతిపక్ష నాయకులైన చంద్రబాబు నాయుడు గారి ప్రసంగం విన్నాము.  వాళ్ల తోటి సభ్యుల యొక్క ప్రసంగాలు విన్నాము. కొత్తగా ఎన్నికైన మేము, గతంలో తప్పులు చేసినప్పటికీ,  వారిచ్చే సూచనలు, సలహాల మేరకు భవిష్యత్తులో మంచి పేరు వచ్చే విధంగా,  ఈ సమాజానికి మేలు జరిగే విధంగా ఆలోచన చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము. నిండు సభలో చంద్రబాబు నాయుడు గారు  ఘోరమైన అబద్ధాలు చెప్పడం జరిగింది, అవి మేము వినడం జరిగింది. ఉదాహరణకు  1992 లో ....... ఇప్పుడే మన అక్బరుద్దీన్ ఒవైసీ గారు మన సభ దృష్టికి తీసుకొచ్చారు. మద్య నిషేధ వ్యతిరేక పోరాటం, నెల్లూరు జిల్లా  దూబగుంటలోని మహిళలు చేశారు. అప్పుడు  తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉంది. దానికి కొమ్ము కాసే ఈనాడు పత్రికకు సంబంధించినటువంటి రామోజీ రావు గారు హైజాక్  చేసి,  ఈ రాష్ట్రంలో మద్య నిషేధం విధించాలని భారీ ఎత్తున ప్రచారాన్ని తీసుకొచ్చిన సంగతి మనకు తెలుసు.  రాజకీయాలలో పేదవాడికి  మేలు చేయాలని తాపత్రయం కలిగిన వ్యక్తులలో స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు, రాజశేఖర రెడ్డి గారు ముఖ్యులు.  మేము ఎవరినీ విమర్శించడం లేదు.  1994  వరకూ అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలోకి వెళ్లింది.  ఆ రోజు చెప్పిన మాటకు కట్టుబడి  ఎన్.టి. రామారావు గారు జనవరి, 16, 1995 సంవత్సరంలో  ఈ రాష్ట్రంలో సంపూర్ణ మద్య నిషేధం విధించడం జరిగింది. అంతకు ముందున్న ముఖ్యమంత్రి గారైన కోట్ల విజయ భాస్కర రెడ్డి గారు సారాయిని నిషేధించడం జరిగింది. వైన్ షాప్స్ ఉండేవి, ఎన్.టి. రామారావు గారు వచ్చి పూర్తిగా రద్దు చేశారు.  ఈ మద్య నిషేధాన్ని ఎత్తివేస్తే,  ఆ సందర్భంలో రామోజీరావు గారు,  వివిధ దశలను  దాటుకొని, ఆయన చివరి అంకంలో, ఆయన చారిత్రాత్మకంగా మిగిలిపోవాలని అద్భుతమైన కట్టడం అయిన రామోజీ ఫిలిం సిటీని  కడితే అందులో ఫారినర్స్ వచ్చి తాగి తూలడానికి అవకాశం ఉండదని భావించారు.  రాష్ట్రంలో మద్య నిషేధం ఉంటే, రాష్ట్రాన్ని  ప్రామాణికంగా తీసుకున్నట్లయితే, ఏదైనా ఒక చోట లిక్కర్‌కి పర్మిషన్ ఇస్తే,  రాష్ట్రంలో ఇదే ప్రిసిడెంట్ చూపించి ఇంకొక చోట ఇవ్వవలసిన అవసరం ఉంటుంది దానిని దృష్టిలో పెట్టుకొని అప్పుడున్నటువంటి పెద్దలు ఎన్.టి. రామారావు దృష్టికి తీసుకెళ్తే  నిజాయితీ కలిగినటువంటి, పేదలకు ఎమోషనల్ గా చేయగలిగిన తత్వం ఉన్న ఎన్.టి. రామారావు గారు రామోజీ రావు గారి ఆలోచనను తిరస్కరించడం జరిగింది.  తరువాత  జరిగిన రాజకీయ పరిణామాల జోలికి నేను వెళ్లడం లేదు.  దానికి కానుకగా చంద్రబాబు నాయుడుగారు  అధికారంలోకి వచ్చిన వెంటనే, ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే  1995,  జనవరి, 16వ తేదీనుండి  ఈరోజు వరకూ మద్యం ఏరులై పారుతోంది.

1995-96 సంవత్సరానికి సంబంధించి ఆక్షన్ ద్వారా వైన్ షాపులు కేటాయిస్తే, తరువాత ఆకాశమే హద్దుగా పెట్టుకొని ఆదాయాన్ని పెంచుకోవాలని 1997 జూన్ నుండి 1998 జూన్ వరకూ లైసెన్సుల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో రూ.2 లక్షలు, సెమీ అర్బన్ ప్రాంతాలలో రూ.3 లక్షలు, అర్బన్ ప్రాంతాలలో రూ.4.5 లక్షలు చొప్పున షాపులకు లైసెన్సు రేట్లను నిర్ణయించడం జరిగింది. వివిధ కేటగిరీలకు సంబంధించి కేవలం కొంతమంది తమ పార్టీలో ఉన్న వ్యక్తులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో లైసెన్సింగ్ సిస్టమ్‌ని పెట్టారు. భారీ ఎత్తున ప్రజలలో వ్యతిరేకత వచ్చింది.

సా.5.10

ఆ రోజు రాష్ట్రంలో 1995 నుంచి 1997 వరకు ఎవరు దరఖాస్తు చేసుకొంటే వారికి మద్య నిషేధం తర్వాత ఆక్షన్స్ నిర్వహించి మొదటిసారి రాష్ట్రంలో బెల్ట్ షాపులు పెట్టారు. ఆ బెల్ట్ షాపుల స్థానంలో లైసెన్స్ విధానం ద్వారా 1997-98 నుంచి కొత్తగా షాపులు కేటాయిస్తున్నారు. అయితే ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత రావడం వలన మరలా ఒక అడుగు వెనక్కి వేసి పరిమితమైన సంఖ్యలో షాపులను రద్దు చేసి లైసెన్సింగ్ విధానం 2004 వరకు కొనసాగించారు. ఈ రాష్ట్ర చరిత్రలో బెల్ట్ షాపులు అనే పదం ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి తెలిసిందంటే కేవలం తెలుగుదేశం పార్టీ టైంలో పెద్దలు ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారి పాలనలో వచ్చిందని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

2004 తర్వాత రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు కోణాల్లో ఆలోచించి మన రాష్ట్రంలో చెరకు సాగు తక్కువ కాబట్టి, తద్వారా మొలాసిస్ లభ్యత తక్కువ కాబట్టి, పొరుగు రాష్ట్రాల నుంచి మొలాసిస్ తెప్పించి రెక్టిఫైడ్ స్పిరిట్‌తో లిక్కర్ తయారుచేసే విషయాలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని చీప్ లిక్కర్ నిషేధించి కేవలం మీడియం లిక్కర్‌ను రాష్ట్రంలో అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా కార్యక్రమాలు చేస్తున్నది. 2004లో రాజశేఖర రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరవాత ఆక్షన్ విధానాన్ని తీసుకొచ్చారు. ఆ కార్యక్రమం ఈ రోజు వరకు నిర్విఘ్నంగా కొనసాగుతున్నది. ఇందులో గమనించాల్సింది ఏమిటంటే పెరుగుట విరుగుట కొరకే అని కాలానుగుణంగా జరుగుతున్న పరిస్థితుల్లో భారీఎత్తున షాపుల కోసం అవగాహన లేకుండా ఎక్కువ కోట్ చేసి, ఆక్షన్‌లో పాట పాడి మరలా ప్రజల దగ్గర నుంచి గుంజాలనే ఉద్దేశంతో అనేక అడ్డతోవలు తొక్కుతుంటే ఈ మధ్య కాలంలో హైకోర్టు కూడా జోక్యం చేసుకొని దీనిని నివారించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు చేసింది. ఈ రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఏసీబీకి ఇన్ని అధికారాలున్నాయని, వారనుకొంటే ఏదైనా చేయవచ్చుని నిరూపించిన ఘట్టం ఏదైనా ఉందంటే పెద్దలు కిరణ్ కుమార్ రెడ్డిగారు ఎమ్మార్పీ విషయంలో తీసుకొన్న చర్యయేనని చెప్పక తప్పదు.

MR.DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ ఆమంచి కృష్ణమోహన్ః ఈ సందర్భంగా ఒక విషయం చెప్పాలి. ఆ రోజు చంద్రబాబు నాయుడు గారు 1997లో మద్య నిషేధం ఎత్తివేసినపుడు వారికి ఈ విషయాలు తెలియదా? భారతదేశానికి గానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గానీ గొప్ప చరిత్ర ఉంది. భారతదేశానికి ప్రపంచ దేశాలలో గొప్ప స్థానం ఉంది. ప్రజాస్వామ్య దేశంగా భారతదేశానికి ఒక విలువ ఉంది. సర్దార్ వల్లభభాయ్ పటేల్ హోం మంత్రిగా ఉండి భారతదేశంలో నిజాం సంస్థానంలాంటి ఎన్నో సంస్థానాలను భారతదేశంలో విలీనం చేశారు. చంద్రబాబు నాయుడు గారు సాక్షాత్తూ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆయన మీద నక్సలైట్లు దాడి చేస్తే, అటువంటి నక్సలిజాన్ని అణచివేసిన చరిత్ర ఆంధ్రప్రదేశ్ పోలీసులకు ఉంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిజాయితీ ఉంటే ఏదైనా సాధించవచ్చునని సంఘటనలు ఉన్నాయనడానికి చంద్రబాబు నాయుడు గారు రామోజీరావు గారికి మేలు చేయాలనే ఉద్దేశంతో మద్య నిషేధాన్ని ఎత్తివేయడం జరిగింది. ఆరోజు సంక్షేమ పథకాల రూపంలో పేద ప్రజానీకం భరించలేనటువంటి పరిస్థితి తీసుకొన్నప్పుడు తన వర్గాన్ని కాపాడడానికి తన వ్యక్తిగత స్వార్ధానికి తీసుకొన్నటువంటి నిర్ణయమని ఆ రోజు రాష్ట్ర ప్రజలకు స్పష్టమైనది. ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంప్రదాయాలను.............

(అంతరాయం)

మీరు అడిగే ప్రతి మాటకు సమాధానం చెబుతాను. ఈ రాష్ట్ర చరిత్రలో ఏసీబీ చేత గట్టిగా, నిజాయితీగా పని చేయించిన ఘనత ముఖ్యమంత్రి గారికి, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ఈ సందర్భంగా చెబుతున్నాను. అదే విధంగా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ మద్య నిషేధానికి సంబంధించి అనేక సూచనలు, సలహాలు ఇస్తారని, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్య నియంత్రణ అమలులోకి వస్తుందని, నెక్స్ట్ పాలసీ సంవత్సరానికైనా అమలులోకి వస్తుందని ఆశించాను. కానీ వారు చేసిన సూచనలు శూన్యం. వారికి అంత చిత్తశుద్ధి ఉంటే మద్యంపై చర్చ జరుగుతుందే 90 మంది శాసనసభ్యులలో కనీసం 10, 15 మంది కూడా సభలో లేరు. నేనొక ఉదాహరణ చెబుతాను. చంద్రబాబు నాయుడు గారి కుప్పం నియోజకవర్గంలో .......

(అంతరాయం)

దయచేసి మీరు వినండి. కుప్పంలోని శాంతిపురం మండలంలో దేవరాజు నాయుడు తెలుగు యువత అధ్యక్షుడు. చంద్రబాబు నాయుడు గారంటే పడి చచ్చే కార్యకర్త. ఈ మధ్య ఏసీబీ దాడులు నిర్వహించే వరకు వారు ఏ ధరలకు మద్యం అమ్మారో పెద్దలు శాసనసభ్యులు డా.జయప్రకాశ్ నారాయణ గారి చేత విచారణ చేయిస్తే మంచిదని కోరుతున్నాను. శాంతిపురం మండలంలో కానుమాకులపల్లెలో

దొరస్వామి అనే వ్యక్తి మాజీ సర్పంచ్. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుప్పంలో అడుగుపెడితే మొదటి జెండా పట్టుకొనే దొరస్వామి నాయుడు గారిని చంద్రబాబు నాయుడు గారు అదుపులో, క్రమశిక్షణలో పెట్టాల్సిన అవసరం, పరిస్థితి వారికి కనపడలేదా అని మీ ద్వారా అడుగుతున్నాను. అదే విధంగా ఇంకొక రిక్వెస్ట్ ఏమంటే, ఈ రోజు వరకు చిత్తూరు జిల్లాలో ఏసీబీ దాడులు జరగడం లేదని అన్నారు. రాజకీయాలలో ఉండేవారు నైతిక విలువలకు కట్టుబడి ఉండాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలంగా ఉండే రాందాస్ చౌదరి మదనపల్లి నియోజకవర్గంలో క్రియాశీలక తెలుగు దేశం నాయకుడు. అతను అక్కడ లిక్కర్ సిండికేట్‌కు, లిక్కర్ మాఫియాకు నాయకత్వం వహిస్తున్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని చిత్తూరు జిల్లాలో ఏ ఏ రాజకీయ పార్టీలకు ఎన్నెన్ని షాపులున్నాయో నిజాయతీ కలిగిన ప్రభుత్వాధికారులతో, స్వచ్ఛంద సంస్థలతో విచారిస్తే వాస్తవాలు సభ దృష్టికి తీసుకురావచ్చని కోరుతున్నాను.

MR.DEPUTY SPEAKER: Please conclude.

చంద్రబాబు నాయుడు గారు ఎవరూ కనిపెట్టని అంశాన్ని తాను కనిపెట్టినట్లు రాజకీయంగా ప్రయోజనం పొందడానికి చేస్తున్నారు తప్ప నిజంగా ఈ రాష్ట్ర ప్రజల పట్ల, ముఖ్యంగా పేద, బడుగు బలహీన వర్గాల పట్ల వారికి చిత్తశుద్ధి ఉన్న దాఖలాలు కనిపించడం లేదు. ఇందాక జయప్రకాశ్ నారాయణ గారు మాట్లాడుతూ, తమిళనాడు పాలసీ గురించి చెప్పారు. వారితో ప్రత్యేకంగా ఈ విషయమై నేను చర్చించాను. గత 8 సంవత్సరాల నుంచి తమిళనాడు రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో లిక్కర్ షాప్స్ నడుస్తుంటే 2003-04లో మద్యం షాపుల ద్వారా ఆ రాష్ట్రానికి రూ.2750 కోట్ల ఆదాయం వచ్చేది.

MR.DEPUTY SPEAKER: Krishna Mohan garu, please conclude.

శ్రీ ఆమంచి కృష్ణమోహన్‌: ఒక్క నిమిషం అధ్యక్షా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి తమిళనాడు రాష్ట్రంలో మద్యం అమ్మకాల ద్వారా రూ.13,450 కోట్ల ఆదాయం వస్తుంది. అక్కడ వినియోగం పెరిగింది. పక్క రాష్ట్రాల పాలసీలను అమలుచేసేటప్పుడు ఇటువంటి విషయాలన్నింటిని ప్రజల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలని మీద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

సా.5.20

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : సార్, ఉదయం చూసాను, కౌల్ అండ్ షక్దర్ పట్టుకుని ముగ్గురు, నలుగురు నిలబడ్డారు. నేను మంత్రి గార్ని అడుగుతున్నాను. సభలో లేని వ్యక్తుల మీద ప్రసంగాలు జరుగుతూ ఉంటే మీరు మౌన ప్రేక్షకుల్లాగా ఉండటం భావ్యం కాదు.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ(మైకు లేకుండా) ః మీరు పిసిసి ప్రెసిడెంట్ గురించి, చనిపోయిన రాజశేఖర్ రెడ్డి గారి గురించి ప్రస్తావిస్తున్నారు.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి ః సార్ పిసిసి అధ్యక్షులు ఈ సభలో ఒక సభ్యుడు. He can defend. He is in the lobby. He can come and defend. సార్ వీళ్లు మంత్రులు. నేను సింపుల్ క్వశ్చన్ అడుగుతాను. సభలో సభ్యునిగా ఉన్న వ్యక్తి గురించి మాట్లాడితే వచ్చి defend చేసుకునే అవకాశం ఉంది. సభలో లేని వ్యక్తుల గురించి శాంతిపురంలో ఎవరో మామూలు కార్యకర్త గురించి చెబుతున్నారు. ఎంత పెద్ద కంపారిజన్ సార్ వీళ్లది. ఈ సందర్భంలో నేను అడుగుతున్నాను. రామోజీరావు గురించి వీళ్లు ఈరోజు సభలో ప్రస్తావించారు. రామోజీరావు గారి గురించి ప్రస్తావిస్తే తప్ప మీకు ప్రచారం రాని పరిస్థితి ఉందా? రామోజీరావు గారు మద్యపాన నిషేధం గురించి నిజంగానే కష్టపడ్డారు, ప్రచారం చేసారు. ఆయన పేరును సభలో ప్రస్తావించడాన్ని మేము ఆక్షేపిస్తున్నాం. Sir, this is not a battle for a bottle. ఇవాళ జరుగుతున్నది ఎసిబికి సంబంధించి ఒక నివేదిక వచ్చింది. దాని మీద కోర్టుకు వెళ్లారు. సింపుల్ క్వశ్చన్ ఏమిటంటే ఆ నివేదికలో ఉన్న కొంత మంది జైలుకు వెళ్లారు. ఆ నివేదికలో ఉన్న మరి కొంత మంది ఇక్కడ కూర్చున్నారు. దాని మీద చర్చ జరుగుతున్నది. దాని మీద మీరు సమాధానం ఇవ్వాలని నేను కోరుతున్నాను.

శ్రీ షేక్ మస్తాన్ వలి (గుంటూరు-తూర్పు)ః అధ్యక్షా, ఇవాళ సమాజంలో ఒక చీడ పురుగులాగా, ప్రతీ మనిషి ద్వేషించుకునే ఆలోచన కలిగిన ఒక విభాగం గురించి చర్చించుకోవడం అనేది దురదృష్టకరం. ఏదేమైనప్పటికీ మద్యపాన నిషేధం విషయం వస్తే వేరే చెప్పనక్కర లేదు. కాంగ్రెస్ పార్టీ మద్యపాన నిషేధం చేసిన తరువాత దశల వారీగా మద్యపాన నిషేధం చేసే ప్రయత్నం జరిగితే ఆరోజు ఎన్‌టి రామారావు గారు కొత్తగా తెలుగుదేశం పార్టీని స్థాపించడం, ఈ రాష్ట్రంలో ఒక కొత్త ఆలోచనతో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావడం జరిగింది. ఎన్‌టి రామారావు గారు ఆనాడు పేదవారికి ఒక గుక్కెడు గంజి ఇవ్వాలనే ఆలోచనతో కిలో బియ్యం రెండు రూపాయలకి ఇవ్వాలనే ప్రయత్నం, సంపూర్ణ మద్యపాన నిషేధం చేపట్టడం జరిగింది. అయితే సంపూర్ణ మద్యపాన నిషేధం వచ్చే నాటికి నేటి గౌరవ ప్రతిపక్ష నాయకులు నాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నటు వంటి వ్యక్తి. 1983 లో మామ మీద కూడా పోటీ చేస్తానని చెప్పి ఆరోజు ప్రగల్భాలు మాట్లాడిన వ్యక్తి, ఎన్‌టి రామారావు గారి మీద నేను పోటీ చేస్తాను, ఆయన్ని ఓడిస్తాను, కాంగ్రెస్ పార్టీ నా రక్తం, కాంగ్రెస్ పార్టీ నా సిద్ధాంతం అని మాట్లాడిన వ్యక్తి ఆరోజు ఓడి పోయిన వెంటనే పార్టీ ఫిరాయించి, కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వెంటనే ఒక రాజ్యాంగేతర శక్తిగా, మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసి రిమోట్ కంట్రోల్ తీసుకోవడం జరిగింది. కాదంటే చెప్పమనండి. ఆ విధమైనటు వంటి రాజ్యాంగేతర శక్తిగా ఏర్పడిన చంద్రబాబు నాయుడు గారు దశల వారీగా మద్యం మాఫియాలతో,

మద్యం సిండికేట్లతో కుమ్మక్కై ఈ రాష్ట్రంలో పేదవాడికి ఇస్తున్నటు వంటి కిలో రెండు రూపాయల బియ్యం పథకానికి, సంపూర్ణ మద్యపాన నిషేధానికి తూట్లు పొడిచారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన చంద్రబాబు నాయుడు గార్ని అక్కున చేర్చుకుని పిల్ల నిచ్చిన మామను బ్రతికుండగానే చెప్పులు, రాళ్లు వేయించి అధికారం తీసుకున్న పరిస్థితి. అధికారం తీసుకుంటే పరవాలేదు కానీ రెండు రూపాయల కిలో బియ్యం పథకం ఉంటే.....

(టిడిపి సభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు చే అంతరాయం)

అన్నా మీ స్టోరీ కూడా చెబుతాను. కూర్చో. కొంచెం ఓపిక పట్టు. అధ్యక్షా, పిల్లనిచ్చి, పార్టీలో స్థలం ఇచ్చి ఒక గుర్తింపు ఇచ్చే ప్రయత్నం చేస్తే, మద్యం సిండికేట్లతో నారా వారి ఆలోచనా విధానంతో ఒక గొప్ప సిండికేట్‌ను ఏర్పాటు చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ జిల్లాలో కూడా సిండికేట్లతో, దళారులతో కుమ్మక్కై ఈ రాష్ట్రాన్ని దోచుకోవాలనే ఆలోచన చేసి ఒక పథకం ప్రకారం నందమూరి లక్ష్మీ పార్వతి అనే ఒక బూచిని చూపించి ఆవిణ్ణి బయటకు పంపించిన చరిత్ర చేసి చివరకు ఎన్‌టి రామారావు గార్ని పంపించి..... ఆ విధంగా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు గారు చివరకు సంపూర్ణ మద్యపాన నిషేధానికి తూట్లు పొడిచి......

(టిడిపి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ పోడియం వద్దకు వెళ్లారు)

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Please take your seats. You cannot do like this. Please go and take your seats.

(పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు "ఏసిబి నివేదికను బయట పెట్టాలి" అని నినాదాలు చేయసాగారు)

(తిరిగి అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Please take your seats. నేను చంద్రబాబు నాయుడు గారికి మైకు ఇస్తాను, దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, చైర్ నుంచి మిమ్మల్ని ఒక రూలింగ్ ఇవ్వమని కోరుతున్నాను. అపోజిషన్ లీడర్లు కూడా ఇక్కడున్నారు. ఉదయం నుంచి 8 సంవత్సరాల కంటే ముందున్న అడ్మినిస్ట్రేషన్ గురించి మాట్లాడుతున్నారు తప్ప ఈ రోజు అతి ముఖ్యమైన సమస్య, రాష్ట్రాన్ని

కుదిపేస్తున్న సమస్య మద్యం సిండికేట్. మేము ఆ విషయం గురించి మాట్లాడితే**• కూడా లేకుండా, బయట వాళ్లు**లేకుండా మాట్లాడుతున్నారు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

నేను మిమ్మల్ని అడుగుతున్నాను వాళ్లను కాదు. ఎందుకంటే వచ్చే ఎలక్షన్లలో వాళ్లకు డిపాజిట్ కూడా రాదు. ఆ విషయం వాళ్లకు బాగా తెలుసు. అందుకనే వాళ్లు ఆ విధంగా తయారయ్యారు. నన్ను గురించి 20 సంవత్సరాల నుంచి చర్చిస్తున్నారు. 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడూ మాట్లాడారు, ఇప్పుడూ మాట్లాడుతున్నారు. వాళ్ల దగ్గర ఏ మాత్రం సమాచారం లేదు. నేను నిన్న కూడా ఛాలెంజ్ చేసాను. అవసరమైతే ఈ అసెంబ్లీలో రెండు రోజులు సమావేశం పెట్టండి, నా గురించి చర్చించండి, మీరు మొత్తం చెప్పదలచుకున్నది చెప్పండి. నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. మీ కథ తేల్చడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. నేను కోరేది ఒక్కటే. ఎప్పుడైనా చరిత్రలో ఉందా? సిబిఐ ఎంక్వైరీ ఒక ప్రక్క, ఏసిబి ఎంక్వైరీ ఒక ప్రక్క, వీళ్లను నమ్ముకున్న ఐఏఎస్ ఆఫీసర్లు జైల్లో ఒక ప్రక్క, మీ మంత్రులందరికీ ఏ రోజు ఏమౌతుందో తెలియని పరిస్థితి. వీళ్లు ఏ మాత్రం సిగ్గుపడకుండా ఎదురు దాడి చేస్తున్నారు.

సా.5.30

వీళ్లు ఏమాత్రం** పడకుండా ఎదురుదాడి చేస్తున్నారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. మీరు ఒక రూలింగ్ ఇవ్వాలి. ప్రతి ఒక్క దానికి, పాత విషయాలు తీసుకువచ్చి ప్రతి ఒక్క రోజు మాట్లాడటం కరెక్టు కాదు. నేను అందుకనే అడిగేది. మీరు ఏదైనా మాట్లాడాలనుకుంటే ఇక్కడ అపోజిషన్ వాళ్లున్నారు, వాళ్లని కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు కూడా ఆలోచించాలి. ఇది డెమోక్రటిక్ నార్మ్ కాదు. ఏ చట్ట సభల్లో ఈ విధంగా జరగదు. స్పీకర్ స్థానంలో కూర్చునేవారు రూలింగ్ ఇవ్వలేకపోతున్నారు. బరితెగించి వీళ్లు కావాలని, ఇష్యూని డైవర్ట్ చేసి, ఏదో ఒకవిధంగా తప్పించుకోవాలని, ఇష్యూని డైవర్ట్ చేయడం కోసం ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, కలలో ఎప్పుడు కనపడినా వీళ్లకి నా భజనే తప్ప ఈ కాంగ్రెస్ నాయకులకు ఇంకొకటి కనపడదు. నేనంటే వాళ్లకి సింహ స్వప్నం. వాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. నాకేం బాధ లేదు. నా జపం చేయండి మీరు. ఇదే మాదిరిగా చేసుకోండి మీరు. నాకేం బాధ లేదు. నేనేం భయపడే పరిస్థితి లేదు. కానీ ప్రజా సమస్యలని చర్చించకుండా చరిత్ర హీనులుగా మిగిలిపోవద్దండీ. అందుకనే డిమాండ్ చేస్తున్నాను. ఈ లిక్కర్ సిండికేట్‌లో నేను కూడా మాట్లాడాలి అధ్యక్షా నాకు టైమివ్వండి. ఇప్పుడు నేను ఆ విషయం మాట్లాడటం లేదు. కానీ, ఇప్పటికైనా మీరు ఒక రూలింగ్ ఇవ్వండి. 8 సంవత్సరాల ముందు జరిగిందంతా ఈ రోజు చర్చించడం బాధాకరం. ఇది నీతిమాలిన చర్య, నీతి బాహ్యమైన చర్య. ఇది మంచిది కాదు. ఇప్పటికైనా మీ ప్రవర్తన మానుకోవాలి.

• Expunged as ordeed by the Chair

ఎన్నోసార్లు చెప్పాను. వీటన్నింటి మీద కూడా క్లారిటీ ఇచ్చాను. వందలసార్లు చెప్పాను. వందలసార్లు చెప్పినా వీళ్లకి జ్ఞానోదయం కలగడం లేదు. ఆ విషయం గుర్తుపెట్టుకోవాలి.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః అధ్యక్షా, 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసానని చెప్పుకునే గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకులు గారి భాష ఇప్పుడు చూశారు కదా! సంస్కారం, సంస్కృతి ఈయన భాష. ఈయన అసలు సీబీఐ ఎంక్వైరీ మీద స్టే ఎందుకు తెచ్చుకోవాలి సార్? మీకంత ధైర్యం లేకపోతే. ఇంకా ** •అంటున్నారు. ** మీకుంటే మీరు స్టే తెచ్చుకోకుండా ఎంక్వైరీ చేయించుకుని నీతిమంతుడిగా బయటకు వచ్చి ఈ హౌస్‌లో మాట్లాడుంటే మీ నిజాయితీని గురించి చెప్పుకునే వాళ్లం గాని, మీరు ప్రతి విషయంలో స్టేలు తీసుకొచ్చుకుని ఈ హౌస్‌లో నాకు సర్టిఫికెట్ ఇచ్చారనంటే ఎవరిచ్చారు సార్? ఏ ఎంక్వైరీ ఏజెన్సీ మీకు సర్టిఫికెట్ ఇచ్చింది? ప్రతి విషయంలో మీరు స్టే తెచ్చుకుంటారు. స్టే తెచ్చుకుని నీతిమంతుడిని, నీతిమంతుడిని అని మీకు మీరు ప్రకటించుకుంటే సరిపోయిందా? నిన్న గాక మొన్న స్టే ఎందుకు తెచ్చుకున్నారు సార్. మేం ఎవ్వరం స్టే తెచ్చుకోలేదు, మేం ఎవ్వరం స్టే కోసం పోవడంలేదు. కోర్టులో తేల్చమంటున్నాం.. మేం ఎవ్వరం స్టే కోసం పోవడం లేదు. మీరు స్టే ఎందుకు తెచ్చుకున్నారు?**ఈ హౌస్‌లో ఇంకా మీరు మాట్లాడుతున్నారు. మమ్మల్ని ** అని అంటారేం!

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ తమ, తమ స్థానాలను విడిచి గౌరవ సభాపతి గారి పోడియం వద్దకు రాసాగారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః మస్తాన్ వలి గారూ...

శ్రీ మస్తాన్ వలిః అధ్యక్షా, దయచేసి సహనమనేటటువంటిది లేకపోతే ప్రజాధనాన్ని ఏవిధంగా దుర్వినియోగం చేస్తున్నారో కనపడుతోంది. వీళ్లు ఏవిధంగా వున్నారంటే, వీళ్ల హయాంలో 1998 లో ఈ రాష్ట్రంలో అత్యధికంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్తు ఛైర్మన్‌లు, ఎంపీలు మద్యం సిండికేట్లలో వున్నారని చెప్పి ఏసీబీ, విజిలెన్స్ వాళ్లు ఎంక్వైరీ చేస్తే ఇదే చంద్రబాబు నాయుడు గారు 1997 అసెంబ్లీలోఅయ్యా! నిజంగానే మా వాళ్లు తప్పు చేశారని అసెంబ్లీలో చెప్పిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఇదే నీతులు మాట్లాడే చంద్రబాబు నాయుడు గారు ఆ రోజు అసెంబ్లీలో అంతమంది గౌరవ సభ్యులు, మంత్రులు, పార్లమెంటు సభ్యులు సిండికేట్లు, దళారులుగా వుండి ఈ రాష్ట్రాన్ని దోచుకుంటుంటే అయ్యా ఒక్క మనిషి మీద మీరు యాక్షన్ తీసుకున్న చరిత్ర ఎప్పుడైనా వుందా అని అడుగుతున్నాను. లేదే! లేకుండా ఇవాళ గురివింద గింజ సామెతలా మాట్లాడే ప్రయత్నం చేసి రాజకీయంగా లబ్ది పొందాలనే ప్రయత్నం చేయడం ఎంతవరకు న్యాయమో ఒక్కసారి ఆలోచన చేయాలి.

• Expunged as ordeed by the Chair

( పోడియం వద్ద తెలుగుదేశం  సభ్యులు ' ఏసీబీ నివేదికలు బయటపెట్టాలి, మద్యం మంత్రులను లోపల వేయాలి' అంటూ పదే పదే నినాదాలు చేసారు)

ఇవాళ నేను అడుగుతున్నాను. నేర చరిత్ర గలిగిన వ్యక్తి, అనేకమైనటువంటి కేసుల్లో ముద్దాయిగా వున్నటువంటి వ్యక్తి, అనేకమైన కేసుల్లో వుండి, ఉద్యోగరీత్యా బయటకు వచ్చిన వ్యక్తి చేసిన ఒక ఎలిగేషన్ ఆధారంగా ఒక మంత్రిని మీరు డిస్మిస్ చేయాలని రాజకీయంగా లబ్ది పొందాలనే ప్రయత్నం ఎంతవరకు న్యాయమో ఒక్కసారి ఆలోచన చేసుకోవాలి. ఇవాళ నేను అడుగుతున్నాను. మీ కాలంలో అనేకమంది మంత్రుల మీద ఎలిగేషన్స్ వస్తే, ఏ ఒక్క మంత్రి మీద్దైనా చార్జ్‌షీట్ ఫైల్ చేసి... ఆయ్యా ప్రైమాఫసీ ఇన్ఫర్మేషన్ వుంది, దీని మీద ఎంక్వైరీ చేయాలని అడిగితే, మీరు గౌరవ ముఖ్యమంత్రిగా కేంద్రంలో వున్నటువంటి ఎల్.కె.అద్వానీ దగ్గరకి వెళ్లి లేదని కొట్టించేసుకుని వచ్చిన చరిత్ర మీది కాదా అని అడుగుతున్నాను. అటువంటిది ఇవాళ్టిదాకా నడుస్తోంది. ఇవ్వాళ మీ మీద ఒక యువజన కాంగ్రెస్ నాయకుడు మీ మీద, మీ మంత్రుల మీద, మీ ఎంపీల మీద, మీ ఎమ్మెల్యేల మీద కేసు వేస్తే మీరు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుని, మొన్న ఈ మధ్య దాకా కూడా కేసు నడిపించిన చరిత్ర వుందా, లేదా అని అడుగుతున్నాను. దయచేసి ఆలోచించాలి. సుదీర్ఘ కాలంపాటు ముఖ్యమంత్రిగా పనిచేశాను, నాకన్నీ తెలుసు, నాకు తప్ప, ఈ రాష్ట్రంలో ఎవ్వరికీ ఏమీ తెలియదు, నేను మేధావిని అనే గర్వం మంచి పద్ధతి కాదు. ప్రతి మనిషిని, ప్రతి పేదవాణ్ణి గౌరవించాలి. ఇందాక చెబుతున్నారు. నా కొడుకు, కోడలు పెద్ద కాలేజీలో చదువుకున్నారు, నాకు గర్వంగా వుంది. మిగతా వాళ్లంతా పనికి రాని వాళ్లని చెప్పడం చూశాను. నేను చెబుతున్నాను. ఇవాళ మట్టి పిసుక్కుని, పేడ అమ్ముకుని ఈ స్థాయికి వచ్చాం. ఏం మేం చదువుకోకపోతే ఈ స్థాయికి రాలేమా! ఈ రాష్ట్రంలో వున్నటువంటి పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదువుకునే చదువు వీళ్లకు గుర్తుకు రాదా? పెద్ద, పెద్ద ఇన్‌స్టిట్యూట్‌లలో చదువుకున్న వాళ్లే గర్వంగా వుండాలన్న ఆలోచన చేస్తారా? అదా మీకీ రాష్ట్రం మీద వున్న ప్రేమ అని అడుగుతున్నాను.

(పోడియం వద్ద నున్న తెలుగుదేశం సభ్యులు ఏసీబీ రిపోర్టు బయటపెట్టాలి, మద్యం మంత్రులను బర్తరఫ్ చేయాలి అంటూ నినాదాలు చేసారు)

ఈ విధమైన ఆలోచన చేసి మీరు స్పీకర్ గారిని, మంత్రులను ఎవ్వరు మాట్లాడితే వారిని ప్రొవొకేట్ చేయడం, మీ గుండెల్లో నిద్రపోతాను, మీ అంతుచూస్తానని భయపెట్టే నైజం రాజకీయాల్లో అంత క్షమాకరమైన విషయం కాదు. ఇవాళ గౌరవ స్పీకర్ గారిని పట్టుకుని నాకు మీతో మాట్లాడాలంటే మూడే లేదని మాట్లాడటం ఎంత హాస్యాస్పదంగా వుందో, ఎంత అపహాస్యంగా వుందో ఆలోచన చేసుకోవాలి. ఒక స్పీకర్‌ని పట్టుకుని నాకు మూడ్ లేదనే మాట ఇవాళ ప్రజాస్వామ్య దేశంలో ఏ అపోజిషన్

లీడర్ మాట్లాడని మాటలు మాట్లాడుతుంటే ఈ రాజకీయాలు ఎక్కడికిపోతున్నాయో ఆలోచించాలి. మీరు కేవలం బేసెలెస్ ఎలిగేషన్లు, బేస్ లేని వ్యక్తి చేసినటువంటి ఎలిగేషన్లు పెట్టుకుని ఇవాళ విలువైన ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే ప్రయత్నం చేస్తూ, రాజకీయంగా లబ్ది పొందాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఇవాళ మీ క్రెడిబిలిటీ పోయిందని, రాజకీయంగా లబ్దిపొందాలనే ప్రయత్నంతో మర్యాదగా వున్నటువంటి మంత్రుల మీద, శాసన సభ్యుల మీద ఎలిగేషన్లు చేయించి, భయపెట్టేటటువంటి ప్రయత్నాన్ని మాత్రం ఎవ్వరూ క్షమించరని ఈ సందర్భంగా తెలియజేసున్నాను.

అలాగే ఈ రాష్ట్రానికి సంబంధించి ఈ అసెంబ్లీలో 1997, 1998 లో మీ శాసనసభ్యులు, మంత్రులు, ఎమ్మెల్యేల మీద ఎలిగేషన్లు వస్తే, మీరు శాసన సభలో ఏకీభవించిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఏకీభవించి ఎవరైనా ఒక్కరి మీద యాక్షన్ తీసుకున్న సందర్భం ఒక్కటి చెప్పండి. గౌరవ మంత్రి మోపిదేవి వెంకట రమణారావు గారు మా జిల్లా నుండి మంత్రివర్గంలో వున్నారు. మూడు దఫాలుగా వారు శాసన సభ్యులుగా వున్నారు. మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులుగా వున్నారు. అనేక విధమైన కార్యక్రమాల్లో పాలు పంచుకుని కాంగ్రెస్ పార్టీకి, ఈ ప్రభుత్వానికి అండదండగా వున్నారు. మీరు ఇందాక క్యాస్ట్ మీద మాట్లాడుతున్నారు. నేను అడుగుతున్నాను. మా పార్టీలో వడ్డి సామాజిక వర్గానికి గుర్తింపునిచ్చే పరిస్థితి వుంది. నిన్న బీసీ వర్గానికి చెందిన మంత్రి పార్థసారథి మాట్లాడితే మీ గుండెల్లో నిద్రపోతానంటావు. ఇవాళ మోపిదేవి వెంకట రమణారావు మాట్లాడితే నిన్ను అసెంబ్లీలో మాట్లాడనివ్వం అంటారు. నిన్ను మాట్లాడించేదాకా నేను ఊరుకోనని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అదే మీ నాయకుడు ఎర్రంనాయుడు కేంద్రంలో క్యాబినెట్ మంత్రిగా వుంటే ఒక్క సంవత్సరం కూడా చూడలేనటువంటి ఓర్వలేని చరిత్ర మీద. ఇవాళ మీరు అంత ఫ్యూడలిజంతో ఆలోచించడం ఎంతవరకు న్యాయమో ఆలోచన చేయాలి.

ఇవాళ ఎక్కడైనా, ఏదైనా జరిగితే ప్రూఫ్‌లతో మీరు సభ ముందు పెట్టండి. ఈ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నిస్పక్షపాతంగా ఎంక్వైరీ చేయిస్తాం, కోర్టులో వున్నటువంటి దాన్ని ఎక్కడున్నా కూడా శిక్షిస్తాం అనేటటువంటి మాట చెబుతుంటే పదే పదే టీవీల్లో చూస్తున్నారు, మీడియాలో చూస్తున్నారని, ప్రజలు చూస్తున్నారని, ప్రజలను తప్పుదారి పట్టించే ఈవిధమైన నైజంతో ముందుకుపోతున్న దాన్ని మేము ఖండిస్తున్నాం. మీరు చేస్తున్న బేస్‌లెస్ ఆరోపణలను ఖండిస్తున్నాం. ఏదేమైనా కూడా గౌరవ అపోజిషన్ నాయకులు గారూ.. మీ దగ్గర ఏవైనా ఆధారాలుంటే ఆ ఆధారాలకు అనుగుణంగా సభ ముందు పెట్టండి. ఇవాళ గౌరవ ముఖ్యమంత్రివర్యులు, బాధ్యతాయుతమైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు జవాబుదారీతనం కలిగిన ప్రభుత్వం, సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు పోతున్న ఈ ప్రభుత్వం మీరడిగే ప్రతి దానికి జవాబు చెప్పడానికి సిద్ధంగా వున్నారు.

ఏ పార్టీ అయినా.. ఏ నాయకుడైనా మాట్లాడే ముందు.. పదండి పోడియం దగ్గరకు.. అపు చేయండి స్పీకర్ గారు ఏదో చెబుతున్నారు... అనేటువంటి ఆలోచన చేయడం ప్రజాస్వామ్యంలో అంత మంచి పద్ధతి కాదు. ఈ సభ సజావుగా నడవాలంటే ఒక నిర్ధిష్టమైన ఆలోచన, ఒక నిర్ధిష్టమైన సలహాలను ఇవ్వండి. ఆ సలహాలతో, చర్చించుకొని రాబోయే రోజుల్లో మీ యొక్క పాలసీ ఏమిటి? మద్యపాన నిషేధం మీద మీ యొక్క ఆలోచన ఏమిటి? మీ అభిప్రాయం ఏమిటి? మీరు గతంలో తీసుకున్న నిర్ణయం ఏమిటి? దానితో ఏకీభవిస్తున్నారా? రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి మీరు మద్ధతుగా ఉంటారా? లేదా? లేదూ.. మీ దగ్గర ఏమైనా సలహాలుంటే చెప్పండి. కలిసి ముందుకు వెళ్లి ప్రజలకు న్యాయం చేసే విధంగా పని చేయాలి తప్ప. ప్రజలను మభ్యపెట్టి సభను ప్రక్కత్రోవ పట్టించి, సభలో ఎవరు మాట్లాడినా, వారిని భయపెట్టే విధంగా బ్లాక్ మెయిల్ చేసే విధంగా మాట్లాడటం, ప్రజాస్వామ్యంలో అంత మంచి పద్ధతి కాదు. ప్రజల్లో మన మనుగడకు ఇబ్బంది వచ్చే పరిస్థితి ఉంటుంది. కనుక దయచేసి మీరందరూ కూడా ఆ విధమైన ఆలోచన చేయాలని కోరుకుంటూ.. నేను ఈ సందర్భంగా మీ యొక్క మిత్రులు అనాలో.. ఏమనాలో తెలియదు నాకు. మీతో కలిసి ప్రయాణం చేసారు. కమ్యూనిస్టు సోదరులు కూడా.. మేము అనలేదు గతంలో రావుల చంద్రశేఖర రెడ్డి గారు కూడా చెప్పడం జరిగింది.

(అంతరాయం)

అవినీతి ఖజానా... ఆయన చేసినటువంటి ఖజానాలూ.. అవినీతి..

శ్రీ వై.శ్రీనివాసరావు (మైకు లేకుండా) : గుంటూరులో రిక్షా వాళ్ల దగ్గర కూడా నీవు డబ్బులు తీసుకుంటావు, నీవా మా గురించి మాట్లాడేది.

శ్రీ షేక్ మస్తాన్ వలి : మేము ఈ విధంగా.. కమ్యునిస్టు నాయకులు పుస్తకాలు పట్టి, సందు సందుకు గొంది గొందికి ఇచ్చినటువంటి మాట.. మరి దానితోనైనా మీరు ఏకీభవిస్తారా లేదో.. మేము మాట్లాడితే.. అయ్యా.. వీళ్లు మాట్లాడితే మాకు నచ్చదు. మరి వాళ్లు మాట్లాడిన దానికి ఏమంటారో చెప్పండి.

(అంతరాయం)

ఎవరు మాట్లాడినా సరే ఛాలెంజ్ చేసి చెబుతున్నాను. నువ్వు కాదు మీ బాబుగారిని రమ్మను ఛాలెంజ్.. చంద్రబాబుగారిని రమ్మను ఛాలెంజ్ చేస్తా.. ఎక్కడైనా సరే.. నువ్వు చెప్పకు.. రమ్మను ఊరక మాట్లాడతావు... రమ్మను చంద్రబాబు గారిని.. ఏం మాట్లాడతావు.

(అంతరాయం)

అధ్యక్షా, నీచమైన ఆలోచన ప్రజాస్వామ్యానికి అంత మంచిది కాదు. ఈ ప్రభుత్వం ప్రజల కోసం ముందుకు పోతుంది. ఎక్కడైనా తప్పు చేస్తే, శిక్షించడానికి సిద్దంగా ఉన్నారు. ఇటువంటి కల్లబొల్లి కబుర్లలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వెనుకంజ వేయదు. ఏలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్దంగా ఉన్నారు. ప్రజల పక్షాన పని చేయడానికి సిద్ధంగా ఉన్నాం. పేద బడుగు బలహీన వర్గాల కోసం పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

( తెలుగుదేశం సభ్యులు సభాపతి పోడియ వద్ద నుండి వారి స్థానాలకు వెళ్లారు.)

శ్రీ మోపిదేవి వెంకటరమణా రావు ః అధ్యక్షా, ఈ రోజు ఈ హౌసులో లిక్కర్ సిండికేట్‌కి సంబంధించిన అంశాలు, దానికి రిలేటెడ్‌గా ఏసీబీ రైట్సు, అందులో సంబంధిత శాఖా మంత్రిగా నా ప్రస్తావన రావడం, దాని మీద కొంత మంది మంత్రుల మీద ఎలిగేషన్స్ రావడం జరిగిన సందర్భంలో, ఆ ప్రస్తావనలో ఈ రోజు మొత్తం ఈ శాఖకు సంబంధించి, జరుగుతున్న విధి విధానాలు, ఈ మధ్య కాలంలో జరిగిన పరిణామాలన్నింటి మీద చాలా డీటెయిల్‌గా చర్చించడం జరిగింది. నేను చర్చలోకి వెళ్లేదానికి ముందు........

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (మైక్ లేకుండా) ః ఆయనే దోషి అని చెప్పాము సార్.

SRI ASHOK GAJAPATJI RAJU: One submission to you Sir, We have given to understand by the Minister for Legislative Affairs, in the morning itself that this subject is related to the General Administration Department which the Hon'ble Chief Minister has delegated to another Minister Sri K. Lakshminarayana. Is the Minister talking this as his personal explanation or is he answering the debate? We have to be clear what we are doing. Because if he is giving clarification, I have also some doubts. Some clarity should be there. I come from Vizianagaram District. My district was left out of this including the Chief Minister's district. ప్రత్యేకత ఏమిటో నాకు అర్థం కాలేదు.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః అధ్యక్షా, మంత్రి గారి మీద నోటీసు ఇచ్చి ఎలిగేషన్స్ పెట్టారు. ఆయన పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవాల్సిన అవసరం ఉంది కదా సార్. ఈ హౌసులో ఒక్క తెలుగుదేశం పార్టీనే ఉందా? ఎన్ని పార్టీలు ఉన్నాయి. అందరూ కూడా ఈ రాష్ట్రంలో ఉన్న క్రొత్తగా వచ్చేటువంటి ఎక్సైజ్ పాలసీ గురించి విధానాల గురించి చర్చ జరగాలి అన్నారు. ఒక స్టేజీలో చంద్రబాబు నాయుడు గారు కూడా అన్నారు. రికార్డులు తీస్తే తెలుస్తుంది. మరి సంబంధిత శాఖ మంత్రిగా.. వారు చేసిన పర్సనల్ ఎలిగేషన్‌కి, మిగిలిన పార్టీలు ఎక్సైజ్ పాలసీ గురించి మాట్లాడిన దానికి, ఆయన ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వాలి కదా సార్. నేను అడుగుతున్నాను.. ఈ సభలో తెలుగుదేశం పార్టీ ఒక్కటే ఉందా? మిగిలిన పార్టీలు మాట్లాడిన దానికి విలువ లేదా? అనేక మంది మాట్లాడారు. రంగారెడ్డి గారు, జయప్రకాశ్ నారాయణ్ గారు, కన్నబాబు గారు ఈ విధంగా అనేక పార్టీల సభ్యులు అనేక అభిప్రాయాలను వ్యక్తం చేశారు. జీఏడీతో పాటు, ఏసీబీ కేసులతో పాటు, ఎక్సైజ్ పాలసీ గురించి కూడా మాట్లాడారు. ఎందుకంటే వారికి అది పట్టదు. అభివృద్ధి పట్టదని గౌరవ ప్రతిపక్ష నాయకులు గారు అన్నారు. అభివృద్ధి గురించి చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. కానీ, అభివృద్ధి అనేది మాట్లాడటానికి ఏ రోజునా.. చంద్రబాబు నాయుడు గారి డిక్షనరీలో, ఎప్పుడూ ఈ హౌసులో గొడవ చేసి పారిపోవడం తప్ప.. ఎప్పుడైనా అభివృద్ధి గురించి ఈ హౌసులో మాట్లాడారా? ఏదో మాట్లాడతారట.

శ్రీ మోపిదేవి వెంకటరమణా రావు ః అధ్యక్షా, ఈ జరిగేటువంటి పరిణామాలన్నింటి మీద, సంబంధిత శాఖా మంత్రిగా నా మీద కొన్ని ఎలిగేషన్స్ వచ్చిన సందర్భంలో, నా మీద వచ్చిన ఎలిగేషన్స్‌కి వివరణనిస్తూ, శాఖకు సంబంధించి ఇప్పుడు మాట్లాడిన అంశాల మీద కొంత వివరణను ఇవ్వవలసిన బాధ్యత నా మీద ఉన్నది. ఈ క్రమంలో 1987లో మండల ప్రెసిడెంటుగా నా రాజకీయ కెరీర్‌ను ప్రారంభించి స్టూడెంట్ యూనియన్ లీడర్ నుంచి, మూడు పర్యాయాలు క్రమంగా, రెండు పర్యాయాలు ఓడిపోయినప్పటికీ కూడా మూడు పర్యాయాలు శాసన సభ్యుడిగా, గత ప్రభుత్వంలో మూడు సంవత్సరాలు మంత్రిగా, తర్వాత ఈ ప్రభుత్వంలో మంత్రిగా ఉంటున్నాను. ఈ పరిస్థితుల్లో ఎక్సైజ్, ఏసీబీ రెయిడ్స్ జరిగిన సందర్భంలో ఖమ్మం జిల్లాకు సంబంధించిన రమణ అనే వ్యక్తి నా ప్రస్తావన తీసుకువచ్చి, ఏసీబీ వాళ్లకి ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. సంబంధిత శాఖా మంత్రికి రూ.10 లక్షలు.. అతను నాకు డైరెక్ట్‌గా ఇచ్చానని చెప్పడం లేదు. మిగతా వాళ్లందరికేమో డైరెక్ట్‌గా ఇచ్చానని చెప్పిన ప్రస్తావన వస్తుంది. నా వరకు వచ్చేసరికి, చంద్రావైన్స్‌కి సంబంధించిన యజమాని బాబ్జీ అనే వ్యక్తికి, నా చిన్ననాటి మిత్రుడు ఖమ్మం జిల్లాలో.. ఆల్‌మోస్ట్ ఆల్ తెలంగాణా జిల్లాలన్నింటిలో ఆటోమోబైల్ డీలర్‌గా ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్న వ్యక్తి ఆయన. మరి అతనికి నా ఇంటి దగ్గర ఇచ్చానని చెప్పి అంటున్నారు. ఎక్కడా కూడా నాకు డైరెక్ట్‌గా ఇచ్చాననే ప్రస్తావన రావడం లేదు.

ఈ క్రమంలో గత పదిహేను రోజుల నుంచి కూడా  అనేక రకాలుగా డైవర్ట్ అవుతూ ఇదొక ప్రత్యేకమైన రాజకీయ ఎజెండాగా తీసుకొని ఈ హౌస్‌లో రెండవ అంశానికి చర్చ లేకుండా, అనేక అంశాలలో ప్రజా సమస్యలున్నప్పటికీ వాటి మీద కూలంకషంగా చర్చించే అవకాశమున్నప్పటికీ ఎక్కడా అటువంటి చర్చకు తావు లేకుండా ఇదే ఎజెండాగా పట్టుకొని ప్రతిపక్ష పార్టీ వారు ఈ రోజు వరకు కూడా అదే  ప్రస్తావన తీసుకురావడం జరిగింది.  ఈ ప్రక్రియలో భాగంగా నేను మొట్ట మొదట ఒకటి రెండు సందర్భాలలో ప్రెస్‌కు చెప్పడం మినహాయిస్తే ఎంత మంది ప్రతిపక్ష నాయకులు మాట్లాడినా  దీని మీద ఎక్కడా నేను స్పందించలేదు.  ఎందుకంటే సందర్భం వచ్చినప్పుడే ఈ హౌస్‌లో మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు నావైపు నుంచి కొంత వివరణ ఇద్దామనే ఉద్దేశంతో నేనెక్కడా డైవర్ట్ కాకుండా క్రమశిక్షణ కల్గిన వ్యక్తిగా వ్యవహరించడం జరిగింది. ఏ రోజైతే నా మీద ఈ అలిగేషన్ వచ్చిందో అలా వచ్చిన రోజున గంట సేపట్లోనే రమణ అనే వ్యక్తి బాబ్జీ అనే అతనికిచ్చానంటున్నాడో అతను బాబ్జీ అనే అతను కానివ్వండి, మిత్రుడు కానివ్వండి వీళ్లిద్దరికీ సంబంధిత అలిగేషన్‌కు ఎక్కడా సంబంధం లేదు.  రమణ అనే వ్యక్తి నాకు కలవలేదు.  మేం మినిస్టర్ గారిని కలిసి డబ్బులిచ్చిన సందర్భం లేదని అదే రోజున గంట సేపట్లో మీడియా ద్వారా ఖండించడం జరిగింది.  ఇంత జరిగినప్పటికీ ప్రతిపక్షాలు గత రెండు వారాల నుంచి  అదే ప్రధాన ఏజెండాగా వ్యవహరించడం సరైనది కాదు.

నా మీద ఎలిగేషన్ చేసిన నున్న రమణ అనే వ్యక్తి బ్యాక్‌గ్రౌండ్ గురించి మాట్లాడటం జరిగింది. అతను రైల్వే కానిస్టేబుల్‌గా తన కెరీర్‌ను మొదలు పెట్టి గంజాయి స్మగ్లింగ్ కేసులలో అనేక సందర్భాలలో డిపార్ట్‌మెంట్‌లో సస్పెండై ఇదే అతని ప్రవృత్తిగా మార్చేసి ఒక సామాన్యమైన జీవితం నుంచి ఎంతో ఆర్థికంగా శక్తివంతుడుగా ఎదిగాడని అంటున్నారు, నాకైతే తెలియదు.  విశాఖపట్టణం, ఆదిలాబాద్, మహరాష్ట్రలో అతని మీద గంజాయి స్మగ్లింగ్ కేసులున్నాయి.  రెండు డెకాయిట్ కేసులున్నాయి, ఒక అటెంప్ట్ మర్డర్ కేసుంది, రౌడీ షీటుంది. ఇంత క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న వ్యక్తి చేసిన బేస్‌లెస్ ఎలిగేషన్‌తో నన్ను ఇరకాటంలో పెట్టాలని చూడటం సరైంది కాదు.  ఇటువంటి ఎలిగేషన్ ఎందుకొచ్చిందనే దానికి సంబంధించి చర్చ జరిగినప్పుడు ఎమ్మార్పీ వయోలేషన్స్ జరిగినప్పుడు వాటి గురించి నా వివరణ ఇస్తాను.  నా ధర్మం నేను నిర్వర్తిస్తూ ఒక క్రమశిక్షణ కల్గిన వ్యక్తిగా ఉండే నామీదనే ఇట్లాంటి ఎలిగేషన్ రావడం చాలా విచారించదగినది.  దీనికి సంబంధించి ఆ ప్రస్తావన జరిగిన రోజే నేను మా ముఖ్యమంత్రి గారిని, కొంత మంది పెద్దలను కలిసి ఈ ఎపిసోడ్‌తో నాకెటువంటి సంబంధం లేదు.  రమణ అనే వ్యక్తి చేసిన అలిగేషన్, స్టేట్‌మెంట్ పూర్తిగా నిరాధారమైనది.  అతనిచ్చిన స్టేట్‌మెంట్లో నా ప్రస్తావన గాని నా ఇన్‌వాల్వ్‌మెంట్ గాని ఉన్నట్లు ప్రూవ్ అయితే వితిన్ సెకండ్స్  నేను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని ఏ ఒక్క ప్రతిపక్ష పార్టీ వారు స్పందించకముందే నేను స్వచ్ఛందంగా నా అప్పీల్ చేయడం జరిగింది.  దానికి

ముఖ్యమంత్రి గారు కూడా సానుకూలంగా స్పందించారు. సంబంధిత స్టేట్‌మెంట్ గురించి వారిచ్చే వివరణలో కూడా ప్రస్తావన వస్తుందని నేను భావిస్తున్నాను.

రెండవది ఇన్‌బేర్ అనే ఒక బీర్ కంపెనీకి సంబంధించి నా కొడుకు పేరు మీద క్రిడెన్షియల్ ఫర్మ్ అని రిజిష్ట్రేషన్ కావడం, దానికి సంబంధించి అగ్రిమెంట్ జరిగినట్లుగా ఇక్కడ ప్రస్తావన వచ్చింది. జనరల్‌గా బాధ్యత కల్గిన ఏ తల్లి దండ్రులైనా వారి బిడ్డల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని ఆలోచన చేయడంలో తప్పు లేదు. పెద్దలు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ అనేక సందర్భాలలో నా కొడుకును స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీలో చదివించుకున్నాను. తల్లి దండ్రులుగా వారి బిడ్డలను క్రమశిక్షణగా తీర్చి దిద్దాలని మీకందరికీ ఈ సభ ద్వారా చెబుతున్నానని నిన్న, ఇవ్వాళ చెప్పారు. నేను కూడా ఒక బాధ్యత కల్గిన తండ్రిగా, క్రమశిక్షణ కల్గిన కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా నా కొడుకును సక్రమమైన మార్గంలో పెంచుకోవాలని ఆలోచన చేస్తున్నాను. నేను వెనుకబడిన తరగతుల కుటుంబం నుంచి వచ్చినా కూడా నేను కూడా క్రమశిక్షణ కల్గిన కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినే. ఆ క్రమంలో భాగంగానే నా కొడుక్కు ఆధారం చూపిద్దామనే ఉద్దేశంతోనే ప్రయత్నం చేసి ఫర్మ్ రిజిస్ట్రేషన్ చేసి అగ్రిమెంట్ అందుకుని ప్రైస్ ఫిక్సేషన్ జరిగిన తర్వాత కూడా సంబంధిత శాఖా మంత్రిగా నేనుండి ఈ ప్రయత్నం చేయడం తప్పనే భావనతో ఆ ప్రపోజల్‌ను విరమించుకున్నాను.

వాస్తవంగా నేను ఆ బిజినెస్ చేయాలనుకుంటే ప్రభుత్వంలో ప్రైస్ ఫిక్సేషన్ జరిగిన తర్వాత వారం రోజులలో మార్కెట్లోకి ఆ బ్రాండును తీసుకురావచ్చు. నేను సంబంధిత శాఖా మంత్రిగా ఉండి నేను చేసేది తప్పని నాకు నేను రియలైజ్ అయి ప్రపోజల్ విరమించుకున్నాను. ఇదొక లిక్కర్ బిజినెస్ చేయాలనే ఉద్దేశంతో ప్రారంభించింది కాదు. దానికి సంబంధించి రిలేటెడ్ కాకుండా ఇతర బిజినెస్‌లున్నాయి, దాంట్లో ఒక పార్టనర్‌గా పెట్టిన వ్యక్తి మా బంధువు, ఎన్.ఆర్.ఐ, గ్రీన్‌కార్డ్ హోల్డర్. అతను ఇక్కడికొచ్చి సెటిలైన వ్యక్తి కాబట్టి నా కొడుకుకు కూడా ఆధారమవుతుందనే ఉద్దేశంతో వేం ఆలోచన చేశాం. లిక్కర్‌కు సంబంధించి చేసుకున్న అగ్రిమెంటు నుంచి నా కుమారుడి పేరును డిలీట్ చేయించాను. తర్వాత ఆర్డోస్‌తో వాళ్లు టైఅప్ అయ్యారు, నేను కాదనడం లేదు. ఆర్డోస్‌తో వాళ్లు టైఅప్ అయిన తర్వాత సంబంధిత పార్టనర్స్ నా దగ్గరికొచ్చి అడిగితే కూడా నేను సంబంధిత శాఖా మంత్రిగా ఉన్నంత కాలం ఇటువంటి బిజినెస్‌లు నేనొప్పుకోను. ఆ ఉద్దేశంతోనే నా బిడ్డను అందులో నుంచి తొలగించాను. అయినప్పటికీ ఇది మంచి పద్ధతి కాదు. ప్రతిపక్షాలు నీ కొడుకును తప్పించి బినామీ పేరుతో చేస్తున్నావనే అపోహలు, కామెంట్లు చేస్తారు కాబట్టి దీనిని నేను ఒప్పుకోనని ఆ ఫర్మ్ రిజిస్ట్రేషన్ కూడా క్యాన్సిల్ చేయించాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

సంబంధిత ఫర్మ్ రిజిస్ట్రేషన్ కాపీ కూడా ఉన్నది. నేను ప్రెస్ మీట్ పెట్టే సమయానికే ఫర్మ్ రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసుకున్నానని ప్రతిపక్ష సభ్యులన్నారు. అప్పటికే రిజిస్ట్రేషన్ అయిన దానిని క్యాన్సిల్ చేస్తూ రిజిస్ట్రార్ ఆఫీసుకు పంపించడం జరిగింది. రిజిస్ట్రార్ ఆఫీసు వాళ్లు దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ఇచ్చి ఫర్మ్ రిజిస్ట్రేషన్ అయిన తర్వాత దానిని క్యాన్సిల్ చేయడానికి కొంత గ్యాప్ ఉండాలి కాబట్టి అప్పటివరకు వెయిట్ చేయాలన్నారు. అందువల్లనే ఆ గ్యాప్ వచ్చింది. ఈ మధ్యలోనే అనుకోకుండా నా మీద అలిగేషన్ రావడం, నేను దాని మీద వెంటనే స్పందించడం కూడా జరిగింది. సంబంధిత డాక్యుమెంట్లను మీకు అందజేస్తున్నాను. సంబంధిత శాఖా మంత్రిగా ప్రస్తావన మొదలుపెట్టి నేను నిర్వహిస్తున్న శాఖకు రిలేటెడ్ అయిన అంశం కాబట్టి ఫర్మ్ రిజిస్ట్రేషన్ విరమించుకుంటున్నానని చెప్పడం జరిగింది. దీనికి సంబంధించి పెద్దలు ముద్దుకృష్ణమ నాయుడు గారు రెండు మూడు సందర్భాలలో ప్రెస్‌లో మాట్లాడుతూ ఇప్పటికే ఈ ఫర్మ్ రిజిస్ట్రేషన్ అయిపోయింది, బ్లాక్ ఈగల్ అనే బ్రాండుతో బీరు మార్కెట్లోకి వచ్చింది. లక్షల బీర్లు అమ్మేస్తున్నారు. ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే కాకుండా తమిళనాడులో కూడా ఏజెన్సీ తీసుకొని ఇతర బ్రాండులేవీ మార్కెట్లో లేకుండా ఒక్క బ్లాక్ ఈగల్ బ్రాండునే మార్కెట్లో అమ్ముతున్నారని చెప్పారు. వివిధ పార్టీలకు చెందిన సభ్యులకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఈ బిజినెస్‌లో సంబంధాలున్న వ్యక్తులున్నారు. ఏ పేరుతో ఉన్న బ్రాండ్లు మార్కెట్లోకి వస్తున్నాయనేది తెలియని వ్యక్తులం కాదు. ఈ ట్రేడ్‌తో సంబంధమున్న సభ్యులెవరినైనా బ్లాక్ ఈగల్ అనే బ్రాండు మార్కెట్లోకి వచ్చిందా అని అడగండి. నేనేమైనా బినామీ పేరు పెట్టి మార్కెట్ చేస్తుంటే మీరు క్వశ్చన్ చేయొచ్చు. ఎటువంటి సంబంధం లేకుండా గాలి కబుర్లన్నీ పోగుచేసి నామీద ప్రెస్‌లో స్టేట్‌మెంట్‌నివ్వడం సరైన పద్ధతి కాదు.

ఈ సందర్భంగా నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు, రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేసేదేమిటంటే బ్లాక్ ఈగల్ అనే బ్రాండ్‌తో మేం మొదట్లో టై అప్ అయిన అగ్రిమెంట్ క్యాన్సిల్ అయింది. నిజంగా ఆ బ్రాండుతో నేను బిజినెస్ చెయ్యాలనుకుంటే గవర్నమెంట్లో ప్రైస్ ఫిక్సేషన్ అయి ఇప్పటికే రెండు మాసాలు అయింది.

రా.6.00

ఒక బ్రాండ్‌కు సంబంధించిన ప్రైస్ అప్రూవల్ ఒకసారి ప్రభుత్వంలో ఓ.కె. అయిన తరువాత, ఏ వ్యాపారస్తుడు కూడా మార్కెట్లోకి ఆ బ్రాండ్‌ను తీసుకురాకుండా ఉండడు. అట్లాంటి నా ఆలోచనను విరమించుకున్నాను కాబట్టి, ఈ రోజు వరకు కూడా ఆ బ్రాండ్ మార్కెట్లోకి రాలేదు. లక్షల, లక్షల పీస్‌లతో వ్యాపారం చేస్తున్నాననేటటువంటిది సత్యదూరమని కూడా నేను ఈ సందర్భంగా మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

తరువాత హోలోస్టిక్/ హోలోగ్రామ్ గురించి కూడా ఒక ప్రస్తావన చేశారు. హోలోగ్రామ్ అనేటటువంటిది లిక్కర్ బాటిల్స్ మీద జనరల్‌గా గవర్నమెంట్ ఆర్గనైజ్ చేసిన తరువాత ఒక లేబుల్ వేస్తారు. ఆ లెబుల్ పేపర్ రూపంలో ఉండడం వలన ఎన్.టి.పి. లిక్కర్ గానీ, కల్తీ మద్యం కానివ్వండి విచ్చలవిడిగా మార్కెట్లోకి వచ్చే పరిస్థితి ఉంది కాబట్టి, కల్తీ మద్యాన్ని నివారణ చేయాలంటే, తప్పనిసరిగా ఒక సాంకేతికపరమైనటువంటి సిస్టాన్ని ఇంప్లిమెంట్ చేయాలనే ఆలోచనతో, ఈ రాష్ట్ర ప్రభుత్వం గత ఎంతో కాలం నుంచి ఈ హోలోగ్రామ్ అనేటటువంటి దాన్ని ఇంప్లిమెంట్ చేయాలనే ఉద్దేశంతో కొంత మేరకు ప్రయత్నం చేసి మధ్యలో బ్రేక్ పడిన పరిస్థితులున్నాయి. ఆ ప్రస్తావన, ప్రక్రియలో భాగంగానే ఈ మధ్య కాలంలో ఎక్సైజ్ డిపార్టుమెంట్‌కు సంబంధించి మొత్తం ఉన్న సిస్టాన్నంతా కూడా స్ట్రీమ్ లైన్ చేయాలనే ఉద్దేశంతో top to bottom computerization చేయాలనే ఆలోచనతో, ఈ హోలోగ్రామ్‌ను ఇంట్రడ్యూస్ చేయాలనే ఉద్దేశంతో మేము ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకున్నాం. నిర్ణయం తీసుకుని, ఈ హోలోగ్రామ్ అనే దాన్ని మన రాష్ట్రంలో అమలు చేయాలంటే, ఏ విధంగా ఇంప్లిమెంట్ చేయాలి, దాని విధివిధానాలు ఏమిటనేదాని మీద అందుకు సంబంధించి ఒక టెక్నికల్ టీమ్‌లో ఎక్స్‌పర్ట్స్‌నంతా కమిటీలో ఏర్పాటు చేసి దీనిపైన కొన్ని గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేయడం జరిగింది. ఆ విధంగా గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేసిన తరువాత టెండర్స్ ప్రక్రియలోకి వెళ్లడం జరిగింది. ఆ టెండర్స్‌లో దాదాపుగా 10, 12 కంపెనీలు పార్టిసిపెట్ చేయడం జరిగింది. ఈ ప్రక్రియలో దాదాపుగా different stages లో సుమారుగా 7,8 కంపెనీలు scrutiny అయిన తరువాత ఒక మూడు కంపెనీలు మాత్రం కాంపిటీషన్ పోటీలో నిలబడ్డాయి. ఆ వచ్చిన మూడు కంపెనీల్లో హోలోస్టిక్ అనే ఒక కంపెనీలో one of the Directors, Niranjan Agarwal అనే అతను డిస్టిలరీస్ అసోషియేషన్ ప్రెసిడెంట్ మరియు one of the Directors from Durga Distilleries. ఇతను ఒక మెంబర్‌గా ఉన్నాడు కాబట్టి ఈ హోలోగ్రామ్‌కు సంబంధించి పార్టిసిపేట్ చేసే ఏ కంపెనీ అయిననూ డిస్టిలరీస్‌కు రిలేటెడ్‌గా ఉన్నటువంటి ఏ వ్యక్తులు ఇందులో పార్టిసిపేట్ చేయడానికి వీలులేనటువంటి ఒక నిబంధన ఉంది కాబట్టి ఆ నిబంధనను దృష్టిలో ఉంచుకొని ఆ కంపెనీని టెండర్ కమిటీ వాళ్లు డిలీట్ చేయడం జరిగింది. ఆ విధంగా కంపెనీని డిలీట్ చేసినప్పుడు వాళ్లు, లీగల్ అడ్వయిజర్‌గా ఉన్నటువంటి రిటైర్డ్ జడ్జ్, చీఫ్ జస్టిస్ శ్రీ జీవన్ రెడ్డి గారిని తరువాత ఇంకో లీగల్ ఎక్స్‌పర్ట్, శ్రీ సుబ్బారావు గారి వద్ద నుంచి, ఈ కంపెనీని పరిగణనలోకి తీసుకోవచ్చనే విధంగా ఒక లీగల్ ఒపీనియన్‌ను తీసుకువచ్చారు. ఆ విధంగా లీగల్ ఒపీనియన్ ఇచ్చినటువంటి వ్యక్తులు ఏమీ ఆషామాషి వ్యక్తులు కాదు, మరియు సాధారణ అడ్వకేట్లు కూడా కాదు. చీఫ్ జస్టిస్‌గా పనిచేసి రిటైర్ అయినటువంటి పెద్దలు మరియు న్యాయశాస్త్రంలో అనుభవం ఉన్నటువంటి వ్యక్తి, జీవన్ రెడ్డి గారు ఒక లీగల్ ఒపీనియన్ ఇచ్చారు కాబట్టి దాన్ని ఎగ్జామిన్ చేయమని చెప్పి నేను నోట్ పెట్టాను. ఆ నోట్ కూడా ఇందాక పెద్దలు, ముద్దు కృష్ణమ నాయుడు గారు కూడా సభలోచదివారు. దాంట్లో one sided గా వీళ్లకు ఆర్డరే వేయమన్నట్టుగా నేను ఎక్కడ ఆర్డర్స్ వేసింది లేదు. దాంట్లో నేను వ్రాసిన మాట ఏమిటంటే, దీన్ని ఎగ్జామిన్ చేయండి, అని మాత్రమే వ్రాసాను. అనేక సందర్భాల్లో ఒక

బాధ్యత గల మంత్రుల దగ్గరకు గానీ, అధికారుల దగ్గరకు గానీ అనేక రకాల రెప్రజెంటేషన్స్ వస్తాయి. వచ్చిన రెప్రజెంటేషన్స్ అన్నింటినీ కూడా ఎండార్స్ చేసి ఎగ్జామిన్ చేయమని చెప్పడం జరుగుతుంది. అది ఎట్లా తప్పవుతుందో మీరే చెప్పండి.

ఆ కంపెనీ ఏదో సాదాసీదాగా ఏ అడ్వకేట్స్ దగ్గరో తెచ్చిన లీగల్ ఒపీనియన్ కాదు. నేను ఇంకా హెల్తీ కాంపిటీషన్ మీద ఇచ్చేమని చెప్పాను. ఆ విధంగా కాంపిటీషన్ రైజ్ చేస్తే, బెటర్ మూవ్‌మెంట్‌లో బెటర్ కంపెనీని సెలెక్ట్ చేయొచ్చని, గవర్నమెంట్‌కు కూడా రెవెన్యూ రైజ్ అవుతుందనే ఉద్దేశంతో, సదుద్దేశంతో నేను ఆ విధంగా డైరెక్ట్ చేశాను తప్ప one sided గా ఎక్కడ వాళ్లకు ఇవ్వమని చెప్పలేదు. ఒకవేళ నేను ఆర్డర్స్ వేసినంత మాత్రాన వాటిని శిరసావహించి, దానికి సంబంధించిన రిలేటెడ్ కమిటీ ఏదైతే ఉందో, ఆ కమిటీ కూడా ఇవ్వడానికి అవకాశం లేదు. ఆ కమిటీ వాళ్లు different stages లో అన్నీ ఎగ్జామిన్ చేసి scrutiny చేసిన తరువాత కొన్ని technical reasons తో ఒక కంపెనీ రిజెక్ట్ అయినప్పుడు, ఆ విధంగా రిజెక్ట్ అయిన కంపెనీ వాళ్లు ఒక సీనియర్, almost all Chief Justice గా పనిచేసి రిటైర్డ్ అయిన వ్యక్తి దగ్గర నుంచి ఒక లీగల్ ఒపీనియన్ తీసుకొని వచ్చినప్పుడు, దాన్ని ఎగ్జామిన్ చేయమని ఎండార్స్ చేయడం నేను చేసిన తప్పా? దాన్నేదో పెద్ద ఇష్యూ లాగ, భూతద్దంలో పెట్టి ప్రతిపక్షాలు చూపిస్తున్నాయి. ఇది ఎట్లా సమంజసం? ఏదైనా ఒక నిందారోపణ చేస్తున్నామంటే దానికి సంబంధించినటువంటి నిర్ధిష్టమైనటువంటి విధానాలు ఉండాలి, proper allegations ఉండాలి. ఆ విధంగా అన్నింటినీ చూసుకొని అలిగేషన్స్ చేయాలి గానీ ................

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచే అంతరాయం )

ఆ విషయంలో వాళ్లు ఇక్కడేదో జరగరాని ఘోరాలు, నేరాలు జరిగిపోతున్నాయని, నా మీద అలిగేషన్స్ చేయడమనేది సమంజసం కాదు.

అధ్యక్షా, ప్రతిపక్షాలు పర్సనల్‌గా నా మీద రైజ్ చేసిన ఆరోపణలు మూడు. అందులో ఒకటి ఏమిటంటే, నున్న రమణ అనే వ్యక్తి దగ్గర నుంచి నాకు డబ్బు వచ్చిందనేది, రెండవది, రిటైర్డ్ చీఫ్ జస్టిస్, జీవన్ రెడ్డి గారు ఇచ్చినటువంటి లీగల్ ఒపీనియన్‌ను బేస్ చేసుకుని ఎగ్జామిన్ చేసి నేను ఒక నోట్ పెట్టడం, మూడవది నా కుమారిడికి సంబంధించి ఒక వ్యాపారపరమైనటువంటి విధానంలో నేను తీసుకున్న నిర్ణయం అదేదో పెద్ద చేయరాని తప్పు అన్నట్టుగా మూడు అంశాలను లేవనెత్తారు. ఈ మూడు అంశాలు కూడా పర్సనల్‌గా నా మీద అలిగేషన్స్ రైజ్ చేసి ప్రస్తావించారు.

ఈ మూడు అంశాల్లో మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను కోరుతున్నాను. గతంలోనే రమణ అనే వ్యక్తి నా మీద రైజ్ చేసినటువంటి అలిగేషన్స్ మీద విచారణ జరిపించమని నేను ఇప్పటికే

వారిని కోరడం కూడా జరిగింది. ఈ మూడు అంశాల్లో ఏ ఒక్క సందర్భంలో కూడా, మంత్రిగా నాకున్న హోదాను గానీ, నాయొక్క విధి ధర్మాన్ని గానీ నేను ఎప్పుడైనా గానీ, ఎక్కడైనా గానీ దుర్వినియోగం చేసుకున్నట్టుగా నిర్ధారణ అయితే, matter of seconds లోనే ప్రక్కకు తప్పుకోవడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఆ విషయాన్ని నేను మీ ద్వారా సభలో ఉన్న సభ్యులందరికీ కూడా తెలియజేస్తున్నాను.

అనవసరంగా ప్రతిపక్షాలు మాట్లాడినట్టుగా ఏదో చిల్లర మాటలు మాట్లాడి, ఎవరేమంటే నాకేమిలే అనే విధంగా ఏ రోజుకారోజు దులుపుకుని, నిమిషానికొక మాట, గంటకో మాట అనిపించుకునేటటువంటి విధానం నాది కాదు. ఈ రోజుకు కూడా నేను గర్వంగా చెప్పుకుంటాను. ఒక బలహీన వర్గానికి సంబంధించిన కుటుంబం నుంచి వచ్చిన నేను, నా స్టూడెంట్ కెరీర్ నుంచి రాజకీయంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నాయకత్వం ద్వారా ఈ స్థాయికి వచ్చినటువంటి వాడను. ఇప్పటి వరకు కూడా నా నియోజకవర్గంలో గానీ, నేను నిర్వహించిన విధానంలో గానీ, ఏ మాత్రం వేలెత్తి ఒకరితో చూపించుకున్నటువంటి సందర్భం నాకు ఇంతవరకు కల్గలేదు. నేను ఈ రోజుకు కూడా ఆత్మ గౌరవంతో బ్రతుకుతాను. ఏదో పదవి ఉంది కాబట్టి, పదవిని అడ్డుపెట్టుకుని డబ్బే సర్వస్వమనే ధ్యేయంతో కాకుండా, ఒక వ్యక్తి చేత వేలెత్తి చూపించుకోకూడదనే ఉద్దేశంతో ఈ రోజు వరకు ఉన్నాను కాబట్టే, ఈ రోజుకు కూడా నా నియోజకవర్గానికి వెళ్లి ప్రజల దగ్గర నాకు సంబంధించిన విషయాన్ని విచారించుకోండి. ఎక్కడైనా సరే పాయింట్ పర్సెంట్ అలిగేషన్స్ కూడా నాపైన రావు. ఏ గ్రామానికైనా సరే వెళ్లి విచారించుకోండి. మీరు ఏ గ్రామానికి వెళ్లినా సరే నేను ఆ గ్రామ అభివృద్ధి కొరకు చేసిన పనులు, అభివృద్ధి గురించి అక్కడి ప్రజలే మీకు చెబుతారు. ఎవరితోను కూడా ఒక మాట అనిపించుకోకుండా ఈ రోజు వరకు నేను ఆత్మ గౌరవంతో బ్రతుకుతున్నాను, ఆ విధంగానే ఇకముందు కూడా బ్రతికేందుకు ప్రయత్నం చేస్తాను.

అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు, చంద్రబాబు నాయుడు గారు మాట్లాడారు. నా రాజకీయ జీవితమంతా కూడా ఎక్కడ వేలెత్తి చూపించుకునే ప్రస్తావన లేకుండా నేను గౌరవంగా బ్రతికానని వారు సభలోచెప్పడం జరిగింది. అదే కోవలో మేము కూడా బ్రతుకుతున్నాం. అంతే గానీ, అనవసరమైన అలిగేషన్స్‌తో, నిమిషానికొక నిర్ణయంతో, పది మంది చేత మాటలనిపించుకునో, లేకపోతే పది రకాల పేపర్లలో ఆర్టికల్స్ వ్రాయించుకునో, సమాజంలో చిన్న చూపు చూసే విధంగా బ్రతకాలనే ఆశ గానీ, బ్రతికించుకోవాలనే విధానం గానీ ఏ రోజుకు కూడా లేదు. మేము ఎప్పుడు కూడా డబ్బుకు గాకుండా పరువు,ప్రతిష్టలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే వ్యక్తులమని ఈ సందర్భంగా మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఎక్సైజ్ డిపార్టుమెంట్‌కు సంబంధించి చెప్పదలచాను. ఈ మధ్య జరిగినటువంటి ఆక్షన్ విధానంలో కొన్ని లోటుపాట్లు ఉన్నాయని సంబంధిత శాఖా మంత్రిగా నేను అనేక సందర్భాల్లో తెలియజేయడం జరిగింది. కారణమేమిటంటే, Open Auction System వచ్చిన తరువాత, ఆక్షన్ కాంపిటీషన్‌లో ట్రేడ్‌కు సంబంధంలేనటువంటి అనేక మంది వ్యక్తులు రావడం మూలాన, కొంత మేరకు సిస్టమ్ ట్రాక్ తప్పిదనేటువంటిది నేను సంబంధిత శాఖ మంత్రిగా అనేక సందర్భాల్లో ప్రస్తావన చేశాను. ఆ ప్రస్తావనలో ప్రధాన భాగంగానే, ఇందులో ఎం.ఆర్.పి.వయొలేషన్స్ ఒకటి. ఖచ్చితంగా ఎం.ఆర్.పి. ఎక్కువ పాట పెట్టి పాడుకున్న వ్యక్తులు తప్పనిసరిగా వాళ్ల పెట్టుబడులు దృష్టిలో ఉంచుకొని గానీ, లాభాలు ఆశించి గానీ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ............

(అంతరాయం)

అధ్యక్షా, ఆ ప్రక్రియలో భాగంగానే, ఈ Open Auction System వచ్చిన సందర్భంలో దొర్లిన చిన్న, చిన్న పొరపాట్లను సరిచేయాలనే ఉద్దేశంతో, ప్రధానంగా ఎం. ఆర్.పి. వైలేషన్స్ అనేది కాస్తా ఎక్కువగా ఉంది కాబట్టి, ఆ వైలేషన్‌ను కొంచెం కంట్రోల్ చేయాలనే ఉద్దేశంతో ...............

(అంతరాయం)

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలంటూ వారి స్థానాల్లో నిల్చొని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్: మంత్రి గారి ప్రసంగం అయిపోయిన తరువాత ముఖ్యమంత్రి గారు కూడా మాట్లాడతారు. దయచేసి మీరు ఓపిగ్గా కూర్చొండి.

శ్రీ మోపిదేవి వెంకట రమణారావు: మేము గానీ, మా సంబంధిత శాఖాధికారులు గానీ అనేక సందర్భాల్లో అనేక ప్రయత్నాలు చేయడం జరిగింది. ఈ ప్రక్రియలో భాగంగానే ప్రధానంగా ఈ ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఏ రోజు కూడా ఆ ఎం.ఆర్.పి. వయొలేషన్స్‌ను అరికట్టేందుకై ఈ మధ్య కాలంలో మేము చర్యలు తీసుకున్నట్టుగా గతంలో ఏనాడు కూడా ఎవరూ తీసుకోలేదు.

(ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, విధానం గురించి వారు మాట్లాడకపోయి ఉండొచ్చు. విధానం గురించి డా. జయప్రకాష్ నారాయణ్ గారు, కిషన్ రెడ్డి గారు, రంగారెడ్డి గారు, కన్నబాబు గారు, డాక్టర్

గారు  మాట్లాడారు. అందరూ మాట్లాడిన తరువాత సంబంధిత శాఖా మంత్రిగా మాట్లాడే అవకాశం ఉన్నదా, లేదా?

( తెలుగుదేశం  సభ్యులు స్పీకర్ పోడియం  వద్దకు వెళ్లారు.)

సా.**6.10**

( అంతరాయం )

అధ్యక్షా, విధానాల గురించి వారు మాట్లాడకపోవచ్చు.  జయ ప్రకాష్ నారాయణగారు, కిషన్ రెడ్డి గారు, రంగారెడ్డి  గారు, కన్నబాబు గారు, చంద్రావతి గారు మాట్లాడారు.   వారు అందరూ మాట్లాడిన దాని మీద సదరు మంత్రిగా మాట్లాడడానికి వారికి అవకాశం ఉందా, లేదా?  వారంతా ఏదో చెబితే మేము అది వినాలా, వారు ఏ తిట్లు తిట్టినా  పడాలా?  వారంతా లేని పోని ఆలోచనలతో మాట్లాడితే మేము వినాలా?   సీనియర్ మినిస్టర్‌గా కూడా ఉన్నారు.  సరైన  దశలో వారి నాయకుడిని నడిపించే బాధ్యత మంత్రిగా వీరి  మీద ఉంది.  మాకు కూడా చెప్పుకోవలసిన బాధ్యత ఉంది.

( పోడియం వద్ద ఉన్న తెలుగు దేశం పార్టీ సభ్యులు ముఖ్యమంత్రి గారు మాట్లాడాలని నినాదాలు చేసారు )

శ్రీ మోపిదేవి వెంకట రమణా రావు ః  గత రెండు మాసాల నుండి  మాట్లాడుతున్నారు.  వారు ఎంత మంది మాట్లాడినా మేమంతా ఓపికగా కూర్చున్నాము, విన్నాము.  సంబంధిత శాఖా మంత్రి జరిగిన పరిణామాల మీద వివరణ ఇవ్వవలసిన బాధ్యత నామీద ఉంది. గౌరవ ప్రతిపక్ష సభ్యులు 10 నిమిషాలు ఓపిక పడితే తరువాత సబ్జక్ట్ మీద  మాట్లాడడానికి అవకాశం ఉంటుంది.

( పోడియం వద్ద  ఉన్న తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లారు )

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి ః  ఉదయం నుండి చర్చ జరుగుతోంది.  గత 15,20 రోజుల నుండి దీని మీద  మీడియాలో వివిధ కథనాలు, కథలు, అవాస్తవాలు వస్తున్నాయి. అయితే అందులో కొన్ని మాత్రమే  వాస్తవాలు.  ఒకవైపు అపోజిషన్ వారి స్టేట్‌మెంట్స్, మరొక వైపు మీడియా వార్తలు పబ్లిక్‌లో అపనమ్మకం, ఆ పొరపాటు జరిగిపోయింది.  దానిని ఒక కాంపెయిన్‌లా  చేయడం జరిగింది.  వాటిలో రెండు మూడు అంశాలు వాస్తవాలు.  1)  13వ తేదీ డిసెంబరు నెల ఏసిబి చెక్ చేసిన  వాస్తవాలు  మంత్రి గారు చెప్పారు.  వారు రెయిడ్ చేసిన తరువాత  వచ్చిన పరిణామాల విషయాల్లోకి పోవలసిన అవసరం లేదు.  అందులో ప్రధాన అంశాలు రెండు, మూడు ఉన్నాయి.

ఏసిబి సంస్థ ఒక విచారణా సంస్థ. ఇన్వెస్టిగేషన్ చేసే సంస్థ. దానిలో ఏసిబికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ చేసే విషయంలో వారి స్వేచ్ఛకు, వారి కర్తవ్యాన్ని నిర్వర్తించడంలో ఎక్కడా మా ఇంటర్‌ఫియరెన్స్ లేదు. ప్రభుత్వం నుండి ఎక్కడా ఇంటర్‌ఫియరెన్స్‌కానీ, డైరెక్షన్స్ కాని వారికి ఇవ్వలేదు, ఇవ్వబోము. భవిష్యత్తులో ఎటువంటి ఇంటర్‌ఫియరెన్స్ ఉండదు. అదే విధంగా ఈ లిక్కర్ కేసుకు సంబంధించి ఇన్వెస్టిగేషన్‌లో ఏ ఒక్కరిని ఇంప్లికేట్ చేయమని గానీ, తీసివేయమని కాని ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదు. ఎటువంటి అంశాలలో కూడా నా నుండి కానీ, మా క్యాబినెట్ నుండి ఎవ్వరు కూడా ఇంటర్‌ఫియర్ కాలేదు. ఇది స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది. ఉన్న అధికారులు మచ్చలేని అధికారులు. ఎవరితో మాట్లాడినా వారు ఆనెస్ట్ అధికారులు, స్ట్రైట్ ఫార్‌వర్డ్ అధికారులు, హుందాగా ఉండే అధికారులు ఉన్నారు. ఇన్వెస్టిగేషన్‌లో మా నోటీసుకు వస్తేనే ఫెయిర్‌గా చేయండని, ఎవరెవరి ఇన్‌వాల్వ్‌మెంట్ ఉందో వారిని ఖచ్చితంగా బుక్ చేయాలనీ, ఎవరి ఇన్‌వాల్వ్‌మెంట్ లేక కేవలం రాజకీయపరంగా ఇన్‌వాల్వ్ చేయాలనుకుంటున్నారో వారి జోలికి పోవద్దని చెప్పడం జరిగింది. మీకు వచ్చిన సమాచారం మేరకు కొనసాగండని చెప్పడం జరిగింది. ఫెయిర్ ఇన్వెస్టిగేషన్ జరగాలి. ఎవరయితే దోషులు ఉన్నారో వారు బయటకు రావాలనే స్పష్టంగా మేము చెప్పడం జరిగింది. వారికి కూడా అదే విధంగా చేయడం జరుగుతోంది.దీనిలో వచ్చిన సమస్య ఏమిటంటే, 1) మంత్రిగారికి సంబంధించి 13వ తేదీన రెయిడ్ చేసారు. వేరే దగ్గర 22వ తేదీ నుండి 27వ తేదీ వరకూ ఏసిబి కోర్ట్‌లో వాటిని ఇన్వెస్టిగేట్ చేసి ఎఫ్ఐఆర్ ఫైల్ చేయడం జరిగింది. దీనికి 10,12 రోజుల వ్యత్యాసం ఉంది. ఇక్కడ సమస్య వచ్చింది. ఏసిబి వారు ఎక్కువ స్పీడ్‌లో పోతున్నారు. ఏదో ఒక విధంగా దీనిని డైవర్ట్ చేయాలని ఒక ఇంప్రెషన్‌తో ఒక అపోహ, ఆలోచనతో చేసారని వారిని ఇన్వెస్టిగేట్ చేయమని చెప్పడం జరిగింది.

ఒక నిందితుడు చెప్పనట్లుగా ఎఫ్ఐఆర్‌లో రూ.52,000 ఎక్సైజ్ మినిస్టర్‌కి ఇచ్చామని వ్రాసి ఉంది. ఈ కోర్ట్‌లో వారు ఎఫ్ఐఆర్ రూపంలో మెటీరియల్ అంతా డిపాజిట్ చేసారు. ప్లేస్, నంబర్ ఆఫ్ కేసులు మంత్రిగారు చెప్పారు. మొట్టమొదట ఎఫ్ఐఆర్‌లో రూ.52,000 ఎక్సైజ్ మంత్రిగారికి ఇచ్చినట్లు ఉంది. రిమాండ్ రిపోర్ట్‌లో అక్యూజ్డ్ ఇచ్చిన దానిలో రూ.10 లక్షలు స్వీకరించారని ఇద్దరిని పిలుచుకుని వెళ్లి మేము వారి ఇంటి దగ్గర ఇచ్చామని వాంగ్మూలం ఇచ్చారు. రిమాండ్ రిపోర్ట్‌లో ఒక కన్‌ఫెషన్ ఇది. దీనిని కోర్ట్‌లో మెజిస్ట్రేట్ దగ్గర చెప్పడం జరిగింది. ఒకవేళ మేము ఇంటర్‌ఫియర్ అయినట్లు ఉంటే ఎక్సైజ్ మినిస్టర్ పేరు ఏ విధంగా వస్తుందో ఒకసారి ఆలోచన చేయాలి. పూర్తి గా ఈ ఇన్వెస్టిగేషన్‌లో వారు డిపాజిట్ చేసిన తరువాత ప్రతి దగ్గర కేసులు ఎక్కడ ఉన్నాయో, వారికి ఉన్న సమాచారం మేరకు కేవలం ఒక పద్ధతి ప్రకారంగా వారు అవలంభించింది ఎవరిదయితే ఎక్కువ మోతాదులో ఇన్‌వాల్వ్‌మెంట్ ఉందో డైరెక్ట్‌గా ఆ వ్యాపారానికి వేరే ఆధారాలు ఉండి, ఈ ఆధారాల పైననే అరెస్టు చేసి వారి దగ్గర నోట్ బుక్స్, అకౌంట్ బుక్స్ వంటి ఆధారాలు లేకుంటే ఆల్టర్నేటివ్‌గా చెక్స్, డిడిలు ట్రాన్సాక్షన్స్ ఉన్న వారి మీద అరెస్ట్ చేసి కేసులు పెట్టి వారిని రిమాండ్‌కి పంపించడం జరిగింది. దీనిలో రెండు,

మూడు ప్రధాన అంశాలు ఉన్నాయి. జరుగుతున్న ఇన్వెస్టిగేషన్‌ని మనం డీ-రెయిల్ చేయాలి. వేరే ప్రక్కకు తీసుకుపోవాలనే ఉద్దేశ్యం కూడా దీనిలో ఉండవచ్చు. ఆ కోణంలో ఏసిబిని ఇన్వెస్టిగేషన్ చేయమన్నాము. ఎక్సైజ్ మినిస్టర్ గత ఆరు, ఏడు నెలలు నుండి ఎక్సైజ్‌కి సంబంధించి ఎంఆర్‌పి విషయంలో అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. రెండు, మూడు ప్రధాన అంశాలు ఇందులో ఉన్నాయి. ఎక్కడయినా, ఎవరు తప్పు చేసినా ప్రభుత్వం నుండి మేము క్షమించేది లేదు. ఏ పార్టీ వారు అయినా ఎవరు ఎంత పొజీషన్‌లో ఉన్నా తప్పు అయింది, ఫలానా వ్యక్తి అక్యూజ్డ్ అని కోర్ట్ వారు చెప్పిన తరువాత ఆధారాలు ఉన్న తరువాత ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

సా.6.20

ఈ చర్చ సందర్భంగా కొన్ని అంశాలు వాచ్చాయి. Section 25 of Evidence Act says that the accused's confession can't be proved against another person. ఒక అక్యూజ్డ్ ఆయన ఇచ్చిన వాంగ్మూలం కోర్టులో ఎవిడెన్స్ యాక్ట్ ప్రకారం చెల్లదు. సుప్రీం కోర్టు జడ్జిమెంట్స్ ప్రకారం హవాలా కేసులో "Unilateral entries in the Register can't be proved against the concerned person unless there is independent evidence against the occurrence of transaction." ఈ రెండు అంశాలు కూడా మనకు ఉన్నాయి ఇక్కడ మన మంత్రి రమణ – He is not accused in any case. He is not an accused in any case.

(Interruptions)

please sit down

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : కొంచెం ఓపిక పట్టండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (మైక్ లేకుండా) : అధికారులను అరెస్ట్ చేశారు. మరి ఇదెంతవరకు కరెక్ట్.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : ముద్దు కృష్ణమ నాయుడు గారు మరో విషయం చెప్పారు. పేజీ నెం 7 మిస్ అయిందని. Listen to me then you talk. నేను పూర్తిగా చెప్పేది వినండి. లేకపోతే మీ ఇష్టం.

(అంతరాయం)

Again I am repeating. The Minister – Ramana is not an accused. అక్యూజ్డ్ ఇచ్చిన కన్‌ఫెషన్ స్టేట్‌మెంట్‌లో ఆయన పేరు చెప్పారే తప్ప ఎటువంటి నేరం మంత్రి రమణ చేయలేదు.

(అంతరాయం)

If you listen to me I will tell everything.

(కొంత మంది తెలుగుదేశం సభ్యులు పోడియం వద్దకు వచ్చి 'ఎ.సి.బి. నివేదికను బయట పెట్టాలి, బయట పెట్టాలి' అంటూ పలుమార్లు నినాదాలు చేశారు.)

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు (మైక్ లేకుండా) : రాజకీయ నాయకులను వదిలేస్తారా? ఉద్యోగస్థులను ఎట్లా అరెస్ట్ చేస్తారు?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ముఖ్య మంత్రిగారు మాట్లాడిన తరువాత చంద్రబాబునాయుడు గారికి అవకాశం ఇస్తాను. మీరంతా మీ మీ సీట్లకు వెళ్లి కూర్చోండి. Please go back. I want the Hon'ble Chief Minister to complete. Then I will give you opportunity.

(కొంత మంది తెలుగుదేశం సభ్యులు పోడియం వద్దకు వచ్చి 'ఎ.సి.బి. నివేదికను బయట పెట్టాలి, బయట పెట్టాలి' అంటూ పలుమార్లు నినాదాలు చేశారు.)

SRI N.KIRAN KUMAR REDDY : If they do not want to listen, I can't help. ఎ.సి.బి. ఇచ్చిన నివేదికను బట్టి, ఆ అక్యూజ్డ్ ఇచ్చిన వాంగ్మూలం బట్టి, మంత్రి గారికి ఇప్పుడున్న పరిస్థితులను బట్టి he is not in any way involved. ఇంకా మెటీరియల్ ఎక్కువగా వచ్చి వారి ఇన్‌వెస్టిగేషన్‌లో ఏదైనా తేలితే then there is a possibility of anything. ముద్దు కృష్ణమనాయుడు మాట్లాడుతూ, ఏడవ పేజీ కోర్టులో మిస్ అయిందని ఇక్కడ అసెంబ్లీలో చెప్పారు కాబట్టి తప్పించుకున్నారు. లేకపోతే, కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కి వెళ్లాల్సి వచ్చేది అన్నారు. మాట్లాడేప్పుడు అదుపులో పెట్టుకొని మాట్లాడండి. ఇది ఫైల్‌చేసేప్పుడు ఎ.సి.బి.నే ఫైల్ చేస్తుంది తప్ప వేరే ఎవరూ ఫైల్ చేయరు. ఎ.సి.బి. అధికారులే ఫైల్ చేస్తారు. కాబట్టి, వారు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ధర్మాన ప్రసాదరావు గారి గురించి, వారి కొడుకు గురించి మాట్లాడారు. వాస్తవాలు తెలియకుండా అపోజిషన్ లీడరు ఏమి వెరిఫై చేసుకోకుండా ఆయన ఏం మాట్లాడతారో నాకైతే అర్థం కాదు. కానీ, చిన్ని

అనే వ్యక్తి ఒక ఫ్లక్సీ ప్రింటింగ్ షాపు పెట్టుకొన్న వేరే వ్యక్తి. అసలు మంత్రికి గాని, ఆయన కొడుక్కి గానీ సంబంధమే లేని వ్యక్తి. ఆయనతో ధర్మాన ప్రసాదరావు గారికి ఎటువంటి సంబంధం లేదు.

(అంతరాయం)

2003వ సంవత్సరంలో చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆయనపై కేసు రిజిస్టర్ అయింది. He was an accused in this liquor case. ACB Court has registered a case. He was accused. చంద్రబాబునాయుడు అక్యూజ్డ్‌గా 12వ తేదీ ఎ.సి.బి కోర్టు రిజిస్టర్ చేసి అక్యూజ్డ్‌గా చెప్పింది. ఆయన హైకోర్టుకి వెళ్లి 16వ తేదీ స్టే తెచ్చుకొన్నాడు. కానీ ఇక్కడ Minister Ramana is not an accused, he cannot go to the Court also. ఆయన కోర్టుకి వెళ్లడానికి కూడా ఆస్కారం లేదు. అక్యూజ్డ్ అయితే కోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకోవచ్చు. ఆయన పేరు తీయించుకోవచ్చు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనను ఎంతో మంది ఎన్నోసార్లు రాజీనామా చేయమన్నారు. ఇంత మంది రాజీనామా చేయమంటున్నారు? ఆరేడు వందల కోట్లరూపాయలకు సంబంధించిన అంశంలో అక్యూజ్డ్‌గా ఉన్నప్పుడు ఒక్కసారైనా రాజీనామా చేయడానికి ఆలోచన చేశాడా అని నేను ఒకసారి అడుగుతున్నాను.

(కొంత మంది తెలుగుదేశం సభ్యులు పోడియం వద్దకు వచ్చి 'ఎ.సి.బి. నివేదికను బయట పెట్టాలి, బయట పెట్టాలి' అంటూ పలుమార్లు నినాదాలు చేశారు.)

(అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : ముద్దు కృష్ణమ నాయుడు గారు అప్పుడు మా పార్టీలో ఇక్కడ ఉన్నారు. సి.బి.ఐ.ఎంక్వైరీ వేయాలని, ఆయన ( ఎన్. చంద్రబాబు నాయుడు ) మద్యం ముడుపులు తీసుకొన్నారని ఆనాడు మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఉంది. ఇప్పుడు ఉన్న ఆధారాల వరకు ఆయనపై కేసు కానీ, కేసు పెట్టడానికి కానీ, ఆయన తప్పు చేశారని కానీ, ఎటువంటి సంబంధం లేదని స్పష్టంగా చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను. 20 కేసులు ఉన్న వారు కూడా ఆయన క్యాబినెట్‌లో ఉన్నారు. డబుల్ మర్డర్ కేసులు ఉన్న వాళ్లు ఆయన క్యాబినెట్‌లో ఉన్నారు. I am not going into that. అపోజిషన్‌లో ఉన్నప్పుడు వెరిఫై చేసుకొని వాస్తవాలను తెలపాల్సిన అవసరం ఉందని నేను తెలియజేస్తున్నాను. నేను మరో మారు ఎ.సి.బి. వారికి ఈ సభ ద్వారా మనవి చేస్తున్నాను. ఎక్కడైనా దోషులందర్నీ బుక్ చేయడానికి, వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడంలో ఈ ప్రభుత్వం ఎప్పుడూ వెనకాడదు. ఇది ట్రాన్స్‌పరెంట్ ప్రభుత్వం. ఇది ప్రజలకు జవాబుదారి ప్రభుత్వం. వారికి వచ్చినప్పుడు ఒకవిధంగా మాకు వచ్చినప్పుడు మరో విధంగా మేము చేయము. ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

(కొంత మంది తెలుగుదేశం సభ్యులు మద్యం ముడుపులు తీసుకొన్న మంత్రులను వెంటనే సస్పెండ్ చేయాలి అంటూ నినాదాలు చేశారు)

(అంతరాయం)

అధ్యక్షా, కొందరు విధానపరమైన అంశాలు చెప్పారు. in principle theoretical గా ప్రొహిబిషన్ అనేది చాలా బాగుంటుంది. ప్రాక్టికల్‌గా గ్రౌండ్ లెవల్లో ఆచరణలోకి తీసుకురాగల్గుతామా అన్న విషయం మనం ఆలోచన చేయాల్సి ఉంది. మనం ప్రాక్టికల్‌గా ఆలోచన చేయలేం కాబట్టే, మేధావి లాంటి చంద్రబాబునాయుడే ప్రొహిబిషన్‌ని ఎత్తేశాడు. ఆ రోజు ప్రొహిబిషన్‌ని కొనసాగించి ఉంటే, నేటి వరకు దాన్ని కొనసాగించేవారం. మనందరం ఒక పద్ధతి ప్రకారం ఆలోచ చేసి ఈ వ్యసనాన్ని అంచలంచెలుగా తగ్గించడానికి ప్రయత్నించే వారం. ఈ వ్యసనం విషయమై మనం ప్రజలను ఎడ్యుకేట్ చేసి మనందరం కలిసి ఒక మంచి పాలసీ జోన్‌లో తీసుకొని, దానిని ప్రజల్లో చైతన్యం తెచ్చి త్రాగుడికి బానిసలు కారాదని ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

సా.6.30

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డిః అధ్యక్షా,వివరాల జోలికి వెళ్లడం లేదు. కానీ, సాంప్రదాయాలు మాత్రం పాటించాల్సిన అవసరం ఉంది. ఈ రోజు ప్రతిపక్ష నాయకులు గారు మాట్లాడుతూ, ఇక్కడ ఎవరైనా లేచి మధ్యలో ఇంటరప్ట్ చేయబోతే నేను అపోజిషన్ లీడర్‌ని తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశాను, నేను చాలా పద్ధతిగా మాట్లాడుతున్నాను, నన్ను ఇంటరప్ట్ చేస్తారా అని ఆయన బాధపడుతుంటారు. కానీ, ఈ రోజు సభా నాయకుడిగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతుంటే, అధ్యక్షా మేము ఉదయం నుండి వింటున్నాం. దాదాపు పన్నెండు గంటల నుంచి ఇప్పుడు సాయంత్రం ఆరున్నర గంటల సమయం అవుతున్నది. ఇన్ని గంటల సమయం వారు మాట్లాడినా ఇతర పక్షాల వాళ్లు మాట్లాడినా, మా సభ్యులు మాట్లాడినా వింటూనే ఉన్నాం. చివరిగా ముఖ్యమంత్రి గారు ప్రభుత్వం తరపున ఉన్నటువంటి సమాచారాన్ని బాధ్యతగా వారు చెబుతున్నప్పుడు, కనీసం అపోజిషన్ పార్టీ లీడర్‌గా ఉన్న వ్యక్తి తన పార్టీ వాళ్లు, సభలో సభ్యులుగా ఉన్నటు వంటి వాళ్లు ఒక వేళ ఆవేశంతో వస్తే ముందుకు రావచ్చు కానీ ఆయన వాళ్లను వెనక్కు పిలిచి సభా నాయకుడిని మాట్లాడనివ్వండి. నేను తర్వాత మాట్లాడతానని చెప్పాల్సిన వ్యక్తి, వాళ్లను పోండీ.. పోండీ అని పోడియం వద్దకు పంపడం ఏమిటి అధ్యక్షా ఇది. ఇదెక్కడి పద్ధతి? ఇదేనా సంస్కారం? ఇదేనా ఈ సభా సాంప్రదాయం? అందరికీ ఉపన్యాసాలిచ్చి సాంప్రదాయాలను చెప్పే ఈ సభ మరి ఈ రోజు ప్రతిపక్ష నాయకుడికి ఈ సందర్భంగా నేను మనవి చేసేదేమంటే మీరు మాట్లాడేటప్పుడు సభంతా మీరు ఏ విధంగా ఉండాలని మీరు

కోరుకుంటారో సభా నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి, బాధ్యతగా ఈ ప్రభుత్వాన్ని నడిపేటువంటి వ్యక్తి సమాధానాన్ని వినడానికి మీరు కూడా సంసిద్ధంగా ఉండాలి. మీ సభ్యులకి ఆ విధంగా ముందు క్లాసులు తీసుకోమనండి అధ్యక్షా. ఈయన దేశమంతా క్లాసులు తీసుకుంటాడు. వాళ్లందరికీ తీసుకునే బదులు ముందు ఇక్కడ క్లాసు తీసుకోండి. ఈ సభలో ఏవిధంగా వుండాలో, ముందు సభా ప్రతిపక్ష నాయకుడిని వాళ్ల పార్టీ వాళ్లకి ముందు నేర్పించి తరువాత మాకు చెప్పమనండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: అధ్యక్షా, ఒక్క విషయం

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డిః కూర్చోవయ్యా...తమరు కూర్చోండి.. అయ్యా ముద్దుకృష్ణమ నాయుడు గారూ... తమరు కూర్చోండి. తమరి చరిత్ర ఇదిగో ఈడుంది. తమరి చరిత్ర చాలానే వుంది. ఇబ్బందేం లేదు. కాబట్టి, తమరు కూర్చోండి ఏం ఫర్వాలేదు. మీ స్థాయి నాది కాదు. తమరి స్థాయి కాదు. మేము చంద్రబాబు నాయుడి గారికి చెప్పింది – అయ్యా! మీరు మా ముఖ్యమంత్రి గారు మాట్లాడేటప్పుడు తమరు ఎంత సాంప్రదాయాలను పాటించమంటున్నారో, తమరు మాట్లాడేటప్పుడు కూడా అదే రకంగా పాటించండి, మా ముఖ్యమంత్రి గారికి కూడా ఆ అవకాశమివ్వండి అని చెబుతున్నాం. కాబట్టి తమరికేం ఇబ్బంది లేదు. తమరు దయచేసి కూర్చోండి. తమరు ఎందుకు? ఇక్కడున్నప్పుడు ఇదే చంద్రబాబు నాయుడి గారిని మీరెన్ని విధాలుగా మాట్లాడారో తెలుసు కదా? ఇక్కడున్నప్పుడు చంద్రబాబు నాయుడి గారిని మీరు ఎన్ని రకాలుగా దూషించారో సభ రికార్డుల్లో వుంది కదా?

MR. SPEAKER: Yes, Minister Garu.... Leave it at that. Leave it at that.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డిః అధ్యక్షా, ఈ సభలో ఎథిక్స్ కమిటీ అనే ఒక దాన్ని తీసుకువచ్చి సభలోని సభ్యులందరూ ఏవిధంగా ప్రవర్తించాలి, సభా గౌరవాన్ని ఏవిధంగా వుంచాలి, సభ్యులు ఏవిధంగా ప్రవర్తించాలి, మాట్లాడాలి అన్న దాని మీద ఒక ఎథిక్స్ కమిటీని ఏర్పాటు చేశారు. మరి ఇవాళ ఈ ఎథిక్స్ కమిటీ ఇతరులకే తప్ప నాకు వర్తించదంటే ఎట్లా అధ్యక్షా? ఇది ఎట్లా కుదురుతుంది అధ్యక్షా. ఇవాళ ఈ శాసన సభకు సంబంధించిన ఒక కమిటీని తమరి నాయకత్వంలో ఏర్పాటు చేశాక మరి ఈ అన్ని వివరాలను అందరికీ వర్తింప చేయాలి. ఇవాళ మేం మాట్లాడుతున్నాం. పెద్దలు ముద్దుకృష్ణమ నాయుడు గారి గురించి నేనేమీ మాట్లాడటం లేదు. వారు చాలా గౌరవమైన సభ్యులు. ఇప్పుడు అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రి గారు ఒక కాగితం కూడా చూపించారు. ఇక్కడ నుండి చంద్రబాబు నాయుడి గారిని ఆయన ఏం మాట్లాడిందీ అందరూ విన్నారు, మనం కూడా విన్నాం.

(శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుచే అంతరాయం)

రికార్డుల్లో వుంది. అధ్యక్షా, నేను ముద్దుకృష్ణమ నాయుడి గారి లాగా దిగజారి మాట్లాడలేను. నాకు కొంచెం సంస్కారముంది, కొన్ని సభా మర్యాదలున్నాయి. ఈ సభా గౌరవాలు నాకు తెలుసు. ముద్దుకృష్ణమ నాయుడి గారి లాగా ఆ బెంచీలో వుంటే ఒకటి, ఈ బెంచీలో వుంటే ఒకటి మాట్లాడలేను. నాకు ఆ స్థాయి లేదు. నేను అంత స్థాయికి దిగజారలేను. దయచేసి, ముద్దుకృష్ణమ నాయుడి గారిని అది గమనించమని కోరుతున్నాను. ఈ సభా సాంప్రదాయాలనేవి అందరికీ ఉపయోగపడాలే తప్ప, తనకైతే ఒక రకం, ముఖ్యమంత్రి గారికైతే ఇంకొక రకం అనేటటువంటి పద్ధతి కాకుండా తమరు గౌరవ శాసన సభాపతిగా ఒక రూలింగ్ ఇవ్వండి. ముఖ్యమంత్రి గారు సభా నాయకుడిగా మాట్లాడినా, లేదా అటు ప్రతిపక్ష నాయకుడిగా వారు మాట్లాడినా సభలో గౌరవ ప్రదంగా వుండే విధంగా చర్చలు సాగించమని, తమరు ఒక రూలింగ్ ఇవ్వండి అధ్యక్షా.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఒక టెయింటెడ్ మినిస్టర్ని అవినీతి
ఆరోపణలు ఎస్టాబ్లిష్ చేసే సమయంలో క్లీన్‌చీట్ ఇచ్చే విధంగా మాట్లాడటం అనేది ఇన్వెస్టిగేషన్ని కూడా ప్రభావితం చేస్తుంది. ఆ విషయం కూడా గుర్తు పెట్టుకోవాలి. ఈరోజు ఎవరైతే చాలా స్పష్టంగా రమణ అనే వ్యక్తి చాలా క్లియర్‌గా చెబుతూ మంత్రి గారి క్వార్టర్‌కి రోడ్డు నెం.12, బంజారాహిల్సులో ఆయన క్వార్టర్‌లో చంద్రా వైన్స్ పార్టీ, మంచెం రాజబాబు ఆయన మిత్రుడు ఎలియాస్ రాజా వీళ్ల సమక్షంలో రూ.10 లక్షలు ఇచ్చారని చెప్పడం అదే మాదిరిగా రెండు సిండికేట్ల మధ్య విభేధాలను సార్ట్ అవుట్ చేయడానికి మంత్రి గారు మధ్యవర్తిత్వం నిర్వహించడం దానికి ఈయన డబ్బులు ఇచ్చారని చాలా స్పష్టంగా చెప్పారు. అధ్యక్షా, మీరు వాస్తవాలు కూడా ఈ హౌస్‌లో చెప్పొద్దండీ, డాక్యుమెంటరీ ఎవిడెన్స్ కూడా ఇవ్వొద్దండీ, మీరు మాట్లాడటానికి రైట్ లేదు, అపోజిషన్ ఏమీ చెప్పడానికి వీలు లేదని రూలింగ్ ఇవ్వండి. నేను కూర్చుంటాను.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి ః సార్ నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఒక accused ఒక confessional statement ఇచ్చాడు. ఇప్పటి వరకూ ఉన్న ఆధారాల మేరకు మినిస్టర్ రమణ మీద ఎటువంటి క్రిమినల్ కేసు పెట్టలేదు. ఇంకా ఇన్వెస్టిగేషన్ చేయాల్సి ఉంది. నేను చెప్పేది Chandrababu Naidu the then a Chief Minister was accused has he resigned? ఏసీబీ కేసులో he was an accused. Minister Ramana is not an accused in the case. ఒక ముద్దాయి ఇచ్చిన వాంగ్మూలం మేరకు, ఆయన ఇచ్చిన confession statement వరకే ఇప్పుడు ఉన్నది. ఆయనిచ్చిన confession statement ని పదే పదే చదివి ఈ సభా సమయం వృధా చేయనవసరం లేదు. There is nothing to be proved that the Minister has got anything to do. Let the investigation go on.

సా.6.40

ఇన్‌వెస్టిగేషన్ పూర్తి చేసిన తరువాత ఏమి కావాలో మనం అది చేయవచ్చు. ఇప్పుడు మహాత్మాగాంధీగారు చెప్పిన క్వొటేషన్ ఒకటి చెబుతాను.

(ఈ దశలో తెలుగు దేశం సభ్యులు ఓ, ఓ...... అని అరిచారు.)

వినండి ఎలాగు మీకు అర్థం కాదు కదా. "An ounce of practice is worth more than a ton of preaching." మీరు ఎక్యూజ్డ్ అయిన రోజున మీరు రాజీనామా చేసి ఉండి ఉంటే ఈ రోజు రమణను రాజీనామా చేయమని అడగడానికి మీకు హక్కు ఉండేది. మీరు రాజీనామా చేయలేదు. మీకు ఆయనను అడిగే హక్కు లేదు. He is not even an accused.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Leave it at that.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః మొన్నటి వరకు సుప్రీంకోర్టులో ఉన్న ఎమ్మార్ కేసు కొట్టి వేస్తే, ....... ఆ ముఖ్యమంత్రి గారు చెప్పిన దాని పైన చెప్పారు. వీళ్లందరూ కలలు కన్నారు. ఏదో మెయిన్ అపోజిషన్ ఉందని, నన్ను వేరే విధంగా ఫేస్ చేయలేక, నన్ను డ్యామేజ్ చేయాలని కలలు కంటున్నాడు ముఖ్యమంత్రిగారు. అది వారి వల్ల కాదు. ఎసిబి కోర్టులో నామీద వీళ్ల పార్టీ వాళ్లు ఒక కేసు వేయించారు. దానిపైన ఎసిబి ఎంక్వైరీ వేయమన్నారు. దానికి సంబంధించి సుప్రీంకోర్టులో స్టే ఉంది. హైకోర్టులో క్లీన్ చిట్ ఇచ్చారు. సుప్రీంకోర్టులో, హైకోర్టులో, ఎసిబి కోర్టులో, ఢిల్లీ కోర్టులో 35 కేసులు వేస్తే ఏమి చేయలేకపోయిన ఈ** • ప్రభుత్వం మరల ........

(అంతరాయం)

** అని అడుగుతున్నాను. ఈ ముఖ్యమంత్రి ఏదో అనుకుంటున్నాడు. ఈయన ముఖ్యమంత్రి కూడా కాదు. ఇంతకుముందు రాజశేఖర్ రెడ్డిగారు కూడా ఇలాగే మాట్లాడితే చెప్పాను. గాలి జనార్థన్ రెడ్డి కూడా ఇలాగే మాట్లాడాడు. అధికారం ఉందని ఇలా మాట్లాడితే ఏదో ఒక రోజు నువ్వు జైలుకు వెళ్లే పరిస్థితి వస్తుందని గుర్తు పెట్టుకో. నేను ఎక్యూజ్డ్ అయితే అరెస్ట్ చేయి. నీ వల్ల అయితే అరెస్ట్ చేయవయ్యా. నేను ఛాలెంజ్ చేసి చెబుతున్నాను. నన్ను అరెస్ట్ చెయ్యి. నీవు ముఖ్యమంత్రివి అయి ఉండి ఏమి మాట్లాడుతావు?** ఇంత పెద్ద కేసును సమర్థించుకోవడం అనేది** చర్య అధ్యక్షా.

MR. SPEAKER: It is not right. It is not correct. It will not go into record.

• Expunged as ordeed by the Chair

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు లేచి నిలబడి చంద్రబాబు డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు.)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః** నీ దగ్గర నుండి నేను నేర్చుకోవాలా? నీ దగ్గర నీతులు నేర్చుకోవలసిన అవసరం నాకు లేదు. నీ చరిత్ర నాకు చెప్పకు. నీ చరిత్ర మీ తెలుగుదేశం పార్టీ ఆఫీసులో చెప్పుకో. నీ చరిత్ర ఏమిటో నాకు తెలుసు. నాకు చెప్పనవసరం లేదు. సర్, మీరు ఇలా అన్ పార్లమెంటరీ వర్డ్స్ యాక్సెప్ట్ చేయడం చాలా దురదృష్టకరము. There is no un-Parliamentary word used by me.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు లేచి నిలబడి చంద్రబాబు ఎక్యూజ్డ్, చంద్రబాబు ఎక్యూజ్డ్ అని నినాదాలు చేశారు.)

MR. SPEAKER: I have already taken action. I have already said that they would not go into record.

( కాంగ్రెస్ సభ్యులు, తెలుగు దేశం సభ్యులచే తీవ్ర అంతరాయం)

అందరూ కూర్చోండి.

శ్రీ డి. నాగేందర్ః స్పీకర్ సర్, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకుడు గురించి మాట్లాడుతూ చాలా క్లియర్‌గా జరిగిన దాని గురించి చాలా స్పష్టంగా - Never in the History of the Assembly - ఏ ముఖ్యమంత్రి కూడా ఇంత స్పష్టంగా చెప్పలేదు. ఏదైనా తప్పులు చేసి ఉంటే ...... ఎసిబి యొక్క ఇంటర్‌ఫియరెన్స్ ఉండదు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చాలా ట్రాన్స్‌పరెన్సీతో ఉందని చెప్పారు. అపోజిషన్ నాయకుడు ఈ రాష్ట్రానికి 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి , కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ నాయకులను** •లేదని అన్నాడు. మీకుండాలి** మీరు ఎథిక్స్ గురించి మాట్లాడుతారా? ఆరోజు అశోక్ గజపతి రాజుగారు అధికార పక్షం వైపు కూర్చున్నప్పుడు కౌల్ అండ్ షక్దర్ గురించి కోట్ చేసేవారు. ఇప్పుడు అవన్నీ ఎక్కడకు పోయాయి? నిజంగా మీకు నైతిక విలువలుంటే ఈ రోజు క్యాటగారికల్‌గా ఒప్పుకునే వారు. ఆ రోజు మీరు చేసిన తప్పులు ఎసిబి కోర్టు, ఇతర కోర్టులు చాలా స్పష్టంగా చెప్పాయి. మీ క్యాబినెట్‌లో మంత్రులు, మీరు ఇందులో ముద్దాయిలుగా ఉన్నారని అన్నారు. కాని దురదృష్టం ఏమిటంటే మీరు చేసిన పాపాన్ని మా మీద తోయడానికి ప్రయత్నం చేస్తున్నారు. కిరణ్ కుమార్ రెడ్డిగారి ప్రభుత్వం ట్రాన్స్‌పరెన్సీతో ముందుకు పోతుంది. ఎవరు ఎన్ని చెప్పినా ఈ ప్రభుత్వం స్పష్టంగా రాష్ట్ర ప్రజలయొక్క శ్రేయస్సు గురించి పని చేస్తున్న ప్రభుత్వము. వీరు ఎన్ని నీతులు చెప్పడానికి ప్రయత్నం చేసినా .......

• Expunged as ordeed by the Chair

(అంతరాయం)

మీకు** తప్పు మాకు కాదు.

సా.6.50

MR. SPEAKER: Yes, Kanna Lakshmi Narayana Garu ……

శ్రీ కన్నా లక్ష్మి నారాయణ : అధ్యక్షా, ...........

(తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

Let him clarify. He is the one, who laid the Statement.

శ్రీ కన్నా లక్ష్మి నారాయణ : అధ్యక్షా, ఉదయం నుండి ఈ చర్చ తీరును ఈ సభ ద్వారా ప్రజలు చూస్తూనే ఉన్నారు. గౌరవ ప్రతిపక్ష నాయకులు ఆఖరిగా మాట్లాడడం వింటుంటే, ఎంత ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నాడో ప్రజలకు అర్థం అవుతుంది. ఆయన పరిస్థితి చూస్తుంటే జాలి వేస్తుంది. ఒక స్టేజ్ లో అయితే, మతి స్థిమితం కూడా లేదేమో అనే అభిప్రాయం వచ్చింది. ఎందుకంటే, **ఒక ** • ఒక ** ఒక ** వ్యాపారి, ఒక **** ఒక తెలుగుదేశం పార్టీ నాయకుడు ఇచ్చిన కన్‌ఫెషన్ స్టేట్‌మెంట్‌ని పరిగణనలోకి తీసుకోవాలంట, ఏ.సిబి కోర్టు, ఒక వ్యక్తిని ఎక్యూజ్డ్ అని, ఎంక్వైరీ చేయమనంటే, ఫేస్ చేసే ** లేకుండా స్టే తెచ్చుకున్నారు. మినిస్టర్ రమణ కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోడు సార్. కాని వారు accused గా ఉండి, ** లేకుండా కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకొని ......

(INTERRUPTIONS CONTINUED)

మాట్లాడమనండి సార్. ఆయన్ని కూడా మంచి భాష మాట్లాడమనండి. ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి అసెంబ్లీలో ఏ భాష మాట్లాడుతున్నారో ప్రజలు చూస్తున్నారు. మినిస్టర్ రమణ హైకోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకోడు. మీరు వెళ్లి తెచ్చుకున్నారు. అదేమిటంటే, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేసు పెట్టాడు, నాకు క్లీన్ చిట్ ఇచ్చిందన్నారు. ఏ.సి.బి ఎంక్వైరీ చేసి మీకు క్లీన్ చిట్ ఇచ్చిందా?

MR. SPEAKER: Please sit down. Please go back.

• Expunged as ordeed by the Chair

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి (పోడియం వద్దనుండి): ఏ ముఖ్యమంత్రి కూడా స్పీకర్‌ని ధూషించ లేదు, ముఖ్యమంత్రి గారి బాడీ లాంగ్వేజ్‌ని చూడండి, ముఖ్యమంత్రి గారు స్పీకర్‌ను ధూషించడం ఏమిటి? స్పీకర్‌ని ఈ రకంగా ధూషించడం ఏమిటి? ముఖ్యమంత్రి గారు స్పీకర్‌కి క్షమాపణ చెప్పకపోతే, ఈ సభా గౌరవాన్ని ఎవరూ కాపాడలేరు.

(అనంతరం టి.టి.పి సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లారు)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రి ఇంత బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తించడం మంచిది కాదు. ఏ.సి.బి కోర్టులో వేసిన కేసు గురించి హైకోర్టులో చాలా స్పష్టంగా చెప్పారు. నేను ఆ జడ్జిమెంట్‌ను మీ దగ్గరకు పంపిస్తాను. ఈరోజు ఏ విధంగా వీళ్లకు వాతలు పెట్టారో మీరు ఒకసారి చూస్తే అర్థం అవుతుంది. ఎవరైతే అక్కడ ......

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

అధ్యక్షా, కృష్ణ కుమార్ గౌడ్ అనే వ్యక్తి , ఏ.సి.బి కోర్టులో కేసు వేయడం జరిగింది. తరువాత హైకోర్టు కి వెళ్తే, హైకోర్టులో జడ్జిమెంట్ ఇచ్చారు. 2003 సంవత్సరం డిసెంబర్ 22 న ఏమి చెప్పారనేది చూస్తే ఈ విధంగా ఉంది. ఈ కేసు చాలా దారుణంగా ఉంది, వికెట్ లేని పిచ్ మీద బంతి వేసిన పిటీషన్‌దారుడు, అంపైర్‌కు అంటే ఏ.సి.బి జడ్జికి అపీల్ చేస్తే, మూడవ అంపైర్ డెసిషన్ తీసుకోవాలని కోరుతున్నాడు. బ్యాట్స్‌మెన్ లేకుండా పోవడం చాలా దారుణం అని వ్యంగ్యంగా కోర్టు వెక్కిరించడం, గడ్డివాములో గుండుసూదికి ఏ విధంగా వెళ్తారో, ఆ విధంగా ఈ పిటీషనర్ ఏ.సి.బిని ఉపయోగించుకుంటున్నారని చాలా స్పష్టంగా స్ట్రిక్చర్స్ పాస్ చేశారు. మీడియాలో ప్రచారం ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందడానికి, పిటీషనర్ ప్రయత్నం చేశాడు. తెలిసో తెలియకో ఏ.సి.బి జడ్జి ఈ ఉచ్చులో ఇరుకున్నాడని హైకోర్టు చెప్పింది అధ్యక్షా. ఇదే విషయమై వేసిన పిటీషన్ 16483 ని 1999లో, 8.2.2002 లో కొట్టేసారు. అసెంబ్లీ రద్దు అయిన తరువాత ఉద్దేశ్య పూర్వకంగా ఎన్నికలు ప్రకటించే ముందు ఈ కేసు వేశారు. పిటీషనర్ ఉత్పత్తి ధరలను ప్రస్తావించ లేదు. 1995-96 సంవత్సరం ధరలను చూస్తే 1994-95 సంవత్సరం కంటే నామమాత్రంగా పెరిగాయి, ఈ ధరల నిర్ణయాల వల్ల ఎవ్వరికీ లాభం కలుగలేదు. ముడుపులు స్వీకరించడానికి ప్రాథమిక ఆధారాలు లేవు అందువల్ల ఈ పిటీషన్ కొట్టివేస్తున్నామని హైకోర్టు చెప్పింది. వీళ్లు ** • ఆ కృష్ణ కుమార్ గౌడ్‌ని సుప్రీంకోర్టుకు పంపించారు. 13.09.2010 లో ఆ కేసును కొట్టివేశారు. కేసును కొట్టివేస్తే బాధ్యతా రాహిత్యంగా ఈ ముఖ్యమంత్రి నా మీద ఆరోపణలు చేస్తున్నారు. అధ్యక్షా, మీరు మీ మంత్రులను కాపాడండి. మీ కథ ను ప్రజలు చూస్తారు. ప్రధాన మంత్రి లాంటి వ్యక్తి తప్పించుకునే పరిస్థితి లేకుండా కోర్టులో దోషిగా నిలబడే

---

• Expunged as ordeed by the Chair

పరిస్థితి వచ్చింది. ఈ ముఖ్యమంత్రికి అదే గతి పడుతుంది. ముఖ్యమంత్రి నన్ను accused అనే పరిస్థితికి వచ్చారు. మీరు పోలవరం టెండర్లు క్యాన్సిల్ చేశారు. తొమ్మిది సంవత్సరాల నా రాజకీయ జీవితంలో నీతి, నిజాయిగా బ్రతికాను తప్ప ఈ విధంగా అవినీతి బ్రతుకు బ్రతకలేదు. అది నా జీవితంలో లేదు. వీళ్ల తమ్ముళ్లలో, ఒక తమ్ముడు పీలేరులో, ఒక తమ్ముడు హైదరాబాదులో డబ్బులు వసూలు చేస్తుంటే ఈ ముఖ్యమంత్రి ఇప్పుడు మాట్లాడుతున్నాడు. ఏమిటి అధ్యక్షా? He is collecting money. నేను ఎస్టాబ్లిష్ చేస్తాను. వాళ్ల కథను వదిలిపెట్టము.

మిస్టర్ స్పీకర్ : పర్సనల్ ఇష్యూస్‌కి వెళ్లకండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ఆఫీసులో కూర్చొని ఫైల్స్ అన్నీ చూసుకుంటూ డబ్బు వసూలు చేస్తున్నాడు. ** ఆ పదవికి కళంకం తెచ్చిన ముఖ్యమంత్రి ఈ కిరణ్‌కుమార్ రెడ్డి అధ్యక్షా. I am very clear. ఒక వేళ నేను accused అనుకుంటే, ముఖ్యమంత్రికి అధికారం ఉంది, నీకు చేతనైన పని చెయ్యి, నీ వల్ల కాకపోతే నాకు చేత కాదని గమ్మున కూర్చో. పదే పదే నన్ను విమర్శించే నైతిక బాధ్యత ఈ ముఖ్యమంత్రికి లేదని నేను తెలియజేస్తున్నాను. నిన్నే అన్నీ విషయాలు చెప్పాను అధ్యక్షా. 35 సార్లు కోర్టుకు వెళ్లారు. 23 సార్లు ఎంక్వైరీలు వేశారు.

రా.7.00

ఇన్ని వేసినా, ఈ 8 సంవత్సరాలలో ఏదీ నిరూపించలేని ముఖ్యమంత్రి ** లేకుండా మరలా నన్ను విమర్శిస్తున్నారు. ఒక సంవత్సరం ముఖ్యమంత్రిగా ఉండి మాట్లాడుతున్నారు. నేను చాలా మంది ముఖ్యమంత్రులను చూశాను. చెన్నారెడ్డి గారిని, విజయభాస్కర రెడ్డి గారిని, జనార్ధన్ రెడ్డి గారిని, రాజశేఖర రెడ్డి గారిని తరవాత రోశయ్య గారిని చూశాను. కానీ ఇంత దిగజారి ఏ ముఖ్యమంత్రీ ప్రవర్తించలేదు. ఆయన చాలా ఫ్రస్టేషన్‌లో ఉన్నాడు. పదవి ఊడిపోతుందేమోననే భయంతో, ఏం చేయాలో దిక్కు తెలియకుండా వారి పార్టీలో ఉండే అంతర్గత విభేదాలతో ఈ రోజు దోషులను కాపాడాలనే పరిస్థితికి వచ్చారు. నా దగ్గర సాక్ష్యాధారాలున్నాయనే విషయం గుర్తు పెట్టుకోవాలి. మంత్రి గారు ఒప్పుకున్నారు.

మిస్టర్ స్పీకర్ః చంద్ర బాబు నాయుడు గారూ కంప్లీట్ చేయండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః మంత్రి గారికి రూ.10 లక్షలు ముడుపులు వారి స్నేహితుని ద్వారా ఇచ్చామని ఒప్పుకున్నారు. రూ.10 లక్షలు ముడుపులు ఇచ్చామని రమణ అనే వ్యక్తి చెప్పాడు. డబ్బులు తీసుకొన్న వారిని ఉద్యోగులను ఇదే కేసులో అరెస్ట్ చేసి ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేశారు. కానీ మంత్రి పైన ఆరోపణలు వచ్చాయి. మంత్రి గారి పైన నిష్పక్షపాతంగా యాక్షన్ తీసుకోవాలంటే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి. ఇదే సభలో గతంలో బాపిరాజు గారు మంత్రిగా ఉన్నప్పుడు ఒక డిస్టిలరీ ఇస్తే ఆయన మంత్రి పదవి పోయింది. డిస్టిలరీ ఇచ్చిన మంత్రి పదవి పోతే ముడుపులు తీసుకున్న మంత్రి పరిస్థితి ఏమిటని అడుగుతున్నాను. ఏజెన్సీ తీసుకున్నారని, పట్టుకున్నాక క్యాన్సిల్ చేశారు. ఇది నేరం కాదా అని నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః చంద్ర బాబు నాయుడు గారూ కంప్లీట్ చేయండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః మేమెందుకు వాకౌట్ చేస్తున్నామో, ఎందుకు ప్రొటెస్ట్ చేస్తున్నామో మేం చెప్పాలి కదా!

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: Please wait. Chandrababu Naidu garu, please conclude.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః మేం వాస్తవాలు చెబుతున్నాం. I am not protesting. We are placing the facts before you. ప్రొటెస్ట్ చేయడంతోబాటు వాస్తవాలు చెబుతున్నాం. మీరు అవినీతి చేసి తప్పించుకోవాలని చూస్తున్నారు. దేశంలో ఎవరు అవినీతికి పాల్పడినా, తప్పు చేసినా జైలుకు పోతున్నారు తప్ప మిమ్మల్ని వదలిపెట్టే సమస్య లేదు.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

(శ్రీ దానం నాగేందర్ నుంచి అంతరాయం)

MR.SPEAKER: Chandrababu Naidu garu, please sit down.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

Please go back.

(అంతరాయం)

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః మీకు ధైర్యం ఉంటే ఒక పేపర్ పెట్టవయ్యా మా ఫ్యామిలీ పైన. ఏసీబీ కోర్టులో నిన్ను నిందితునిగా చూపించిన పత్రం వచ్చినపుడు నీవు రాజీనామా చేశావా? నిన్ను నిందితుడిగా చూపించినపుడు, నీవు నిందితునిగా ఉన్నప్పుడు ఎందుకు రాజీనామా చేయలేదు? నిన్ను నిందితునిగా చూపించారు, నిందితుడు కోర్టుకు పోవచ్చు. నీకు ధైర్యం ఉన్నప్పుడు కోర్టుకు స్టే కోసం ఎందుకెళ్లావు? ఇన్వెస్టిగేషన్ ఎందుకు చేయించుకోలేదు. నీవు నిందితుడిగా ఉన్నావు గానీ మంత్రి రమణ నిందితుడు కాదు. అది తేడా. నీవు నిందితుడిగా ఉన్నప్పుడు పదవికి రాజీనామా చేసి ఉంటే నీకు అడిగే హక్కు ఉండేది. అసలు నీకు ఆ హక్కు లేదు. ఆయన రాజీనామా అడిగేందుకు నీకు హక్కు లేదు. ఇలా చేయడం శోచనీయం. ఇష్టం వచ్చినట్లు నిరాధారమైన ఆరోపణలు చేస్తుంటే ఇటువంటివి రికార్డులలోకి వెళ్లకూడదు. వారికేమైనా ఆధారాలు ఉంటే let them give the proof. ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే వినేందుకు ఇదేమీ తెలుగుదేశం పార్టీ ఆఫీసు కాదు. అవి వారి ఆఫీసులో మాట్లాడుకోమనండి. This cannot be allowed. Please remove them from the records.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః కూర్చోండి మీరు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, ఇవాళ ఎలా ఉందంటే మేం ప్రొటెస్ట్ చేస్తున్నామంటారు. ఇక్కడేమో ఉపన్యాసాలు జరిగిపోతున్నాయి. ఆ ఉపన్యాసాలలో స్వీపింగ్ రిమార్క్స్ చేసుకుంటూ పోతున్నారు. ప్రొటెస్ట్‌కు కూడా ఒక విధానం ఉంది. కానీ అలా జరగడం లేదు. నేను మరొక విషయం చెబుతాను. ఇవాళ జరుగుతున్న చర్చలో మా సహచర మంత్రి రమణ గారి మీద ఒక క్రిమినల్ కన్‌ఫెషన్ స్టేట్‌మెంట్‌లో అభియోగం చేశారని వచ్చింది. చాలా స్పష్టంగా రికార్డెడ్‌గా అన్ని వివరాలు మన ముందున్నాయి. స్టేట్‌మెంట్స్ ఉన్నాయి కాబట్టి చర్చిస్తున్నాం. ఇప్పుడున్నవంటి దానిలో ఏసీబీకి సంబంధించిన దానిలో ఎక్కడా కూడా సహచర మంత్రి రమణ గారిని ముద్దాయిగా చూపించలేదు. ఇంతవరకు కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేయలేదు. ఒక **• చేసే వాడు తమ పార్టీకి చెందిన ఒక కార్యకర్త ఈ రకమైన కన్‌ఫెషన్ స్టేట్‌మెంట్ ఇస్తే దానిని పట్టుకొని ఇంత పెద్దఎత్తున హంగామా చేస్తున్నారు. వారు ఈ శాసనసభను ఆ విధంగా వాడుకోవడానికి నాకు అభ్యంతరం లేదు. ఇక్కడొక విషయం గమనించాలి. బలహీన వర్గానికి చెందిన వ్యక్తి, మత్స్యకార కులానికి చెందిన వ్యక్తి, ఇంతకు ముందు ఎటువంటి అభియోగాలు లేని వ్యక్తి మీద ఒక క్రిమినల్ కన్ఫెషన్ స్టేట్‌మెంట్ ఇస్తే దానిని పట్టుకొని ఇంత రాద్ధాంతం చేసి మంత్రిని, ముఖ్యమంత్రిని, తనకు ఎవరు ఎదురు మాట్లాడుతారో వారందరినీ** లేదా, ** లేదా, ** లేదా అంటే ఈ పదాలు వినాలా? ఆ పదాలను విని భరించాలా అధ్యక్షా? తమరు చెప్పండి, ఇది న్యాయమా? తమరు కూడా ఆలోచించాలి. బలహీన వర్గాలకు చెందిన, మత్స్యకార వర్గానికి చెందిన వ్యకి

• Expunged as ordeed by the Chair

చాలా పేదరికం నుంచి కష్టపడి పైకి వచ్చి నిజాయతీగా ఇవాళ రాష్ట్ర స్థాయిలో ఒక ప్రధానమైన స్థానానికి వస్తే దానిని చూసి ఓర్చుకోలేక ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతున్నారు. ఇవాళ ముఖ్యమంత్రి గారు డాక్యుమెంటరీ ఎవిడెన్స్ మీకు చూపించడం జరిగింది. వారికి ఆ ఓపిక కూడా ఉండడం లేదు. ప్రతిపక్ష నాయకునికే ఓపిక లేకపోతే మాకు ఎలా ఉంటుంది. ఆయన ముందు మేం చాలా చిన్నవారం. ఆయనను ఏసీబి కేసులో కోర్టు ముద్దాయిగా నిర్ణయించింది. తరవాత హైకోర్టుకు, సుప్రీం కోర్టుకు వెళ్లారు. అవన్నీ తదనంతర కార్యక్రమాలు. ముఖ్యమంత్రిగా పనిచేసే సందర్భంలో ఏసీబీ కోర్టు ముద్దాయిగా పరిగణించి ఒక ఆదేశం ఇస్తే ఆ రోజు బాధ్యత కలిగిన వ్యక్తిగా రాజీనామా చేశారా? అప్పుడు వారు నైతిక విలువలు పాటించి ఉండి ఉంటే, ఆ నైతికత ప్రతిపక్ష నాయకులకు ఉండి ఉంటే ఆయన రాజీనామా చేసి ఉంటే తరవాత కోర్టుకు వెళ్లి తన నిజాయితీ నిరూపించుకొని ఉంటే ఇవాళ ఆయన అడగవచ్చు. ముద్దాయిగా ఉన్న వ్యక్తి రాజీనామా చేయలేదు కానీ ముద్దాయి కాని వ్యక్తిని రాజీనామా చేయమని, బర్తరఫ్ చేయమని, మంత్రివర్గం నుంచి తొలగించమని డిమాండ్ చేస్తున్నారు. బలహీన వర్గాలకు చెందిన వ్యక్తిని, మత్స్యకార వర్గానికి చెందిన వ్యక్తిని నిజాయతీ గల వ్యక్తిని అంత చులకన చేసి మాట్లాడడం సబబా? దురదృష్టం ఈ రాష్ట్ర ప్రజలు మనలను చూస్తున్నారు. వెనకబడిన కులాలకు చెందినవారు రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి అవకాశం లేదా అని ఈ రోజు రాష్ట్ర ప్రజలు అడుగుతుంటే ఏమి సమాధానం చెబుతారు ప్రతిపక్ష నాయకులు? ఆయనపైన కేసులుంటే హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుంటారు. బలహీన వర్గాలకు ప్రతినిధిగా ఉన్న మంత్రి పార్థసారథిని నీ గుండెల్లో నిద్రపోతామన్నారు. రేపు నన్ను కూడా అనవచ్చు. నాకు అంత విశాలమైన గుండె లేదు, నా గుండెల్లో ఆయనను నిద్ర పుచ్చుకోవడానికి.

రా.7.10

అధ్యక్షా, ఎన్‌టి రామారావు గారిది చాలా విశాలమైన హృదయం. ఆయనే భరించలేక గుండెల్లో నుంచి బయట పెట్టారు. మరి ఇవాళ ఇటువంటి ప్రతిపక్ష నాయకులు ఈ సభలో ఉండి బలహీన వర్గాల మీద దౌర్జన్యం చేసే విధంగా దుర్భాషలాడుతూ, "** • లేదు" అనే పదాలను వాడటం ఈ రాష్ట్ర శాసన సభకు అగౌరవం. ఇటువంటి ప్రతిపక్ష నాయకుడు ఈ రాష్ట్రానికి దాపురించడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న ఖర్మ.

(ట్రెజరీ బెంచెస్ నుంచి మరియు టిడిపి సభ్యుల నుంచి సభకు అంతరాయం)

MR.SPEAKER: I will give opportunity to other parties. Other parties also have to participate.

---

• Expunged as ordeed by the Chair

శ్రీ పి.కేశవ్ (మైకు లేకుండా) : ఐదుగురు మంత్రులకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు. నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

MR.SPEAKER: I will give opportunity to other parties also. Other Parties also have to participate.

(INTERRUPTIONS FROM SRI P.KESHAV, TDP)

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, kindly request the Member.

MR.SPEAKER: Yes, Keshav Garu, I will give you an opportunity. Now, please take your seat.

(At that juncture, Sri P.Keshav, Member, TDP resumed his seat.)

SRI AKBARUDDIN OWAISI: Through you, I request the Hon'ble Member and the Leader of the Opposition to please give me chance to speak. Sir as you are sitting in between giving them a chance and listening, we are also doing the same thing, listening to this side and that side. Sir, I just raise to lodge a protest from my party. Before lodging my protest, I would like to bring a few things to your kind notice and I need five minutes in this regard. First and foremost, I am really saddened and sorry to say that I have never seen such a type of behaviour in this august House. It is really very sad and unfortunate. The quality of debate is really falling down and personal attacks are increasing. Verbal allegations and counter allegations are stooping to low levels. If a leader says that people are watching and people are seeing the wrong doings of the Government or the wrong doings of the Opposition, people are also watching as to how the legislators are behaving in this House. Sir, first and foremost, I am not questioning your authority or your decision. But I think this debate has started in a wrong way and I am sorry to say that. But it is your prerogative. You can take any decision. But the rule book says that "a Statement may be made by a Minister on a matter of public importance with the consent of the Speaker. But no question shall be asked at the time Statement is made."

Sir, when a Statement was given by the Government, first of all, we should not have had so much of debate. But you were kind enough. You gave your decision and after the debate, we are here to protest. But we have seen here whether it is the opposition party or the Treasury benches, they are addressing each other. Again what does the rules book say? The Rule Book says that 'Members shall always address the Chair' and it is so unfortunate that the Members including the Ministers are not addressing the Chair. They are addressing one another. It is really very sad. The Treasury Benches had spoken that the Leader of the Opposition should conduct classes for their Members. But I would say that we all need to go for classes as to how to behave in the House. Sir, we have so many Senior Members here and I am sorry to say about the behaviour of the Leader of the Opposition or the Leader of the House, I would say. Sir, I have seen the Leader of the House getting so agitated towards the Speaker. I have also seen the Ministers coming to the podium. Some of the Ministers' are standing here. When the Ministers, the Government and the Treasury Benches are not going to respect the Chair, then who will respect the Chair? I have a strong objection for their behaviour. It is really sad I would say. Opposition is also going to the podium Sir. What were the placards over there Sir?

The Treasury Benches are very fast in displaying the placards. It shows a very bad sign and it also shows a weak leadership, I would say. I am sorry to say this. When the Leader of the House is speaking, Members of the Treasury Benches are just standing beside him. Don't they have the respect for their own leader when he is on the mike and when he is on his legs and he is speaking. Can't they go to their seats and sit down and give an opportunity to their leader to speak. The same thing is happening to the Leader of the Opposition. When he is speaking, his party Members are also screaming and shouting. Both sides, the Leader of the House and the Leader of the Opposition are responsible to maintain the dignity and decorum of this House. And both of them are really failing. It is very sad and I hope that we really behave. In the morning, we are so happy that we are having such a healthy discussion. And then what is the result Sir? The result is that we are just having a fight over here. I feel very soon we will have the Assembly like Orissa Assembly and U.P. Assembly where coming and hitting and beating one another members are. If this is not stopped here Sir, this might lead to that also. So, it is the responsibility of all of us, the Leader of the House, the Leader of the Opposition and all the Legislators and see that the House runs smoothly. For heaven's sake, please realize that we are law makers. We are the ones who make law and in Democracy, we need to have tolerance. Here we do not have any tolerance. One verbal allegation and we lose our tempers. We lose our patience and tolerance. If we want to have a successful Democracy, we need to have tolerance. One should listen to a criticism and that criticism should be constructive. It should not stoop down to a level where we all feel ashamed as to what sort of debate is happening in this House. I am sorry if I have said anything against you. I am sorry if I have hurt the Leader of the House and the Leader of the Opposition. But it is a very sad moment. That is why I could not control myself and just got up and took this opportunity and I hope that we all will behave.

About protest Sir, it is the responsibility of the Chief Minister to protect his Cabinet and Ministers'. At the same time, the responsibility of the Chief Minister is also towards the people of the State. Listening to his reply, I was saddened that he was criticizing more the Leader of the Opposition and protecting his Cabinet. Fine he was doing that.

రా.7.20

What about the corruption which is happening in this department. How is the Government going to curb the menace of this corruption in this department? Nothing has been spelt about that. I was really surprised and shocked. After my speech, I went to my party office and when I was reading books, I have gone through economic survey report. I don't know whether you have the copy or not? If the Leader of the House and the Leader of the Opposition have the copies with them, kindly go to page No. 46.

Milk consumption is 30 lakh liters i.e., 30.65 lakh liters a day in the State for the population of 8.46 crore and the expenditure of buying milk comes to Rs. 9 crore. As per C.A.G. Report, at page 10 and audit report of Beverages Corporation 2010 and 2011, 1.5 crore people drink liquor daily. They are consuming 39 lakh liters a day costing Rs. 80 crore a day. 1.5 lakh cases of IML and One lakh cases of beer are sold every day. Sir, I would like to say that we are selling milk less. Hon'ble Chief Minister saab, kindly see this. Is it not sad for the State? We are selling Milk of Rs. 30 lakh liters and we are selling Liquor of Rs. 39 lakh liters. This was not addressed by the Leader of the House. How are we going to stop this? Are we going to close down the belt shops or not.

Nothing has been spoken about this. Now, I would say that why the Dairies are not performing well.

Sir. I had also demanded from my party's side, to constitute a House Committee to thoroughly investigate this issue. But, Sir, mere constitution of a House Committee will not serve the purpose because many Legislators are involved in this. From my party's side, I would also like to demand that a Judicial Enquiry should be ordered and it should be done in a time bound manner. Let it be anybody, who involved in this, whether they may be big or small, they should be booked and prosecuted according to the law of the land. And their names should be made open and the State Government should take an exemplary action against them without fear or favour. If it is not done, I am afraid, the entire exercise will not serve any purpose.

I would like to say that in Hyderabad City according to my findings almost 300 Wine Shops are located near Mandirs, Masjids, Churches and also near Schools and Colleges. The Hon'ble Chief Minister has not spoken a word about that.

SRI. N. Kiran Kumar Reddy: See, I have to intervene here.... They came into the well, when I am concluding the speech. If the House runs as per Rules and regulations, there is no problem. If they go on making allegations and if it is not stopped, how do we function? If you got a proof and if they got anything, let them prove it. If people talk whatever they want.. ఏం కావాలంటే అది మాట్లాడి, ఏ భాషన్నా వాడి పర్సనల్‌గా దూషించి ఏదన్నా చేయాలంటే ఎట్లా? I have got a documentary proof, I am showing that దానికీ, దీనికి there is lot of difference. I have got the documentary proof. I am showing the documentary proof. There is a lot of difference. I have got great respect towards you, but that does not mean that you try to insult the House. I got great respect towards the Chair. I have sat on the Chair, earlier.

SRI AKBARUDDIN OWAISI: I strongly object for this. I am not insulting this House. It is very sad. I am coming for the rescue of the Chair. It is really wrong. I strongly object this.

SRI.N.KIRAN KUMAR REDDY: Sir, he cannot put words into my mouth and target. I have got great respect for the Chair. I also sat on the Chair. I don't want to learn from anyone.

(INTERRUPTIONS)

MR.SPEAKER: It does not help any of us. Now, continue the debate. Leave it at that.

SRI AKBARUDDIN OWAISI: I have not insulted anybody nor I have the intention to do so. I need not insult anybody. The behavior itself is insulting them. They have to realize whoever it is. I am not going to that level and say who it is. I am standing here and trying to come for the protection of the Chair and for the dignity of this House and for the decorum of this House. I am not insulting anybody. I just mentioned that we all need to protect the sanctity, the dignity and the decorum of this House. We all need to respect the Chair. That is what I said, I don't think that I have said anything wrong.

MR.SPEAKER: That is without a doubt. Now who is going to protest here?

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Leader of the House when he had spoken, he has not spoken about the timing which is not being maintained by the liquor shops.

MR.SPEAKER: That is exactly what he wanted to convey to you. He had not concluded because of the disturbance in the podium.

(INTERRUPTIONS)

SRI AKBARUDDIN OWAISI: I am not yielding.

(INTERRUPTIONS)

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! آج شراب کا یہ عالم ہوگیا ہے کہ ہماری ریاست میں پیسہ نہیں ہے، ہمارے پاس فلاحی اسکیموں کے لئے پیسہ نہیں ہے، لیکن لوگوں کو کھانے کے لئے پیسہ ہے، چاہے وہ mining ہو، اس میں کھا رہے ہیں، چاہے وہ irrigation projects ہوں، کھانے والے اس میں پیسہ کھا رہے ہیں، چاہے وہ اراضی کا معاملہ ہو، کھانے والے اس میں بھی پیسہ کھا رہے ہیں، اور اسی طرح آج شراب کے معاملہ میں بھی کھانے والے پیسہ کھا رہے ہیں۔ لیکن آج اتنی بحث ہوئی ہے، ہم سمجھتے ہیں چاہے وہ کانگریس ہو یا تلگودیشم پارٹی ہو، اگر یہ لوگ شراب کے اس موضوع پر سنجیدہ ہوں، تو ان کو مکمل نشہ بندی لانے کے لئے کوشش کرنی چاہئے اور اس کا اعلان کرنا چاہئے۔ ہم ہماری پارٹی کی طرف سے شراب پر مکمل پابندی اور total prohibition لانے کے لئے مطالبہ کریں گے۔ اگر کوئی پارٹی شراب پر مکمل پابندی نافذ کرنے کی بات نہیں کرتی، تو صاف یہی ظاہر ہوگا کہ یہ لوگ اس معاملہ میں سنجیدہ نہیں ہیں۔ یہ لوگ چاہتے ہیں کہ ریاست کی عوام شراب پیتی رہے، لڑکتی رہے، راستوں پر گرتی رہے اور ہماری ریاست تباہ و برباد ہوتی رہے۔ ہم ہماری پارٹی کی جانب سے یہ کہنا چاہتے ہیں کہ ریاستِ آندھراپردیش میں :otal prohibition لانا چاہئے۔ اگر آپ total prohibition لاتے ہیں، تب ہی سماج کی برائی ختم ہوگی، عورتوں پر ظلم ختم ہوگا، نوجوان بچوں کا مستقبل اچھا ہوگا اور ہمارے سماج میں جتنی برائیاں ہیں، وہ ساری برائیاں ختم ہوں گی۔ میں نے یہاں جتنے مطالبات رکھے ہیں، ان پر حکومت کی جانب سے کوئی سنجیدہ جواب نہیں ملا۔ اس وجہ سے ہم سمجھتے ہیں کہ اتنی بحث کے بعد بھی جو لوگ قصوروار ہیں، پیسے کھائے ہیں، ان کو سزا نہیں ملے گی۔ میں حکومت اور اپوزیشن کی جانب سے مکمل نشہ بندی لانے کے سلسلہ میں موثر جواب نہ ملنے پر آج اپنی پارٹی کی طرف سے ایوان سے واک آؤٹ کرتا ہوں۔

(The AIMIM Party Members then staged a walk out from the House as a sign of Protest)

శ్రీ దానం నాగేందర్ః అధ్యక్షా.. I have to clarify Sir. ఆయన చెప్పాల్సింది చెప్పి వెళ్లిపోతున్నారు. I have to clarify Sir.

మిస్టర్ స్పీకర్ః కూర్చోండి. (శ్రీ దానం నాగేందర్ గారిని ఉద్దేశించి) Let him complete. Before the end I will give you. లక్ష్మీనారాయణ గారూ..

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, ఏసీబీకి సంబంధించిన దాడులతో ఇవాళ వున్నటువంటి వ్యవస్థల మీద మేడిపండు అనే అభిప్రాయం వ్యక్తమయ్యింది. ఈ ఏసీబీ దాడులవల్ల ఆ విధమైన

మేడిపండు విచ్చుకుని మేడిపండులో వున్నటువంటి పురుగుల రూపంలో బయటకు వచ్చిన పరిస్థితి వుంది. ఈ యొక్క వ్యవస్థల మీద విశ్వాసం కల్పించవలసిన అవసరం వుంది. ఆ దిశలో ప్రభుత్వంలో వున్నటువంటి, మంత్రివర్గంలో వున్నటువంటి వ్యక్తుల మీద ఆరోపణలు వచ్చిన సందర్భంలో శాసన సభా సంఘం ప్రతిపాదించడం జరిగింది. కానీ, సరైన, సానుకూలమైన స్పందన ప్రభుత్వం నుండి రాలేదు. అంతేకాదు అధ్యక్షా, ఇవాళ ఈ అంశం మీద చర్చ జరుగుతోంది.

రా.7.30

ఈ రోజు జరుగుతున్న ఈ చర్చ విషయంలో రాష్ట్ర వ్యప్తంగా ప్రజలు ఎదురు చుస్తున్నారు. ఈ విధానాన్ని సమీక్షించి మద్యం విషయంలో ఒక నిర్థిష్టమైన పరిష్కారం బయటకు వస్తుందని, మాకు కొంత మేలు జరుగుతుందని, ఆడపడుచులు ఇళ్లలోనుండి ఎదురు చూస్తున్నారు. మద్య నియంత్రణ విషయంలో ఏ విధమైన అవుట్ కమ్ రానటువంటి పరిస్థితిని, ఈ తీరును మేము నిరసిస్తున్నాం. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ encouragement శాఖగా పరిగణించబడుతున్నది తప్ప, మద్య నిషేధం విషయంలో ఏ విధమైన చర్యలు లేవు. మద్య నియంత్రణ విషయంలో ఏ విధమైన ఆలోచన ప్రభుత్వం నుంచి రాలేదు. ఈ రెండు అంశాల పైన మా నిరసనను వ్యక్తం చేస్తూ వాక్ అవుట్ చేస్తున్నాం.

(బీజేపీ సభ్యులు సభ నుండి వాక్ అవుట్ చేశారు)

శ్రీ జాలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఓవైసీ గారు, ఏదైతే ఆవేదనతోటి ఈ సభ నడుస్తున్నటువంటి తీరు పైన మాట్లాడారో, నేను కూడా అదే ఫీలౌతున్నాను. ఎందుకంటే.. సభ సజావుగా నడిస్తే, ప్రభుత్వానికి పేరొస్తుంది, మీకు పేరొస్తుంది. ఒక్కొక్క సందర్భంలో మీకు ఇబ్బంది కలిగే విధంగా కూడా ఇక్కడ ప్రవర్తిస్తున్నారు. మద్యం పైన చర్చించాలని కోరుతూ, నాలుగైదు రోజుల నుండి సభ పూర్తిగా నడవలేదు. చివరికి మొన్న, నిన్న, ఈ రోజు మూడు రోజుల నుండి నడుస్తోంది. సబ్జెక్టు పైన మాట్లాడుతూ, డీవియేట్ కాకుండా వ్యక్తిగత ఆరోపణలకు పోకుండా.. భాష కూడా, విషయాన్ని బట్టి ఎంత గట్టిగానైనా మాట్లాడొచ్చు. ఆ భాషా కూడా పరిమితులు దాటి, స్థాయిని మర్చిపోయి మాట్లాడుకోవడం, దాని వల్ల వ్యక్తిగత ఆరోపణలు చేసుకొని చాలా గట్టిగా.. ఎవరు ఎక్కువ మాట్లాడితే అంత గొప్పవాళ్లు అన్నట్లుగా.. లేక నేరం చేయని వాళ్లు అన్నట్లుగా.. ఆ రకంగా పోటీపడి కబడీ ఆడినట్లుగా, కోడి పుంజులాట చూసినట్లుగా ఉంది. ఈలలు, కేకలు, నినాదాలు ఇవన్నీ.. ఇది మంచిది కాదు. అందుకనే దయచేసి, గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ ప్రతిపక్ష నాయకులు గారూ.. విషయాల మీద చాలా గట్టిగా.. ఏ విషయంలో అయినా కాంప్రమైజ్ కాకుండా మాట్లాడుకోవాలి. అది తప్పదు.

ప్రతిపక్ష పాత్ర ఉండాలి. తర్వాత అధికార పక్షం నుండి కూడా ప్రతిపక్షాలు అడిగే దానికి సమాధానం చెప్పాలి. కానీ, ఆ పరిమితులు దాటి, స్థాయి దాటి భాషను ఉపయోగించడం వల్ల సమస్యలు వస్తున్నాయి.

రెండవది, వెనుకనున్న సభ్యులను కంట్రోల్ చేయాలంటే, ముఖ్యమైన నాయకులు సభా నాయకులు గానీ, ప్రతిపక్ష నాయకులు గానీ, కంట్రోల్ చేస్తే వారు కంట్రోల్ అవుతారు. కానీ, అక్కడ కంట్రోల్ చేయడంలేదని ఇక్కడ, ఇక్కడ కంట్రోల్ చేయడం లేదని అక్కడ ఈ విధంగా జరుగుతుంది. దీనిని బయటనున్న ప్రజలు గమనిస్తున్నారు. ఈ పద్దతిలో కాకుండా ఒక సక్రమమైన పద్ధతిలో, సబ్జెక్టు నుండి డీవియేట్ కాకుండా, పదజాలం గానీ, తర్వాత విషయాలన్నీ పరిగణనలోకి తీసుకొని, సీనియర్ నాయకులు, అనుభవజ్ఞులు, మేధావులు, ఎంతో పేరున్న నాయకులు దీంట్లో ఉన్నారు. తెలియక కాదు. తెలిసి కూడా ఎందుకో, అన్ని మర్చిపోయి స్థాయికి మించి, అనవసరమైన కొన్ని విషయాలు మాట్లాడటం జరుగుతోంది. కాబట్టి, దయచేసి అలా మాట్లాడకుండా ఎవరికి వాళ్లే కంట్రోల్డ్ గా ఉంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

ఈ విషయం పైన గౌరవ ముఖ్యమంత్రి గారు, కొంత మంది గౌరవ మంత్రులు కూడా చెప్పడం జరిగింది. సరే, ఈ విషయంలో ప్రజల్లో కొన్ని అపోహలు ఉన్నాయి. తర్వాత పత్రికల్లో కూడా ప్రతీ రోజు వార్తలు రావడం అనేది జరిగింది. అందుకని, దీని విషయంలో సమగ్రమైన విషయాలు బయటకు రావాలంటే, జుడిషియల్ ఎంక్వైరీ చేయించండి. విషయం అంతా కూడా బయటకు వస్తుంది. దీనిలో ఎవరు ఎంత వరకు బాధ్యులు అనే విషయాలు తెలుస్తాయి. మేము కొన్ని సూచనలు చేశాం. వాటన్నింటినీ కూడా పరిగణనలోనికి తీసుకోలేదు. జుడియల్ ఎంక్వైరీ వేయడానికి ముందుకు రావడం లేదు కాబట్టి. ఈ సభ నడుస్తున్నటువంటి తీరును, తర్వాత ఈ విషయం పైన నిరసిస్తూ వాక్ అవుట్ చేస్తున్నాను.

(సిపీఐ(ఎం) పార్టీ సభ్యులు సభ నుండి వాక్ అవుట్ చేశారు)

డా. జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా, పెద్దలు ఇప్పటికే చాలా విషయాలు చెప్పారు. కానీ కచ్చితంగా, ఆవేశంలో చాలా మందిమి అదుపు తప్పాము. దీని నుంచి బయట పడాల్సిన అవసరం ఉంది. ఎందుచేతనంటే, ఇక్కడ పార్టీలు ఏవైనా సరే బయటనున్న ప్రజలు మనందరినీ ఒకే గాటన కడతారు. అందుచేత నేను పెద్దలందరినీ కోరేదేమంటే, ఈ సభ మీద విశ్వాసాన్ని, ఈ సభ గౌరవాన్ని పెంచే రీతిలో మనమంతా ప్రవర్తించే విధంగా సభలో నాయకత్వమిచ్చే ఇరువురు పెద్దలు, మా అందరికీ ఆ రకమైన మార్గాన్ని చూపుతారని ఆశిస్తున్నాం. ఒక సామెత చెప్పినట్లుగా, అందురు శ్రీ వైష్ణవులే గంపలో రొయ్యలు మాయమైపోయాయి అన్నట్లు. సమస్యేమంటే, మనమందరం మంచివాళ్లం అనుకొంటున్నాం. కానీ, సమాజమేమో మనందరినీ తూర్పార పెడుతున్నది.

అధ్యక్షా, రెండు క్లుప్తమైన వివరణలను కోరతాను. మొట్టమొదటది, ముఖ్యమంత్రి గారు పదే పదే ఒక మాట చెబుతున్నారు. ఆ విషయంలో వారిని అభినందిస్తున్నాను. ఏసీబీ విచారణలో జోక్యం చేసుకోము అని చెప్పారు. ఇది కేవలం, ఒక ముఖ్యమంత్రి, ఆయన సంకల్పంతోనో, చిత్తశుద్ధితోనో ఉంటే చాలదు. ఒక వ్యవస్థగా దీనిని కాపాడు కోవాలంటే, ఏసీబీలో ఎవరూ జోక్యం చేసుకోకుండా ఉండే రీతి కావాలంటే, ఒక బలమైన స్వతంత్ర్య ప్రతిపత్తి గల అంబుడ్స్‌మెన్ చట్టం కావాలి. ఈ రోజున ఉన్న లోకాయుక్త చట్టం, రంగు, రుచి, వాసన లేనటువంటి వ్యవస్థ. వ్యక్తులు మంచి వాళ్లేకావచ్చు. అలా కాకుండా బలమైన స్వతంత్ర్య వ్యవస్థను ఏసీబీ స్వతంత్ర్యంగా వ్యవహరించే విధంగా ఒక చట్టాన్ని మీరు తీసుకొస్తారా? రెండవది, ముఖ్యమంత్రి గారు సూచన ప్రాయంగా ఎక్సైజ్ విధానాన్ని జూన్ లోపల క్రొత్తగా ఆలోచన చేసి తీసుకువద్దామని అన్నారు. దానిని అభినందిస్తున్నాను. ఆ విధానాన్ని సభలో చర్చ ద్వారా, ఈ రకమైన ఆరోపణలు, ప్రత్యారోపణలు కాకుండా, నిర్ధిష్టంగా విధానాన్ని గూర్చి ప్రత్యామ్నాయాలు చూపడం.. వారొక డాక్యుమెంటును తయారు చేసి పబ్లిక్ డిబేటు ఏర్పాటు చేయడం. అలాగే అన్ని పార్టీలతో ఒక సమావేశం. ఈ రూపంలో జరిపినట్లయితే, చాలా మౌలికమైన అంశం కాబట్టి, అన్ని భావాలను పరిగణనలోకి తీసుకొని ఆచరణ సాధ్యం చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ పబ్లిక్ డిబేట్ కోసం ఏర్పాట్లు చేయడానికి సుముఖంగా ఉన్నారా? ఈ రెండు కోరుతున్నాను.

Dr. Smt.B.CHANDRA VATHI : Sir, from my party side. నేను కామెంట్ చేసేటంత పెద్ద దానిని కాను. ఎందుకంటే, as a new comer, we are all watching our Senior Legislators. యాక్చువల్‌గా వారిని కరెక్ట్ చేసే పొజీషన్ మాది కాదు. కానీ ఒకటి మాత్రం తమరి ద్వారా నేను సభ దృష్టికి తీసుకురావాలనుకొంటున్నాను. మేము ఇక్కడ ఉన్న సీనియర్ శాసన సభ్యులందరి నుంచి, ఎంతో కొంత నేర్చుకోవాలి, మేము కూడా వాళ్ల లాగా ఎదగాలని కోరుకునే వాళ్లలో నేను కూడా ఒక వ్యక్తిని. కాకపోతే జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే, కొంచెం ఇబ్బందికరంగా ఉంది. ఎందుకంటే, we have due respect for each and every Member here. కాబట్టి మమ్మల్ని కూడా దృష్టిలో పెట్టుకొని, తర్వాత వచ్చేటువంటి మాకు, ఒక మంచి సాంప్రదాయాన్ని మీరంతా అలవాటు చేస్తే బాగుంటుందని నా వ్యక్తిగత అభిప్రాయం. కానీ పార్టీ పరంగా మేము మాత్రం ఒకటే అడుగుతున్నాము. ఎందుకంటే, ఈ రోజు బయట చూస్తుంటే, లైసెన్సులు ఉన్న షాపులకంటే బెల్టు షాపులే చాలా ఎక్కువగా ఉన్నాయి. చాలా వేలల్లో ఉన్నాయి. నేను ఇందాక మాట్లాడినప్పుడు కూడా చెప్పడం జరిగింది. ఈ రోజు మహిళలందరూ కూడా ఎదురు చూస్తున్నారు. ఈ మద్యం బారిన పడిన కుటుంబాలన్నీ కూడా ఆశగా ఎదురుచూస్తున్నాయి. తోటి కుటుంబాలు కూడా ఇటువంటి మద్యం బారిన పడి ఆగమవకుండా ఉండాలనే ఆలోచనతో ఎదురు చూస్తున్నాయి. కాబట్టి ఆ రకంగా డెసిషన్స్ తీసుకొని ఉంటే బాగుండేది. యాజ్ ఏ డాక్టర్‌గా నేను కూడా కొన్ని సలహాలను ఇవ్వడం జరిగింది. కానీ, చర్చలు ఆ

సైడుగా జరగడం లేదు కాబట్టి, సీపీఐ తరపున మేము కూడా మా నిరసనను వ్యక్తం చేస్తూ, వాక్ అవుట్ చేస్తున్నాము.

(సిపీఐ పార్టీ సభ్యులు సభ నుండి వాక్ అవుట్ చేశారు)

శ్రీ కె.కన్నబాబు ః అధ్యక్షా, రెండు చేతులు కలిస్తే చప్పట్లు అవుతాయి. ఎవరు తప్పు చేసారు? ఎవరు హుందాగా ప్రవర్తించారు? ఏదో ఒక వైపే తప్పుందా అంటే.. చెప్పడం బహుశా.. ఎంత పెద్ద జడ్జ్‌ని తీసుకొచ్చినా చెప్పలేరు. ఈ రోజు ఈ డిబేట్ మీద బయట నుండి మొత్తం రాష్ట్రమంతా ఎదురు చూస్తుంది. చాలా సున్నితమైన ఇష్యూ.. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన ఇష్యూ.. ఏదైనా ఒక నిర్ణయం తీసుకుంటారేమో.. నిర్మాణాత్మకమైన డిస్కషన్ అవుతుందేమో అని చూసారు. కానీ ఎప్పటి మాదిరిగానే అన్నీ సీరియస్ ఇష్యూస్ ఉన్నట్లుగానే, వ్యక్తిగత దూషణలతోనే ఈ మొత్తం జరిగింది. ఇప్పుడు మంత్రి గారిని బర్తరఫ్ చేయించాలి, రాజీనామా చేయించాలి అన్నది ఎజెండానా? లేక ఈ రాష్ట్రంలో మద్యం వ్యవస్థలో ఉన్న లోపాల్ని ఎత్తి చూపుతూ వ్యవస్థను మార్పించాలన్నది ఎజెండానా? ఒక వేళ ఒక వ్యక్తి రాజీనామా చేయడమో.. లేకపోతే ఒక ప్రజాప్రతినిధిని తొలగించడం వల్లనే ఈ సమస్య పరిష్కారమవుతుందంటే, ఇప్పటి వరకు చాలా సమస్యలు పరిష్కారమైవుండాలి. మీరే చెప్పారు. బాపిరాజు గారు మంత్రిగా ఉన్నప్పుడు ఆయన్ని ఒక సమస్య మీద తొలగించారని. నేను ఇంతకు ముందు కూడా చెప్పాను. మీరు రెచ్చకొడితే నా దగ్గర నుంచి చాలా విషయాలు బయటకు వస్తాయని. నెట్టెం రఘురామ్ గారిని ఎక్సైజ్ మంత్రిగా ఉన్నప్పుడు తొలగించాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఈ విధంగా.. అయినాసరే.. బాపిరాజు గారిని తొలగించారు, రఘురామ్ గారిని తొలగించారు. ఎవరిని తొలగించినా కూడా వ్యవస్థ ఏమైనా మారిందా?

రా.7.40

అసలు వ్యవస్థను ఎలా మార్చాలనే విషయం మీద చర్చ మానేసి నువ్వంటే నువ్వని ఇంతకు ముందేదో తమలపాకులతో కొట్టుకునే వాళ్లం, ఇప్పుడు తలుపు చెక్కలదాకా వచ్చాం. ఏం మాట్లాడుతున్నామో కూడా ఎవరికీ అర్థం గాని పరిస్థితి రావడంతో ఇబ్బందికరంగానే ఉంటుంది. ఇది రెండు చేతులూ కలిసిన వ్యవహారం లాంటిదే. ఇంతకు ముందు కూడా సభా నిర్వహణ పైన ఒకసారి చర్చ జరగాలని అందరూ అనుకుంటున్నారు. కనీసం ఈ సెషన్‌లోనైనా అటువంటి చర్చ పెట్టే విధంగా చర్యలు తీసుకోమని మిమ్మల్ని కోరుతున్నాను. మనకు ఎథిక్స్ కమిటీ, దానికి సంబంధించిన రూల్స్, రూల్స్ బుక్స్, కౌల్ అండ్ షక్దర్ వంటివన్నీ ఉన్నాయి. మద్యం పాలసీకి సంబంధించి కూడా చాలా రూల్స్ ఉన్నాయి. ఇరవై నాలుగు గంటలు మద్యం షాపులు తెరిచి ఉంచకూడదు, నేషనల్ హైవే మీద షాపులుండకూడదు. గుడికి, బడికి దగ్గర్లో ఉండకూడదనే రూల్స్ ఉన్నప్పటికీ అవేమైనా మనం పట్టించుకుంటున్నామా? మా

దగ్గర ఒక స్కూల్‌కి వంద మీటర్ల దూరంలో మద్యం షాపు ఉన్నదని అభ్యంతరం చెబితే ముందున్న గేటును తీసి వెనకవైపు పెట్టారు.

మహనీయులైన గాంధీజీ, అంబేద్కర్ వంటి వారి విగ్రహాల పక్కన కూడా బెల్ట్ షాపులు పెడుతున్నారు. మనం ఇటువంటి విషయాల గురించి మాట్లాడుకొని ఈ వ్యవస్థను మార్చడం కోసం నిర్మాణాత్మకంగా జరగాలంటే సభాసంఘం వేస్తే బాగుంటుంది. ఏ విధమైన అప్రోచ్‌తో మనం ముందుకెళ్లాలి, ఏ విధమైన పాలసీ ఉండాలనే దాని గురించి చర్చించినచో పరిష్కారం దొరుకుతుంది. ఒకరు డబ్బులు తీసుకుంటే చందాలు, మరొకరు డబ్బులు తీసుకుంటే దందాలు అనే పరిస్థితి ఉంటే ఇట్లాగే ఉంటుంది.

ఆబ్కారీని రెవెన్యూగా చూసినంత కాలం ఈ రాష్ట్రంలోనే కాదు, దేశంలో కూడా పరిస్థితి ఇట్లాగే ఉంటుంది. మనం మద్యం వ్యవహారాన్ని రెవెన్యూగా చూసి, ఆదాయ వనరులుగా చూసి, పన్నులు ఎంత వస్తున్నాయి, అమ్మకాలు ఎంత వస్తున్నాయి, రోజుకు ఎంత అమ్మించాలనేది నిర్ణయించడం చాలా బాధాకరం. ఇందాక అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పాల కన్నా మద్యం ఎక్కువ అమ్ముతున్నారని చెప్పారు. ఇది వాస్తవం, చాలా బాధాకరం, చాలా సిగ్గుచేటు. అసలు ఈ పరిస్థితులు ఎందుకొచ్చాయి? ఈ రాష్ట్రంలో మద్య నిషేదాన్ని కూడా పెట్టి ప్రయోగం చేసింది. ఏం ప్రయోగం చేయని రాష్ట్రం కాదు, ఒక ప్రయత్నం చేయని రాష్ట్రం అంతకంటే కాదు. ఈ రాష్ట్రంలో మద్య నిషేధాన్ని పెట్టారు. కానీ దానిని అమలు చేయలేకపోతున్నామని ఉన్న లోపాలను సమీక్షించిన తర్వాత అప్పుడున్న ప్రభుత్వం దానిని దశల వారీగా ఎత్తేయడం కోసం ఒక నిర్ణయం తీసుకున్నది. ఇవ్వాల్టికి కూడా సంపూర్ణ సారా నిషేధం మన రాష్ట్రంలో అమలవుతున్నది. సంపూర్ణ సారా నిషేధం అమలవుతుంటే ఎక్కడైనా సారా కాయకుండా, బట్టీలు నడపకుండా ఉంటున్నారా చెప్పండి. ఇంకా ఈ వ్యవస్థను పటిష్టపర్చాలి. వ్యవస్థలో మార్పులు రావాలంటే ఇంకా పటిష్టమైన ఆలోచన చేయాల్సి ఉంది. ఈ రోజు జరిగే ఎజెండాలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని ఒక పక్షం, లేదంటే ప్రతిపక్షం ఇంతకు ముందు చేసిన తప్పులను మనం కూడా ఎత్తిచూపాలనే ఎజెండాతోనే చర్చ జరిగితే పరిస్థితి ఇట్లాగే ఉంటుంది. అందుకే పాలసీ మీద డిస్కషన్ జరగాలని స్పష్టంగా చెప్పాను. రాబోయే జూన్ నుంచి పాలసీని ఛేంజ్ చేసే అవకాశాలను పరిశీలిస్తున్నామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. అందుకు నేను వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో ఎసిబి వ్యవహారం మొత్తం కోర్టులు ఆదేశిస్తే చేసిన విచారణ కాదు. కోర్టు డైరెక్షన్‌లో విచారణకు ఆదేశించింది కాదు. చాలా కేసులలో కోర్టులు ఆదేశిస్తే సిబిఐ విచారణలు చేపట్టారు. ఇది అటువంటిది కాదు. ఒక స్వతంత్ర వ్యవస్థగా పనిచేయడం మొదలు పెట్టింది. మన దగ్గరున్న అవినీతి నిరోధక శాఖ వ్యవస్థను ప్రభుత్వాలు వదిలితే, అవి పని చేయడం మొదలు పెడితే ఈ పరిస్థితులు

కనిపిస్తున్నాయి. మనం మందు ఎమ్మార్పీ గురించి మాట్లాడుతున్నాం. మందు ఎమ్మార్పీ గురించి ఎందుకు మాట్లాడాలి?

పావలాతో తయారు చేసే ట్యాబ్లెట్ ముప్పై పైసలకు అమ్మాల్సి ఉండగా అది మూడు రూపాయలకు అమ్ముతున్నారు. వ్యవస్థలో చాలా లోపాలున్నాయి. దాని గురించి మనం డిస్కస్ చేయాలనుకుంటే ఇక్కడ నిర్మాణాత్మకమైన చర్చ జరగాలి. ఈ పాలసీకి సంబంధించి ప్రజలలో ఏమైనా చర్చ పెట్టే అవకాశం ఉందా? ఏ విధమైన పాలసీ కావాలని ప్రజలు అనుకుంటున్నారు? మీరు ప్రజాభిప్రాయ సేకరణ ఏమైనా చేస్తారా? నిపుణుల నుంచి ఏమైనా సలహాలు తీసుకుంటారా? రాజకీయ పక్షాలను ఇన్‌వాల్వ్ చేస్తారా లేదంటే ఇతర రాష్ట్రాలలో ఉన్న విధానాలను అధ్యయనం చేస్తారా అన్నది తెలియజేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Yes, Minister for Legislative Affairs.

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం)

SRI D.SRIDHAR BABU: Sir, I am not giving the reply here.

మిస్టర్ స్పీకర్: మీరు మాట్లాడిన తర్వాతనే వారికి అవకాశమిచ్చాను. మీరు కూర్చోండి.

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం)

SRI D.SRIDHAR BABU: No, No, we are all here to protect the Chair and give respect to the Chair. My learned friend Mr.Akbaruddin Owaisi has made certain statement and certain observations. We will appreciate. At the same time we would like to say that ఈ శాసనసభలో అత్యంత అనుభవమున్న ముఖ్యమంత్రిగా పని చేశారు మన ప్రధాన అపోజిషన్ లీడర్ గారు. వారికి జాతీయ స్థాయిలో కూడా మంచి పేరున్నది. థర్డ్ ఫ్రంట్‌లో కూడా ఒక ప్రధాన పాత్ర వహిస్తున్నారు. వారికి గత ఎనిమిది సంతర్సారాల నుంచి అపోజిషన్ లీడర్‌గా కూడా సుధీర్ఘ అనుభవమున్నది. గౌరవ ప్రతిపక్ష నాయకులు అనేక సందర్భాలలో స్వీపింగ్ రిమార్క్స్ చేస్తున్నారు. ఒక మంత్రి గారి గురించి క్లియర్‌గా వారు చేసిన తప్పులను పేపర్లో రాశారు, నోటీసు ఇచ్చారు, దాని గురించి చర్చ జరపాలని అంటే we will definitely appreciate it. దానికి సమాధానం చెప్పుకునే అవకాశముంటుంది. ఓవైసీ గారు మాట్లాడేటప్పుడు ఇద్దరినీ ఒక కేటగిరీలో వేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిపక్ష సభ్యులను చూసి ఈ విధంగా మాట్లాడటం జరిగింది, ఆ విధంగా జరిగినప్పుడు మేం ఛైర్‌కు అత్యంత గౌరవమిస్తాం. గౌరవ ముఖ్యమంత్రిగారు స్పీకర్‌గా కూడా పని చేశారు గనుక ఛైర్ ప్రాముఖ్యత గురించి వారికి తెలిసినంత ఇంకెవరికీ తెలిసుండదు. ఓవైసీ గారు ఈ

విధంగా మాట్లాడటం సబబు కాదు. Under the able leadership of the C.M., this government is working.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు )

Absolutely he wants to provide a transparent governance to the people అని ముఖ్యమంత్రి గారు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. విధానాల గురించి పెద్దలు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ గారు, కన్నబాబు గారు, ఓవైసీ గారు, రంగా రెడ్డి గారు మాట్లాడారు. అసలు కొత్త విధానం ఏ విధంగా తీసుకొస్తే బాగుంటుంది. ప్రధాన ప్రతిపక్షం వారికి నిన్నటి నుంచి వారికి మైకు ఇస్తూనే ఉన్నారు, వారు అర గంటసేపు మమ్మల్ని తిడుతూనే ఉన్నారు. మీపైన ఉన్న గౌరవంతో, ఛైర్ పైన ఉన్న గౌరవంతో మేం వింటూ కూర్చున్నాం. నిత్యం అందరి పైన స్వీపింగ్ రిమార్క్స్ చేస్తుంటే మేం డిఫెండ్ చేసుకోవాలా, వద్దా? మేం సమాధానం చెప్పాలా, వద్దా? Opposition leader is a toll leader, everybody looks upon him. He has to guide. First of all he has to guide Telugu Desam Party young Legislators who has been behind him. వాళ్లనే ఈ విధంగా పంపించడం ఎంత వరకు కరెక్ట్ అధ్యక్షా. ఓవైసీ గారు పాపం చాలా ఆవేదనతో అబ్జర్వేషన్ చేశారు. వారు మా మిత్ర పక్షం. We respect him, we respect his sentiments. We always respect the Chair. ప్రధాన ప్రతిపక్షం ప్రతిసారి మమ్మల్ని తిడుతుంటే మీరు అరగంటసేపు వారికి మైకిస్తున్నారు. మేం పది మందిమి మాట్లాడినా సరే ప్రతిపక్ష సభ్యులు ఇద్దరు, ముగ్గురే మా కంటే ఎక్కువ సమయం తీసుకున్నారు. మేం పది మందిమి మాట్లాడొచ్చు కానీ క్లారిఫికేషన్స్ ఇచ్చేటప్పుడు మీ పార్టీకి చెందిన ఒక్కరిద్దరు సభ్యులే సమయం ఎక్కువ తీసుకున్నారు. అపొజిషన్‌కు ఎక్కువ సమయం ఇవ్వాలనే మీ ఆలోచనను మేం గౌరవిస్తున్నాం.

రా.7.50

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారు మాట్లాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ రోజు ఒవైసీ గారు చెప్పిన విషయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఇప్పటి వరకు నేను 1978వ సంవత్సరం నుంచి ఒక ఐదారు సంవత్సరాలు తప్ప, మిగిలిన కాలం అంతా కూడా ఈ హౌస్‌లో ఉన్నాను, ముఖ్యమంత్రిగా ఉన్నాను. ప్రతిపక్షంలో కూడా రెండవసారి ఉన్నాను. చాలా మంది ముఖ్యమంత్రులను చూశాను. చాలా మంది స్పీకర్లను కూడా చూశాను. ఎప్పుడైతే బలహీనమైనటువంటి నాయకత్వం ఉంటుందో, అలాంటి సందర్భాల్లో ఇలాంటి సంఘటనలు జరిగే అవకాశం ఉంటుంది. I entirely agree with him. ఎప్పుడు కూడా.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

వారిది బలహీనమైన నాయకత్వమో, బలమైన నాయకత్వమో అనే విషయం వారి ఎమ్మెల్యేలకే, వారి మనుషులకే తెలుసు. నేను మాట్లాడనక్కర్లేదు. ఇదే హౌస్‌లో రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల కాలంలో, నేను ఉన్నప్పుడు కూడా చాలా హోరాహోరిగా సమస్యలపైన పోరాడినాం. ఎప్పుడు కూడా వదలిపెట్టలేదు. రాత్రి పన్నెండున్నర, ఒంటిగంట వరకు ఆయనపైన వచ్చిన అవినీతి ఆరోపణలపై ఇదే విధంగా సాక్ష్యాధారాలతో చెప్పినప్పుడు, అదే ఛైర్‌లో ఆనాడు ఉన్నటువంటి, సురేష్ రెడ్డి గారు, ఆయన కోపపడినా మాట్లాడేందుకు మైక్ ఇచ్చారు. రాత్రి ఒకటిన్నర, రెండు గంటల వరకు వాదించుకున్నాం. ఇవన్నీ ప్రజలకు తెలియజేయడం కొరకు మేము ఇక్కడ ఫైట్ చేస్తాం. కిరణ్ కుమార్ రెడ్డి పైన నాకేమి వ్యక్తిగతంగా విభేదాలు లేవు. అట్లని చెప్పి, ఎంతో మంది ముఖ్యమంత్రుల్ని చూశాం. ప్రతి ఒక్క ముఖ్యమంత్రి పైన పోరాడాం. ఇది వ్యక్తి మీద పోరాటం కాదు, ప్రజా పోరాటం, ప్రజా సమస్యల పైన పోరాటం. అది మీరు అర్థం చేసుకుంటే సమస్యలుండవు. ఈ రోజు వారికి ఫస్ట్ టైమ్ ఈ హౌస్‌లో లీడ్ చేసే అవకాశం వచ్చింది. అంతకు ముందు అపోజిషన్ లీడర్‌గా కూడా లేడు. కాబట్టి ఒకసారి ఇంటికి పోయినాక టి.వి.లో మీరు చూడండి, ఆయన్ను కూడా చూడమనండి. ఆయన ఉచ్చారణ, మాట్లాడిన విధానం ఎట్లుందంటే, మేము వింటుంటే, ఉన్నట్టుండి, ఆయన నన్ను దోషి క్రింద మాట్లాడుతూ ఎట్లా ఎగురుతున్నాడో చూసిన తరువాత, కనీసం నేను డిఫెండ్ చేసుకోలేని పరిస్థితి ఉంటే, నేనేదో తప్పు చేసిన వ్యక్తినవుతానని, నేను కూడా డిఫెండ్ చేసుకునే ప్రయత్నం చేసే పరిస్థితి వచ్చింది. ఈ రోజు ఈ హౌస్‌ను హుందాగా నడిపించాల్సిన బాధ్యత మీపైన ఉంది. మేము మిమ్మల్ని కూడా కోరుతున్నాం. అదే మాదిరిగా, ముఖ్యమంత్రి గారు కూడా హుందాగా లేకుండా, ఎమోషనల్‌గా, ఫ్రస్టేషన్‌లో గానీ, ఇంపల్‌సివ్‌గా గానీ, ఇదే మాదిరిగా ప్రవర్తించినట్లైతే ఇబ్బందిగా ఉంటుంది. మధ్యాహ్నం కూడా ఒక మాటను నేను చెప్పాను. ఏమిటంటే, నాకంటే చాలా చిన్న వ్యక్తి అయినా, మొదటిసారి ముఖ్యమంత్రి అయి సంవత్సర కాలమే అయినా, నేను వారిని ఎప్పుడు కూడా మీరు, మీరు అని అంటున్నాను తప్ప, ఎప్పుడు కూడా నీవు అని అనలేదు. ఎన్నో సందర్భాల్లో ముఖ్యమంత్రి గారు నన్ను ఉద్దేశించి "నీవు" అని అంటాడు, ఎమ్మెల్యేలను "hopeless fellow" అంటాడు, ఎక్కడకు పోతున్నాం మనం అధ్యక్షా. ఎందుకంత ఎమోషన్ మీకు? ఎందుకంత ఫ్రస్టేషన్ మీకు? ఈ రోజున మేము కొన్ని విషయాలను అడిగాం. మీ దగ్గర డాక్యుమెంట్స్ ఉన్నాయి, మా దగ్గర డాక్యుమెంట్స్ ఉన్నాయి, రెండు డాక్యుమెంట్స్ పెడదాం. ప్రజలే డిసైడ్ చేస్తారు, who is right, who is wrong, అని. ఆ విషయమే మేము చెబుతున్నాం. కానీ, మేము డాక్యుమెంట్స్ సభ ముందు పెడతామంటే, మీరు పెట్టడానికే వీలు లేదంటే, అది ఏ విధంగా సబబు అధ్యక్షా. నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఏమిటంటే, నేను పంపించే ప్రతి ఒక్క డాక్యుమెంట్ మీకు ఇస్తాను. As a Judge, As a Speakerగా రెండు ప్రక్కల కోఆర్డినేట్ చేయాల్సిన వ్యక్తిగా నేను మీకు అందజేస్తాను. నేను చెప్పిన దాంట్లో తప్పుంటే, నేను ఇచ్చిన రికార్డు కరెక్టు కాకపోతే, మీరు కూడా నిర్ణయించండి. అదేమాదిరిగా ముఖ్యమంత్రి గారికి కాపీ ఇవ్వండి. మొత్తం ఇస్తాం. కానీ, అది కాకుంటే, మీరు చెప్పండి. ఒక హుందాతనంగా హౌస్‌ను నడిపి ప్రజలను

మెప్పించే ప్రయత్నం మీరు చేయండి. మీకు ఒక అవకాశం వచ్చింది. దాన్ని నేను కాదనను. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి గానీ, ఏదో నా మీద మీరు విమర్శలు చేసి, లేకుంటే ఆరోపణలు చేసి, ఏకవచనంతో మాట్లాడి, దాడి చేసి, మీకే అప్పర్ హ్యాండ్ వస్తుందనుకుంటే, అది జరగదు. ప్రజాస్వామ్యంలో ఇంకొకటి కూడా గుర్తుపెట్టుకోవాలి. అపోజిషన్‌లో ఉండే మేము ప్రజల తరపున ప్రభుత్వం చేసే ఏ పనులకైనా "వాచ్ డాగ్" ల మాదిరిగా ఉంటాం. That is my duty. నన్ను ఎన్నుకున్నది అపోజిషన్‌గా ఎన్నుకున్నారు కాబట్టి assertiveగా మాట్లాడతాం, గట్టిగా మాట్లాడతాం, ఇంకా గట్టిగా చెబుతాం, డాక్యుమెంట్ పెడతాం. అన్నింటినీ సమర్థించుకొని ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీపైన ఉంది. ఇది కరెక్టు కాదు, ఇది వాస్తవం అని ప్రజలకు మీరు చెప్పండి. అంతేగానీ, ప్రతి ఒక దానికి ప్రతిపక్షం పైన ఎదురుదాడి చేయడం సమంజసం కాదు. నేను కూడా గతంలో చాలాసార్లు చూశాను గానీ, ఇట్లాంటి atmosphere ఈ హౌస్‌లో ఎప్పుడు రాలేదు. ఎప్పుడు కూడా అక్కడ ఉండే ఏ నాయకుడు కూడా ఈ విధంగా ప్రవర్తించలేదు. చివరకు రోశయ్య గారు కూడా ఒక పద్ధతి ప్రకారం హౌస్‌ను రన్ చేశారు తప్ప, ఇంత బలహీనంగా ఎప్పుడు చేయలేదు. ఇంత impulsiveగా కూడా ఎప్పుడు చేయలేదని నేను మీకు తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి ప్రసంగానికి అంతరాయం)

అధ్యక్షా, నేను చెప్పడం కాదు, ఒకరిద్దరికి హౌస్‌లో మొహమాటాలు ఉండొచ్చు గానీ, బయటి వాళ్లు నిర్ణయిస్తారు. వారు చెప్పిన దాని పైన నేను రియాక్ట్ అయ్యాను గానీ ఇంకొకటి కాదు.

అధ్యక్షా, ఈ రోజున మీరు చూసినప్పుడు, ఏదైతే మంత్రి గారి పైన ఏ.సి.బి. రిపోర్టు ఒకటి వచ్చింది. దానికి, మేము తెలుగు దేశం పార్టీ తరపున ప్రతిపక్ష పార్టీగా హౌస్‌లోగట్టిగా నిన్న కూడా పోరాడినాం. బి.సి.లకు న్యాయం చేసింది తెలుగు దేశం పార్టీ. రాజకీయ చైతన్యం, రాజకీయంగా వాళ్లను పైకి తీసుకువచ్చింది తెలుగు దేశం పార్టీ. మా వలన ఒకరిద్దరికి అక్కడ అధికారం రావచ్చు గానీ ఇంకొకటి కాదు. నేనేమన్నా మాట్లాడితే అది తప్పంటే ఎట్లా? ఇంతవరకు నేను మంత్రి గారిని గురించి ఒక మాట కూడా మాట్లాడలేదు. మీరు తప్పు చేశారని చెప్పాను తప్ప ఇంకేమి అనలేదు. ఇంతకుముందు ఫైనాన్స్ మినిస్టర్ గారు చెప్పినట్టుగా, నేనై వారికి ** • లేదా, అని నేను ఎప్పుడు అనలేదు. ముఖ్యమంత్రి గారు ఏవైతే మాటలన్నారో,ఆయనకు నేను చెప్పాను. మీరు ఈ విధంగా మాట్లాడుతున్నారని, అది మంచిది కాదని assertive గా చెప్పాను. కాబట్టి తెలుగు దేశం పార్టీకి వెనుకబడిన వర్గాలంటే అపారమైన గౌరవం ఉంది, వెనుకబడిన వర్గాలను పైకి తెచ్చింది తెలుగు దేశం పార్టీ. తెలుగు దేశం పార్టీకి వెన్నుముక వెనుకబడిన వర్గాలు. దానికి సందేహం లేదు. వారి కొరకు రాజీలేని పోరాటం చేస్తాం.

---

• Expunged as ordeed by the Chair

అధ్యక్షా, ఈ రోజున చూసినట్లైతే, నాలుగైదు ఇష్యూస్ జరిగాయి. ఒక ఇష్యూ ఏ.సి.బి. ఏ.సి.బి. చాలా స్పష్టంగా రిపోర్టు ఇచ్చింది. అది ఒక ఇష్యూ అయితే, రెండవది, మంత్రి గారు చెప్పిన మాటలు ఏమిటంటే, సెటిల్‌మెంట్ కొరకు డబ్బులు ఇచ్చామని చెప్పారు. అది మరీ దారుణం. ఇద్దరు సిండికేట్ల మధ్య విభేదాలుంటే, తగాదాలుంటే అది సెటిల్ చేయడానికి మేం డబ్బులిచ్చామంటే, మంత్రిగా ఉండి సెటిల్‌మెంట్లు కూడా చేసే పరిస్థితి వస్తే, ఎక్కడికి పోతారో మీరు ఆలోచించమని కోరుతున్నాను. మూడవ ఇష్యూ ఏమిటంటే, ఆయనే ఒప్పుకున్నారు, మొన్న ఏదైతే కంపెనీ పెట్టాడో, ఇప్పుడు విత్‌డ్రా చేశామన్నారు. జనవరి 12 వ తారీఖున, 2012, ఆ సంస్థ వాళ్లతో ఒక అగ్రిమెంట్ కూడా చేసుకున్నారు. ఒక M.O.U. కూడా చేసుకున్నారు. ఏదైతే బ్రెవరీస్ సంస్థతో అయితే అగ్రిమెంట్ కూడా చేసుకునే పరిస్థితికి వచ్చారు. ఇది యదార్థం. నేనేమని అడిగాను. ఇదే హౌస్‌లో సాంప్రదాయాలున్నాయి. గతంలో కూడా ఒక డెసిషన్ ఇచ్చినందుకు బాపిరాజు గారు కూడా రాజీనామా చేసిన సందర్భం ఉంది. అదే విధంగా ఇల్లీగల్‌గా out of the way, Municipal Administration లో పర్మిషన్ ఇచ్చినందుకు, కోనేరు రంగారావు గారు కూడా రాజీనామా చేశారు. అదే విధంగా ప్రమాణం చేసి మంత్రులుగా మీరు వచ్చినప్పుడు ఆ విషయం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. మొన్నీమధ్య ఒడిషా రాష్ట్రంలో కల్తీ సారాయి సేవించి కొంత మంది చనిపోతే, అక్కడ సంబంధిత మంత్రిని డిస్‌మిస్ చేయించారు, రాజీనామా చేయించారు. అదే కృష్ణా జిల్లాలోని మైలవరంలో పెద్దయెత్తున కల్తీ సారాయి వల్ల ప్రజలు చనిపోతే, మంత్రికి గానీ, ముఖ్యమంత్రికి గానీ అందుకు బాధ్యత లేదా?

అదే విధంగా ఈ రోజున చూసినట్లైతే, మంత్రి గారు మూడు షాపులు, గుంటూరు జిల్లా నిజాంపట్నంలో మూడు షాపులు, అదేమాదిరి కొత్తపాలెంలో షాపు. offset price కు తీసుకున్నారు. అది వాళ్ల స్వంత గ్రామమైనప్పుడు, offset price కు షాపును తీసుకున్నారంటే, దానిపైన మరల సిండికేట్లు ముందుగా ఏర్పాటు చేసుకుని offset price తీసుకున్నారు. మీరు రికార్డు చూడండి. అది అయిన తరువాత మళ్లీ ఎం.ఆర్.పి.కి అమ్మారు, కొన్ని చోట్ల సెకండ్స్‌కు అమ్మారు. పెద్దయెత్తున దుర్వినియోగం జరిగింది. దీనికి సమాధానం ఏమి చెబుతారు. నేను అడుగుతున్నాను. ఏమి జరిగిందనే విషయాన్ని ముఖ్యమంత్రి గారిని ఆలోచించమనండి. నిజాం పట్టణానికి సంబంధించి రికార్డు మీ దగ్గర ఉంది. మీరే చూడండి.

అదే విధంగా హోలోగ్రామ్. ఈ హోలోగ్రామ్ గురించి మంత్రి గారు చాలా ఇదిగా చెప్పారు. నేను వారిని అడుగుతున్నాను. ఏమిటంటే, ఎవరైతే నిరంజన్ అగర్వాల్ అనే వ్యక్తి ఉన్నాడో, ఆయనకు ఒక డిస్టిలరీ ఉంది. ఆయనే ఒప్పుకున్నాడు. ఆయన ఒక దుర్గా వైన్స్ అండ్ డిస్టిలరీస్ అనే పేరు పెట్టుకున్నాడు. అదే విధంగా ఆయన వైన్స్ అండ్ డిస్టిలరీస్‌కు అధ్యక్షుడు. ఆయన హోలోగ్రామ్ తయారు చేస్తానంటే, రేపు రాబోయే రోజుల్లో సెకండ్స్ గానీ, ఇల్లీగల్ వ్యాపారం గానీ జరిగేందుకు అవకాశం

ఉంటుంది. అలాంటప్పుడు మంత్రి గారు ప్రజల యొక్క ప్రయోజనాలు గుర్తు పెట్టుకోవాలా, ప్రైవేట్ వ్యక్తుల ప్రయోజనాలు గుర్తు పెట్టుకోవాలా ? అలాంటి లెటర్స్ వ్రాయడం, దానికి వత్తిడి తేవడం సబబా? మీరే ఆలోచించండి. ముఖ్యమంత్రి గారు దాన్ని కూడా ఆలోచించాలి.

ఇవే గాకుండా, నా దగ్గర ఉన్న విషయాలన్నింటిని కూడా డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌తో చెబుతున్నాను. మంత్రి గారు చెప్పారు. మీరు ముఖ్యమంత్రి అయిన తరువాత 21 డిస్టిలరీస్‌కు 3 కోట్ల 38 లక్షల 81 వేల ప్రూఫ్ లీటర్స్ ఎక్స్‌పాన్సన్‌కు అనుమతినిచ్చారు. అదేనా, వారు చెప్పే సమాధానం. ఒక డిస్టిలరీ ఇస్తే, అదే చెప్పాను. ఏమిటంటే, డిమాండ్ ఉందని వారు చెప్పారు. అంటే పాల కంటే కూడా మద్యాన్ని త్రాగిస్తున్నారు మీరు. 31 లక్షల లీటర్ల పాలు ఒకరోజున త్రాగుతుంటే, 39 లక్షల లీటర్లు ఈరోజున మద్యం త్రాగుతున్నారంటే, మనం బాధపడకుండా, ఇంకా మానవత్వం లేకుండా మీరు మాట్లాడుతున్నారంటే, సమర్థించుకుంటున్నారంటే, ఇంకా నవ్వుతున్నారంటే, ఇంకేమి చెప్పాలో, నాకైతే అర్థం కాదు. ముఖ్యమంత్రి గారు ఏమి చెప్పారు. ఆయనకు తెలియకుండా వాళ్ల మంత్రి ఇంత మేజర్ డెసిషన్ తీసుకుంటాడా? మీరు ముఖ్యమంత్రి గారు, మీకు collective responsibility ఉంది, supervisory powers మీవి. రాష్ట్రంలో ఏమి జరిగినా బాధ్యత మీదే. అలాంటి ముఖ్యమంత్రిగా ఉండే మీరు, మంత్రి గారు ఇంత పెద్దయెత్తున నిర్ణయం తీసుకుంటే, మీకు తెలియదా, అని నేను అడుగుతున్నాను. తెలిస్తే ఎందుకు యాక్షన్ తీసుకోరని నేను అడుగుతున్నాను. దానికి సమాధానం ఏది? ప్రజలకు జవాబుదారి తనం కాదా, అధ్యక్షా.

MR.SPEAKER: Two minutes.

శ్రీ డి.శ్రీధర్ బాబు:సర్, ఒక్క నిమిషం ...........

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అది కాదు అధ్యక్షా. కాదండి, నేను వాస్తవాలు చెప్పాలి. నేను మాట్లాడాక చెప్పండి.

MR.SPEAKER: Yes. Sridhar Babu garu.

రా.8.00

శ్రీ డి. శ్రీధర్ బాబు ః అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారి అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని వారిని అడిగేదేమంటే, 9 సంవత్సరాలు వారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎవరయినా రిప్రజెంటేషన్ ఇస్తే, ఏమి వ్రాస్తారు, ఎగ్జామిన్ అని వ్రాస్తారు, లేదు త్రోసి పడేస్తారా? ఎగ్జామిన్ చేయమని నోట్‌ని కన్‌సర్న్డ్

కమీషనర్‌కో, సెక్రటరీకో  కన్సిడర్ చేయమని వ్రాస్తే తప్పు పట్టాలా?  ఎగ్జామిన్ అని కాకుండా ఏమి వ్రాయాలి?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ఏదైనా ఒక మంత్రి మామూలు లెటర్ ఫార్‌వర్డ్ చేయాలంటే ఎగ్జామిన్ అనో, పుటప్ అనో  వ్రాస్తారు.  లేదంటే తెలిసిన రిమార్క్స్ వ్రాసి పెడతారు.  రాష్ట్ర ప్రయోజనాలను కాపాడవలసిన వ్యక్తులే ఇలా చేస్తే ఎలా?  the cause of  public interest will be best served by competition alone. ఏ కాంపిటీషన్ అధ్యక్షా?  డిస్టలరీస్ పెట్టుకొన్న వ్యక్తి హోల్‌గ్రామ్ ఆయనకు ఇస్తే  బెటర్  కాంపిటీషన్ వస్తుందా? శ్రీధర్ బాబు గారు చెప్పారు.  సంతోషం. నేను కూడా ముఖ్యమంత్రిగా 9 సంవత్సరాలు పని చేసాను.  ఇటువంటి  నోట్ వ్రాసి నందువల్లే ప్రైవేట్ వ్యక్తులకు అలా జరిగింది.  ఇది అధికార దుర్వినియోగం అవుతుంది.  హోలోగ్రామ్ విషయంలో ఎవరయితే దుర్గా వైన్స్ వారున్నారో, ఆయన అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఉంటే ఆయనకు హోలోగ్రామ్ ఇవ్వమని  బరి తెగించి నోట్ వ్రాసే పరిస్థితికి వచ్చారు.  అందులో కూడా వారి కొడుకు ఎండిగా ఉన్నప్పుడు. దీనిని ఆలోచించాలని కోరుతున్నాను. దీని వల్ల ప్రయోజనాలు ఉంటాయా?  హోలోగ్రామ్‌ని ఎందుకు తీసుకువచ్చారు?  సెకండ్ క్వాలిటీ వస్తున్నాయి.  డూప్లికేట్ వస్తున్నాయి.  మేనేజ్‌మెంట్ మిస్ యూజ్ చేస్తున్నారు. దీని మీద పకడ్బందీగా కమిటి వేసారు.  వైన్ బిజినెస్ చేసే వ్యక్తికి  హోలోగ్రామ్ ఇస్తే పర్పస్ ఏముంది?  చిన్న కుర్రవాడినైనా  రాష్ట్రంలో అడిగితే తప్పు పట్టరా?  ఆ విషయం అడిగితే వారు మా మీద విరుచుకు పడతారు.

అంతేకాకుండా ఒక ఉత్తర్వు ఇచ్చారు.  ఆ ఆర్డర్ ఏమిటంటే,  రూ.3,83,000లకు ఇచ్చి వారికి అంతకుముందు రూ.3.85 పైసలు ఎక్సైజ్ డ్యూటీ ఉంటే  రూ.3 రైటాఫ్ చేసి  50 పైసలకు ఇచ్చారు.  దీని మీద రూ.12 కోట్లు .  అది వెల్‌ఫేర్ ఆక్టివిటీనా?  ఎందుకు ఇచ్చారు.  డిస్టిలరీస్ ఉచితంగా చేస్తున్నారా? ఎందుకు చేస్తున్నారు.  వారు డబ్బులు సంపాదించుకుంటున్నారు.  అనుమతి ఇచ్చారు.  అది ఔట్  ఆఫ్ ది వే. అది తప్పు.  అది ఇచ్చిన తరువాత రూ.3 లీటర్‌కి ఎగ్జెంషన్ ఇచ్చారు.  ఇది కూడా రైటా?  రూ.12 కోట్లు పోయింది.  దీనికి ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పలేరా?  ఇటువంటి అవకతవకలు చాలా జరిగాయి. ఆరు వరకూ జరిగాయి.  ఇన్ని జరిగిన తరువాత  సమాధానం చెప్పాలి కదా?

మరొక ప్రక్కన పిసిసి అధ్యక్షుల పేరు వచ్చింది.  నిర్ధిష్టమైన ఆరోపణలు పెట్టాము.  ఆయన ఇంట్లో పని చేసే సర్వర్లు, ఎలక్ట్రీషియన్ మొదలైన వారు అబ్‌స్ట్రాక్ట్ ప్రైస్ తీసుకున్నారు. ఆయనే ఒప్పుకున్నారు. మొత్తం 31 షాపులు ఉన్నాయన్నారు.  మా బంధువుల పేర్ల మీద ఉన్నాయన్నారు.  వారిది జాయింట్ ఫ్యామిలి అని అన్నారు.  ఒక వ్యక్తికి ఒకే షాపు ఉండడానికి వీలుంటుంది.  అందుకు ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలి.  ఎక్సైజ్ చట్టం పర్మిట్ చేయదు.  ఎలా  ఇన్ని తీసుకున్నారు?

మరొక ప్రక్క ధర్మాన ప్రసాదరావు గారి పేరు వచ్చింది. అందులో వారు వివరంగా చెప్పారు. మాకు రూ.39 లక్షలు ఇచ్చారని అన్నారు. చిన్ని అనే అతను ఎవరో అని చెబుతున్నారు. వారి అబ్బాయి ముద్దు పేరు, నిక్ నేమ్ చిన్ని. అది చూపించాము. ఆయన పిఏ ఉన్నారు, బంధువు ఉన్నారు. దీనికన్నా ఏమి కావాలి? అది ఒక యాంగిల్. ముఖ్యమంత్రి గారి పాలసి విషయంలో ఆలోచించాలని అంటున్నాము. కంట్రోల్ చేయమంటున్నాము. అవసరమయితే బెల్ట్ షాపులను తీసివేయాలని అంటున్నాము. వాటిపై నియంత్రణ పెట్టమంటున్నాను. బస్సు స్టాండ్‌ల ప్రక్కన,పాఠశాలల ప్రక్కన, మసీదుల ప్రక్కన, దేవాలయాల ప్రక్కన వీటిని తీసివేయమంటున్నాను. ఫైనల్‌గా ప్రభుత్వమే షాపులను పెట్టి నడిపించమంటున్నాను. దేశంలో ఎక్కడైనా దీని కన్నా మంచి పద్ధతి ఉంటే ఆ విధంగా చేయమనండి. మా ఆలోచన, ఆవేదన ఏమిటంటే, చాలా కుటుంబాలు చితికిపోతున్నాయి. ఇబ్బంది పడుతున్నారు. దీని పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

ఒక ముఖ్య మంత్రిగారు వస్తారు, పాలసీ డిసీషన్ తీసుకుంటారు. ప్రజల ఇంట్రస్ట్‌కి సంబంధించింది అయితే తప్పు పట్టము. దురుద్దేశ్యంతో తీసినప్పుడు తప్పకుండా రైజ్ చేయవలసిన బాధ్యత మా మీద ఉంది. ముఖ్యమంత్రి గారిని తమ ద్వారా కోరేదేమంటే, రోషయ్య గారు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఒక ఉత్తర్వు ఇచ్చారు. ఉత్తర్వు నెంః462, తేది 19.6.2010. ప్రకారంగా మన రాష్ట్రంలో 95 శాతం సౌత్ ఆఫ్రికన్ బ్రివరేజెస్ కంపెనీకి, యునైటెడ్ బ్రివరేజెస్ కంపెనీ వారికి ఇద్దరికి షేర్ ఉంది. అందులో 65 శాతం సౌత్ ఆఫ్రికన్ బ్రివరేజెస్ వారికి షేర్ ఉంది, 30 శాతం యూనైటెడ్ బ్రివరేజెస్ వారికి షేర్ ఉంది. రోషయ్య గారు వచ్చిన తరువాత ఒక ఉత్తర్వు జారీ చేశారు. ఆల్ ఇండియా లెవెల్‌లో కన్జమ్షన్ ప్రకారంగా ఇస్తే బాగుంటుందని ఉత్తర్వు జారీ చేశారు. ఇద్దరూ కలిసి మొనాపలి చేస్తున్నారని ఈ ఉత్తర్వు జారీ చేస్తున్నామని అన్నారు. దాని ప్రకారంగా ఎవరయితే 60 శాతం వారికి 40 శాతం అయింది, 30 శాతం వారికి 60 శాతం అయింది. వారికి డబ్బులు వచ్చాయి. ఆయన ఏ ఉద్దేశ్యంతో చేశారో ఆలోచించాలి. ఈ ముఖ్యమంత్రి వచ్చిన తరువాత ఎందుకు అలా చేశారో చెప్పాలి కదా, ఆయన మరొక ఉత్తర్వు 12.7.2011న జారీ చేశారు. ఏ పబ్లిక్ ఇంట్రస్ట్ అధ్యక్షా? వారి సిండికేట్‌లో వీరూ భాగస్వామ్యులయ్యారు. ఆయన ఆ sharesని రివర్స్ చేస్తూ ఉత్తర్వు జారీ చేశారు. ముఖ్యమంత్రులు ఒకటిన్నర సంవత్సరంలో ఇద్దరు మారిన తరువాత ఉత్తర్వులను కూడా మార్చి వేశారు. అంటే వారి మిలాకతా? ఆ రోజు ఎందుకు ఇచ్చారు, ఈ రోజు ఎందుకు మార్చారు. దీనిలో ఏమి జరిగింది? ఈ డిస్టలరీస్ లిక్కర్ లతో కొన్ని వేల కోట్లాది రూపాయలు రాష్ట్రంలో వ్యాపారం చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నప్పుడు ఎవరు రైట్, ఎవరు రాంగ్? ఆ రోజు చేసిన రోశయ్య గారు రైటా, వీరు రైటా? ఎందుకు ఇచ్చారు, ఎవరెవరికి ఎంత ఇచ్చారో చెప్పాలి. అటువంటి దానికి సమాధానం చెప్పాలి. దానికిగాను డిమాండ్ చేస్తున్నాము.

ఇంతకు ముందు మా మిత్రులు చెప్పినట్లు ఏసిబి రిపోర్ట్స్‌ని బహిర్గతం చేయమంటున్నాను. ప్రజలకు వాస్తవాలు తెలియాలి. అప్పుడే ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. ఆ రిపోర్ట్స్ మీద చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. దీని మీద ఒక టైమ్ బౌండ్ యాక్షన్ ప్రోగ్రామ్ పెట్టి చేయించమనండి. సంబంధిత మంత్రి లేక మంత్రులు ఎవరయితే ఇందులో ఇన్‌వాల్వ్ అయి ఉన్నారో వారు అదే పదవిలో కొనసాగితే బాగుండదు. నైతిక బాధ్యతగా తప్పు చేసిన వ్యక్తులను ఎప్పటికప్పుడు ఎంత దగ్గరి వారైనా , ఎవరైనా వారిని శిక్షిస్తే వేరే వారికి భయం ఉండే అవకాశం ఉంటుంది.

రా.8.10

ఒకవేళ చేయకపోతే, రెచ్చిపోయే ప్రమాదం ఉంటుంది. స్వచ్ఛందంగా వారే రాజీనామా చేసినా సరే, లేక ముఖ్యమంత్రి గారే వారిని డిస్మిస్ చేసి, అవసరమైతే ఇద్దర్ని డిస్‌మిస్ చేసి, ఐదు మంది బి.సి.లను మంత్రి వర్గంలోకి తీసుకోమనండి నేను అభినందిస్తాను. కేంద్రంలో ఒక్క బి.సి. మంత్రి కూడా మన రాష్ట్రం నుండి లేడు. మీకేదైనా అభిమానం ఉంటే మీరు తీసుకోండి. ఐదు మందిని తీసుకోండి. మేమూ సపోర్ట్ చేస్తాము, సహకరిస్తాం. కానీ అవినీతికి సహకరించడం మంచిది కాదు. వీటి విషయంలో వాస్తవాలు బయటకు రావాల్సిన అవసరం ఉంది. వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. మీరు ఒక జుడీషియల్ ఎంక్వైరీ వేసి వీటన్నిటినీ ఎస్టాబ్లిష్ చేయాల్సిన అవసరం ఉంది. వాస్తవాలు ఏమున్నాయో తెలుసుకోవాలి. వ్యవస్థను ప్రక్షాళన చేయాలి. ఒక ప్రక్క పాలసీ డెసిషన్ తీసుకొంటే ప్రజలకు ఉపయోగపడుతుంది. మరో ప్రక్క ప్రక్షాళన చేద్దాం. దోషులు ఎవరైనా సరే వారిని కఠినంగా శిక్షించి మన హౌజ్ ప్రతిష్టను, మన ప్రజాప్రతినిధుల ప్రతిష్టను పెంచుకోవాల్సిన అవసరం ఉంది. జుడీషియల్ ఎంక్వైరీ వేయాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ మోపిదేవి వెంకట రమణారావు : అధ్యక్షా, దీనికి సంబంధించిన డీటేల్స్ అన్నీ ఇందాకనే చెపుదామంటే ఇంటరప్షన్ జరిగింది. అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు రెయిజ్ చేసిన అన్ని అంశాల్లోకి వెళ్లాల్సి వస్తోంది. అన్నిటికీ వివరణ ఇవ్వడం జరిగింది. మళ్లీ వారు అవే అంశాలను రెయిజ్ చేశారు. వీటిపై మరో మారు వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. రమణ అనే వ్యక్తి నాకేదో డబ్బులు ఇచ్చారని స్టేట్‌మెంట్ ఇచ్చిన దానికి, నేనేదో సిండికేట్‌కి సంబంధించిన పంచాయితీని సెటిల్ చేసినట్లు, దాంట్లో భాగంగా నాలుగు డబ్బులు మా మిత్రుల ద్వారా పంపించినట్లు రిపీట్ చేశారు. నేను సిండికేట్స్‌లో, పంచాయితీల్లో సెటిల్‌మెంట్ చేసుకొని డబ్బు సంపాదించుకొనే వ్యక్తిని కానేకాదు. మళ్లీ రిపీట్ చేస్తున్నాను. ఆ ఇస్యూకీ, రమణా అనే వ్యక్తికి, నాపై రెయిజ్ చేసిన ఎలిగేషన్స్‌కి కానీ, నాకు ఏ విధమైన సంబంధం లేదు. నేను

దేనికైనా రెడీ అని మీరెవరూ కోరక ముందే కోరాను. మళ్లీ అడుగుతున్నాను. నన్ను పదే పదే ఆ ప్రస్తావన లోకి తీసుకురావడం సరైంది కాదని గౌరవ ప్రతిపక్ష నాయకులకు తెలియజేస్తున్నాను.

రెండవది, ఏదో ఇన్‌బ్యాగ్ తో అగ్రిమెంట్‌కి సంబంధించి వీళ్లేదొ అబ్జక్షన్ రెయిజ్ చేస్తే, దాన్ని దృష్టిలో పెట్టుకొని అగ్రిమెంట్ క్యాన్సిల్ చేసినట్లు చెప్పారు. అధ్యక్షా, వివరాలన్నీ మీకు అందజేశాను. వారు ఎలిగేషన్ ఏ రోజు రెయిజ్ చేశారో, నేను ఏ రోజు దాన్ని క్యాన్సిల్ చేశానో దానికి సంబంధించిన ప్రపోజల్స్ అన్నీ మీ సమక్షంలో తేదీల వారీగా ఉన్నాయి. దానికి సంబంధించిన డీటేల్స్ అన్ని రికార్డెడ్‌గా మీ దగ్గర ఉన్నాయి. కాబట్టి వెరిఫై చేయండి. నా పై ఎలిగేషన్స్ రెయిజ్ చేసిన దాని కంటే ముందు అప్లై చేసినవా? లేక ఎలిగేషన్స్ నాపై రెయిజ్ చేసిన తరువాత నేను అప్లై చేశానా అవన్నీ మీకే వదిలేస్తున్నాను. మీరే వెరిఫై చేయండి. దానికి సంబంధించిన వివరాలు మీరు వెరిఫై చేసి వారికి ఇవ్వండి. నాకేమి అభ్యంతరం లేదు. నిజాం పట్నం షాప్స్ గురించి అన్నారు. రెండు షాప్స్ ఉన్నాయి. మాకు సంబంధించిన కుర్రాళ్లు చూసుకొంటున్నారు. నేను కొత్తగా ఎక్సైజ్ శాఖ మంత్రి అయిన తరువాత ఎలిగేషన్స్ రెయిజ్ చేస్తున్నారు.

(అంతరాయం)

ఆ ఎలిగేషన్స్‌ని నేను పూర్తిగా అపోజ్ చేస్తున్నాను. అవి సంవత్సరన్నర క్రితమే జరిగిన ఆక్షన్స్. వారు ఎలిగేషన్ రెయిజ్ చేసిన సందర్భాల్లో నేను ఎక్సైజ్ శాఖ మంత్రి అయిన తరువాత, నేనే ఇన్‌ఫ్లూయన్స్ చేసి అప్‌సెట్ ప్రైస్ తీసుకొని వెళ్లి ఆక్షన్ రెయిజ్ చేసినట్లు వారు ఎలిగేషన్స్ చేస్తున్నారు. నేను అప్పుడు మంత్రి గా ఉన్నానే కానీ ఈ శాఖ మంత్రిగా కాదు. టెక్నికల్ ఎడ్యుకేషన్ శాఖ మంత్రిగా ఉన్నాను. అయినా కూడా ఈషాప్స్‌కి సంబంధించి నాకు ఎటువంటి సంబంధం లేదు. గతంలో కూడా ఈ విషయం చెప్పాను. ఇప్పుడూ రిపీట్ చేస్తున్నాను. అది నా నేటీవ్‌ప్లేస్. దానికి నాకు సంబంధం ఏమి ఉంటుంది. మీ నాయకులు కొంత మంది ఉన్నారు. బినామి పేర్లతో చేసుకొంటున్నారు. మీరేమీ మాట్లాడ్డం లేదే. ఆ బినామి పేర్లతో కూడా నాకు సంబంధం లేదు. కుప్పంలో ఎవరు చేసుకొంటున్నారో నేనేమీ మాట్లాడటం లేదే?

(అంతరాయం)

ఇందులో మీ నాయకులు కొంత మంది ఉన్నారు. అక్కడ మాట్లాడే నాయకులు బినామి పేర్లతో చేసుకొంటున్నారు. పది నిమిషాలు పట్టదు వాటిని బయట పెట్టాలంటే. దయచేసి అది సరైంది కాదని తెలియజేస్తున్నాను.

హోలోగ్రామ్‌కి సంబంధించి, మీరు సీనియర్ నాయకులు. ఇంతకు ముందు మా పెద్దలందరూ చెప్పారు. మీరు జాతీయ రాజకీయాలకు దశ-దిశ నిర్దేశించే వ్యక్తి అని. ఒక ఆర్డినరీ పర్సన్ రిప్రజంటేషన్ తీసుకు వస్తే 'ఎగ్జామిన్' చేయమని జనరల్‌గా ఎండార్స్‌మెంట్ వ్రాస్తాము.

(అంతరాయం)

కానీ నా దగ్గరకు ఒక రెఫరెన్స్ వచ్చింది. ఒక సి.జె. గా రిటైరైన వ్యక్తి, లిగాలిటీలో టాప్‌మోస్ట్ పర్సన్ నుండి. యాక్చువల్‌గా రీజనబుల్‌గా మేము రిజక్ట్ చేసినప్పటికీనూ, చీఫ్ జస్టిస్‌గా రిటైర్ అయిన ఒక వ్యక్తి రిప్రజంటేషన్ ఇచ్చాడు, కాబట్టి దాన్ని దృష్టిలో పెట్టుకొని ఎండార్స్‌మెంట్ వ్రాయడం సరైంది కాదని, ఆయన ఒపీనియన్ ఇచ్చారు దాన్ని ఎగ్జామిన్ చేయమన్నాను. నేను ఎక్కడా డైరెక్ట్‌గా ఆర్డర్ వేయలేదు. నేను ఒపీనియన్ పంపించిన తరువాత, ఈ హోలోగ్రామ్స్‌కి సంబంధించిన కమిటి ఏదైతే ఉందో, ఆ కమిటీ వారు జీవన్‌రెడ్డి గారు ఇచ్చిన రిపోర్టు నేను పంపించిన నోటు రెండూ ఎగ్జామిన్‌చేసి as per technical గా చూసుకొంటే, జీవన్‌రెడ్డి గారు ఇచ్చిన ఒపీనియన్ కూడా సరైంది కాదు మేము రిజక్ట్ చేస్తున్నామని చెప్పి ఒపినియన్ రిజక్ట్ చేసి టోటల్‌గా టెండర్ల లిస్ట్‌లో నుండి ఆ హోలోస్టిక్ కంపెనీని రిజక్ట్ చేశారు.

(అంతరాయం)

అవునండి పంపించాము. పంపించలేదని నేను అనడం లేదు. నేను చెప్పేది అదే. జస్టిస్ జీవన్ రెడ్డి గారు, న్యాయ వ్యవస్థలో ఒక బాధ్యతాయుతమైన వ్యక్తి నోట్ పంపించారు కాబట్టి, ఆ పర్సన్‌ని బట్టి, ఆ నోట్‌ని బట్టి నేను ఎగ్జామిన్ చేయమని అన్నాను. నోట్‌ని బట్టి నేను ఎగ్జామిన్ చేయమని వ్రాశాను అంతవరకే. దానికి సంబంధించి ఆల్‌రెడీ రిజక్ట్ కూడా చేశారు. కమిటీకి సంబంధించి మూడు కంపెనీలను రిపోర్ట్ చేస్తే, టెక్నికల్‌గా ఫిట్ కాదని ఆ మూడు కంపెనీలను రిజక్ట్ చేశాము. ఎలిగేషన్ రెయిజ్ చేయాల్సిన అవసరం దీంట్లో ఏముంది అధ్యక్షా.

(అంతరాయం)

గౌరవ ప్రతిపక్ష నాయకులు బీరు పాలసీకి సంబంధించి గతంలో ఉన్న విధానానికి, అలాగే పెద్దలు రోశయ్య గారు ఉన్నప్పుడు తీసుకొన్న నిర్ణయానికి, ఆ తరువాత కిరణ్‌కుమార్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకొన్న నిర్ణయానికి సంబంధించి జరగరాని ఘోరాలు జరిగినట్లు చెప్పారు. బీరు పాలసీకి సంబంధించి ఈ రాష్ట్రం మొత్తం మీద మూడే మూడు కంపెనీలు మొనాపలిగా చేస్తున్నాయి. శ్యాండ్‌మిల్లర్, యునైటెడ్ బ్రూవరేజస్. చిన్న చిన్న కంపెనీల వారేమన్నారంటే, ఈ ఉన్న వ్యవస్థలో పెద్ద

వారికే ఇస్తున్నారని, చిన్న కంపెనీల వారు ఎదగాలంటే ఉన్నటువంటి ఈ వ్యవస్థమీద పెద్ద వారికే ఇచ్చేకంటే, చిన్న వాళ్లను కూడా ఎంకరేజ్‌చేయాలని చెప్పినప్పుడు, రోశయ్య గారు దీనికి సంబంధించి జాతీయ స్థాయిలో విధానాన్ని కన్సిడర్ చేసి ఒక నిర్ణయం తీసుకోవాలి అన్నారు ఆ నిర్ణయం తీసుకొన్న తరువత ఈ శ్యాండ్ మిల్లర్ కంపెనీ అన్నది బ్రిటీష్ గవర్నమెంట్‌కి సంబంధించిన కంపెనీ. ఇది సరైంది కాదు. గతంలో మా విధానం ఎట్లా ఉందో అదే కంటిన్యూ చేయాలని వారు బ్రిటీష్ హై కమీషన్ నుండి ఒక కమిటీ వచ్చి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారి దగ్గరకు వచ్చి రిప్రజంట్ చేయడం జరిగింది. వారి రిప్రజంటేషన్ పరిగణలోకి తీసుకొనే, గతంలో ఉన్న పాత విధానాన్నే కంటిన్యూ చేయాలని చెప్పామే కానీ మరొకటి కాదు. ఆ సబ్జక్ట్ కూడా కోర్టులో ఉంది.

(అంతరాయం)

అందువల్ల దీన్ని ఎక్కడా తప్పుపట్టాల్సిన అవసరం లేదు. అడీషనల్ కోటాకి సంబంధించి ఈ డిస్టిలరీ వ్యవస్థలో 2002 నుండి ఒక చట్టం ఉంది. డిస్టిలరీలు వారికి ఉన్న ప్రొడక్షన్ కెపాసిటీని బట్టి రెగ్యులర్ అలాట్‌మెంట్ ఉంటుంది. రెగ్యులర్ అలాట్‌మెంట్ అయిపోయిన తరువాత.

**రా.8.20**

మద్యం ఉత్పత్తికి సంబంధించి డిస్టిలరీస్‌కు ప్రతి సంవత్సరం ఒక రెగ్యులర్ కోటా అలాట్‌మెంట్ ఉంటుంది. నేను, ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు ఏదో అడిషనల్ కోటా ఉత్పత్తి కోసం పర్మిషన్లు ఇచ్చినట్లుగా అలిగేషన్స్ చేస్తున్నారు. దానికి సంబంధించి ఒక జీవో ఉంది. ఆ జీవో ప్రకారం రెగ్యులర్ ప్రొడక్షన్ చేసిన తరవాత అదనంగా వారు అడిగిన కోటాకు పర్మిషన్ ఇవ్వాలిసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. నేను గానీ, కిరణ్‌కుమార్ రెడ్డి గారు గానీ ఈ అదనపు ఉత్పత్తికి సంబంధించిన ఉత్తర్వు తీసుకరాలేదు. 410 జీవోను 2002లో 18.7.2002న విడుదల చేశారు. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నదెవరు? చంద్రబాబు నాయుడుగారే 2002లో ఇచ్చిన ఆ జీవోను కంటిన్యూ చేస్తున్నాం. కొత్తగా దీనికి సంబంధించి మేమేమీ ఇవ్వడం లేదు. ప్రతి సంవత్సరం డిసెంబర్/జనవరి మాసాల్లో ఆ డిస్టిలరీస్ వాళ్లు అడిషనల్ కోటా కోసం పర్మిషన్‌కు అప్లై చేసుకుంటారు. వాళ్లు అప్లై చేసుకున్నంత మేరకు ఇవ్వకుండా మొత్తం యావరేజ్ తీసుకొని అడిషనల్ కోటాకు పర్మిషన్ ఇవ్వటం జరుగుతుంది. ఆ జీవో ప్రకారం 2002, 2003లో 68 లక్షల లీటర్ల అదనపు కోటాకు అనుమతించాం. 2003-04లో 72లక్షల లీటర్లు, 2004-05లో 82లక్షల లీటర్లు, 2005-06లో ఒక కోటి 93 లక్షలలీటర్లకు అదనంగా అనుమతించాం. మద్యం విధానానికి సంబంధించి ప్రస్తుతమున్న డిమాండ్‌కు సరిపడా

సరఫరా లేదు కాబట్టి మూడు కొత్త డిస్టిల్లరీలకు అనుమతివ్వాలని, ఆరు పాత డిస్టిల్లరీల విస్తరణకు అనుమతించాలని ఉన్నత స్థాయి కమిటీ దరఖాస్తులు ఆహ్వానించి సిఫారసు చేయటం జరిగింది. ఆ కమిటి రిపోర్టు వచ్చి 8 మాసాలైనా నేను కాని ముఖ్యమంత్రి గారు కాని ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఒక వేళ మాకు అలాంటి ఉద్దేశముంటే నిర్ణయం తీసుకోవాలనుకుంటే ఎంత సేపు? కేవలం కొన్ని నిమిషాల వ్యవధిలో తీసుకోవచ్చు. ఇందులో మాకు వేరే ఆలోచన ఏమీ లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ వ్యవస్థను స్ట్రీమ్‌లైన్ చేయాలనుకొని కమిటీ రెకమెండ్ చేసినా ఈ డిస్టలరీస్‌కు పర్మిషన్ ఇవ్వటం సరైనది కాదనుకోవటం జరిగింది. ఆ కమిటీ సిఫార్సును బట్టి ఒక్కొక్క డిస్టిల్లరీ 7/8 కోట్ల రూపాయల చొప్పున డిపాజిట్ కట్టినప్పటికీ, కమిటీ రెకమెండ్ చేసినప్పటికీ ప్రస్తుతమున్న పరిస్థితుల్లో ఈ డిస్టిలరీస్‌ను క్లియర్ చేయటం సరైనది కాదనుకున్నాము. అదనపు కోటా మేమిచ్చామంటున్నారు. అందుకు సంబంధించిన జీవో గతంలోనే మీరిచ్చారు. దానినే మేం కంటిన్యూ చేస్తున్నాము తప్ప కొత్తగా మేమిచ్చిందేమీ లేదు. ఇక చీప్ లిక్కర్‌కు సంబంధించిన లైసన్స్ ఫీజు గురించి చెప్పాల్సివస్తే మన రాష్ట్రంలో లైసన్స్‌డిమాండ్, సప్లై సిద్ధాంతంమేరకు ప్రభుత్వపరంగా చేసిన ఆలోచన తప్ప, దీనిలో మేం చేసింది ఏమీ లేదు. అలాగే చీప్ లిక్కర్‌కు సంబంధించి రాష్ట్రంలో సుమారుగా పది లక్షలు కేసులు (కార్టన్లు) అవసరమవుతాయి కానీ ఉత్పత్తి మాత్రం 5.2 లక్షలకు మించి కావడం లేదు. ఈ పరిస్థితుల్లో చీప్ లిక్కర్‌కు సంబంధించి అదనపు కోటాకు దరఖాస్తు చేశారో ప్రభుత్వం వారికి కొంత నిర్ణీత ఫీజు నిర్ణయించి 2007-08సంవత్సరంలో లీటరుకు రెండు రూపాయల చొప్పున, 2008-09లో కూడా రెండు రూపాయల చొప్పున, 2009-2010లో మూడు రూపాయల చొప్పున, 2010-11లో రూ.3.50 చొప్పున నిర్ణయించడం జరిగింది. ఈ విధంగా రు. 3.50 చేసిన తరువాత చీప్ లిక్కర్ ఉత్పత్తి తగ్గిపోయింది. కనుక

డిమాండ్‌కు తగ్గ ఉత్పత్తికి అనుమతించాలని ఒక వినతిపత్రం ఇచ్చారు. డిమాండ్‌కు తగిన సరఫరా జరగకపోవడం వల్ల ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకోకపోతే నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ కాని ఐడి కాని విచ్చలవిడిగావచ్చే పరిస్థితి ఉంటుంది కాబట్టి దానిని నియంత్రించకపోతే కొత్త అనర్థాలు తలెత్తుతాయన్న ఉద్దేశంతోఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఎక్సైజ్ కమీషనర్, బేవరేజెస్ కార్పోరేషన్ ఎండీలతో కూడిన కమిటీ డిసైడ్ చేస్తుంది.బాటిల్ యూనిట్ కాస్ట్ పెరిగిపోయింది, ఇఎమ్‌డి పెరిగిపోయింది, అడిషనల్ కాస్ట్ ప్రొడక్షన్ ఫీజును రు. 3 నుంచి రు. 3.50 చేశారు కాబట్టి ఆ పరిస్థితుల్లో ఎవరూ అడిషనల్ కోటా ఉత్పత్తి చేయటానికి ముందుకు రావడం లేదని రిపోర్ట్ సబ్మిట్ చేయడం జరిగింది. కనుక చీప్ లిక్కర్ ఉత్పత్తి తగ్గిపోయినందున డిమాండ్‌కు తగ్గ ఉత్పత్తికి అనుమతించాలని ఒక వినతిపత్రం ఇచ్చారు. ఆ వినతిపత్రాన్ని పరిశీలించిన కమిటీ తీసుకొన్న నిర్ణయం ప్రకారం అదనపు కోటాకు సంబంధించి రూ.3.50 నుంచి రూ.3.00లు తగ్గించి 50 పైసలుగా నిర్ణయించడం జరిగింది.

(తెలుగుదేశం సభ్యుల నుంచి నవ్వులు )

నవ్వాల్సిన అవసరం లేదు. ఆ విషయానికే వస్తున్నాను. ఒక నెల రోజుల పాటు దానిని పరిశీలించి ఒక నెల లో ఆశించిన స్థాయిలో ఉత్పత్తి జరగకపోతే మరలా దానిని పెంచుకొనే వెసులుబాటు జీవోలో ఉన్నది. అదనపు ఉత్పత్తికి డిస్టిలరీలు ముందుకు రాకపోతే మరలా పాత రుసుమును కొనసాగించవచ్చునని కమిటీ నిర్ణయించింది. ఆ క్రమంలో 26.11.2011 నుంచి 2.2.2012 వరకు మొత్తం 30 లక్షల లీటర్ల అదనపు ఉత్పత్తికి 50 పైసలకే అనుమతించడం జరిగింది. అలాగే 2.2.2012 నుంచి 54 లక్షల లీటర్ల ప్రొడక్షన్‌కు సంబంధించి లీటరు రూపాయిన్నరకు ఇవ్వడం జరిగింది. ఇపుడు రూపాయిన్నర ధరే కొనసాగుతున్నది. దీనికి సంబంధించి మేం ఆశించిన స్థాయిలో ఉత్పత్తి సామర్థ్యం పెరిగింది. చీప్ లిక్కర్‌కు సంబంధించి డిమాండ్ పది లక్షల కేసులు ఏదైతే వుందో అది దగ్గరదగ్గర రీచ్ అయ్యే పరిస్థితి వుంది. మేం మార్కెట్‌లో నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ నియంత్రించాలనే ఏకైక లక్ష్యంతో తీసుకొన్న నిర్ణయాన్ని సవరించి యథాతథంగా పాత ఫీజును వసూలు చేయడానికి కమిటీ సమావేశమై ప్రతి నెలా తగినంత ఉత్పత్తి వస్తుందా, రాని పక్షంలో పాత రుసుమునే వసూలు చేయాలా, వద్దా అనే నిర్ణయం తీసుకుంటుంది. దీనిలో మేం చేసిన తప్పేమిటి అధ్యక్షా? గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, 12 కోట్ల రూపాయల వెసులుబాటు కల్పించామని చెప్పారు. రూ.12 కోట్లు కాదు, కేవలం రూ.2 కోట్ల 90 లక్షలు మాత్రమే ఇవ్వడం జరిగింది. దానివల్ల అదనపు ఉత్పత్తి జరిగి సుమారుగా రూ.80 కోట్ల మేర ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. దానికేమంటారు వాళ్లు. దానికే కోట్లు కోట్లు చేతులు మారిందంటున్నారు. మీడియా ముందుకెళ్లి మన ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే చెల్లిపోతుందుకుంటే ఎట్లా అధ్యక్షా? ఎక్సయిజ్ విధానంలో ఓపెన్ ఆక్షన్ విధానం వచ్చిన తరువాత ట్రాక్ తప్పిందని చెబుతున్నాము. ఎమ్ఆర్‌పి వయెలేషన్ జరుగుతోంది. దానిని కంట్రోల్ చేయాలని చెబుతున్నాము. గతంలో ఎన్నడూ లేని విధంగా మా శాఖాధికారులను రిపీటెడ్‌గా కూర్చోబెట్టుకొని ఆ షాపులకు రు. 50000 పెనాల్టీ విధించాలని నిర్ణయించటం జరిగింది.

రా.8.30

ఎమ్ఆర్‌పి వాయిలేషన్సుకు సంబంధించి నవంబర్, 14, 2011 వరకు రు.50000 వరకు పెనాల్టీ ఫిక్స్ చేసిన తరువాత 1181 కేసులు బుక్ చేశాము. అయినా రు.50 వేలు పెనాల్టీ వేసినా మార్పు రాలేదని, లక్ష రూపాయలు పెనాల్టీ వేద్దామని నిర్ణయం తీసుకున్నాము. ఈ విధానం చేసిన రెండవ రోజున గవర్నమెంట్ స్ట్రిక్ట్‌గా యాక్ట్ చేయాలని హైకోర్టు నుండి డైరెక్షన్ వచ్చింది. ఆ రోజు నుండి నవంబర్, 15, 2011 వరకు ఎమ్ఆర్‌పి వయొలేషన్ క్రింద లక్ష రూపాయల పెనాల్టీ వేసిన కేసులు మొత్తం 386 బుక్ చేశాము. ఆ విధానం అవలంబించినా మార్పు రాలేదని వయొలేషన్ చేస్తే లైసెన్సు రద్దు చేయమని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. వాటి ప్రకారం ఎమ్ఆర్‌పి వయొలేషన్సుకు సంబంధించి 20 షాపుల లైసెన్సులను రద్దు చేశాము. రెండు బార్స్‌ను కూడా రద్దు చేశాము. కొంతమంది కోర్టుకు వెళ్లారు.

అప్పట్లో ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా యాక్ట్ చేసిన షాపు మీద రు.5000, రు.10000 పెనాల్టీ మాత్రమే ఉండేది. ఎమ్ఆర్‌పి వయొలేషన్ అనేది కొత్తగా వచ్చింది కాదు. మేము తీసుకున్న కఠిన నిర్ణయాలు వారెప్పుడైనా తీసుకున్నారా?

2002-03లో జనాభా ప్రాతిపదికన క్యాటగిరీని బట్టి లైసెన్స్ ఫీజు రు.3 లక్షలు, రు.4.5 లక్షలు, రు.6 లక్షలు ఆ విధంగా ఉండేది. రు.3 లక్షలు లైసెన్సు ఫీజు ఉన్నప్పుడు ఎమ్ఆర్‌పి క్రింద వెసులుబాటు ఉంది. ఆ రోజు వయొలేషన్ చేస్తే బాటిల్ మీద రు.5లు పెనాల్టీ ఉండేది. బెల్టు షాపులు ఈ రోజు కొత్తగా రాలేదు. 2002-03లోనే ఎమ్ఆర్‌పి వయొలేషన్సు, బెల్టుషాపులు, అడిషనల్ కోటా క్రింద జి.ఒ.లకు నాంది ఏర్పడింది. ఇవన్నీ ఈ రోజు వచ్చినవి కావు. ఆరోజు నుండి కంటిన్యూ అవుతున్నాయి. ఎన్నికల ముందు మద్యపాన నిషేధం చేస్తామని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నిషేదాన్ని ఎత్తి వేయలేదు. ఈ విధంగా జరగడానికి ఆద్యులు మీరేనని చెబుతున్నాను.

బెల్టు షాప్సుకు సంబంధించి అక్బర్‌గారు మాట్లాడుతూ టైమింగ్స్ మెయింటెయిన్ చేయడం లేదని అన్నారు. 2011-12లో రాత్రి 10.30కు షాపులు మూయలేదని, 425 షాపులకు పెనాల్టీ వేశాము. బెల్టు షాపులకు సంబంధించి 2010-11లో ఒక్క సంవత్సరంలోనే 15,510 కేసులు వ్రాశాము. తే.1.4.11 నుండి తే..31.1.12 వరకు బెల్టు షాపులకు సంబంధించి 12,804 కేసులు వ్రాశాము. ఈ విధమైన చర్యలు గతంలో ఎప్పుడైనా తీసుకున్నారా? సిండికేట్ వ్యవస్థ ఏర్పడింది కూడా వారి హయాంలోనే అధ్యక్షా. అడిషనల్ కోటా క్రింద జిఒలు ఇచ్చింది కూడా వీరి హయాంలోనే. వారెప్పుడైన ఇటువంటి కఠినమైన చర్యలు తీసుకున్నారా అని అడుగుతున్నాను.

కిరణ్ కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా, నేను ఈ శాఖకు మంత్రిగా వచ్చిన తరువాత బెల్టుషాపులు, అడిషనల్ కోటాలకు సంబంధించి విచ్చలవిడిగా జిఒలు వారు ఇచ్చి మమ్మల్ని అడిగితే ఎలా అధ్యక్షా. వాటన్నిటికీ ఆద్యులు వారు. నాంది పలికింది వారు.

ఈ వ్యవస్థను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉంది. ఈ వ్యవస్థలో లోపాలున్నాయి. దీనిని ఆదాయ ప్రమాణంగా తీసుకోకుండా సమాజానికి అవసరమైన నిర్మాణాత్మకమైన పాలసీని ప్రవేశపెట్టి దీనిని స్ట్రీమ్‌లైన్ చేసి కంట్రోల్ చేయాలని ఉద్దేశ్యంతో మేము ప్రయత్నం చేస్తున్నాము.

జూలైలో కొత్త ఆక్షన్ సిస్టమ్ వస్తుంది. అప్పుడు ఒక కొత్త ఆక్షన్ పాలసీని ఇంట్రడ్యూస్ చేయాలని చూస్తున్నాము. దానికి సంబంధించి మేము ఒక కమిటీ ఫార్మ్ చేయడం జరిగింది. వారు తమిళనాడు, కేరళ, బెంగుళూరు, మహారాష్ట్ర వెళ్లి అక్కడ పద్ధతులను అధ్యయనం చేయడం జరిగింది. అంతేగాక ఏ ఏ

రాష్ట్రాలలో ఏ ఏ పాలసీలున్నాయి? వాటిని మన రాష్ట్రంలో ఉన్న వాటితో కంపేర్ చేసి, ఆదాయ వనరుగా కాకుండా ఒక మంచి పాలసీని పెట్టాలని ప్రయత్నం చేస్తున్నాము. డిపార్ట్‌మెంట్ పరంగా క్లారిటీ వచ్చిన తరువాత గౌరవ ప్రతిపక్ష నాయకులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి, మీ సూచనలను తీసుకొని ఒక మంచి పాలసీని ఇంప్లిమెంట్ చేయాలని చూస్తున్నాము. ఎక్సైజ్ శాఖలో ఉన్న ప్రతి అనర్థానికి మీరే మూల కారణం కాబట్టి ఆ దిశగా మేము అడుగులు వేస్తున్నాము. రాజకీయ లబ్ధి కోసం ఎసిబి కేసులో రు.10 లక్షలు నాకు ముట్టాయని గత పది రోజుల నుండి అసెంబ్లీని స్టాల్ చేశారు.

ప్రతిపక్ష నాయకులు అసెంబ్లీ మొదలు కాకముందే రైతు చైతన్య యాత్రలు, యువ యాత్రలని రకరకాల యాత్రలు చేశారు. జనాల వద్దకు వెళ్లి శాసన సభలో మీ సమస్యలు చర్చించి, మీకు పరిష్కారం చేస్తామని, ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. మీరు ఆశిస్తున్న ప్రతి డిమాండును ప్రభుత్వం మీద ప్రెజర్ పెట్టి అన్ని కోరికలను తీర్చడానికి ప్రయత్నం చేస్తామని ప్రజల ముందుకు వెళ్లి వాగ్దానం చేశారు. నాకు సంబంధిత శాఖా మంత్రిగా రు.10 లక్షలు ముట్టాయని, ఒక అనామకుడు ఇచ్చానని చెప్పిన మాటను దృష్టిలో పెట్టుకొని సభ యొక్క అమూల్యమైన సమయాన్ని వృధా చేశారు. అది సరైంది కాదు. ఇప్పటి వరకు నేను చెప్పిన ప్రతి అంశాన్ని దృష్టిలో పెట్టుకొని మీ సూచనలతో రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలని గౌరవ ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను.

రా.8.40

శ్రీ కన్నా లక్ష్మినారాయణ : అధ్యక్షా, డిసెంబర్, 13, 2011న రాష్ట్రంలో ఏ.సి.బి వారు యాక్సిడెంటల్‌గా పట్టుకున్నటువంటి కేసు సందర్భంగా, ఆ రెయిడ్స్‌లో భాగంగా, బయట వచ్చిన ఆరోపణల ఆధారంగా ప్రతిపక్ష సభ్యులు కొంతమంది మాట్లాడుతున్న నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ హౌస్‌లో చర్చించాలనే ఉద్దేశ్యంతో మీరు ప్రభుత్వ పరంగా స్టేట్‌మెంట్ చేయమని అన్నారు. మీ ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి గారిచ్చిన డెలిగేషన్ మేరకు ఈ హౌస్‌లో ఉదయం స్టేట్‌మెంట్‌ని ఇవ్వడం జరిగింది. స్టేట్‌మెంట్ ఇచ్చినప్పుడు నేను చాలా కేటగారికల్‌గా సభ్యులకు అపీల్ చేసాను. సమస్య పక్కదోవ పట్టకుండా చర్చించమన్నాము. వారికి అనుమానాలుండవచ్చు. ఎఫ్.ఐ.ఆర్ కాపీలు, రిమాండ్ రిపోర్ట్స్ పట్టుకొని మా దగ్గర డాక్యుమెంట్లున్నాయని చూపిస్తున్నారు. మీకున్న అనుమానాలు నివృత్తి కాకపోతే ప్రభుత్వాన్ని మీరు డిమాండ్ చేయండి. సమస్యను తప్పుదోవ పట్టించి, చిల్లరగా, నువ్వు ఒకటంటే నేను పదంటానని ఇట్లా దిగజారి, ఈ వ్యవస్థను, ఈ అసెంబ్లీని వేదిక చేసుకోకుండా చర్చించమన్నాము. మంత్రుల మీద అలిగేషన్స్ చేశారు. ఆ అలిగేషన్స్ అన్నింటికీ సమాధానం చెబుతామని అన్నాము. ఉదయం నుండి పదే పదే చెబుతున్నాము. ఒక రౌడీ షీటర్, ఒక క్రిమినల్, ఒక స్మగ్లర్ ఇచ్చినటువంటి స్టేట్‌మెంట్ మీద ఇంత పెద్ద వ్యవస్థలో, ఇంత సమయం వృధా చేసారు. బయట ఇంకా సమాజంలో, ఇటువంటి క్యారక్టర్ ఉన్న స్మగ్లర్స్ ఎవరికైనా ఎంతైనా ఇచ్చామని చెప్పే అవకాశం ఉంది. సపోస్

అనుకుందాము.  ఈ హౌస్‌లో గొడవ చేయడానికో లేక ఇంకోదానికో చంద్రబాబు నాయుడు గారికి కోటి రూపాయలు ఇచ్చామని అన్నారని అనుకుందాము.  చంద్రబాబు నాయుడు గారు రాజీనామా చేస్తారా అని అడుగుతున్నాను.  ఈరోజు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ .............

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (మైక్ లేకుండా) :  ఏ.సి.బి పెట్టిన కేసండీ ఇది.

శ్రీ కన్నా లక్ష్మి నారాయణ : ఒక్క నిమిషం,  ఆవేశ పడకండి. అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతుంటే నేను కూర్చున్నాను.  సి.పి.ఐ, సి.పి.ఐ (యం), పి.ఆర్.పి, లోక్‌సత్తా పార్టీలకు చెందిన సభ్యులు ఎవరు మాట్లాడుతున్నా కూడా మేము సమాధానం చెప్పాము. మీరు తొమ్మిదిన్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు, ఇటువంటి విషయాలు వచ్చినప్పుడు మీరు ఎట్లా రియాక్ట్ అయ్యారు?  మీరు ఏమి చేశారనేటువంటిది చరిత్రను చూస్తే అర్థం అవుతుంది.  ఎన్ని సంవత్సరాలు గడిచినా చరిత్ర అలాగే ఉంటుంది.  కచ్చితంగా రిఫరెన్స్  ఉంటుంది.  ఏ.సి.బి కేసు విషయంలో ముఖ్యమంత్రి గారు చెబితే, ఆవేశపడి** •అని ఎన్ని మాట్లాడారు అధ్యకా?

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :  మీరన్న మాటలను ఆయన రిపీట్ చేస్తున్నారు.   I will give you.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ :  అంతేకాదు అధ్యక్షా,  ప్రతిపక్ష నాయకులు గారు  ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, సంపూర్ణ మద్యపాన నిషేధం ఉన్నప్పుడు, ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, దొంగ సారా అమ్ముకుంటున్నారని ఒక లిస్ట్ పెట్టారు.

(తెలుగుదేశం  సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :  హౌస్ ఆర్డర్‌లోకి రానివ్వండి.  What can I do?  నేను మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ కన్నా లక్ష్మి నారాయణ : స్మగ్లర్స్ క్రింద లిస్ట్ పెట్టారు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :  కన్నా లక్ష్మి నారాయణ గారూ ఒక్క నిమిషం ఉండండి.

---

• Expunged as ordeed by the Chair

SRI KANNA LAKSHMI NARAYANA : I am on my legs.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : నేను మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వాస్తవాలను ఆయన చెప్పవచ్చు, తప్పు లేదు. డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఉంటే చెప్పవచ్చు. కేసును స్ట్రెంగ్దెన్ చేయవచ్చు, మాట్లాడవచ్చు. ఆయన మాట్లాడేది ఏమిటి? అలాంటప్పుడు స్పీకర్‌గా మీరు ఏమి చేయాలి? నేను ఒక రిక్వెస్ట్ చేస్తున్నాను. నేను చాలా మందిని చూసాను. అది మీరు కంట్రోల్ చేస్తే .....

మిస్టర్ స్పీకర్ : ఒక్కసారి మీరు వినండి. Let me talk to you one minute.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : మీరన్న మాటలను ఆయన రిపీట్ చేస్తున్నారు. వారు చాలా క్లియర్‌గా చెప్పారు.

( శ్రీ పి. అశోక్ గజపతిరాజు చే అంతరాయం)

Why are you reacting Ashok Gajapathi Raju garu?

ఆ సందర్భంలో మీరు ఆ మాట అన్నారని వారు చెబుతున్నారు. That is what he said.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, సబ్జెక్ట్ డీవియేట్ అయినప్పుడు స్పీకర్‌గా, మీరు సబ్జెక్ట్‌ని చర్చలోకి మళ్లిస్తే అందరూ కంట్రోల్ అవుతారు. సబ్జెక్ట్ డీవియేట్ అవుతున్నప్పుడు, మమ్మల్ని అంటున్నప్పుడు మీరు చూస్తుంటే, ఎమోషనతో మేము లేవాలి. మేము లేచి ఇంకొకటి అనాలి. అందుకని ఇవన్నీ జరుగుతున్నాయి. చాలా మంది స్పీకర్లను మేమూ చూసాము, మీరూ చూసారు. అందుకని నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇలాంటి మంత్రులను కంట్రోల్ చేస్తే ఆటోమ్యాటిక్‌గా అన్ని విషయాలు కంట్రోల్ అవుతాయి. అదే మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మి నారాయణ : అధ్యక్షా, ఇప్పుడు రికార్డ్స్ చూడండి. నేను ఏమైనా అన్నానా? నేను ఏమి అనలేదు. నేను కంక్లూడ్ చేస్తున్నాను. ** • ఆయన ఎవరిని పడితే వాళ్లను అనవచ్చు.

MR. SPEAKER: I have clarified to him.

శ్రీ కన్నా లక్ష్మి నారాయణ : చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ నైతిక విలువలు పాటించి కోనేరు రంగారావు గారు, బాపిరాజు గారు రాజీనామాలు చేశారని అన్నారు. ఎన్ని స్కామ్స్,

---

• Expunged as ordeed by the Chair

ఎలిగేషన్స్ వచ్చాయి ఈ రాష్ట్రంలో? ఇరవై క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఇంకా క్రిమినల్ కేసులు కంటిన్యూ అవుతుంటే, వారిని మంత్రులుగా మీరు పెట్టుకుంటే ఆ విషయాన్ని మేము అడగొద్దా? నీరు-మీరు, ఫుడ్ ఫర్ వర్క్, ఇంకుడు గుంతలు ఇలా ఎన్ని స్కాములు అధ్యక్షా, చదివితే రెండు పుస్తకాలు ఉన్నాయి. నేను మొట్టమెదటే చెప్పాను. ఇష్యూని డైవర్ట్ చేయకుండా మీరు చర్చించండి. దేని గురించి చర్చిస్తారో, దాని గురించి చర్చించండి. మేము ఈ హౌస్‌లో మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నాము. ఇప్పటికి కూడా చాలా క్యాటగారికల్‌గా ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఎంక్వైరీ ప్రిలిమినరీ స్టేజ్‌లో ఉంది. అదే ఏ.సిబి కేసులో మిమ్మల్ని ఎక్యూజ్డ్‌గా పెట్టినప్పుడు రాజీనామా చేయకుండా కోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకున్నారు.

SRI P. KESHAV (Without mike): He is misleading the House.

SRI KANNA LAKSHMI NARAYANA: I am not misleading the House. Basing on the records, I am telling. ఏసిబి కేసులో ఎక్యూజ్డ్ అయినప్పుడు ఆయనే ఒప్పుకున్నారు సార్.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే, ప్రజలకు క్లారిటీ ఉండాలి. ప్రజలకు క్లారిటీ ఉండేది దేంట్లో? In the court of Principles, Special Judge for Special police establishment and anti corruption bureau case. దీంట్లో సిటీ సివిల్ కోర్ట్, హైదరాబాద్ …… కిషోర్ కుమార్ గౌడ్, చంద్రబాబు నాయుడు and 17 others accused. This is the court paper. ఇది 12న జరిగింది, 16 వ తేదీకి ఆయన కోర్టుకెళ్లి స్టే తెచ్చుకున్నాడు. He is accused here.

రా.8.50

ఇక్కడ మంత్రి రమణ గారి అంశంలో ఒక నిందితుడు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి ఏసీబీ కోర్టులో రిపోర్టు పెట్టింది. That is different. Here Court has said "Chandrababu Naidu and 17 others are accused." Here the accused has said "I have given money to the Minister." This is different. If you get angry, I can't do anything. This is different. మీరు ఆ నాలుగు రోజులు కోర్టులో నిందితునిగా ఉన్నారు. తర్వాత స్టే వచ్చింది. You went to Supreme Court. That is a different issue. I am not going into that. ఇక్కడ ఈ కేసులో మంత్రి గారు నిందితునిగా లేరు. ఒక నిందితుడు ఇచ్చిన స్టేట్‌మెంట్ పైన you want him to be dismissed.You want him to resign. కానీ మన విషయం వచ్చేసరికి మనం నిందితునిగా ఉన్నా కూడా మనం కంటిన్యూ అయ్యామా, లేదా? That is the thing, I want to tell the people of the State.

SRI P.KESHAV: (without mike) Please give me opportunity. రెండు నిమిషాలు అవకాశం ఇవ్వండి. I don't want to go into any other issue except this.

MR.SPEAKER: Please listen to me. He has already clarified.

(అంతరాయం)

శ్రీ పి.కేశవ్ ః (మైక్ లేకుండా) వారు 14 మంది మాట్లాడారు సార్.

(అంతరాయం)

అధ్యక్షా, నేను సబ్జెక్ట్‌లోని పోవడం లేదు. నేను ఈ కేసు గురించే మాట్లాడుతున్నాను. మంత్రి గారు లేస్తే మైకులు వస్తున్నాయి. ఇప్పటికి 14 మంది మాట్లాడారు. నేను ఒకే ఒక్క నిమిషం మాట్లాడతాను. ముఖ్యమంత్రి గారు కోట్ చేసిన కేసులో కిరణ్‌కుమార్ గౌడ్ అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ప్రెసిడెంట్.

(అంతరాయం)

వినండి. అతను నేరుగా ఏసీబీ కోర్టుకు వెళ్లి కంప్లైంట్ లాడ్జ్ చేశాడు. ఈ రోజు నేను ఈ ముఖ్యమంత్రి గారి పైన లాడ్జ్ చేసినా అది ఎఫ్ఐఆర్‌గా రిజిస్టర్ అవుతుంది, వారు నిందితునిగా ఉంటారు. కానీ ప్రస్తుతం చర్చిస్తున్న మంత్రి గారి కేసులో ఏసీబీ దాడుల తర్వాత దొరికిన సాక్ష్యాధారాల ఆధారంగా ఒక నిందితుని కన్‌ఫెషన్ స్టేట్‌మెంట్ మూలంగా దానిని రిమాండ్ రిపోర్టులో మెన్షన్ చేశారంటే ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ అయిన తర్వాతనే వారు రిమాండ్ రిపోర్టులో పెట్టారు. ఒక మంత్రి మీద క్రిమినల్‌గా పిలవబడుతున్న వ్యక్తి ఇచ్చిన కన్ఫెషన్ స్టేట్‌మెంట్ ఆధారంగా ఏసీబీ కేసు రిజిస్టర్ చేస్తుందని ఎవరూ అనుకోవడం లేదు. Confession of co-accused is not tenable అనేది నిక్కరు వేసుకున్న వారికి కూడా తెలుసు. నాట్ టెనబుల్ అనే కేసులను వీరు కోట్ చేశారంటే ప్రైమాఫెసీ ఎవిడెన్స్ ఉంటే ఏసీబీ చేసింది. దానిని మానివేసి చంద్రబాబు నాయుడు గారు దోషి అని అంటే రేపు ఉదయాన్నే కిరణ్‌కుమార్ రెడ్డి గారి మీద ఫిర్యాదు చేస్తే రేపే ఆయన నిందితుడిగా ఉంటారు. అది చెప్పకుండా వారేదో సభను మిస్‌లీడ్ చేసి చంద్రబాబు నాయుడు గారిని దోషిగా చెప్పడం బాగాలేదు.

శ్రీ కన్నా లక్ష్మినారాయణః అధ్యక్షా, కేశవ్ గారు ఇపుడు తనంతట తానే ఒప్పుకున్నారు. మేం పొద్దుటి నుంచి గొంతు పోయే దాకా చెబుతున్నాం. నున్న రమణ అనే ఆయన తెలుగుదేశం పార్టీ

యాక్టివిస్ట్. ** • అయిన అతను ఇచ్చిన కన్ఫెషనల్ స్టేట్‌మెంట్ ఆధారంగా ఈ శాసనసభలో చర్చ జరగడం, మన ఆగస్ట్ హౌస్‌ను మిస్‌యూజ్ చేస్తే రేపు ఎవరైనా దొంగతనం కేసులో పట్టుకొంటే నేను ఫలానా అతనికి ఇచ్చానని అంటే కేసు పెడతారా? ఇప్పుడు కేశవ్ గారు ఒప్పుకున్నారు. ఇదే కనుక కంటిన్యూ అయితే ముఖ్యమంత్రి గారి మీద కంప్లైంట్ ఇస్తానని అంటే simply not registered case. ACB has directed for enquiry. Therefore, this matter is referred under Section 25 of Cr.PC. The Director General, ACB, MJ. Road, Hyderabad ordered for investigation and report before 29.01.2004. ఈ లోపున ఎంక్వైరీ చేసి రిపోర్టు ఇవ్వమని అడిగితే మీరు వెళ్లి స్టే తెచ్చుకొని పెద్ద మనుషులలాగా మాట్లాడుతూ నిందితుడు కానటువంటి ఒక మంత్రిని రాజీనామా చేయమనండి అంటే దానికి ముఖ్యమంత్రి గారు డిఫరెన్స్ చెప్పారు. సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆ డాక్యుమెంట్లను మీకు పంపిస్తున్నాను. (గౌరవ సభాపతికి కొన్ని పత్రాలు పంపించారు) ఇప్పటికైనా నేను చెబుతున్నాను, ఈ విచారణ పూర్తయిన తరవాత ముఖ్యమంత్రి గారు చాలా కేటగారికల్‌గా చెప్పారు. మేం ఈ ఎంక్వైరీలో ఎటువంటి పరిస్థితుల్లో జోక్యం చేసుకోబోమని, ఎంక్వైరీ పూర్తి అయిన తరవాత ఎవరు దోషులని తేలితే కచ్చితంగా వారిపైన పార్టీలకు, పదవులకు అతీతంగా చర్య తీసుకుంటామని చెప్పారు. this is not the stage. ఇపుడు ఏసీబీ రిపోర్టు ఏమీ లేదు కాబట్టి, ఫైనల్ రిపోర్టు కాదు కాబట్టి దీనిని సభలో పెట్టాల్సిన సమయం కూడా కాదు. కోర్టులో ఆ అంశం ఉంది కాబట్టి సబ్‌జుడిస్ అవుతుంది. Let ACB complete the investigation. ఇన్వెస్టిగేషన్ పూర్తి అయిన తరవాత ఎంత పెద్దవారున్నా తప్పకుండా చర్య తీసుకుంటామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. దీనిలో ఇంతకన్నా చెప్పడానికి ఏమీ లేదని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇంతకు ముందు కేశవ్ గారు చెప్పిన దానిని వింటే, ఎవరికైనా కొద్దిగా లీగల్‌గా ఆలోచించగలిగినా, కొంచెం ప్రాక్టికల్‌గా ఆలోచించిన వారికైనా అర్థమవుతుంది. గతంలో నామీద ఏసీబీ కోర్టులో ఫిర్యాదు చేసిన కిరణ్‌కుమార్ గౌడ్ అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ప్రెసిడెంట్. అతను కోర్టుకు వెళ్లి నా మీద కేసు వేశారు. దానిని ఎఫ్ఐఆర్‌గా చేసి పరిశోధించమని 150 సెక్షన్ కింద ఎసిబి ప్రత్యేక కోర్టు ఆదేశించింది. ఆ తరవాత కోర్టుకు వెళ్లినపుడు స్టే ఇచ్చారు. ఇన్వెస్టిగేషన్‌కోసం ఏసీబీకి ఇచ్చారు. కానీ ప్రస్తుతం చర్చిస్తున్న అంశంలో ఏసీబీ కోర్టులో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి రిమాండ్ డైరీలో ఆయన పేరు చేర్చి కోర్టుకు సమర్పించారు. There is a difference. ఆ విషయాలు కూడా తెలియకుండా ముఖ్యమంత్రి గారు ఏదంటే అది మాట్లాడితే ఆయనకు కష్టం. లీడర్‌షిప్ అనేది వాస్తవాలకు దగ్గరగా ఉంటుంది. కిరణ్‌కుమార్ రెడ్డి గారి లాంటి లీడర్ ఉంటే ఇలానే ఉంటుంది. అందుకని బలహీనమైన లీడర్‌షిప్ ఉన్నప్పుడు ఇలాంటి సమస్యలు వస్తాయి. నేను దాని గురించి కాదనడం లేదు.

---

• Expunged as ordeed by the Chair

శ్రీ కన్నా లక్ష్మినారాయణ: సర్, ఒక్క నిమిషం.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః మరలా ఆయన రిపీట్ చేశారు కాబట్టి చెబుతున్నాను. ఏసీబీ కోర్టును హైకోర్టు తప్పు పట్టింది. అటువంటి పరిస్థితులన్నీ జరిగిపోయినా కూడా అవన్నీ తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు. ఆ జడ్జిమెంట్ మీకు పంపిస్తాను. ముఖ్యమంత్రిగా మీకు బాధ్యత ఉంది. ప్రజల పట్ల కమిట్‌మెంట్ ఉండాలి. మీరు ఎంత సేపూ మీ మంత్రిని రక్షించడానికి ఎదురుదాడి చేయడం దారుణం. మేం సిరీస్ ఆఫ్ ఎలిగేషన్స్ పెట్టాం. ఆరేడు విషయాలను మీరు ఒప్పుకున్నారు. ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. అవన్నీ మీకు తెలిసే జరిగాయని ఒప్పుకున్నారు కదా. అవినీతికి, అధికార దుర్వినియోగానికి పాల్పడితే మీరు చర్య తీసుకోలేకపోతున్నారంటే మీకు పదవి పోతుందని భయం ఉండి ఉండాలి. ఎంత దారుణమంటే ఈ రోజు వారు ఎక్సైజ్ పాలసీ గురించి మాట్లాడుతున్నారు. స్టేడియాలలో బార్లు పెడుతున్నారు. పిల్లలు ఆడుకొనే స్టేడియాలలో వారిని ఆడుకోనివ్వకుండా తాగి కొట్లాడుకోమని తయారుచేస్తున్నారు. దీనిని ఏమంటారు అధ్యక్షా? దేశమంతా పోతామంటున్నారు, ఇంకా ఎక్కడెక్కడ బార్లు, బ్రాందీ షాపులు పెట్టగలుగుతారో మీరు ఆలోచించండి. జ్యుడిషియల్ ఎంక్వైరీ వేయమని మేం చాలా స్పష్టంగా కోరుతున్నాం. మంత్రిని బర్తరఫ్ చేయండి, ఏసీబీ రిపోర్టును బయటపెట్టండి. సిట్‌ను యాక్టివైజ్ చేసి తొందరగా యాక్షన్ తీసుకొనే విధంగా చేయండి. దోషులు ఎంత పెద్దవారైనా సరే పనిష్మెంట్ ఇచ్చే విధంగా చేయమని మేం కోరుతుంటే దానికి ముందుకు రామంటున్నారు. మరలా ఎక్సైజ్ పాలసీని డిసైడ్ చేస్తున్నారు, అందుకు అవసరమైన ఫీడ్ బ్యాక్ మేం ఇచ్చాం. బెల్ట్ షాపులు మూయండి, వాటివలన నష్టం లేదు. ఎమ్మార్పీపై ఎపుడో హైకోర్టు ఆదేశాలిచ్చింది కాబట్టి అమలుచేయండి. అదే విధంగా టైమింగ్ అమలు చేయడానికి పెద్ద సమయం కూడా అవసరం లేదు కాబట్టి స్ట్రిక్ట్‌గా అమలుచేయండి. అతిక్రమిస్తే చర్యలు తీసుకోండి. ఇవన్నీ చేసి ప్రభుత్వం ఒకటుందని ప్రజల్లో నమ్మకం కలిగించండి. ఈ ప్రభుత్వం కనీసం ఇప్పటికైనా చర్య తీసుకుంటుందని మీరు ప్రజలకు నమ్మకం కలిగించేందుకు ప్రజలకు మెసేజ్ ఇవ్వాలి. ఒక నెల రోజుల పైనుంచే రాష్ట్రంలో ఈ విషయమై ఆందోళన జరుగుతోంది. స్వచ్ఛంద సంస్థలు, మహిళలు ముందుకు వచ్చారు. ఎక్కడికక్కడ విపరీతంగా మద్యం అమ్ముతున్నారు. మా బతుకులు చితికిపోతున్నాయని, మా భర్తలు అనారోగ్యం పాలై నిర్వీర్యమైపోతున్నారని మహిళలు బాధపడుతున్నారు.

రా.9.00

రూ.15000 కోట్లు ముడుపులు తీసుకున్నారని ఏసీబీ చెప్పింది. అలాంటప్పుడు మీరు సీరియస్‌గా తీసుకోవాలి.

MR.SPEAKER: No. That has been denied.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : 33 సిండికేట్లలో రూ.12,56,51,723/-లు రెండు నెలల్లో ముడుపుల క్రింద ఇచ్చారని ఎస్టాబ్లిష్ చేశారు. దీని ప్రకారం కాలిక్యులేట్ చేసుకుంటే ఎన్ని వేల కోట్లు పోతున్నది? ఈరోజు ప్రభుత్వానికి ఆదాయం రూ.19,500 కోట్లు వస్తున్నది. దానిపైన 70 శాతం ఎక్కువ అమ్ముతున్నారు. సుమారు రూ.14,000 కోట్ల నుంచి రూ.15,000 కోట్ల దాకా అవినీతి జరుగుతున్నది. అధ్యక్షా నేను ముఖ్యమంత్రి గారిని మీద్వారా అడిగేది ఒక్కటే. జ్యూడిషయల్ ఎంక్వైరీకి ఒప్పుకోండి. ఏసీబీ రిపోర్టులను బయట పెట్టండి. 'సిట్'ని యాక్టివేట్ చేయండి. పాలసీ తీసుకు రండి. ప్రజల్లో కూడా నమ్మకం కలగాలి కాబట్టి అవినీతి మంత్రులను కాపాడటంలో ముందుకు రావద్దు. ఈరోజు కాకపోయినా, రేపైనా పనిష్మెంటు తప్పదు. దయచేసి మంత్రులను డిస్మిస్ చేయండి. మంచి సాంప్రదాయానికి నాంది పలకండని మరొక్కసారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారి మీద, ఆయన నాయకత్వం మీద పార్టీలో, ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన తరువాత, మా ప్రభుత్వం ఇచ్చినటు వంటి సెక్యూరిటీతో తెలంగాణాలో తిరిగి వచ్చిన తరువాత ఇప్పుడు వాపుని బలమనే ఉద్దేశంతో తన పార్టీలో ఫిట్‌నెస్ ప్రూవ్ చేసుకోవడానికి వచ్చి ప్రొద్దుగూకులూ ముఖ్యమంత్రి గారిని defame చేయడమనేది మంచి పద్ధతి కాదు. మీరొకటి మాట్లాడి పది మాటలు అన్పించుకోవద్దు. మా నాయకుడి గురించి ప్రొద్దుగూకులూ మాట్లాడే హక్కు మీకెక్కడిది? మీ దగ్గరేమన్నా సబ్జెక్ట్ ఉంటే మాట్లాడండి. మీ పట్ల మీ పార్టీలో విశ్వాసం ఉందేమో కనుక్కోండి. మీ పట్ల విశ్వాసం లేకనే మీ కుటుంబ సభ్యులు మీ బావ, బావ మరుదులు బయలు దేరారు. మీ పట్ల విశ్వాసం లేకనే మీ బావలు వాళ్ల పిల్లలను కూడా మీరు ఎన్నికలప్పుడు ప్రచారానికి తిప్పుకున్నారు. మీకు మా నాయకుడి గురించి మాట్లాడే హక్కు లేదని చెబుతున్నాను.

(ఈ సందర్భంలో టిడిపి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ పోడియం వద్దకు వెళ్లారు)

MR.SPEAKER: Please go back to your seats.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : సార్, ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత నా పైన ఉంది.

(అంతరాయం)

సార్, ఒక్కటే అంశం. నేను ఎందుకు ఇది చెప్పానంటే ప్రజలకిది అర్థం కావాలి. ప్రజలకు ఇప్పుడు జరుగుతున్న ఈ campaign ని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా, మంత్రులకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ propaganda గురించి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు నాయుడు గార్ని accused గా చూపించిన తరువాత కేసులో ఆయనకు శిక్ష పడిందని నేను చెప్పలేదు. ఆయన క్రిమినల్ అని చెప్పలేదు. అటువంటి పదాలు నేనేమీ వాడలేదు. కేశవ్ చెప్పిందే నిజమనుకుందాం. కోర్టులో accused

గా చంద్రబాబు నాయుడు గార్ని చూపిస్తూ కోర్టు ఇన్వెస్టిగేట్ చేసి రిపోర్టు చేయమంది. ఎందుకు స్టే తెచ్చుకున్నారు? అది ఆయన ఇష్టం, ఆయనకు కోర్టులంటే ఇష్టము, కోర్టుకు వెళతారు, స్టే తెచ్చుకుంటారు. That is a different issue. It is his fundamental right also. He can go to Court and obtain a stay. That is left to him. ఆయన కోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకున్నంత వరకూ ఆయన ముఖ్యమంత్రి పదవికి రిజైన్ చేయలేదు. కానీ ఇప్పుడు మంత్రి రమణ గారు he is not named as accused. ఒక accused ఇచ్చిన confession. It has to be investigated; it has to be looked into by the ACB. రెండు అంశాలు ఖచ్చితంగా చెప్పాలి. ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది కాబట్టి ఈ కంపారిజన్ చేసాను. I had to compare it because ప్రభుత్వం పైన, మంత్రుల పైన ఎటువంటి సంబంధం లేకపోయినా ఏ విధంగా vicious campaign చేసారో చెప్పడానికి ఆ తేడా ఏమిటో చెప్పాను. అంటే మన మీద వచ్చినప్పుడు వేరే విధంగా చూడాలి, వేరే పార్టీల వాళ్ల మీద వచ్చినప్పుడు వేరే రకంగా చూడాలి. బట్ట కాల్చి మొహాన వేయాలి అనే ఉద్దేశ్యం ఏదైతే ఉందో దానికి వ్యతిరేకంగా నేను చెప్పడం జరిగింది.

Our Government is a transparent Government. ప్రభుత్వం క్రింద ఏసీబీ ఇండిపెండెంట్‌గా యాక్ట్ చేయాలనే ఉద్దేశం ఉన్న గవర్నమెంటు కాబట్టి ఇది జరుగుతున్నది. ఇదే కాదు. We are responsible to the people of the State. మేము ఒక మంచి పాలసీ తెచ్చి, మంచి విధానం తేవడానికి ప్రయత్నం చేస్తున్నాం. మీరు మంచి సలహాలు ఇవ్వగలిగితే ఇవ్వండి. If you cannot give it, we will think on our own. ఎక్కడైనా గానీ ఇప్పటి వరకూ ఉన్న మెటీరియల్ ప్రకారం మంత్రి రమణ గారు దోషని ఎక్కడా లేదు. కేవలం మీ vicious campaign వల్ల ఆయన దోషి గా చేయడానికి మీరు మీడియా మిత్రులను అడ్డు పెట్టుకుని ప్రయత్నం చేస్తున్నారు. నా దగ్గర ఉన్నది కోర్టు ఇచ్చిన ఆర్డర్, మీ దగ్గర ఉన్నది ఒక accused ఇచ్చిన స్టేట్‌మెంటు. This is the difference అనేది స్పష్టంగా తెలియచేస్తూ if anyone does not want to understand, they do not understand it. నిద్ర పోయే వాళ్లను లేపవచ్చు, కానీ నిద్ర నటించే వాళ్లను లేపలేము. If they do not want to understand the difference, the people of the State will understand the difference. That is why I am saying this. We are responsible to the people of the State. We are here to protect their interests. Our Government is a responsible Government. వేరే వాళ్ల మద్దతుతో మేము ప్రభుత్వంలో లేమని తెలియచేస్తూ ఈ ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఖచ్చితంగా ఉంటుందని తెలియచేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

(తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం)

MR.SPEAKER: I have given lot of opportunities to you. Last time also you said you will register your protest.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగా ఉండే వ్యక్తికి......

మిస్టర్ స్పీకర్ ః ప్రొటెస్ట్ చేయండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః వినండి సార్. నేను నా విషయం చెబుతాను వేరే ఇంకేమీ మాట్లాడను. నన్ను అన్నప్పుడు కాదని నేను చెప్పుకోవాలి గదా? నేను ఆ విషయమే చెబుతున్నాను. ఈరోజు FIR ఫైల్ చేసిన తరువాత, FIR లో రిజిస్టర్ చేస్తేనే accused అని వస్తుంది. ఆరోజు ఏసీబీ కోర్టు చేసింది సెక్షన్ 15 క్రింద ఏసీబీని ఎంక్వైరీ చేయమన్నారు. I am not accused. పదే పదే ఒక ముఖ్యమంత్రి హుందాతనానికి తగిన విధంగా కాకుండా, ఇష్ట ప్రకారంగా మాట్లాడుతున్నారు. On that day, I was not accused. ఆ విషయం ముఖ్యమంత్రి గారు గుర్తు పెట్టుకోవాలి. మీ దగ్గర మీ ప్రిన్సిపల్ సెక్రటరీలున్నారు. లా డిపార్టుమెంటు ఉన్నది. కనుక్కోండి. కనుక్కొని మార్చుకోండి.

రా.9.10

అధ్యక్షా, నేనొక్కటి మాట్లాడుతున్నాను. ఒక హౌస్‌లో ముఖ్యమంత్రిగా వుండే వ్యక్తి హుందాగా వుండటం, వాస్తవాలను ప్రొజెక్ట్ చేయడం, ప్రజలకు వాస్తవాలు చెప్పడం చాలా అవసరం. వాస్తవాలు చెప్పకుండా పదే పదే నన్ను టార్గెట్ చేసి కావాలని బురదచల్లే కార్యక్రమాలు చేస్తున్నాడు. మేము నిర్దిష్టంగా డిమాండ్ చేశాం. జ్యుడీషియల్ ఎంక్వైరీ వేయమని అడిగాం, మంత్రులను బర్తరఫ్ చేయమని అడిగాం. అదేమాదిరిగా నేను అడిగాను. మీ పీసీసీ అధ్యక్షుడికి 31 షాపులున్నాయన్నారు. కనీసం ముఖ్యమంత్రి ఒక్క మాట కూడా మాట్లాడడు. ఒక వ్యక్తికి 31 షాపులుండటానికి వీలుందా? ఎక్సైజ్ పాలసీ పర్మిట్ చేస్తుందా? మీరేం యాక్షన్ తీసుకున్నారు? మీ మంత్రి ధర్మాన ప్రసాద రావు గారి కుటుంబ సభ్యులు రూ.39 లక్షలు తీసుకున్నారు. రికార్డుంది. మీరేం చేశారు? మీరు కూడా నీతి, నిజాయితీల గురించి ఆలోచించాలి. మీరు వేల్యూస్ కోసం ఆలోచించకుండా మాపై ఎదురుదాడి చేసి తప్పించుకోలేరు. మళ్లీ డిమాండ్ చేస్తున్నాం. మంత్రులను బర్తరఫ్ చేయండి, జ్యుడీషియల్ ఎంక్వైరీ వేయండి, ఏసీబీ రిపోర్టును బయట పెట్టండి. యాక్షన్ తీసుకుని మీ నిజాయితీని నిరూపించుకోండి గాని ఎదురుదాడి చేసి తప్పించుకోలేరు. ఆ విధంగా చేయమని ముఖ్యమంత్రిని మీ ద్వారా డిమాండ్ చేస్తున్నాను.

MR. SPEAKER: You said it was a protest. That is enough.

(ఈ సందర్భంలో తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కొందరు తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ, తమ స్థానాల వద్ద నిలబడి గౌరవ సభాపతి గారిని కోరసాగారు. )

MR. SPEAKER: I think it is enough. Please resume your seats.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ:అధ్యక్షా, ఒక్క నిమిషం.........

MR. SPEAKER: Anything you want to respond to his demand? Oherwise, we will close the subject.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః అధ్యక్షా, ఇదేదో కావాలని ముఖ్యమంత్రి గారు చేసిన ఎలిగేషనైతే కాదు. ఇక్కడ పేపర్లో వుంది, కోర్టు ఇచ్చింది. కోర్టులో వున్న విషయం చెప్పిందే తప్ప, ముఖ్యమంత్రి గారు ఏదో వేగ్‌గా ఎలిగేషన్ చేసిన సందర్భం కాదు. In the Court of the Principal Sessions Judge for the Special Police Establishment SP & ACB Cases, City Civil Court at Hyderabad ఇక్కడ మెన్షన్ చేశారు. Naguluri Krishna Kumar Goud, Complainant and N. Chandra Babu Naidu & 17 others accused.

MR. SPEAKER: On his demand, you please respond.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః అధ్యక్షా, ఏదైతే ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు చెప్పారో, ఎలిగేషన్స్ పెట్టారో దానికి క్లియర్‌గా మంత్రిగారు చెప్పారు – నాకు ఏవిధమైన సంబంధం లేదని చెప్పారు. ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. It is only at a preliminary stage. ఒక అక్యూజ్డ్ ఇచ్చినటువంటి కన్‌ఫెషనల్ స్టేట్‌మెంట్ మీద ఒక మంత్రిని మంత్రివర్గం నుండి తొలగించడమనేటటువంటిది జరిగేటటువంటి పరిస్థితి కాదు. ఎంక్వైరీ పూర్తయిన తరువాత, ఏదైతే ఏసీబీ ఇన్వెస్టిగేట్ చేస్తుందో, ఏ రకమైన ఇబ్బందిపెట్టకుండా, వాళ్లను ఫ్రీగా ఇన్వెస్టిగేషన్ చేయనిస్తే, ఇన్వెస్టిగేషన్ పూర్తయిన తరువాత దోషులు ఎవరన్నది తేలితే వారి మీద పార్టీలకు, పొజిషన్స్‌కు అతీతంగా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఖచ్చితంగా ఆ ఎంక్వైరీ పూర్తి కానివ్వండి. ఎంక్వైరీ పూర్తయిన తరువాత ముఖ్యమంత్రి గారు ఈ హౌస్‌కి ఏదైతే చెప్పారో ఆ విషయంలో ఖచ్చితంగా ఎవరున్నా కూడా చర్యలు తీసుకుంటారని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Yes, we will close the subject with this.

The House is adjourned to meet again at 9.00 a.m. on Monday.

(Then the House adjourned at 9.14 p.m. to meet again at 9.00 a.m. on Monday, the 27th February, 2012.)